# SANSKRIT-I
# (DSAN1)
# (BA, BCOM, BSC, BBA)

## ACHARYA NAGARJUNA UNIVERSITY

### CENTRE FOR DISTANCE EDUCATION

### NAGARJUNA NAGAR,

### GUNTUR

### ANDHRA PRADESH

# విషయసూచిక

## ఖండం - 1

## పద్యభాగం


| | | | | |
|---|---|---|---|---|
| 1. | దశరథస్య రాజ్యపాలనమ్ | - | వాల్మీకి: | 1.1 - 1.20 |
| 2. | విదురనీతయ: | - | వేదవ్యాస: | 2.1 - 2.16 |
| 3. | అపర్ణాజటిలమ్ - I | - | కాలిదాస: | 3.1 - 3.34 |
| 4. | అపర్ణాజటిలమ్ - II | - | కాలిదాస: | 4.1 - 4.38 |
| 5. | ఋతుఘోషణా - I | - | ఓగేటి పరీక్షిత్ శర్మా | 5.1 - 5.09 |
| 6. | ఋతుఘోషణా - II | - | ఓగేటి పరీక్షిత్ శర్మా | 6.1 - 6.15 |


## ఖండం - 2

## గద్యభాగం


| | | | | |
|---|---|---|---|---|
| 7. | ద్విజోపకృతి: | - | దండీ | 7.1 - 7.32 |
| 8. | మృతోజ్జీవనమ్ | - | అజ్ఞాతకవి: | 8.1 - 8.08 |
| 9. | చతుర: శశక: | - | విష్ణుశర్మా | 9.1 - 9.26 |


## ఖండం - 3

## వ్యాకరణ భాగం


| | | |
|---|---|---|
| 10. | ధాతురూపాణి - I | 10.1 - 10.14 |
| 11. | ధాతురూపాణి - II | 11.1 - 11.06 |
| 12. | శబ్దా: | 12.1 - 12.10 |
| 13. | సంధయ: | 13.1 - 13.09 |
| 14. | సమాసా: | 14.1 - 14.07 |

ఖండం - 1 पद्यभाग: (పద్యభాగం)

భాగం - 1

# प्रथम : पाठ :

# 1. दशरथस्य राज्यपालनम् (దశరథుని రాజ్యపరిపాలన)

## కవి : ఆదికవి వాల్మీకి

## విషయసూచిక


| | |
|---|---|
| 1-1-0 | లక్ష్యం |
| 1-1-1 | కవి - కావ్యపరిచయం |
| 1-1-2 | పాఠ్యభాగ సందర్భం |
| 1-1-3 | ప్రతిపదార్థ తాత్పర్యములు |
| 1-1-4 | పాఠ్యభాగ సారాంశం |
| 1-1-5 | ప్రశ్నలు - సమాధానములు |
| 1-1-6 | ...దర్భ సహిత వ్యాఖ్యలు |


## 1-1-0 లక్ష్యం

ఈ పాఠ్యభాగం చదవటం వలన విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు :

1. ఇతిహాసం అనే సాహిత్యప్రక్రియ పరిచితమౌతుంది.
2. ప్రాచీన సంస్కృతసాహిత్యం పట్ల అవగాహన కలుగుతుంది.
3. సంస్కృతభాషలో గల సమగ్రత, మాధుర్యం ఈ పాఠ్యభాగం ద్వారా తెలుసుకోవచ్చు.
4. పరిపాలకునికి లేదా నాయకునికి ఉండవలసిన శుభలక్షణాలను దశరథపాత్ర ద్వారా గ్రహించాలి.
5. మానవులు ఆచరించవలసిన సత్యసంధత, కారుణ్యం, సచ్ఛీలత, దాతృత్వం, దేశభక్తి మొదలైన అనేక ధర్మాలు ఈ పాఠ్యభాగంలో ఉపదేశింపబడినవి.
6. భారతీయ సంస్కృతిలోని అనేకములైన అంశాలు ఈ పాఠం ద్వారా నేర్చుకోవచ్చు.

# 1-1-1 కవి -కావ్య పరిచయం

వాల్మీకి - ఆదికవి

సంస్కృతసాహిత్యాన్ని రెండుగా విభజించవచ్చు - 1. వైదిక సాహిత్యం 2. లౌకిక సాహిత్యం, వేదములు, ఉపవేదములు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు, వేదాంగములు, షడ్దర్శనములు, పురాణములు వైదిక సాహిత్యంగా పరిగణింపబడుతున్నాయి. రామాయణం, మహాభారతం మొదలైన మహాకావ్యాలు, ఖండకావ్యాలు, రూపకాలు (Dramas), గద్యపద్యమయములైన చంపూకావ్యాలు, లౌకికసాహిత్యంగా గణుతికెక్కాయి.

సంస్కృత సాహిత్యానికి మూలాధారమైన పవిత్ర వేదవాఙ్మయంలో తొలిసారిగా కవి, కావ్యం అనే శబ్దాలు ప్రయోగింపబడినవి. 'కవిర్మనీషీ పరిభూః స్వయంభూః', 'పశ్య దేవస్య కావ్యం న మమార న జీర్యతి' మొదలైన వేదవాక్యాలలో కవి శబ్దం పరమేశ్వరుడనే అర్థాన్ని, కావ్యశబ్దం వేదమనే అర్థాన్ని బోధిస్తున్నవి. కావున లోకంలో కవులకు కావ్యరచనా ప్రేరణ వేదవాఙ్మయం నుండియే లభించిందని చెప్పవచ్చును. అయినప్పటికీ లౌకిక కావ్యాలలో రామాయణం ఆదికావ్యంగా, ఆ కావ్యాన్ని రచించిన వాల్మీకి ఆదికవిగా ప్రసిద్ధి కెక్కారు. ఈ విధంగా లౌకిక కావ్యధార వాల్మీకి మహర్షి నుండి అవతరించింది.

రామాయణ కావ్యావతరణం

చారిత్రక ప్రమాణాలు లభించకపోవటం వలన వాల్మీకి మహర్షి జీవిత విశేషాల్ని తెలుసుకోలేక పోతున్నాం. కాని వాల్మీకి గురించి ఒక కథ ప్రచారంలో ఉన్నది. యౌవనదశలో అతడు దొంగయై బాటసారుల్ని దోచుకుంటూ ధనం సంపాదించేవాడు. కాని తర్వాత ఒక సిద్ధతాపసుని ఉపదేశం వలన దొంగతనం మాని ఘోరమైన తపస్సు ప్రారంభించాడు.

చాలాకాలం ఒకే ఆసనంపైన కదలకుండా కూర్చొని తపస్సు చేశాడు. కొంతకాలానికి అతనిపై ఒక పుట్ట ఏర్పడింది. తన లక్ష్యం సిద్ధించిన తర్వాత 'వల్మీకం' (పుట్ట) నుండి బయటకు వచ్చాడు. అందుకే అతనికి 'వాల్మీకి' అనే పేరు వచ్చింది. (వల్మీకం నుండి వచ్చినవాడు వాల్మీకి).

తపస్సుచే పవిత్రమైన మనస్సు కల వాల్మీకి ఒకనాడు స్నానార్థం 'తమస' అనే నదికి బయలుదేరాడు. నదీతీరంలో ఒక బోయవాడు క్రౌంచ పక్షుల జంటలో ఒక పక్షిని నేలకూల్చాడు. రెండో పక్షి విరహార్తితో కూత పెట్టింది. ఆ దృశ్యాన్ని చూచిన వాల్మీకి మహర్షి హృదయం కరుణరసార్ద్రమైంది. వెంటనే ఆ మహర్షి నోటి నుండి ఆహ్లాదకరమైన, రసోజ్జ్వలమైన, ఛందోమయమైన వాగ్ధార వెలువడింది. అదియే ఈ శ్లోకం

**మా నిషాద ! ప్రతిష్ఠాం త్వగమః శాశ్వతీః సమాః ।**
**యత్ క్రౌంచ మిథునాదేకమవధీః కామమోహితమ్ ॥**

(ఓ నిషాద ! నువ్వు ఎక్కువ కాలం జీవించవు. ఎందుకంటే, క్రౌంచపక్షుల జంటలో కామమోహితమైన మగపక్షిని చంపితివి కదా!)

వేదవాఙ్మయం కంటె భిన్నమైన లౌకికసాహిత్యపు ఛందస్సునకు శ్రీకారం చుట్టిన శ్లోకం ఇది. అందుకే వాల్మీకి మహర్షిని సంస్కృత సాహిత్య ప్రపంచంలో మొట్టమొదటి కవిగా (ఆదికవిగా) కీర్తించారు. ఆయన రచించిన "రామాయణం" అనే మహాకావ్యం ఆదికావ్యంగా సాహిత్యరంగంలో ఆరాధ్యమయ్యింది. మహాకవి క్షేమేంద్రుడు 'రామాయణ మంజరి' అనే కావ్యంలో వాల్మీకిని ఇలా స్తుతించాడు - "అక్షరాలలో మొట్ట మొదటిదైన ఓంకారం వలె కవులలో మొట్ట మొదటి వాడు వాల్మీకి".

**ఓంకార ఇవ వర్ణానాం కవీనాం ప్రథమో మునిః** కవులందరు వాల్మీకికి గురుస్థానమిచ్చి గౌరవించారు.

## రామాయణ పరిచయం

రామాయణం ఇరవై నాలుగు వేల శ్లోకాలు కలిగిన మహాకావ్యం. ఇందలి అధ్యాయాల్ని "కాండము" లంటారు. బాల - అయోధ్యా - అరణ్య - కిష్కింధా - సుందర - యుద్ధ కాండములు ఆరు ఉన్నాయి. అందులో ఐదువందల సర్గలు ఉన్నాయి. ఈ కావ్యంలో ప్రతి వెయ్యి శ్లోకాలలో మొదటిది గాయత్రీ మంత్రాక్షరంతో ప్రారంభమయ్యేటట్లు వాల్మీకి రచించాడు. ఇరవైనాలుగు అక్షరాలు కలిగిన గాయత్రీ మంత్రం ఇరవైనాలుగు వేల శ్లోకాలలో నిబద్ధమై రామాయణమహాకావ్యం విరాజిల్లుతుంది.

### వాల్మీకి కావ్య వైభవం

రామాయణంలో మహాకావ్య లక్షణాలన్నీ గోచరిస్తాయి. సన్నివేశ కల్పనలో చాతుర్యం, రమణీయప్రకృతివర్ణన, అనేక ఛందస్సుల ప్రయోగం, సరళసుందరమైన శైలి, రామాయణమహాకావ్యరచనలోని విశిష్టగుణాలు, స్వభావ వర్ణనలో, చరిత్రచిత్రణలో, మానవమనోగత భావజాలాన్ని, ప్రదర్శించుటలో వాల్మీకి మిగిలిన కవులందరినీ మించిన వాడు. అందుచేతనే సహృదయులు రామాయణకావ్యాన్ని ఇలా కీర్తించారు.

**సదూషణా౽ పి నిర్దోషా సఖరా౽ పి సుకోమలా।**
**నమస్తస్మై కృతా యేన రమ్యా రామాయణీ కథా॥**

(దూషణుడనే రాక్షసపాత్రకలదైనను దోషములు లేనిది, ఖరుడనే రాక్షసుడు పాత్రగా కలదైనను కోమలమైనది అయిన రామాయణమును రచించినవానికి నమస్కారము.)

**యావత్ స్థాస్యన్తి గిరయః సరితశ్చ మహీతలే।**
**తావద్ రామాయణకథా లోకేషు ప్రచరిష్యతి॥**

(లోకంలో పర్వతాలు, నదులు ఉన్నంతకాలం రామాయణకథ ఉంటుంది.)

## 1-1-2 పాఠ్యభాగ సందర్భం

ప్రస్తుత పాఠ్యభాగం రామాయణంలోని బాలకాండనుండి గ్రహింపబడినది.దశరధుని రాజ్యపరిపాలనను అభివర్ణించే ఆరవసర్గ ప్రస్తుత పాఠ్యాంశంగా నిర్ణయించబడినది.

దశరథుని రాజ్యంలో ప్రజల యొక్క ఉచ్ఛస్థితి, దశరథుని పరిపాలనా విధానం, అయోధ్యాపుర వర్ణన అనే అంశాలు ఈ పాఠంలో వర్ణింపబడినవి.

## 1-1-3 అర్ధ - తాత్పర్యములు

1. **तस्यां पुर्यामयोध्यायां वेदवित्सर्वसंग्रहः ।**
**दीर्घदर्शी महातेजाः पौरजानपदप्रियः ॥**
**(తస్యాం పుర్యా మయోధ్యాయాం వేదవిత్ సర్వసంగ్రహః**
**దీర్ఘదర్శీ మహాతేజాః పౌరజానపద ప్రియః)**

| | | |
|---|---|---|
| तस्यां अयोध्यासा पुर्यां | = | ఆ అయోధ్యానగరమునందు, |
| वेदवित् | = | వేదములు తెలిసినవాడు,(వేదార్థమెరిగినవాడు), |
| सर्वसंग्रहः | = | అందరినివశపరచుకొనువాడు, |

दीर्घदर्शी = ముందుచూపు గలవాడు (భవిష్యత్తును ఊహించగలిగినవాడు)

महातेजाः = గొప్పతేజస్సుకలవాడు,

पौरजानपदप्रियः = పట్టణవాసులకు, పల్లెజనులకు ఇష్టుడు.

తాత్పర్యము : అయోధ్యానగరంలో వేదములుతెలిసినవాడు, అందరిని వశపరచుకొను వాడు, ముందుచూపుగలవాడు తేజోవంతుడు, పట్టణవాసులకు, పల్లెజనులకు ఇష్టుడు అయిన దశరథమహారాజు(రాజ్యపరిపాలనచేస్తుండేవాడు).

2. **इक्ष्वाकूणामतिरथो यज्वा धर्मपरो वशी ।**
**महर्षिकल्पो राजर्षिस्त्रिषु लोकेषु विश्रुतः ॥**

(ఇక్ష్వాకూణా మతిరథో యజ్వా ధర్మపరో వశీ
మహర్షికల్పో రాజర్షి స్త్రిషు లోకేషు విశ్రుతః)

इक्षवाकूणाम् = ఇక్ష్వకు వంశ రాజులలో,

अतिरथः = గొప్పపరాక్రమము కలవాడు,

यज्वा = యాగములుచేయువాడు,

धर्मपरः = ధర్మకార్యములయందు ఆసక్తికలవాడు,

वशी = ఇంద్రియ నిగ్రహం కలవాడు,

महर्षिकल्पः = మహర్షివంటి వాడు,

राजर्षिः = రాజర్షి,

त्रिषु लोकेषु = ముల్లోకములందు,

विश्रुतः = ప్రసిద్ధుడు.

తాత్పర్యము : ఇక్ష్వాకువంశరాజులలో దశరథుడు గొప్ప పరాక్రమము కలవాడు, యాగములు చేయువాడు, ధర్మకార్యములు నిర్వర్తించువాడు, ఇంద్రియనిగ్రహముకలవాడు, మహర్షివంటివాడు, రాజర్షి, ముల్లోకములందు సుప్రసిద్ధుడు.

* అతిరథుడు : చాలామంది విలుకాండ్రతో పోరాడేయోధుడు.

* రాజర్షి : రాజురూపంలో ఉన్న ఋషి

3. **बलवान् निहतामित्रो मित्रवान् विजितेन्द्रियः ।**
**धनैश्च संचयैश्चान्यैः शक्रवैश्रवणोपमः ॥**

(బలవాన్ నిహతామిత్రో మిత్రవాన్ విజితేంద్రియః
ధనైశ్చ సంగ్రహైశ్చాన్యైః శక్రవైశ్రవణోపమః)

बलवान् = బలముకలవాడు,

निहत + अमित्रः = శత్రువులను సంహరించినవాడు,

मित्रवान् = మంచిమిత్రులుకలవాడు,

विजित + इन्द्रियः = ఇంద్రియములను జయించినవాడు

धनैः = ధనములతో,

च = మరియు,

अन्यैः = ఇతరములైన,

| | | |
|---|---|---|
| संचयै: च = | = | సంపదలతోను, |
| शक्रवैश्रवण + उपम: | = | ఇంద్రునితో, కుబేరునితోను, సమానుడు. |

తాత్పర్యము : దశరథుడు బలవంతుడు, శత్రువులను సంహరించినవాడు, మంచిమిత్రులను కలిగిన వాడు, ఇంద్రియ నిగ్రహముకలవాడు బంగారం, రత్నాలు, ఆభరణాలు, వాహనాలు మొదలైన సంపదలు కలవాడు, ఇంద్రునితోను, కుబేరునితోను సమానుడు.

4. **यथा मनुर्महातेजा: लोकस्य परिरक्षिता ।**
**तथा दशरथो राजा वसन्‌जगदपालयत् ॥**
(యథా మను ర్మహాతేజా: లోకస్య పరిరక్షితా
తథా దశరథో రాజా వసన్ జగ దపాలయత్)

| | | |
|---|---|---|
| महातेजा: | = | గొప్పపరాక్రమ శాలియైన, |
| मनु: | = | మనువు, |
| यथा | = | ఏ విధంగా, |
| लोकस्य | = | లోకమునకు, |
| परिरक्षिता | = | రక్షకుడయ్యెనో, |
| तथा | = | ఆ విధంగా, |
| राजा | = | రాజైన, |
| दशरथ: | = | దశరథుడు, |
| वसन् | = | (అయోధ్యానగరమందు) నివశిస్తూ, |
| जगत् | = | లోకమును, |
| अपालयत् | = | పరిపాలించెను. |

తేజస్సు : గొప్పపరాక్రమ వంతుడైన మనువు లోకమునెట్లు రక్షించెనో, అట్లే దశరథమహారాజు అయోధ్యానగరంలో నివశిస్తూ లోకమును పాలించెను.

* తేజస్సు : పరాక్రమం, ప్రాణం, వర్చస్సు, అగ్ని, రేతస్సు

5. **तेन सत्याभिसन्धेन त्रिवर्गमनुतिष्ठता ।**
**पालिता सा पुरी श्रेष्ठा इन्द्रेणेवामररवती ॥**
(తేన సత్యాభిసంధేన త్రివర్గ మనుతిష్ఠతా
పాలితా సా పురీ శ్రేష్ఠా ఇంద్రేణేవామరావతీ)

| | | |
|---|---|---|
| सत्य + अभिसन्धेन | = | సత్యమందు నిష్ఠకలవాడై: |
| त्रिवर्गम् | = | ధర్మార్థకామములను, |
| अनुतिष्ठता | = | ఆచరించువాడైన, |
| तेन | = | ఆ దశరథునిచే, |
| इन्द्रेण | = | ఇంద్రునిచే, |
| अमरावती इव | = | అమరావతీ నగరమువలె, |
| श्रेष्ठा | = | శ్రేష్ఠమైన, |
| सा पुरी | = | ఆ అయోధ్యానగరము, |
| पालिता | = | పాలించబడెను. |

తాత్పర్యము : సత్యసంధుడు, ధర్మార్థకామములను ఆచరించు వాడునైన ఆ దశరథుడు ఇంద్రుడు స్వర్గలోక రాజధానియైన అమరావతీ నగరాన్ని పాలించినట్లుగా శ్రేష్ఠమైన అయోధ్యానగరాన్ని పరిపాలించెను.

6. **तस्मिन् पुरवरे हृष्टा धर्मात्मानो बहुश्रुताः**
**नरास्तुष्टा धनैः स्वैः स्वैः अलुब्धाः सत्यवादिनः ॥**

(తస్మిన్ పురవరే హృష్టా ధర్మాత్మానో బహుశ్రుతాః
నరా స్తుష్టా ధనైః స్వైః స్వైరలుబ్ధాః సత్యవాదినః)

| | | |
|---|---|---|
| पुरवरे | = | పురములలో శ్రేష్ఠమైన, |
| तस्मिन् | = | ఆ అయోధ్యానగరమందు, |
| नराः | = | జనులు, |
| हृष्टाः | = | సంతోషముతో కూడినవారు, |
| धर्मात्मानः | = | ధర్మాత్ములు, |
| बहुश्रुताः | = | అనేక శాస్త్రములను చదివినవారు, |
| स्वैः स्वैः धनैः | = | తమతమ సంపదలతో, |
| तुष्टाः | = | తృప్తిచెందినవారు, |
| अलुब्धाः | = | దురాశలేని వారు |
| सत्यवादिनः | = | సత్యమును పలికేవారు |

తాత్పర్యము : ఆ అయోధ్యానగరమందు నివశించే ప్రజలు నిత్యమూ సంతోషించేవారు, ధర్మాత్ములు, అనేకశాస్త్రములను చదివినవారు, తమకు గల సంపదలతోనే సంతృప్తి చెందినవారు, దురాశలేని వారు, ఎల్లప్పుడూ సత్యమును పలికేవారు.

7. **नाल्पसन्निचयः कश्चिदासीत् तस्मिन् पुरोत्तमे ।**
**कुटुम्बी योह्यसिध्दा र्थोऽगवाश्वधनधान्यवान् ॥**

(నాల్ప సన్నిచయః కశ్చి దాసీ త్తస్మిన్ పురోత్తమే
కుటుంబీ యో హ్యసిద్ధార్థో గవాశ్వధన ధాన్యవాన్)

| | | |
|---|---|---|
| तस्मिन् | = | అటువంటి |
| पुर + उत्तमे | = | నగరములలో శ్రేష్ఠమైన అయోధ్యానగరమున |
| अल्पसन्चियः | = | కొద్దిపాటి సంపదను కూడబెట్టినవాడు |
| असिध्दार्थः | = | కోరికలు నెరవేరని వాడు |
| अगवाश्व धन धान्यवान् (अ + गो + अश्व + धन + धान्यवान्) | = | గోవులు, అశ్వములు, ధనధాన్యములు లేనివాడును అయిన |
| कुटुम्बी | = | గృహస్థుడు |
| यः कश्चित् | = | ఏ ఒక్కడు |
| न + आसीत् | = | లేకుండెను |

తాత్పర్యము : ఆ అయోధ్యానగరమందు కొద్దిపాటి సంపదను కూడబెట్టినవాడు, కోరికలు నెరవేరనివాడు, గోవులు అశ్వములు ధనధాన్యములు లేని గృహస్థుడు ఒక్కడు కూడ లేకుండెను.

8. **कामी वा न कदर्यो वा नृशंसः पुरूषः क्वचित् ।**
**द्रष्टुं शक्यमयोध्यायां नाविद्वान्न च नास्तिकः ॥**
(కామీ వాన కదర్యో వా నృశంసః పురుషః క్వచిత్
ద్రష్టుం శక్య మయోధ్యాయాం నా విద్వాన్నచనాస్తికః)

| | | |
|---|---|---|
| अयोध्यायां | = | అయోధ్యానగరమున |
| क्वचित् | = | ఎక్కడను |
| कामी वा | = | కాముకుడైనవాడుగాని |
| कदर्यः वा | = | లోభిగాని |
| नृशंसः पुरूषः | = | క్రూరుడైనవాడుగాని |
| अविद्वान् | = | విద్యావిహీనుడుగాని |
| च | = | మరియు |
| नास्तिकः | = | నాస్తికుడు గాని |
| दद्रष्टुं | = | చూచుటకు |
| न शक्यम् | = | సాధ్యము కాదు |

తాత్పర్యము : కాముకుడు గాని, లోభిగాని, క్రూరుడు గాని, విద్యావిహీనుడు గాని, నాస్తికుడు గాని ఆ అయోధ్యానగరమున చూచుటకు కూడ కనిపించడు.

9. **सर्वे नराश्च नार्यश्च धर्मशीलाः सुसंयताः ।**
**मुदिताः शीलवृत्ताभ्यां महर्षय इवामलाः ॥**
(సర్వే నరాశ్చ నార్యశ్చధర్మశీలాః సుసంయతాః
ముదితాః శీలవృత్తాభ్యాం మహర్షయ ఇవామలాః)

| | | |
|---|---|---|
| नराः + च | = | నరులు |
| नार्यः + च | = | స్త్రీలు |
| सर्वे | = | అందరూ |
| धर्मशीलाः | = | ధర్మప్రవృత్తి కలవారు |
| सुसंयताः | = | ఇంద్రియ నిగ్రహము కలవారు |
| शीलवृत्ताभ्यां | = | శీల స్వభావములచే |
| उदिताः | = | ప్రకాశించువారై |
| महर्षयः इव | = | మహర్షుల వలె నిర్మలమైనవారుగా ఉన్నారు |

తాత్పర్యము : అయోధ్యలోని స్త్రీ పురుషులందరూ ధర్మాన్ని ఆచరిస్తూ ఇంద్రియనిగ్రహం కలిగి శీలస్వభావములచే ప్రకాశించు మహర్షులవలె నిర్మలమైనవారుగా ఉన్నారు.

10. **नाकुण्डली नामकुटी नास्रग्वी नाल्पभोगवान् ।**
**नामृष्टो नानुलिप्ताङ्गो नासुगन्धश्च विद्यते ॥**
(నాకుండలీ నాముకుటీ నాస్రగ్వీ నాల్పభోగవాన్
నామృష్టో నానులిప్తాంగో నాసుగంధశ్చ విద్యతే)

| | | |
|---|---|---|
| अकुण्डली | = | కుండలములు లేనివాడు |
| न विद्यते | = | లేదు |
| अमकुटी | = | శిరోభూషణము లేనివాడు |
| न | = | లేదు |
| अस्रग्वी | = | పూలమాలలు ధరింపని వాడే |
| न | = | లేదు |
| अल्पभोगवान् | = | అల్పమైన భోగము కలవాడు |
| न | = | లేదు |
| अमृष्टः= | | అభ్యంగనస్నానమును ఆచరించనివాడు |
| न | = | లేదు |
| अनुलिप्त + अङ्गः | = | శరీరమునకు సుగంధలేపనము చేయనివాడు |
| न | = | లేదు |
| असुगन्धः | = | దుర్గంధము కలవాడే |
| न | = | లేదు |

తాత్పర్యము : అయోధ్యలో చెవులకు కుండలములు లేనివాడు, శిరోభూషణము లేనివాడు, పూలదండలు ధరింపనివాడు, అల్పభోగము కలవాడు, అభ్యంగ స్నానము చేయనివాడు శరీరమునకు సుగంధలేపనము చేయనివాడు దుర్గంధము కలవాడు లేనేలేదు.

11. **नामृष्टभोजी नादाता नाप्यनङ्गदनिष्क धृक्।**
**नाहस्ताभरणो वापि दृश्यते नाप्यनात्मवान् ॥**
(నామృష్టభోజీ నాదాతా నాప్యనంగద నిష్కధృక్
నాహస్తాభరణో వాపి దృశ్యతే నాప్యనాత్మవాన్)

| | | |
|---|---|---|
| अमृष्टभोजी | = | రుచికరమైన ఆహారమును భుజించనివాడు |
| न दृश्यते | = | కనబడుటలేదు |
| अदाता | = | దానము చేయని వాడు |
| न (दृश्यते) | = | కనబడుటలేదు |
| अनङ्गदनिष्क धृक् | = | భుజాలంకారములు వక్షఃస్థలం పైని అలంకారములు ధరించనివాడు |
| न | = | కనబడుటలేదు |
| अहस्ताभरणः | = | కంకణములు ధరించనివాడు |
| न | = | కనబడుటలేదు |
| अनात्मवान् | = | ఆత్మతత్త్వమెరుగని వాడు |
| न | = | కనబడుటలేదు |

తాత్పర్యము : అయోధ్యానగరమందు రుచికరమైన ఆహారమును భుజించనివాడు, దానము చేయనివాడు, భుజములకు వక్షఃస్థలముపైని అలంకారములు ధరించనివాడు, కంకణములు ధరించనివాడు, ఆత్మతత్త్వమెరుగని వాడు కనబడుటలేదు.

| | | |
|---|---|---|
| * అంగదం | = | భుజములకు ధరించే అలంకారం |
| * నిష్కం | = | ఛాతీపై ధరించే అలంకారం |

12. नानाहिताग्नि: नायज्वा न क्षुद्रो वा न तस्कर: ।
कश्चिदासीदयोध्यायां न च निर्वृत्तसंकर: ॥
(నానాహితాగ్ని ర్నాయజ్వా న క్షుద్రో వా న తస్కరః
కశ్చి దాసీ దయోధ్యాయాం నచ నిర్వృత్త సంకరః)

| | | |
|---|---|---|
| अयोध्यायां | = | అయోధ్యానగరమందు |
| कश्चित् | = | ఒక్కడు కూడ |
| अनाहिताग्नि: | = | నిత్యము అగ్నిహోత్రుని సేవించనివాడు |
| न आसीत् | = | లేకుండెను |
| अयज्वा | = | యాగము చేయనివాడు |
| न | = | లేకుండెను |
| क्षुद्र: | = | అల్పబుద్ధి కలవాడు |
| वा | = | లేక |
| तस्कर: | = | దొంగ |
| न | = | లేకుండెను |
| च | = | మరియు |
| निर्वृत्तसंकर: | = | వర్ణసాంకర్యం చేసినవాడు |
| न | = | లేకుండెను |

తాత్పర్యము : అయోధ్యానగరములో నిత్యమూ అగ్నికార్యమును ఆచరింపనివాడు, యజ్ఞం చేయనివాడు, అల్పబుద్ధి కలవాడు, దొంగతనం చేసేవాడు, వర్ణసాంకర్యం చేసినవాడు ఒక్కడు కూడ లేకుండెను.

13. स्वकर्मनिरता नित्यं ब्राहमणा विजितेन्द्रिया: ।
दानाध्ययनशीलाश्च संयताश्च प्रतिग्रहे ॥
(స్వకర్మనిరతా నిత్యం బ్రాహ్మణా విజతేంద్రియాః
దానాధ్యయనశీలాశ్చ సంయతాశ్చ ప్రతిగ్రహే)

| | | |
|---|---|---|
| ब्राहमणा | = | బ్రాహ్మణులు |
| नित्यं | = | ఎల్లప్పుడు |
| स्वकर्मनिरता: | = | తాము చేయవలసిన పనులలో నిమగ్నులయ్యేవారు |
| विजित + इन्द्रिया: | = | ఇంద్రియములను జయించినవారు |
| च | = | మరియు |
| दान + अध्ययनशीला: | = | దానము చేయుట, వేదమును అధ్యయనము చేయుట స్వభావముగా కలవారు |
| प्रतिग्रहे | = | దానము స్వీకరించుట యందు |
| संयता: | = | నిగ్రహము కలవారు |

తాత్పర్యము : అయోధ్యానగరమందు బ్రాహ్మణులు తమ విధులను నిర్వర్తించేవారు, ఇంద్రియములను జయించినవారు, దానము వేదాధ్యయనము చేయువారు, దానము స్వీకరించుటయందు నిగ్రహము కలవారుగ ఉండిరి.

14. न नास्तिको नानृतको न कश्चिदबहुश्रुत: ।
नासूयको न चाशक्तो नाविद्वान् विद्यते तदा ॥

(న నాస్తికో నానృతకో న కశ్చిదబహుశ్రుతః
నాసూయకో న చాశక్తో నా విద్వాన్ విద్యతే క్వచిత్)

| | | |
|---|---|---|
| तदा | = | ఆ కాలమున |
| नास्तिक: | = | నాస్తికుడు |
| कश्चित् | = | ఏ ఒక్కడు |
| न विद्यते | = | లేడు |
| अनृतक: | = | అసత్యము పలుకువాడు |
| न | = | లేడు |
| अबहुश्रुत: | = | శాస్త్రములు చదువని వా |
| न | = | లేడు |
| असूयक: | = | అసూయాపరుడు |
| न | = | లేడు |
| अविद्वान् | = | పండితుడు కానివాడు |
| न | = | లేడు |

తాత్పర్యము : అయోధ్యానగరంలో నాస్తికుడు, అసత్యవాది, శాస్త్రములు చదువనివాడు, అసూయాపరుడు, అసమర్థుడు, విద్యావిహీనుడు ఒక్కడు కూడ లేకుండెను

నాస్తికుడు: భగవంతుడు లేడని భావించేవాడని ఒక అభిప్రాయం. వేదం ప్రమాణం కాదని వాదించేవాడని వేరొక అభిప్రాయం

"నాస్తికో వేదనిందకః"

15. नाषड्गविदत्रासीन्नाव्रतो नासहस्रद: ।
न दीन: क्षिप्तचित्तो वा व्यथितो वाऽपि कश्चन ॥

(నాషడంగవిదత్రాస్తి న్నావ్రతో నాసహస్రదః
న దీనః క్షిప్తచిత్తో వా వ్యథితో వాపి కశ్చన)

| | | |
|---|---|---|
| अत्र | = | ఈ అయోధ్యానగరమందు |
| अषड्गवित् | = | ఆరు వేదాంగములను తెలియనివాడు |
| कश्चन अपि | = | ఒక్కడు కూడ |
| न आसीत् | = | లేకుండెను |
| अव्रत: | = | వ్రతమును ఆచరింపని వాడు |
| न | = | లేడు |
| असहस्रद: | = | అధికంగా దానములు చేయనివాడు |
| न | = | లేడు |

दीन: वा = దీనుడుగాని
क्षिप्त चित्त: = మనోవ్యాకులత కలవాడు గాని
न = లేడు
व्यथित: = బాధపడువాడు
न = లేడు

తాత్పర్యము : అయోధ్యానగరంలో వేదాంగములు చదువనివాడు, చాంద్రాయణం మున్నగు వ్రతములను ఆచరింపనివాడు, అధికంగా దానములు చేయనివాడు, దైన్యం కలవాడు, మనోవ్యాకులత కలవాడు, వ్యథాభరితుడు ఒక్కడు కూడ లేకుండెను.

వేదాంగములు: శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం

16. **कश्चिन्नरो वा नारी नाश्रीमान् नाप्यरूपवान् ।**
**द्रष्टुं शक्यमयोध्यायां नापि राजन्यभक्तिमान् ॥**

**(కశ్చి న్నరో వా నారీ వా నాశ్రీమా న్నాప్యరూపవాన్**
**ద్రష్టుం శక్య మయోధ్యాయాం నాపి రాజన్యభక్తిమాన్)**

अयोध्यायां = అయోధ్యానగరమందు
अश्रीमान् = ఐశ్వర్యము లేని
अरूपवान् = సౌందర్యము లేని
राजनि = రాజుయందు
अभक्तिमान् = భక్తి లేని
नर: वा = నరుడు గాని
नारी वा = స్త్రీ కాని
कश्चित् अपि = ఒక్కడు కూడ
द्रष्टुं = చూచుటకు
अशक्यम् = సాధ్యము కాదు

తాత్పర్యము : అయోధ్యానగరమందు స్త్రీ పురుషులలో ఐశ్వర్యము లేని వారు గాని, వికృతరూపము కలవారుగాని రాజభక్తి లేనివారు గాని ఒక్కడైనను కనబడడు.

17. **वर्णेष्वग्र्यचतुर्थेषु देवतातिथिपूजका: ।**
**कृतज्ञाश्च वदान्याश्च शूरा विक्रमसंयुता: ॥**

**(వర్ణే ష్వగ్ర్య చతుర్థేషు దేవతాతిథి పూజకాః**
**కృతజ్ఞాశ్చ వదాన్యాశ్చ శూరా విక్రమ సంయుతాః)**

अग्र्यचतुर्थेषु = బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే
वर्णेषु = వర్ణములయందు
देवता + अतिथि पूजका: = దేవతలను, అతిథులను పూజించేవారు
च = మరియు
कृतज्ञा: = చేసిన మేలును మరువని వారు
వదాన్యా: = దానగుణము కలవారు

| | | |
|---|---|---|
| शूराः | = | వీరులు |
| विक्रमसंयुताः | = | పరాక్రమముతో కూడినవారు |

తాత్పర్యము : అయోధ్యానగరమందలి నాలుగు వర్ణముల వారు దేవతలను, అతిథులను పూజించేవారు, కృతజ్ఞతాభావము కలవారు, దానగుణము కలవారు, వీరులు, పరాక్రమవంతులు.

18. **दीर्घायुषो नराः सर्वे धर्मं सत्यं च संश्रिताः ।**
**सहिताः पुत्रपौत्रैश्च नित्यं स्त्रीभिः पुरोत्तमे ॥**
**(దీర్ఘాయుషో నరాః సర్వే ధర్మం సత్యం చ సంశ్రితాః**
**సహితాః పుత్రపౌత్రైశ్చ నిత్యం స్త్రీభిః పురోత్తమే)**

| | | |
|---|---|---|
| पुरोत्तमे (पुर + उत्तमे) | = | ఉత్తమమైన అయోధ్యానగరమందు |
| सर्वे नराः | = | మానవులందరూ |
| दीर्घ + आयुषः | = | చిరకాలము జీవించువారు |
| धर्मं | = | ధర్మమును |
| च | = | మరియు |
| सत्यं | = | సత్యమును |
| संश्रिताः | = | ఆశ్రయించువారు |
| नित्यं | = | ఎల్లప్పుడు |
| स्त्रीभिः | = | స్త్రీలతో |
| पुत्रपौत्रैः | = | కొడుకులతో, మనుమలతో |
| सहिताः= | | కూడినవారు |

తాత్పర్యము : ఆ అయోధ్యానగరంలో ప్రజలందరూ దీర్ఘాయుష్షు కలవారు, ధర్మాన్ని, సత్యాన్ని ఆచరించేవారు, ఎల్లప్పుడు భార్యాపుత్రులతో, మనుమలతో కలిసి ఆనందంగా జీవించేవారు.

19. **क्षत्रं ब्रहममुखं चासीद्वैश्याः क्षत्रमनुव्रताः ।**
**शूद्राः स्वधर्मनिरताः त्रीन् वर्णानुपचारिणः ॥**
**(క్షత్రం బ్రహ్మముఖం చాసీ ద్వైశ్యాః క్షత్ర మనువ్రతాః**
**శూద్రాః స్వధర్మనిరతాః త్రీన్ వర్ణానుపచారిణః)**

| | | |
|---|---|---|
| क्षत्रं | = | క్షత్రియజాతి |
| ब्रहममुखं | = | బ్రాహ్మణ వచనములను అనుసరించునదిగా |
| आसीत् | = | ఉండెను |
| वैश्याः | = | వైశ్యులు |
| क्षत्रं | = | క్షత్రియకులమును |
| अनुव्रताः | = | అనుసరించువారు |
| शूद्राः | = | శూద్రులు |
| त्रीन् वर्णान् | = | మిగిలిన మూడు వర్ణములను (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులను) |
| उपचारिणः | = | సేవించుచున్నవారై |
| स्वधर्मनिरताः | = | తమ ధర్మమునందు ఆసక్తి గలవారు |

తాత్పర్యము : దశరధుని రాజ్యపాలన కాలములో క్షత్రియులు బ్రాహ్మణ వచనమును అనుసరించుచుండెడివారు. వైశ్యులు క్షత్రియులను అనుసరించెడివారు. శూద్రులు స్వధర్మమునందు ఆసక్తి గలవారై మిగిలిన మూడు వర్ణముల వారిని సేవించెడివారు.

20. **सा तेनेक्ष्वाकुनाथेन पुरी सुपरिरक्षिता ।**
**यथा पुरस्तान्मनुना मानवेन्द्रेण धीमता ॥**

(సా తేనేక్ష్వాకునాథేన పురీ సుపరిరక్షితా
యథా పురస్తా న్మనునా మానవేంద్రేణ ధీమతా)

| | | |
|---|---|---|
| पुरस्तात् | = | పూర్వము |
| सा पुरी | = | ఆ అయోధ్యానగరము |
| मानवेन्द्रेण | = | మానవులకు ప్రభువైన |
| धीमता | = | బుద్ధిశాలియైన |
| मनुना | = | మనువుచేత |
| यथा | = | ఏ విధముగా |
| सुपरिरक्षिता | = | పరిపాలించబడినదో (అట్లే) |
| इक्ष्वाकुनाथेन | = | ఆ ఇక్ష్వాకు నాధుడైన దశరధునిచే (పాలించబడినది) |

తాత్పర్యము : అసాధారణమైన బుద్ధిశాలి, మొట్టమొదటి మానవ ప్రభువైన మనువుచే ఆ అయోధ్యానగరమెట్లు పరిరక్షించబడినదో అట్లే ఇక్ష్వాకు వంశీయుడైన దశరధ మహారాజుచే కూడ పరిరక్షించబడెను.

21. **योधानामग्निकल्पानां पेशलाना ममर्षिणाम् ।**
**संपूर्णा कृतविद्यानां गुहा केसरिणामिव ॥**

(యోధానా మగ్నికల్పానాం పేశలానా మమర్షిణామ్
సంపూర్ణా కృతవిద్యానాం గుహా కేసరిణా మివ)

| | | |
|---|---|---|
| अग्निकल्पानां | = | అగ్నితో సమానులైన |
| पेशलानां | = | సున్నితమైన స్వభావం కల |
| अमर्षिणाम् | = | పరాభవమును సహింపనివారు |
| कृतविद्यानां | = | విద్యావంతులైన |
| योधानां | = | యోధులతో |
| सम्पूर्णा | = | నిండియున్న అయోధ్య |
| केसरिणां | = | సింహములతో కూడిన |
| गुहा इव | = | గుహవలె (ఉన్నది) |

తాత్పర్యము : అగ్నితో సమానమైన శౌర్యముగల, సున్నితమైన స్వభావము కల, పరాభవమును సహింపని, విద్యావంతులైన యోధులతో నిండియున్న అయోధ్య సింహములతో కూడిన గుహవలె ఉన్నది.

22. **काम्भोजविषये जातैर्बाह्लीकैश्च हयोत्तमैः ।**
**वनायुजैर्नदीजैश्च पूर्णा हरिहयोत्तमैः ॥**

(కాంభోజవిషయే జాతైః బాహ్లీకైశ్చ హయోత్తమైః
వనాయుజై ర్నదీజైశ్చ పూర్ణా హరిహయోత్తమైః)

| | | |
|---|---|---|
| काम्भोजविषये | = | కాంభోజదేశమునందు |
| जातैः | = | పుట్టిన |
| बाह्लीकैः | = | బాహ్లికదేశము నందు పుట్టిన |
| वनायुजै | = | వనాయు దేశమునపుట్టిన |
| नदीजैः | = | సింధూనదీ తీరమున పుట్టిన |
| हरिहयोत्तमैः | = | దేవేంద్రుని యొక్క ఉచ్చైఃశ్రవము వలె ఉత్తమమైన |
| हयोत्तमैः | = | మేలు జాతి గుఱ్ఱములతో |
| पूर्णा | = | నిండియున్నది |

తాత్పర్యము : కాంభోజ, బాహ్లిక, వనాయు, సింధు దేశములయందు పుట్టిన, దేవేంద్రుని యొక్క ఉచ్చైఃశ్రవము వలె శ్రేష్ఠమైన గుఱ్ఱములతో అయోధ్యా నగరము నిండియున్నది.

23. **विन्ध्यपर्वतजैर्मत्तैः पूर्णा हैमवतैरपि ।**
**मदान्वितैरतिबलैर्मातङ्गैः पर्वतोपमैः ॥**

(వింధ్యపర్వతజైర్మత్తైః పూర్ణా హైమవతై రపి
మధాన్వితై రతిబలై ర్మాతంగైః పర్వతోపమైః)

| | | |
|---|---|---|
| विन्ध्यपर्वतजै | = | వింధ్య పర్వతముపై జన్మించినవి |
| हैमवतैः अपि | = | హిమాలయముపై పుట్టినవి |
| अतिबलैः | = | మిక్కిలి బలము కలిగినవి |
| पर्वतोपमैः | = | పర్వతమువలె పెద్ద శరీరము కలిగినవి |
| मदान्वितैः | = | మదజలముతో కూడిన |
| मत्तैः | = | మదించిన |
| मातङ्गैः = | = | ఏనుగులతో (నిండియున్నది) |

తాత్పర్యము : ఆ అయోధ్యా నగరము వింధ్యపర్వతమున జన్మించిన, హిమాలయముపై జన్మించిన, మిక్కిలి బలము కల, పర్వతమును బోలిన శరీరము కల మదించిన ఏనుగులతో నిండియున్నది.

24. **ऐरावतकुलीनैश्च महापद्मकुलैस्तथा ।**
**अञ्जनादपि निष्पन्नैर्वामनादपि च द्विपैः ॥**

(ఐరావత కులీనైశ్చ మహాపద్మకులై స్తథా
అంజనా దపి నిష్పన్నైర్వామనా దపి చ ద్విపైః)

| | | |
|---|---|---|
| ऐरावतकुलीनैः | = | ఇంద్రుని వాహనమైన ఐరావతము యొక్క కులము నందు జన్మించిన |
| महापद्मकुलैः | = | పుండరీకమను ఏనుగు కులమునందు పుట్టిన |
| तथा | = | అట్లే |
| अञ्जनात् अपि | = | అంజనమను ఏనుగు జాతి నుండి |
| अपि च | = | మరియు |
| वामनात् | = | వామనమను ఏనుగు వంశమునుండి |

| | | |
|---|---|---|
| निष्पन्नै: | = | పుట్టిన |
| द्विपै: | = | ఏనుగులతో (నిండిఉన్నది) |

తాత్పర్యము : అయోధ్యానగరమంతయు ఐరావతము, పుండరీకము, అంజనము, వామనము అను ఏనుగు జాతులలో జన్మించిన ఏనుగులతో నిండియున్నది.

25. भद्रैर्मन्द्रैर्मृगैश्चैव भद्रमन्द्रमृगैस्तथा ।
भद्रमन्द्रै भद्रमृगै मृगमन्द्रैश्च सा पुरी
नित्यम[illegible]: सदा पूर्णा नागैरचल सन्निभै: ॥

(భద్రై ర్మంద్రై ర్మృగైశ్చైవ భద్రమంద్రమృగై స్తథా ।
భద్రమంద్రై ర్భద్రమృగై ర్మృగమంద్రైశ్చ సా పురీ ॥
నిత్యమత్తైః సదా పూర్ణా నాగై రచలసన్నిభైః)

| | | |
|---|---|---|
| नित्यम[illegible]: | = | ఎల్లప్పుడు మదించిన |
| अचलसन्निभै: | = | పర్వతమును బోలిన |
| भद्रै: | = | భద్రజాతికి చెందిన |
| मन्द्रै: | = | మంద్ర జాతికి చెందిన |
| मृगै: | = | మృగజాతికి చెందిన |
| भद्रमन्द्रमृगै: | = | భద్రమంద్ర మృగయను (జాతుల సాంకర్యముచే జనించిన) |
| नागै: | = | ఏనుగులచేత |
| सा पुरी | = | ఆ నగరము |
| सदा | = | ఎల్లప్పుడు |
| पूर्णा | = | నిండియుండెను |

తాత్పర్యము : ఎల్లప్పుడు మదించినవై పర్వతముల వలె నున్న భ&రదములు, మంద్రములు, మృగములు అను మూడు జాతుల ఏనుగులు మరియు భద్రమంద్రములు, భద్రమృగములు, మృగ మంద్రములు అను ద్విజాతి సాంకర్యముకల ఏనుగులు, భద్ర మంద్ర మృగములనెడు మూడు జాతుల సాంకర్యముకల ఏనుగులతో అయోధ్యానగరము నిండియుండెను.

26. सा योजने च द्वे भूय: सत्यनामा प्रकाशते ।
यस्यां दशरथो राजा वसन् जगदपालयत् ॥

(సా యోజనే చ ద్వే భూయః సత్యనామా ప్రకాశతే
యస్యాం దశరథో రాజా వసన్ జగ దపాలయత్)

| | | |
|---|---|---|
| यस्यां | = | ఏ అయోధ్యానగరమునందు |
| दशरथो राजा | = | దశరథమహారాజు |
| वसन् | = | నివసించుచూ |
| जगत् | = | ప్రపంచమును |
| अपालयत् | = | పాలించెనో |
| सा | = | ఆ అయోధ్యానగరము |
| भूय: | = | మరల |

द्वे योजने = రెండు యోజనముల దూరము వరకు

सत्यनामा = అయోధ్య అను పేరును సార్థకము చేసికొనుచున్నదై

(శత్రువులు ముట్టడించుటకు సాధ్యము కానిదై)

प्रकाशते = ప్రకాశించుచున్నది

తాత్పర్యము : దశరథమహారాజు ఏ అయోధ్యానగరమునందు నివసించుచూ, లోకమును పరిపాలించెనో, ఆ అయోధ్యానగరము రెండు యోజనముల దూరము వరకు శత్రువులు ముట్టడించుటకు సాధ్యము కానిదై అయోధ్య అను తన పేరును సార్థకము చేసికొనుచున్నది.

27. तां पुरीं स महातेजा: राजा दशरथो महान् ।
शशास शमितामित्रो नक्षत्राणीव चन्द्रमा: ॥
(తాం పురీం స మహాతేజా రాజా దశరథో మహాన్
శశాస శమితామిత్రో నక్షత్రాణీవ చంద్రమా:)

महातेजा: = గొప్ప తేజస్సు కల

महान् = గొప్పవాడైన

राजा दशराथो = దశరథమహారాజు

शमितामित्र: = అణచబడిన శత్రువులు గలవాడై

चन्द्रमा: = చంద్రుడు

नक्षत्राणीव: = నక్షత్రములను వలె

तां पुरी = ఆ అయోధ్యను

शशास = పరిపాలించెను

తాత్పర్యము : తేజోవంతుడైన ఆ దశరథమహారాజు శత్రువులను అణచి చంద్రుడు నక్షత్రములను పాలించినట్లుగా అయోధ్యానగరమును పరిపాలించెను.

28. तां सत्यनामां दृढतोरणार्गलां
गृहैर्विचित्रैरुपशोभितां शिवाम्।
पुरीमयोध्यां नृसहस्रसंकुलां
शशास वै शक्रसमो महीपति: ॥
(తాం సత్యనామాం దృఢతోరణార్గళం
గృహై ర్విచిత్రై రుపశోభితాం శివామ్
పురీ మయోధ్యాం నృసహస్ర సంకులాం
శశాస వై శక్రసమో మహీపతి:)

शक्रसम: = దేవేంద్రునితో సమానుడైన

महीपति: = దశరథమహారాజు

सत्यनामां = సార్థకనామము కల

दृढतोरणार्गलां = దృఢమైన ద్వారము కల

विचित्रैः = విచిత్రమైన
गृहैः = గృహములతో
उपशोभिताम् = ప్రకాశించుచున్న
शिवाम् = శుభప్రదమైన
नृसहस्र संकुलां = వేలకొలది మనుష్యులతో నిండియున్న
पुरीं = ఆ అయోధ్యాపురమును
शशास = పరిపాలించెను

తాత్పర్యము : దేవేంద్రునితో సమానుడైన దశరథమహారాజు సార్థకనామము కలిగిన, దృఢమైన ద్వారములు కల, విచిత్రమైన గృహములతో శోభించుచున్న, వేలకొలది మనుష్యులతో నిండియున్న మంగళప్రదమైన అయోధ్యానగరమును పరిపాలించెను.

## 1-1-4 పాఠ్యభాగ సారాంశం

### వ్యాసరూప ప్రశ్న

**दशरथस्य राज्ये प्रजानां स्थितिं विवृणुत ।**

**(దశరథుని రాజ్యములో ప్రజల స్థితిని వివరింపుము)**

కవి పరిచయం: దశరథుని రాజ్యపాలన: వేదములు తెలిసినవాడు, అందరినీ వశపరచుకొనువాడు, ముందుచూపుగలవాడు, తేజోవంతుడు, పట్టణవాసులకు, పల్లెప్రజలకు ప్రియమైన వాడు అయిన దశరథమహారాజు అయోధ్యానగరమునందు రాజ్యపాలనము చేయుచుండెను. ఇక్ష్వాకు వంశమున గొప్పవాడు, ధర్మము నాచరించువాడు, ఇంద్రియనిగ్రహము కలవాడు అయిన దశరథుడు గొప్ప ప్రసిద్దిని పొంది యుండెను. శత్రువులను సంహరించినవాడు, గొప్ప ఐశ్వర్యము కలవాడు, సామంతులనుండి సంపదలను గ్రహించినవాడు ఐన దశరథుడు ఇంద్ర, కుబేరులతో సమానముగా ప్రకాశించుచుండెను.

మరియు దశరథుడు మనువువలె లోకమును రక్షించుచూ, ఇంద్రుడు అమరావతిని పరిపాలించునట్లుగా అయోధ్యను పరిపాలించుచుండెను.

అయోధ్యలో ప్రజలజీవనము:- అయోధ్యానగరము నందు ప్రజలు ధర్మాత్ములు, అనేక శాస్త్రములు చదివినవారు, తమకు గల సంపదలతో సంతృప్తి చెందినవారు, సత్యమును పలుకువారును అయి సంతోషముతో జీవించుచుండిరి. కోరికలు నెరవేరని వాడు, గోవులు, అశ్వములు, ధనధాన్యములు లేనివాడు ఆ నగరమున ఒక్కడు కూడ లేకుండెను. అచ్చట కాముకుడు, లోభి, క్రూరుడు, విద్యావిహీనుడు, నాస్తికుడు చూచుటకు కూడ కనిపించడు. అయోధ్యలోని స్త్రీ పురుషులందరు ధర్మమును అనుసరించుచు ఇంద్రియ నిగ్రహము కలిగి శీలస్వభావములచే ప్రకాశించు మహర్షులవలె నిర్మలమైయుండిరి.

ఆ నగరమున కర్ణాభరణములు లేనివాడు, శిరోభూషణములు లేనివాడు, పుష్పమాలలు ధరింపనివాడు, శరీరమునకు సుగంధలేపనములు పూసుకొననివాడు లేకుండెను. రుచికరమైన ఆహారమును భుజించని వాడు, దానము చేయనివాడు, భుజాలంకారములు ధరించనివాడు, కంకణములు ధరించనివాడు అచ్చట కనబడుటలేదు.

అయోధ్యలో ప్రజలు నిత్యము అగ్నికార్యము నాచరించుచూ, యాగములు చేయుచుండిరి. అల్పబుద్ధి కలవాడు, దొంగ, వర్ణసంకరము

చేయువాడు ఆ రాజ్యమున లేకుండిరి.

బ్రాహ్మణులు తమ విధిని నిర్వర్తించుచూ, ఇంద్రియ నిగ్రహము కలవారై దానము, అధ్యయనము చేయుచుండిరి. దానమును స్వీకరించు విషయమున నిగ్రహము కలిగి యుండెడివారు.

దశరథుని పరిపాలనా సమయంలో నాస్తికుడు, అసత్యవాది, విద్యాహీనుడు, అసూయాపరుడు ఒక్కడు కూడ లేకుండెను. అందరు వేద వేదాంగములు చదువుచు, దానములు చేయుచు దైన్యము లేని వారై యుండిరి. అచ్చట స్త్రీ పురుషులందరు సౌభాగ్యసంపదలతో తులతూగుచూ, సౌందర్యముతో శోభించుచూ రాజభక్తి కలవారుగా నుండిరి. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణముల వారు అతిథులను సత్కరించుచూ, కృతజ్ఞతాభావము, దానగుణము కలిగియుండిరి. అయోధ్యలోని జనులందరూ దీర్ఘాయుర్దాయము కలిగి, సత్యమును పలుకుచు, తమ స్త్రీలతో, పుత్రపౌత్రులతో సుఖముగా జీవించెడివారు.

క్షత్రియులు బ్రాహ్మణులను, వైశ్యులు క్షత్రియులను అనుసరించెడివారు. శూద్రులు బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య వర్ణాలవారిని సేవిస్తూ తమ ధర్మమునందే ఆసక్తి కలిగి యుండెడివారు. పూర్వము మనువు అయోధ్యానగరాన్ని పరిరక్షించినట్లే ఇక్ష్వాకు వంశీయుడైన దశరథమహారాజు ఆ నగరాన్ని పరిపాలించాడు.

అయోధ్యానగర వర్ణన: అగ్ని సమానులైన, పరాభవాన్ని సహింపలేని యోధులతో నిండి ఉన్న ఆ నగరం సింహాలతో నిండిన గుహవలె ఉంది. కాంభోజాది అనేక దేశాల్లో జన్మించిన గుర్రములతోను, ఐరావత, పుండరీక, అంజన, వామనాది అనేక జాతులలో జన్మించిన ఏనుగులతోను అయోధ్యనగరమంతా నిండి ఉంది.

దశరథమహారాజు అయోధ్యను రాజధానిగా చేసికొని లోకాన్నంతా పరిపాలించాడు. ఆ నగరం ఆయన పాలనలో రెండు యోజనాల దూరం వరకూ శత్రువుల ముట్టడికి సాధ్యము కానిదై తన పేరును సార్ధకం చేసుకొంది. చంద్రుడు నక్షత్రాలను పాలించునట్లుగా అయోధ్యానగరమును పరిపాలించెను.

## సందర్భసహిత వ్యాఖ్యలు

**1. धनैश्च संचयैश्चान्यैः शक्रवैश्रवणोपमः ।**

పరిచయము: ఈ వాక్యము వాల్మీకి మహర్షిచే రచించబడిన రామాయణములోని బాలకాండయందున్న ఆరవ సర్గనుండి గ్రహించబడిన 'दशरथस्य राज्यपालनम्' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము: దశరథమహారాజు యొక్క సంపదను గూర్చి వర్ణించు సందర్భమున కవి పలికిన వాక్యమిది

వాక్యార్థము: ధనముతోను, ఇతర మార్గముల ద్వారా పోగు చేసిన దానితోను అతడు ఇంద్రునితో, కుబేరునితోను సమానుడు.

వివరణ: దశరథమహారాజు తనకు గల ధనముతోను, ప్రజలనుండి పన్నులరూపమున, సామంతులనుండి కప్పముగను గ్రహించిన సంపదతోను ఇంద్ర, కుబేరులతో సమానముగా ప్రకాశించుచుండెనని భావము.

**2. उदिता: शीलवृ[illegible]यां महर्षय इवामला: ।**

పరిచయము: ఈ వాక్యము వాల్మీకి మహర్షిచే రచించబడిన రామాయణములోని బాలకాండయందున్న ఆరవ సర్గనుండి గ్రహించబడిన 'दशरथस्य राज्यपालनम्' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము: దశరథుని పరిపాలనలోని ప్రజల ఔన్నత్యమును గూర్చి వర్ణించు సందర్భము లోనిది.

వాక్యార్థము: శీలము, సత్ప్రవర్తన కలవారై మహర్షులవలె నిర్మలముగా నుండిరి.

వివరణ: అయోధ్యలోని ప్రజలు మంచి స్వభావము, సత్ప్రవర్తన కలిగి మహర్షులవలె పవిత్రమైన జీవనము గడుపుచుండిరని భావము.

3. दानाध्ययनशीलाश्य संयताश्च प्रतिग्रहे ।

పరిచయము: ఈ వాక్యము వాల్మీకి మహర్షిచే రచించబడిన రామాయణములోని బాలకాండయందున్న ఆరవ సర్గనుండి గ్రహించబడిన दशरथस्य राज्यपालनम् అను పాఠ్యభాగములోనిది.

సందర్భము: దశరథమహారాజు పరిపాలనా కాలములో అయోధ్యలోని ప్రజలను వర్ణించు సందర్భమున అచ్చటి బ్రాహ్మణులయొక్క ఔన్నత్యమును వర్ణించుచూ కవి ఈ వాక్యము పలికెను.

వాక్యార్థము: దానము, అధ్యయనము చేయు స్వభావము గలవారై దానమును స్వీకరించు విషయమున నిగ్రహము కలవారై యుండిరి.

వివరణ: అయోధ్యలోని బ్రాహ్మణులు దానము చేయు స్వభావము కలవారై వేదాధ్యయనము చేయుచుండిరి. ఇతరులనుండి దానము స్వీకరించు విషయమున మాత్రము ఉచితానుచితములు కలిగి నిగ్రహములతో ప్రవర్తించెడువారని భావము.

4. यथा पुरस्तान्मनुना मानवेन्द्रेण धीमता ।

పరిచయము: ఈ వాక్యము వాల్మీకి మహర్షిచే రచించబడిన రామాయణములోని బాలకాండయందున్న ఆరవ సర్గనుండి గ్రహించబడిన दशरथस्य राज्यपालनम् అను పాఠ్యభాగములోనిది.

సందర్భము: దవరతుని యొక్క పరిపాలనను వర్ణించుచూ కవి పలికిన వాక్యమిది

వాక్యార్థము: పూర్వము ప్రజ్ఞాశాలియైన మానవులకు ప్రభువైన మనువుచే పరిపాలించబడిన విధముగా.....

వివరణ: పూర్వము మానవులకు ప్రభువైన మనువు ఎట్లు ప్రజారంజకముగా రాజ్యపాలనము చేసెనో అట్లే దశరథమహారాజు కూడ ప్రజలు సంతోషించునట్లు పరిపాలించెనని భావము.

5. नक्षत्राणीव चन्द्रमा: ।

పరిచయము: ఈ వాక్యము వాల్మీకి మహర్షిచే రచించబడిన రామాయణములోని బాలకాండయందున్న ఆరవ సర్గనుండి గ్రహించబడిన दशरथस्य राज्यपालनम् అను పాఠ్యభాగములోనిది.

సందర్భము: దశరథుని రాజ్యపాలనమును వర్ణించుచూ కవి పలికిన వాక్యమిది

వాక్యార్థము: చంద్రుడు నక్షత్రములను (పాలించునట్లు) వలె

వివరణ: నక్షత్రములకు ప్రభువగు చంద్రుడు నక్షత్రములను పరిపాలించిన విధముగా తేజోవంతుడగు దశరథమహారాజు అయోధ్యపుర ప్రజలను పరిపాలించెనని భావము.

**ఉపయుక్త గ్రంథములు:**


1. శ్రీ మద్రామాయణమ్ (తిలక వ్యాఖ్యాన సహితం)
2. సంస్కృత సాహిత్య చరిత్ర (సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి)
3. అమరకోశము
4. శబ్ద రత్నాకరము - బహుజనపల్లి సీతారామాచార్యులు



రచయిత

**డా॥ దీవి నరసింహ దీక్షిత్**

రీడర్, సంస్కృత విభాగం

హిందూకళాశాల, గుంటూరు

# विदुरनीतय:

## वेदव्यासमहर्षि:

## విషయసూచిక

| | |
|---|---|
| 1-2-0 | మహాభారత పరిచయము |
| 1-2-1 | విదురనీతి పరిచయము |
| 1-2-2 | శ్లోక వ్యాఖ్యానము - పండిత లక్షణములు |
| 1-2-3 | శ్లోక వ్యాఖ్యానము - మూర్ఖ లక్షణములు |
| 1-2-4 | కొన్ని పదములకు విశేష వివరణ |
| 1-2-5 | సన్ధి కార్యములు |
| 1-2-6 | సమాస కార్యములు |
| 1-2-7 | సందర్భ వాక్యములు |
| 1-2-8 | అనుచ్ఛేద ప్రశ్నలు |
| 1-2-9 | నిబంధ ప్రశ్నలు |

## द्वितीय : पाठ :

## विदुरनीतय:

1-2-0 పరిచయం

**మహాభారత పరిచయము :**

ఈ పాఠ్యభాగము మహాభారతములోని ఉద్యోగపర్వము నుండి గ్రహించబడింది. మహాభారతము నందు ఎక్కువగా 'అనుష్టుప్' చందస్సు ఉపయోగించబడినది. మహాభారతము కృష్ణద్వైపాయనుడను వ్యాసమహర్షిచే రచింపబడెను. కౌరవపాండవయుద్ధ వర్ణన పరమైన మహాభారతము అనేక అధ్యాయములతో ఉపాఖ్యానములతో గాథలతో కూడినదై, ధర్మార్థకామమోక్షములను విపులముగ వివరించుచున్న మనోహర మహాకావ్యము. మహాభారతమునందిట్లు చెప్పబడినది. "భరతవంశశ్రేష్ఠుడా ! ధర్మ అర్థకామమోక్షములను గురించి భారతమునందేమి చెప్పబడెనో అదే ఇతర గ్రంథముల యందు ఉన్నది. ఇందు లేనిదేదియూ ఇతరగ్రంథముల యందు కూడ లేదు".

మహాభారతము నందు 18 పర్వములున్నవి. అవి వరుసగా ఆది-సభా-వన-విరాట్-ఉద్యోగ-భీష్మ - ద్రోణ - కర్ణ - శల్య - సౌప్తిక - స్త్రీ - శాన్తి - అను శాసన - అశ్వమేధ - ఆశ్రమవాస - మౌశల - మహాప్రాస్థానిక - స్వర్గారోహణపర్వములు. మహాభారతమున సుమారు లక్ష శ్లోకములు కలవు.

**1-2-1 విదురనీతి పరిచయము -**

ధర్మాన్ని ప్రతిపాదించు గ్రంథములలో మహాభారతము చాల గొప్ప కావ్యము. ధర్మమనగా కర్తవ్యము. మహాభారతమున సందర్భమునను సరించి ఇతరనీతి గ్రంథముల సంగ్రహణము లభించుచున్నది. వాటిలో మహాత్ముడైన విదురుని ఉపదేశము 'విదురనీతి' అను పేరుతో ప్రసిద్ధమైనది. ఈ నీతి శాస్త్రమున రాజ తన్త్రసిద్ధాంతములతో బాటు నీతి విషయములైన ఉపదేశములు కూడ కలవు.

12 సంవత్సరముల అజ్ఞాతవాసము పిదప ధర్మానుసారముగ రాజ్యమున తమ భాగమును పొందుటకు పాండవులు యుద్ధ ప్రయత్నములో యున్నారని విని ధృతరాష్ట్రుడు ధర్మాధర్మములను తెలుసుకొనుటకై సంజయుని శ్రీకృష్ణునివద్దకు పంపెను. పాండవుల పక్షమునందే ధర్మము కలదని ప్రతిపాదించిన శ్రీకృష్ణుని మాటలను సంజయుడు ధృతరాష్ట్రునకు ఉన్నది ఉన్నట్లుగా నివేదించెను. అప్పుడు సంజయునిమాటలచే బాధనొందిన ధృతరాష్ట్రుడు మహాత్ముడైన విదురుని ఆహ్వానించి ఈ విధముగా పలికెను. 'సోదరా ! నీవు ధర్మార్థములందు నేర్పరివి. నిద్రలేమిచే దహించుకుపోతున్న నాకు శ్రేయస్కరమైన విషయమును తెలియజేయుము' అప్పుడు ధృతరాష్ట్ర విదురుల మధ్య జరిగిన సంభాషణమే 'విదురనీతి'గా ప్రసిద్ధి నొందినది. విదురనీతిలో ప్రథమాధ్యాయమున ధృతరాష్ట్రునికై విదురుడు ఉపదేశించిన పండిత లక్షణములు, మూర్ఖలక్షణములను భాగము ఈ పాఠ్యభాగమున గ్రహించబడెను.

## శ్లోక వ్యాఖ్యానము

**1-2-2**

**పండిత లక్షణములు**

1. आत्मज्ञानं समारम्भस्तितिक्षा धर्मनित्यता ।
यमर्था न्नापकर्षन्ति स वै पण्डित उच्यते ॥
(ఆత్మజ్ఞానం సమారంభస్తితిక్షా ధర్మనిత్యతా,
యమర్థాన్నాపకర్షన్తి స వై పండిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : आत्मज्ञानं = తన వాస్తవిక స్వరూప జ్ఞానము, समारम्भ: కర్యముల నారంభించుట, तितिक्षा = దుఃఖమును సహించగల ఓర్పు, धर्मनित्यता = ధర్మము నందు స్థిరముగ యుండుట, అను ఈ గుణములు यं = ఏ మనుష్యుని, अर्थात् = పురుషార్థము నుండి न अपकर्षन्ति దూరము చేయవో स:वै = అతడే पण्डित: పండితుడని, उच्यते = చెప్పబడును.

తాత్పర్యము : ఆత్మజ్ఞానము, పురుషప్రయత్నము, సహనము, ధర్మనిరతి అను గుణములు ఎవనిని పురుషార్థములనుండి దూరము చేయవో అతడే పండితుడు.

సారాంశము : తన సామర్థ్యమును ప్రయత్నమును సహనమును ధర్మనిష్ఠను ధర్మార్థ కామ మోక్షములనెడు చతుర్విధ పురుషార్థములకు అన్వయించి జీవించువాడే జ్ఞాని.

2. निषेवते प्रशस्तानि निन्दितानि न सेवते ।
अनास्तिक: श्रद्दधान: एतत् पण्डितलक्षणम् ॥
(నిషేవతే ప్రశస్తాని నిందితాని న సేవతే,
అనాస్తికః శ్రద్ధధాన ఏతత్ పండిత లక్షణమ్)

ప్రతిపదార్థము : प्रशस्तानि = సత్కర్మలను, निषेवते = ఆచరించును. निन्दितानि = నింద్యమైన పనులను न सेवते = చేయడు. अनास्तिक: = నాస్తికత్వము లేనివాడు (వేదధర్మము నంగీకరించు వాడు) श्रद्दधान: = శ్రద్ధ కలిగి యుండువాడు. एतत् = ఈ గుణములు కలిగియుండుట पण्डित लक्षणं = పండితుని లక్షణము.

తాత్పర్యము : ఎవడు సత్కర్మలను ఆచరించునో, దుష్కర్మలను విడుచునో, వేదధర్మము ననుసరించునో కార్యములందు శ్రద్ధ వహించునో అతడే పండితుడు.

సారాంశము : సత్కర్మాచరణము, దుష్కర్మ త్యాగము, ఆస్తికబుద్ధి, కార్యములయందు శ్రద్ధ కలవాడు జ్ఞాని.

3. क्रोधो हर्षश्च दर्पश्च ह्रीस्त[illegible]भो मान्यमानिता ।
यमर्थान्नापकर्षन्ति स वै पण्डित उच्यते ॥

(క్రోధో హర్షశ్చ దర్పశ్చ హ్రీః స్తంభో మాన్య మానితా
యమర్థాన్నా పకర్షన్తి స వై పండిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : क्रोध: = కోపము, हर्ष:च = సంతోషమున్ను दर्प: च = గర్వము మరియు, ह्री: = సిగ్గు, स्त[illegible]भ: ఉద్దండత मान्यमानिता = తనను తానుగా గొప్పగా భావించు కొనుట यं = ఎవనిని, अथर्ति = పురుషార్థము నుండి अपकर्षन्ति = దూరము చేయుట లేదో, स:वै = అతడే, पण्डित: = పండితుడని, उच्यते = చెప్పబడుచున్నాడు.

తాత్పర్యము : కోపము, సంతోషము, గర్వము, సిగ్గు, ఉద్దండత, తనను తాను గొప్పవానిగా భావించుకొనుట అను లక్షణములు ఎవనిని పురుషార్థముల నుండి దూరము చేయవో వాడే పండితుడు.

సారాంశము : కోపము మోదము బిడియము, తీక్ష్ణస్వభావము, ఆత్మోత్కర్ష వలన పురుషార్థమునుండి భ్రష్టుడు కాని వాడే జ్ఞాని.

4. यस्य कृतं न जानन्ति मन्त्रं वा मन्त्रितं परे ।
कृतमेवास्य जानन्ति स वै पण्डित उच्यते ॥

(యస్య కృత్యం న జానన్తి మన్త్రం వా మన్త్రితం పరే,
కృతమేవాస్య జానన్తి స వై పండిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : यस्य = ఎవనియొక్క, कृत्यं = పనిని, मन्त्रितं = రహస్యముగా చేయబడిన मन्त्रं वा = ఆలోచనను కాని, परे = ఇతరులు नजानन्ति = తెలుసుకొనలేక పోవుచున్నారో अस्य = ఇతనియొక్క कृतं एव = చేసిన పనిని మాత్రమే जानन्ति = తెలుసుకొనుచున్నారో सवै = అతడే पण्डित: = పండితుడని उच्यते = చెప్పబడుచున్నాడు.

తాత్పర్యము : ఎవని ప్రయత్నములు రహస్యమంతనములు ఇతరులు తెలుసుకొనగలుగుచున్నారో అతడే పండితుడు.

సారాంశము : ఫలానుమేయములైన కార్యములు కలవాడే జ్ఞాని. అనగా కార్యములు పూర్తి అయిన పిదపనే ఇతరులు తెలుసుకొన గలుగునట్లు కార్యముల నాచరించవలెను.

5. यस्य कृत्यं न विघ्नन्ति शीतमुष्णं भयं रति:
समृद्धिरसमृद्धिर्वा स वै पण्डित उच्यते ॥

(యస్య కృత్యం న విఘ్నంతి శీతముష్ణం భయం రతిః
సమృద్ధిరసమృద్ధిర్వా స వై పణ్డిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : यस्य = ఎవనియొక్క, कृत्यं = కార్యమును शीतं = చలి, उष्णं = వేడి, भयं = భయము, रति: = అనురాగము, समृद्धि: = సంపద, असमृद्धि:वा = దారిద్ర్యము కాని, न विघ्नन्ति = ఆటంకపరచవో, स:वै = అతడే पण्डित: = పండితుడని, उच्यते = చెప్పబడును.

తాత్పర్యము : శీతోష్ణములు, భయానురాగములు సంపద దారిద్ర్యములు ఎవని కార్యములను ఆటంకపరచలేవో అతడే పండితుడు.

సారాంశము : శీతోష్ణాదులకు చలించక కార్యదీక్ష వహించువాడే జ్ఞాని.

6. यस्य संसारिणी प्रज्ञा धर्मार्थावनुवर्तते ।
कामादर्थं वृणीते य: स वै पण्डित उच्यते ॥
(యస్య సంసారిణీ ప్రజ్ఞా ధర్మార్థా వమువర్తతే
కామా దర్థం వృణీతే యః స వై పణ్డిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : यस्य = ఎవని యొక్క, संसारिणी = లౌకిక విషయముల యందు ఆసక్తిగల, प्रज्ञा = బుద్ధి, धर्मार्थों = ధర్మార్థములను, अनुवर्तते = అనుసరించునో य: = ఎవడు, कामात् = కామముకంటె, अर्थं = నాలుగవ పురుషార్థమైన, మోక్షమును वृणीते = కోరుచుండునో, सवै = అతడే पण्डित: = పండితుడని, उच्च्यते = చెప్పబడును.

తాత్పర్యము : ఎవని లౌకిక బుద్ధి ధర్మార్థములకు అనుగుణముగా ప్రవర్తించునో, ఎవడు కామముకంటె మోక్షమునే కోరునో అతడే పండితుడు.

సారాంశము : మన కోరికలు ధర్మార్థములననుసరించి ఉండవలెను. మనకు భోగేచ్ఛకంటే మోక్షేచ్ఛయందాసక్తి ఉండవలెను.

7. यथाश□त चिकीर्षन्ति यथाश□त च कुर्वते ।
न किञ्चिदवमन्यन्ते नरा: पण्डितबुध्दय: ॥
(యథాశక్తి చికీర్షన్తి యథాశక్తి చ కుర్వతే,
నకిఞ్చి దవమన్యన్తే నరాః పండిత బుద్ధయః)

ప్రతిపదార్థము : पण्डितबुद्धय: = వివేక పూర్ణులైన బుద్ధిమంతులైన, नरा: = మానవులు, यथाश□त = తమ శక్తి ననుసరించి, चिकीर्षन्ति = కర్మలను చేయ సంకల్పింతురు. यथाश□त च = తమశక్తికి తగినట్లుగనే कुर्वते = కర్మలను పరిపూర్ణముగ ఆచరింతురు. किञ्चित् = దేనినీ, न अवमन्यन्त् = నీచముగా భావించి పరిహసించరు.

తాత్పర్యము : వివేకపూర్ణ బుద్ధిమంతులైన మానవులు, తమశక్తికి తగినట్లుగానే కర్మలనాచరించ సంకల్పించెదరు. అటులనే సంకల్పించిన కర్మలను పరిపూర్ణముగా చేయుదురు. దేనినీ నీచముగా భావించి పరిహసించరు.

సారాంశము : శక్తికి తగిన ఆలోచన, ఆలోచనకు తగిన ఆచరణ. సర్వ వస్తు సమాదరణ జ్ఞాని లక్షణము.

8. क्षिप्रं विजानाति चिरं शृणोति विज्ञाय चार्थं भजते न कामात् ।
नासंपृष्टो व्युपयुं□ते परार्थे तत् प्रज्ञानं प्रथमं पण्डितस्य ॥
(క్షిప్రం విజానాతి చిరం శృణోతి విజ్ఞాయ చార్థం భజతే న కామాత్,
నాసంపృష్టో వ్యుపయుఙ్క్తే పరార్థే తత్ప్రజ్ఞానం ప్రథమం పణ్డితస్య)

ప్రతిపదార్థము : क्षिप्रं= వేగముగా, विजानाति = విషయమును గ్రహించును. चिरं = చాలాకాలము, शृणोति = వినును, च = మరియు अर्थं = విషయమును, विज्ञाय = తెలుసుకొని भजते = సేవించును కాని कामात् = కామమువలన, न = కాదు असंपृष्ट = అడగబడక, परार्थं = ఇతరులకొరకు न उपयुङ्□ते = తన శక్తిని ఉపయోగించడు. तत् = అటుల ప్రవర్తించుట पण्डितस्य = పండితుని యొక్క प्रथमं = మొదటి प्रज्ञानं = లక్షణము.

తాత్పర్యము : పండితుడైనవాడు ఏ విషయమునైనను మొదట ఓర్పుతో వినును, విని శీఘ్రముగా గ్రహించును. గ్రహించిన దానిని కర్తవ్యబుద్ధితో ఆచరించును. అయాచితముగ ఇతరుల విషయములలో తలదూర్చి తనశక్తిని వ్యర్థము చేసికొనడు. ఇదియే జ్ఞాని ముఖ్యలక్షణము.

సారాంశము : శ్రద్ధాశ్రవణము, శీఘ్రగ్రహణము, ధర్మాచరణము యోగ్యులకు సహాయమనునవి జ్ఞాని లక్షణములు.

9. नाप्राप्यमभिवाञ्छन्ति नष्टं नेच्छन्ति शोचितुम् ।
आपत्सु च न मुह्यन्ति नराः पण्डितबुध्दयः ॥
(నా ప్రాప్య మభివాంఛన్తి నష్టం నేచ్ఛన్తి శోచితుమ్,
ఆపత్సు చ న ముహ్యన్తి నరాః పణ్డితబుద్ధయః)

ప్రతిపదార్థము : पण्डितबुद्धयः = వివేచనా జ్ఞానము కల नराः = మానవులు, अप्राप्यं = పొందదగనిదానిని, न अभि वाञ्छन्ति = కోరరు, नष्टं = పోయిన దానిని గూర్చి, शोचितुं = చింతించుటకు, न इच्छन्ति = ఇష్టపడరు, आपत्सु = ఆపదలందు न मुह्यन्ति च = దుఃఖించరు.

తాత్పర్యము : వివేకవంతులు దుర్లభమైన దానిని కోరరు. పోయిన దానిని గూర్చి చింతించరు. కష్టములందు కలవరపడరు.

సారాంశము : దొరకని దానికై ప్రాకులాడకుండుట, పోయినదానికై విచారించకుండుట, కష్టాలలో కలవరపడ కుండుట జ్ఞాని లక్షణము.

10. निश्चित्य यः प्रक्रमते नान्तर्वसति कर्मणः ।
अवन्ध्यकालो वश्यात्मा स वै पण्डित उच्यते ॥
(నిశ్చిత్య యః ప్రక్రమతే నాన్తర్వసతి కర్మణః
అవన్ధ్యకాలో వశ్యాత్మా స వై పణ్డిత ఉచ్యతే)

ప్రతిపదార్థము : यः = ఎవడు, निश्चित्य = బాగుగ ఆలోచించి నిర్ణయించుకొని, प्रक्रमते = పనులను ప్రారంభించునో, कर्मणः = కార్యము యొక్క, अन्तः = మధ్యలో न वसति = నిలువడో, अवन्ध्यकालः = కాలమును వృథాపరచడో, वश्यात्मा = చిత్తమును స్వాధీనపరచుకొని ఉండునో, सवै = అతడే, पण्डितः = పండితుడని చెప్పబడును.

తాత్పర్యము : ఎవడు బాగుగా ఆలోచించి కార్యములనాచరించునో, ప్రారంభించిన పనులను మధ్యలో విడవడో-, కాలమును వృథాపరచడో ఇంద్రియ నిగ్రహములతో మెలుగునో అతడే పండితుడు.

సారాంశము : ఆలోచించి కార్యములు చేయుట, చేయుచున్న కార్యములను మధ్యలో విడవకుండుట, కాలమును వృథాపరచక సత్కర్మలనాచరించుట, ఇంద్రియ నిగ్రహము కలిగి యుండుట జ్ఞాని లక్షణములు.

11. आर्यकर्मणि रज्यन्ते भूतिकर्माणि कुर्वते ।
हितं च ना[illegible]यसूयन्ति पण्डिता भरतर्षभ ॥
(ఆర్యకర్మణి రజ్యన్తే భూతికర్మాణి కుర్వతే,
హితం చ నాభ్యసూయన్తి పణ్డితా భరతవర్షభ.)

ప్రతిపదార్థము : भरतर्षभ = భరతవంశశ్రేష్ఠుడవైన ఓ ధృతరాష్ట్ర! पण्डिताः = పండితులు, आर्यकर्मणि = శ్రేష్ఠకర్మలు చేయుట యందు रज्यन्ते = ఆనందపడుదురు, भूतिकर्माणि = ఉన్నత కార్యములను, कुर्वते = చేయుదురు. हितंच = మేలైన పనులను చేయువారిపై न अ[illegible]यसूयन्ति = దోషారోపణ చేయరు.

తాత్పర్యము : భరతర్షభ! పండితులు సత్కర్మలయందాసక్తి కలిగి, ఉన్నత కార్యముల నాచరించుచు, మేలైన కర్మల నాచరించువారిపై అసూయనొందకుండురు.

సారాంశము : సత్కర్మాసక్తి, ఉన్నతకార్యాచరణ, అనసూయత అనునవి పండితుని లక్షణములు.

12. न हृष्यत्यात्मस□माने नावमानेन तप्यते ।
गाङ्गो ह्रद इवाक्षो□यो यः स पण्डित उच्यते ॥
(న హృష్యత్యాత్మసంమానే నావమానేన తప్యతే,
గాఙ్గో హ్రద ఇవాక్షోభ్యో యఃస పణ్డిత ఉచ్యతే.)

ప్రతిపదార్థము : य : ఎవడు, आत्मस□माने = తనను సన్మానించినపుడు, नहृष्यति = పొంగిపోడో, अवमानेन = అవమానించినపుడు, न तप्यते = బాధనొందడో, गाङ्गः ह्रदः इव = గంగానదివలె, अक्षो□यः కల్లోలములేక నిశ్చలముగ ఉండునో, सः = అతడు, पण्डितः = పండితుడుగా చెప్పబడును.

తాత్పర్యము : ఎవడు తనను గౌరవించినప్పుడు పొంగిపోడో, అవమానించినపుడు క్రుంగిపోడో, నిరంతరం గంగానదివలె, నిశ్చలముగా ఉండునో అతడే పండితుడు.

సారాంశము : మానావమానములకు పొంగక క్రుంగక నిశ్చలముగ ఉండుట పండిత లక్షణము.

13. त□वज्ञः सर्वभूतानां योगज्ञः सर्वकर्मणाम् ।
उपायज्ञो मनुष्याणां नरः पण्डित उच्यते ॥
(తత్త్వజ్ఞః సర్వభూతానాం యోగజ్ఞః సర్వకర్మణామ్,
ఉపాయజ్ఞో మనుష్యాణాం నరః పణ్డిత ఉచ్యతే.)

ప్రతిపదార్థము : सर्वभूतानां = సర్వభూతముల యొక్క, तत्वज्ञः = యథార్థస్థితిని తెలిసిన, सर्वकर्मणां = అన్ని పనులలో योगज्ञः = నేర్పుకల, मनुष्याणां = మానవులలో, उपायज्ञः = సామాది చతుర్విధ ఉపాయముల నెఱిగిన, नरः = నరుడు, पण्डितः = పండితుడని, उच्यते = చెప్పబడును.

తాత్పర్యము : పంచభూతాత్మకములైన సర్వప్రాణుల నిజస్థితిని తెలిసినవాడును, సర్వకర్మలందును నేర్పు కలవాడును, సామదాన భేదదండములనెడు చతుర్విధ ఉపాయముల నెఱిగినవాడునగు మానవుడు పండితుడని చెప్పబడును.

సారాంశము : తత్త్వజ్ఞానము, కర్మకౌశలము, సామదాన భేద దండోపాయముల ప్రయోగ నైపుణ్యము పండితునకు సహజ సిద్ధములు.

14. प्रवृ□वाक् चित्रकथः ऊहवान् प्रतिभानवान् ।
आशु ग्रन्थस्य व□ताच यः स पण्डित उच्यते ॥
(ప్రవృత్తవాక్ చిత్రకథః ఊహవాన్ ప్రతిభానవాన్,
ఆశు గ్రన్థస్య వక్తా చ యః సపణ్డిత ఉచ్యతే.)

ప్రతిపదార్థము : यः = ఎవడు, प्रवृ□वाक् = అనర్గళముగా చక్కగా మాట్లాడగలడో, चित्रकथः = అనుకూల ప్రతికూల విషయములు గురించి ఆశ్చర్యము కలుగునట్లు మాట్లాడగలడో, ऊहवान् = మంచి చెడులను, ఊహించగల తార్కిక జ్ఞానము కలవాడో, प्रतिभानवान् = సమయోచితమైన బుద్ధివైభవము కలవాడో, आशु = వెంటనే, ग्रन्थस्य = శాస్త్ర గ్రంథముల యొక్క, व□ताच = వాక్యములనుదహరించి చెప్పగలడో, सः = అతడు, पण्डितः = పండితుడని, उच्यते = చెప్పబడును.

తాత్పర్యము : చక్కగ మాట్లాడగలవాడు, అనుకూల ప్రతికూల విషయములందు చాతుర్యముగ మాట్లాడువాడు, మంచి చెడులను నిర్ణయించు తార్కిక జ్ఞానము కలవాడు, సముచితమైన ప్రజ్ఞతో మెలగువాడు, తాను చెప్పదలచిన విషయమునకు శాస్త్ర వచనములను జోడించి నిర్దుష్టముగా చెప్పువాడు పండితుడని చెప్పబడును.

సారాంశము : చక్కని సంభాషణ, మాట నేర్పరితనము, విచక్షణాజ్ఞానము, శాస్త్ర ప్రమాణవచనము పండిత లక్షణము.

15. श्रुतं प्रज्ञानुगं यस्य प्रज्ञा चैव श्रुतानुगा ।
असं□भिन्नार्यमर्यादः पण्डिता□यां लभेत यः ॥
(శ్రుతం ప్రజ్ఞానుగం యస్య ప్రజ్ఞా చైవ శ్రుతానుగా,
అసంభిన్నార్యమర్యాదః పణ్డితాఖ్యాం లభేత సః)

ప్రతిపదార్థము : यस्य = ఎవనియొక్క, श्रुतं = శాస్త్రజ్ఞానము, प्रज्ञानुगं = బుద్ధిని అనుసరించునో, प्रज्ञा = బుద్ధి, श्रुतानुगा = శాస్త్రజ్ఞానమును అనుసరించునో, असं□भिन्नार्यम र्यादः = ఎవడు పెద్దల మర్యాదను చెడ్డగొట్టనివాడో, सः అతడు, पण्डिता□यां = = పండితుడను పేరును, लभेत = పొందును.

తాత్పర్యము : ఎవని శాస్త్రజ్ఞానము బుద్ధిని, బుద్ధిశాస్త్రమునూ అనుసరించునో, ఎవడు పెద్దల నుండి పరంపరగా వస్తున్న మర్యాదను పాడుచేయడో వాడేపండితుడని పిలువబడును.

సారాంశము : శాస్త్రమును బుద్ధిని సమన్వయించుకొనుశక్తి, సంప్రదాయ పాలన పండితునకు సహజ సిద్ధములు.

16. अर्थं महान्तमासाद्य विद्यामैश्वर्यमेव वा ।
विचरत्यसमुन्नद्धो यः स पण्डित उच्यते ॥
(అర్థం మహాంతమాసాద్య విద్యామైశ్వర్యమేవవా।
విచరత్యసమున్నద్ధో యః స పండిత ఉచ్యతే ॥)

ప్రతిపదార్థము : यः = ఎవడు, महान्तं = గొప్ప, अर्थं = ధనమును, विद्यां = విద్యను, ऐश्वर्यं एव वा = అధికారము మొదలగు సంపదలను, आसाद्य = పొందియూ असमुन्नद्धः గర్వించక, विचरति = సంచరించునో, सः = అతడు, पण्डितः = పండితుడని, उच्यते = చెప్పబడును.

తాత్పర్యము : ఎవడు అనంతమైన ధనమును, విద్యను, ఐశ్వర్యమును పొందియు గర్వించక మెలుగునో అతడే పండితుడు.

సారాంశము : ధన - విద్యా - ఐశ్వర్య సంపదలకు గర్వము నొందకుండుట పండిత లక్షణము.

## 1-2-3 मूर्खलक्षणनि మూర్ఖ లక్షణములు

1. अश्रुतश्च समुन्नद्धो दरिद्रश्च महामनाः ।
अर्थां श्चाकर्मणा प्रेप्सु मूढ इत्यच्यते बुधैः ॥
(అశ్రుతశ్చ సమున్నద్ధో దరిద్రశ్చ మహామనాః,
అర్థాం శ్చాకర్మణా ప్రేప్సు ర్మూఢ ఇత్యుచ్యతే బుధైః.)

ప్రతిపదార్థము : अश्रुतः च = శాస్త్రజ్ఞానములేకయే, समुन्नद्धः = గర్వముకలవాడు, दरिद्रःच = దరిద్రుడైయున్ననూ, महामनाः = గొప్ప కోరిక కలవాడు, अकर्मणा च = పనిచేయకయే अर्थान् = ధనములను, प्रेप्सुः = పొందగోరువాడు, मूढः इति = మూర్ఖుడని, बुधैः = పండితులచే उच्यते = చెప్పబడుచున్నాడు.

తాత్పర్యము : శాస్త్రజ్ఞానము లేకుండగనే విద్యాధికునిగా గర్వించువాడు, దరిద్రుడయ్యూ గొప్ప గొ... కోరికలతో విహరించువాడు, పనిచేయకుండ ధనమును పొందగోరువాడు మూర్ఖుడని పండితులచే చెప్పబడుచున్నాడు.

సారాంశము : డాంబిక విద్య, ఊహలలో విహరించుట కృషి లేకుండా ధనము నాశించుట మూర్ఖ లక్షణములు.

2. स्वमर्थं यः परित्यज्य परार्थमनुतिष्ठति ।
मिथ्या चरति मित्रार्थं यश्च मूढः स उच्यते ॥
(స్వమర్థం యః పరిత్యజ్య పరార్థ మనుతిష్ఠతి,
మిథ్యా చరతి మిత్రార్థే యశ్చ మూఢః స ఉచ్యతే.)

ప్రతిపదార్థము : यः = ఎవడు, स्वमर्थं = తన ప్రయోజన ధనమును परित्यज्य = వదలి, परार्थं = ఇతరుల పనిని, अनुतिष्ठति = ఆచరించునో, मित्रार्थं = స్నేహితుని పనిని, मिथ्याचरति = భగ్నము చేయునో, सः = వాడు, मूढः = మూఢుడని, उच्यते = చెప్పబడుచున్నాడు.

తాత్పర్యము : తన పనిని మాని, ఇతరుల పనిని ఆచరించువాడు, మిత్ర కార్యమును భగ్నము చేయువాడు మూఢుడని చెప్పబడును.

సారాంశము : స్వకర్తవ్యమును వీడుట, ఇతరుల కర్తవ్యములో తలదూర్చుట, మిత్రకార్యమును చెఱచుట మూర్ఖలక్షణములు.

3. अकामान् कामयति यः कामयानान् परित्यजेत् ।
बलवन्तं च यो द्वेष्टि तमाहु मूंढ चेतसम् ॥
(అకామాన్ కామయతి యః కామయానాన్ పరిత్యజేత్,
బలవన్తం చ యో ద్వేష్టి తమాహు ర్మూఢ చేతసమ్.)

ప్రతిపదార్థము : यः = ఎవడు, अकामान् = కోరదగనివారిని कामयति = చేరదీయునో, कामयानान् = కోరదగిన వారిని परित्यजेत् = విడచిపెట్టునో, यः = ఎవడు, बलवन्तं च = బలవంతుని, द्वेष्टि = ద్వేషించునో, तं = అట్టివానిని, मूढचेतसं = మూఢబుద్ధిగా, आहुः = చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఎవడు కోరదగని వారిని కోరునో, కోరదగిన వారిని పరిత్యజించునో, బలవంతుని ద్వేషించునో అట్టి వానిని మూఢునిగా విజ్ఞులు చెప్పుచున్నారు.

సారాంశము : ఆత్మీయులను దూరం చేసుకొనుట, శత్రువులను దరిచేర్చుట, తన కంటె బలవంతునితో విరోధించుట మూర్ఖ లక్షణము.

4. अमित्रं कुरुते मित्रं मित्रं द्वेष्टि हिनस्ति च ।
कर्म चारभेत दुष्टं तमाहु मूंढ चेतसम् ॥
(అమిత్రం కురుతే మిత్రం మిత్రం ద్వేష్టి హినస్తి చ,
కర్మ చారభతే దుష్టం తమాహు ర్మూఢ చేతసమ్.)

ప్రతిపదార్థము : अमित्रं = శత్రువును, मित्रं = మిత్రునిగ कुरुते = భావించును, मित्रं = మిత్రుని द्वेष्टि = ద్వేషించును, हिनस्ति च = హింసించును. दुष्टं कर्म = చెడ్డపనిని, आरभते च = ఆరంభించును, तं = అట్టివానిని मूढचेतसं = మూఢునిగా, आहुः = చెప్పుదురు.

తాత్పర్యము : శత్రువుని మిత్రునిగా, మిత్రుని శత్రువుగా భావించుచూ, అతడిని హింసించుచూ చెడ్డపనులను ప్రారంభించు నట్టివాడు మూఢుడని పెద్దలు చెప్పుదురు.

5. संसारयति कृत्यानि सर्वत्र विचिकित्सते ।
चिरं करोति क्षिप्रार्थे स मूढो भरतर्षभ ॥
(సంసారయతి కృత్యాని సర్వత్ర విచికిత్సతే,
చిరం కరోతి క్షిప్రార్థే స మూఢో భరతర్షభ.)

ప్రతిపదార్థము : भरतर्षभ = భరతవంశ శ్రేష్ఠుడా ! कृत्यानि = తాను చేయవలసిన పనులను, संसारयति = ఇతరులపై పెట్టును, सर्वत्र = అన్ని విషయములందు, विचिकित्सते = సందేహించును, क्षिप्रार्थे = వెంటనే చేయవలసిన పనుల విషయమున, चिरं = జాప్యము చేయును स: = అట్టివాడు, मूढ: = మూఢుడు.

తాత్పర్యము : తాను చేయవలసిన పనులను ఇతరులపై మోపును. అన్ని విషయులందు సందేహించును. వెంటనే చేయవలసిన పనులను జాగు చేయును. ఇట్టివాడు మూఢుడని చెప్పబడును.

సారాంశము : తన పనులకు పరులపై ఆధారపడుట, నిత్య సందేహము. అలసత్వము మూర్ఖ లక్షణములు.

6. श्राद्धं पितृभ्यो न ददाति दैवतानि न चार्चति ।
सुहृन्मित्रं न लभते तमाहुर्मूढ चेतसम् ॥
(శ్రద్ధం పితృభ్యో న దదాతి దైవతాని న చార్చతి,
సుహృన్మిత్రం న లభతే తమాహు ర్మూఢచేతసమ్)

ప్రతిపదార్థము : पितृभ्य: పితృదేవతలకు, श्राद्ध = శ్రాద్ధమును, नददाति = పెట్టడు, दैवतानि च = దేవతలను न अर्चति = పూజించడు, सुहृन्मित्रं = స్నేహశీలముగల మిత్రుని, न लभते = పొందడు, तं = అట్టివానిని, मूढबुद्धि = మూఢబుద్ధియని आहु: = చెప్పుదురు.

తాత్పర్యము : పితృదేవతలకు శ్రాద్ధంపెట్టడు, దేవతలను పూజించడు, సహృదయము కల మిత్రుని పొందడు అట్టివానిని మూఢ బుద్ధియని చెప్పుదురు.

సారాంశము : మూఢుడు పితృశ్రాద్ధ, దేవతార్చనలను, పరిత్యజించును. అట్టి వానికి స్నేహశీలియైన మిత్రుడు లభించడు.

7. अनाहूत: प्रविशति अपृष्टो बहुभाषते ।
अविश्वस्ते विश्वसिति मूढचेता नराधम: ॥
(అనాహూత: ప్రవిశతి అపృష్టో బహు భాషతే,
అవిశ్వస్తే విశ్వసితి మూఢచేతా నరాధమః)

ప్రతిపదార్థము : मूढचेता: = మూఢబుద్ధిగల, नराधम: = నీచమానవుడు, अनाहूत: = ఆహ్వానము లేకుండగనే प्रविशति= పరుల వేడుక కార్యములలో ప్రవేశించును, अपृष्ट: = అడగకుండకయే, बहुभाषते = అతిగ ప్రసంగించును, अविश्वस्ते = నమ్మరాని వారిని, विश्वसिति = నమ్మును.

తాత్పర్యము : మూఢుడైన నీచమానవుడు పిలవకయే పరుల యింట ప్రవేశించును. అడగకయే అతిగా వాగును, నమ్మరాని వానిని నమ్మును.

సారాంశము : పిలవని పేరంటమునకు పోవుట, అడగకయే అతిగా వాగుట నమ్మదగిన వారిని నమ్ముట మూర్ఖ లక్షణములు.

8. परं क्षिपति दोषेण वर्तमान: स्वयं तथा ।
यश्च क्रुध्यत्यनीशान: सच मूढतरो नर: ॥
(పరం క్షిపతి దోషేణ వర్తమాన: స్వయం తథా,
యశ్చ క్రుధ్యత్యనీశాన: స చ మూఢతమో నరః)

ప్రతిపదార్థము : य: च= ఎవడు, स्वयं = స్వయముగా, तथा = ఆ విధముగ दोषेण = దోషముతో, वर्तमान: = తానున్నవాడై, परं = ఇతరులను क्षिपति = దోషులుగా దూషించును. अनीशान: च = తాను అసమర్థుడైప్పటికిని, क्रुध्यति = కోపగించును, स: వాడు, मूढतम: = మిక్కిలి మూఢుడైన, మానవుడు.

తాత్పర్యము : ఎవడు స్వయముగా తాను దోషియై ఇతరులను దూషించునో, తాను అసమర్థుడై ఇతరులను కోపగించుకొనునో అట్టి నరుడు పరమ మూర్ఖుడు.

సారాంశము : తాను దోషియై ఇతరులను దూషించుట, తాను అసమర్థుడై ఇతరులపై కోపము నొందుట మూర్ఖ లక్షణములు.

*9.* आत्मनो बलमज्ञाय धर्मार्थ परिवर्जितम् ।
अल�य मिच्छन्नैष्क�र्या न्मूढबुद्धिरिहोच्यते ॥
(ఆత్మనో బల మజ్ఞాయ ధర్మార్థ పరివర్జితమ్,
అలభ్య మిచ్ఛ న్నైష్కర్మ్యా న్మూఢబుద్ధి రిహోచ్యతే.)

ప్రతిపదార్థము : आत्मनः = తనయొక్క, बलं = బలమును अज्ञाय = తెలిసికొనక, धर्मार्थपरि वर्जितम् = ధర్మార్థములను వీడిన, नैष्क�र्यात् = ఎట్టి ప్రయత్నములు చేయక, अल�यं = పొందనలవికావి దానిని, इच्छन् = పొందగోరువాడు, मूढबुद्धिः = మూఢబుద్ధియని, इह = ఇచ్చట, उच्यते = చెప్పబడుచున్నాడు.

తాత్పర్యము : తన బలము తెలిసికొనక, ధర్మార్థములు వీడి, ప్రయత్నించకయే పొందనలవికాని దానిని ఆశించు వాడు మూర్ఖుడని చెప్పబడుచున్నాడు.

సారాంశము : తన శక్తికి, ధర్మార్థములకు తన కృషికి సరితూగని కోరికలను కోరువాడు మూర్ఖుడు.

*10.* अशिष्यं शास्ति यो राजन् यश्च शून्यमुपासते ।
कदर्थं भजते यश्च तमाहुर्मूढ चेतसम् ॥
(అశిష్యం శాస్తి యో రాజన్ యశ్చ శూన్య ముపాసతే,
కదర్థం భజతే యశ్చ తమాహు ర్మూఢచేతసమ్.

ప్రతిపదార్థము : राजन् = ఓ రాజా ! यः = ఎవడు अशिष्यं = శిష్యుడు కాని వానిని, शास्ति = శాసించునో, यःच = ఎవడు, शून्यं = శూన్యమును, उपासते = ఉపాసించునో, यः = ఎవడు, कदर्थं = లోభిని भजते = సేవించునో, तं = అతనిని मूढचेतसम् = మూఢ హృదయమునిగ आहुः = చెప్పిరి.

తాత్పర్యము : ఎవడు తనకు శిష్యుడు కాని వానిని శాసించునో, శూన్యమును ఉపాసించునో, లోభిని ఆశ్రయించునో వాడు మూర్ఖుడని చెప్పబడును.

సారాంశము : అశిష్య శిక్షణ, శూన్య ఉపాసన, లోభి సేవన మూర్ఖ లక్షణములు.

## 1 - 2 - 4 विशेषटिप्पणयः

## కొన్ని పదములకు విశేషమైన వివరణ

1. आत्मज्ञानम - అత సాతత్యగమనే అను ధాతువునకు అయనిన్ అను ప్రత్యయము చేర్చగా (అత్ + యనిన్) 'ఆత్మన్' అను శబ్దము నిష్పన్నమైనది. 'ఆత్మన్' అనగా చైతన్యరూపుడు అని అర్థము. ఆ చైతన్యరూపుడైన జీవాత్మ యొక్క లేక పరమాత్మ యొక్క 'జ్ఞానము', లేదా 'ప్రాప్తి' లేదా 'సాక్షాత్కారము' 'ఆత్మజ్ఞానము' అని చెప్పబడు చున్నది.

2. समार�भः - सम: आ + रभ् + घञ् సమ్ ఆఙ్ అను రెండు ఉపసర్గలు ముందున్న 'రభ్' ధాతువునకు 'ఘ్' ప్రత్యయము చేర్చగా 'సమారంభః' అను పదము సిద్ధించినది. ఆరంభః కార్యముల యొక్క ఆరంభము. సమ్ ఆరంభః - సమారంభః = సత్కార్యముల యొక్క ఆరంభము. లేక సాహసములతో కూడిన కార్యముల యొక్క ఆరంభము.

3. तितिक्षा – తిజనిశానే అను ధాతువు యొక్క 'సన్' ప్రత్యయాంత రూపమునకు (तिज + सन् + टाप्) 'టాప్'అను స్త్రీ ప్రత్యయము చేర్చగా 'తితిక్షా' అను రూపము సిద్ధించును. 'నిశానం' అంటే తనూకరణం అనగా తగ్గించుట. (క్రోధము లేదా భావావేగము యొక్క తనూకరణము 'తితిక్షా' అనగా సహిష్ణుతా అని అర్థము (ఓర్పు వహించుట).

4. मान्यमानिता – ఆత్మానం మాన్యం మనుతే ఇతిమాన్యమానీ, తస్యభావః మాన్య మానితా. తనను తాను మాన్యునిగా భావించువాడు 'మాన్యమానీ' అట్టి స్వభావము 'మాన్యమానితా', స్వాభిమానము లేక ఆత్మాభిమానమని అర్థము.

5. मन्त्रम् – మన్త్రి - గుప్త పరిభాషణే అను ధాతువునకు 'అచ్' ప్రత్యయము చేర్చగా 'మన్త్ర' శబ్దము నిష్పన్నమైనది. (తుత్ +అచ్) గుప్తవార్త. మన్త్రణము, రహస్య యోజన (రహస్యమైన ఆలోచన).

6. रति: – రము - క్రీడాయాం అనుధాతువునకు 'క్తిన్' ప్రత్యయము చేర్చగా 'రతిః' అను శబ్దము నిష్పన్నమైనది. (రమ్ + క్తిన్) స్నేహము. ఆసక్తి, పంచజ్ఞానేంద్రియములు తమ తమ విషయ సుఖములందు ప్రవర్తించుట. విషయాసక్తి (విషయములందు కోరిక) అని రతి పదమునకు విశేషార్థముఐ.

7. वश्यात्मा – ఇచ్చట ఆత్మశబ్దము శరీర వాచకము లేక ఇంద్రియ వాచకము. వశ్యః ఆత్మా (శరీరం ఇన్ద్రియాణివా) యస్య సః ' వశ్యాత్మా జితేంద్రియుడు అని అర్థము.

8. अवन्ध्यकाल: – నాస్తివన్ధ్యః (ఫలహీనః) కాలః యస్యసః అవన్ధ్యకాలః ఎల్లపుడు కాలమును వ్యర్థము చేయక సఫలములైన కార్యములనే చేయువాడు.

9. योगज्ञ: – యోగం జానాతీతి యోగజ్ఞః, యోగ మనగా కర్మలలో నేర్పరితనము. 'योग: कर्मसु कौशलम्'' అని భగవద్గీత లోనూ ప్రతిపాదించబడినది. సర్వవిధములైన కర్మలను నిర్వహించుటలో సమర్థుడని అర్థము.

10. प्रवृत्तवाक् – ప్రవృత్తా అనగా ఎల్లపుడు శాస్త్రములను అధ్యాపనము నందు నిరతమైన 'వాక్' కలవాడు. సర్వశాస్త్రములను, 'అధ్యయన, అధ్యాపన' చేయుట యందు ఎల్లపుడు సంలగ్నమైన పురుషుడని అర్థము.

11. प्रतिभानवान् – 'సందర్భమునకు తగిన బుద్ధి, సమయమునకు తగిన ప్రతిభ కలిగియుండుట' అని మాతంగలీలలో వివరించబడినది. అనగా సమయ సందర్భములకు తగినట్లు స్పందించు సమయస్ఫూర్తి కలవాడు అని అర్థము.

## 1 - 2 - 5 సంధికార్యములు

| | | |
|---|---|---|
| 1. न + अपकर्षन्ति | – नापकर्षिन्ति | – सवर्णदीर्घ सन्धि: |
| 2. न + अप्राप्यम् | – नाप्राप्यम् | ” |
| 3. इव + अक्षोभ्य: | – इवाक्षोभ्य: | ” |
| 4. प्रज्ञा + अनुगम् | – प्रज्ञानुगम् | ” |
| 5. श्रुत + अनुगा | – श्रुतानुगा | ” |
| 6. नर + अधम: | – नराधम: | ” |
| 7. मित्र + अर्थे | – मित्रार्थे | ” |
| 8. न + इच्छन्ति | – मित्रार्थे | ” |
| 9. हृषयति + आत्मा | – हृष्यत्यात्मा | यणादेश सन्धि: |
| 10. कृध्यति + अनीशान: | – कृध्यत्यनीशान: | ” |

| | | | |
|---|---|---|---|
| 11. | विचरति + असमुन्नद्धः | - विचरत्यसमुन्नद्धः | ,, |
| 12. | इति + उच्यते | - इत्युच्यते | ,, |
| 13. | अर्थात् + नापकर्षन्ति | - अर्थान्नापकर्षन्ति | अनुनासिकसन्धिः |
| 14. | सुहृत् + मित्रम् | - सुहृन्मित्रम् | ,, |
| 15. | समारम्भः + तितिक्षा | - समारम्भस्तितिक्षा | ऊष्मसन्धिः |
| 16. | दर्पः + च | - दर्पश्च | ,, |
| 17. | समृद्धिः + अरसृद्धिः | - समृद्धिरसमृद्धिः | विसर्गसन्धः |
| 18. | अश्रुतः + च | - अश्रुत श्च | ऊष्मसन्धिः |
| 19. | प्रेप्सुः मूढ | - प्रेप्सुर्मूढः | विसर्गसन्धिः |

### 1 - 2 - 6 समासाः

| | **समासपदम्** | **विग्रहवाक्यम्** | **समासनाम** |
|---|---|---|---|
| 1. | आत्मज्ञानम् | आत्मनः ज्ञानम् | षष्ठी तत्पुरुषः |
| 2. | अनास्तिकः | न नास्तिकः | नञ्तत्पुरुषः |
| 3. | धर्मार्थौ | धर्मश्च अर्थश्च | इतरेतरयोगद्वन्द्वः |
| 4. | यथाशक्ति | शक्तिं अनतिक्रम्य | अव्ययीभावः |
| 5. | असम्पृष्टः | न सम्पृष्टः | नञ् तत्परुषः |
| 6. | अप्राप्यम् | न प्राप्यम् | नञ्तत्पुरुषः |
| 7. | वश्यात्मा | वश्यः आत्मायस्य सः | द्विपदबहुव्रीहिः |
| 8. | सर्वभूतानाम् | सर्वेषां भूतानाम् | षष्ठी तत्पुरुषः |
| 9. | प्रवृत्तवाक् | प्रवृत्त वाक् यस्य सः | द्विपद बहुव्रीहिः |
| 10. | असम्यिन्नार्यमार्यादः | असम्भिन्ना आर्यमर्यादा **यस्मात् सः** | द्विपदबहुव्रीहिः |
| 11. | परार्थम् | परस्य अर्थम् | षष्ठी तत्पुरूषः |
| 12. | अमित्रम् | न मित्रम् | नञ् तत्पूरूषः |
| 13. | अनाहूतः | न आहूतः | नञ् तत्पुरूषः |
| 14. | अपृष्टः | न पृष्टः | नञ् तत्पुरूषः |
| 15. | नराधमः | नराणांअधमः | षष्ठी तत्पुरूषः |
| 16. | अनीशानः | न ईशानः | नञ् तत्पुरूषः |
| 17. | अशिष्यम् | न शिष्यम् | नञ् तत्पुरूषः |

## 1 - 2 - 7 सन्दर्भवाक्यनि लिखत ।

1. निन्दितानि न सेवते ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము : పాండపక్షమునే ధర్మమున్నదని సంజయుని ద్వారా శ్రీ కృష్ణ వచనములు విన్న ధృతరాష్ట్రుని హృదయము పరితపించెను. తనకు హితమును బోధించమని విదురుని ప్రార్థించెను. విదురుడు ధృతరాష్ట్రునకు హితోపదేశము చేయు సందర్భమున పండిత లక్షణములను వివరించుచు ఈ వాక్యమును పలికెను.

వాక్యార్థము : నీచ కర్మలను చేయడు.

తాత్పర్యము : పండితుల ప్రస్తకర్మలను ఆచరించెదరు నిందిత కర్మలను ఆచరించరు.

2. संसारिणी प्रज्ञा धर्मार्थावनुवर्तते ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : (పండితుని)చే చేయబోవుకార్యము కాని రసహ్యముగా చేసిన ఆలోచనగాని ఇతరులు తెలుసుకొనజాలరు.

తాత్పర్యము : పండితునిచే చేయబోవు కార్యము గాని, రహస్యముగా చేసిన ఆలోచన గాని ఇతరులు తెలుసుకొనజాలరు.

3. संसाणिणी प्रज्ञा धर्मार्थावनुवर्तते ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : పండితుని లౌకిక ప్రజ్ఞ ధర్మార్థముల ననుసరించి యుండును.

తాత్పర్యము : పండితుని లౌకిక బుద్ధి ధర్మార్థముల ననుసరించి యుండును. కామము మోక్షము ననుసరించి యుండును.

4. विजाय चार्यं भजते न कामात् ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : కామముతో కాక అర్థమును తెలిసికొనియే సేవించును.

తాత్పర్యము : పండితుడు ఏ విషయము నైనను శ్రద్ధగా వినును. వెంటనే గ్రహించును. గ్రహించిన విషయమును కామముతో కర్తవ్య బుద్ధితో ఆచరించును.

5. योगज्ञ: सर्वकर्मणाम् ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : సర్వకర్మలు నేర్పుతో చేయుట తెలిసినవాడు పండితుడు.

తాత్పర్యము : తత్త్వజ్ఞానము, సర్వకర్మకౌశలము చతుర్విధ ఉపాయ ప్రయోగ నైపుణయము పండితునకు సహజ లక్షణములు.

6. अश्रुतश्चि समुन्नद्धो दरिद्रश्चि महामना :

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము : విదురుడు ధృతరాష్ట్రునకు హితోపదేశము చేయుచు మూర్ఖలక్షణములను వివరించుచూ ఈ వాక్యమును పలికెను.

వాక్యార్థము : మూర్ఖుడు శాస్త్రజ్ఞానము లేనప్పటికి గర్వితుడై యుండును. ధనములేనప్పటికి గొప్ప గొప్ప కోరికలుకలిగి యుండును.

తాత్పర్యము : శాస్త్ర జ్ఞానము లేకున్నను డాంబికముగ ప్రవర్తించుట ధనము లేకున్నను తన శక్తి మించిన కోరికలతో ఊహలలో విహరించుట మూర్ఖ లక్షణము.

7. मित्रं द्वेष्टि हिनस्ति च ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : మూర్ఖుడు మిత్రుని ద్వేషించుచు హింసించును.

తాత్పర్యము : మూర్ఖుడు శత్రువును మిత్రునిగా భావించును మిత్రుని ద్వేషించుటయే కాదు హింసించును కూడా.

8. अनादृष्ट: प्रविशति अपृष्टो बहुभाषते ।

పరిచయము : ఈ వాక్యము వ్యాసమహర్షిచే రచింపబడిన మహాభారతములోని ఉద్యోగ పర్వము నుండి గ్రహింపబడిన 'विदुरनीतय:' అను పాఠ్యభాగము లోనిది.

వాక్యార్థము : మూఢుడుల పిలువక పరుల ఇంట ప్రవేశించును. అడుగకయే అతిగా మాటలాడుచుండును.

తాత్పర్యము : పిలువని పేరంటమునకు పోవుట అడగకయే అతిగా వాగుట మోసకారిని నమ్ముట మూర్ఖ లక్షణములు.

## 1 - 2 - 8 अनुच्छेद प्रश्ना:

1. महाभारतस्य परिचयं दश वाक्येषु लिखत ।

కృష్ణ ద్వైపాయన వ్యాసమహర్షిచేరచింపబడిన ఐతిహాసిక మహాకావ్యము మహాభారతము. దీని యందు 'అనుష్టుప్' ఛందస్సు ఎక్కువగా ఉపయోగింపబడెను. కౌరవ పాణ్డవ యుద్ధవర్ణనా పరమైన ఈ కావ్యమున అనేక ఉపాఖ్యానములు, గాథలు, కూర్చబడినవి. మహాభారతముల ధర్మార్థ కామమోక్షములను, చతుర్విధపురుషార్థముల విశదవివరణతో కూడిన మహాకావ్యము. ఈ విషయమునే ఈ క్రింది శ్లోకము విపులీకరించుచున్నది.

धर्मे चार्थे च कामे च मोक्षेच भरतर्षथ ।

यदिहास्ति तदन्यत्र यन्नेहास्ति न तत्क्वचित् ॥

'ధర్మార్థ కామ మోక్షముల గూర్చి భారతము ఏమి చెప్పినదో అదియే ఇతర గ్రంథములు ఉగ్గడించు చున్నవి. ఇందు చెప్పబడనిని మరియే గ్రంథమునందును లభించదు.

మహాభారతమున ఆది - సభా - వన - విరాట్ ఉద్యోగ - భీష్మ - ద్రోణ - కర్ణ - శల్య - సౌప్తిక - స్త్రీ - శాన్తి - అనుశాసన - అశ్వమేధ - ఆశ్రమవాస - మౌసల - మహా ప్రస్థానిక - స్వర్గారోహణములను 18 పర్వములు కలవు. ఇందు సుమారు లక్ష శ్లోకములు కలవు. భారతీయ మహర్షుల ప్రజ్ఞాపాటవములకు మణి దర్పణము 'మహాభారతము'.

2. विदुरनीतिमुद्धिश्य दशवाक्यानि लिखत ।

ధర్మప్రతిపాదక గ్రంథములలో మహాభారతము మహిమాన్వితమైన కావ్యము. ధర్మశబ్దమిచ్చుట కర్తవ్యావాచకము. మహాభారతమున

సందర్భానుసారముగ ఇతర నీతిగ్రంథముల సంకలనము కూడ లభించుచున్నది. వాటిలో మహాత్ముడైన విదురుని నీతిశాస్త్రమొక్కటి. ఈ నీతియే విదుర నీతిగా ప్రసిద్ధమైనది. ఈ నీతిశాస్త్రమున రాజతంత్రసిద్ధాన్తములతోబాటు నీతివిషయక ఉపదేశములనేకములు నిక్షిప్తములైయున్నవి.

పండ్రెండు సంవత్సరముల అజ్ఞాతవాసము పిదప ధర్మానుసారముగా రాజ్యమున తమకు రావలసిన భాగమునకై పాండవులు యుద్ధసన్నద్ధులైనారు. అదివిని ధృతరాష్ట్రుడు ధర్మాధర్మాలను తెలుసుకొనుటకై సంజయుని శ్రీకృష్ణుని వద్దకు పంపెను. పాండవపక్షమునే ధర్మమున్నదని శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను సంజయుడు ధృతరాష్ట్రునకు విన్నవించెను. సంజయుని వచనములను విన్న ధృతరాష్ట్రుడు పరితపించి విదురుని పిలిపించి ఇలా అనెను.

जाग्रतो दक्षमानस्य श्रेयो यदनु पशयसि ।
तद्ब्रूहि त्वं हि न स्तात ! धर्मार्भ कुशालोऽझसि ॥

సోదరా నీవు ధర్మశాస్త్రమున, అర్థశాస్త్రమున కుశలుడవు. కనుక ధర్మసంకటముచే నిదురను కోల్పోయిన నాకు హితమును ఉపదేశించుము. అప్పుడు ధృతరాష్ట్ర విదురులకు నడుమ సంభాషణయే 'విదురనీతి' గా ప్రసిద్ధినొందినది.

## 1 - 2 - 9 నిబంధ ప్రశ్నలు

1. विदुरनीनौ प्रतिपादित रीत्या पण्डित लक्षणानि ३०० मितेषु पदेषु विवृणत ?

**పరిచయము** : మానవ కర్తవ్యబోధక ధర్మప్రతిపాదక గ్రంథములలో మహోన్నతమైనది మహాభారతము. అజ్ఞాత వాసానంతరము ధర్మానుసారముగ తమకు రావలసిన రాజ్యభాగమునకై పాండవులు యుద్ధసన్నద్ధులైనట్లు ధృతరాష్ట్రునకు తెలిసెను. ధర్మాధర్మజ్ఞాలను తెలుసుకొనుటకై ధృతరాష్ట్రుడు సంజయుని శ్రీకృష్ణుని చెంతకు పంపెను. పాండవపక్షమునే ధర్మమున్నదని శ్రీకృష్ణుడు తెలిపెను. అదివిని హృదయవేదనతో తనకు హితమును ఉపదేశించవలసినదిగ విదురుని కోరెను. ధృతరాష్ట్ర విదురుల ఈ సంభాషణయే విదురనీతిగా ప్రసిద్ధినొందినది. ప్రస్తుత పాఠ్యభాగమున విదురుడు ధృతరాష్ట్రునకు ఉపదేశించి పండిత లక్షణములు ఈ విధము ప్రతిపాదింపబడినవి.

''आत्मज्ञानसमारम्भ: तितिक्षा धर्म नित्यता ।
यमर्थानापकर्षन्ति सवै पण्डित्र उच्यते ॥

**పండిత లక్షణములు** : తన ఆత్మజ్ఞానమును పురుషప్రయత్నమును సహనమును ధర్మనిరతిని ధర్మార్థ కామ మోక్షములనెడు చతుర్విధపురుషార్థములకు అన్వయించి జీవించువాడే పండితుడు. సత్కర్మాచరణము, దుష్కర్మత్యాగము ఆస్తికబుద్ధి. కార్యములందు శ్రద్ధకలవాడే జ్ఞాని. కోపము, ఆనందము బిడియము తీక్షణస్వభావము ఆత్మోత్కర్షలవలన పండితుడు పురుషార్థములనుండి పతితుడు కాడు. పండితుని ప్రయత్నములను, రహస్యఆలోచనలను ఇతరులు తెలుసుకొనలేరు. శీతోష్ణములకు, భయానురాగములకు సంపద దారిద్ర్యములకు చలించక పండితుడు కార్యదీక్ష వహించును. ధర్మార్థానుమైన కోరికలు,

यस्य संसारिणी प्रज्ञा धर्मार्थावनुव र्तते ।
कामादर्थं वृणीते य: सवै पण्डित उच्यते ॥

శక్తికి తగిన ఆలోచన, ఆలోచనకు తగిన ఆచరణ సర్వపండితుడు ఆచరించును. దేనినీ నీచముగా భావించి పరిహసించడు. ఓర్పుతో వినుట, వినినంతనే గ్రహించుట, కర్తవ్యబుద్ధితో కార్యమునాచరించుట. యోగ్యతననుసరించి సహాయముచేయుట పండితలక్షణము. పండితుడు దుర్లభమైనదానిని కోరడు. కోల్పోయినదానికై కలవరపడడు. కాలమును వృధాపరచక, ఇంద్రియనిగ్రహముతో సత్కర్మలనాచరించును.

**ఆర్యకర్మణి రజ్యన్తే భూతికర్మాణికుర్వతే**
**హితంచనాభ్యసూయన్తి పణ్డితా భరతర్షభ**

సత్కర్మలయందాసక్తి ఉన్నతకార్యాచరణ, హితకర్మలనాచరించువారిపై అసూయ పొందకుండుట పండిత లక్షణము. పండితుడు మానావమానములకు పొంగక క్రుంగక నిశ్చలముగా ఉండును. తత్వజ్ఞానము కర్మకౌశలము సామ దాన భేదదండోపాయముల ప్రయోగ

నైపుణ్యము. చక్కని సంభాషణ మాటనేర్పరితనము విచక్షణాజ్ఞానము శాస్త్రప్రమాణములతో కూడి నిర్దుష్టవచనము, శాస్త్రమును తనబుద్ధిని సమన్వయించుకొని శక్తి సంప్రదాయపాలన పండితునకు సహజసిద్ధములు. అటులనే పండితుడు అనంతమైన ధనమును, విద్యను, ఐశ్వర్యమును పొందియూ గర్వించవ వినమ్రతతో వ్యవహరించును.

अर्थमहान्तमासाद्य विद्यामैश्वर्य मेव वा ।
विचरत्यसमुन्नद्धो य: स पण्डित उच्यते ॥

ఉపసంహారము : ఈ విధముగ విదురుడు కర్తవ్యమూఢుడైన ధృతరాష్ట్రుని హితము కోరి పండిత లక్షణములను విశదపరచెను.

2. महात्मना विदुरेण वर्णितानि मूर्खस्य लक्षणानि कानि ?
तानि ३०० मितपदेषु विशदयत ।

పరిచయము : మానవ కర్తవ్యబోధక ధర్మప్రతిపాదక గ్రంధములలో మహోన్నతమైనది మహాభారతము. అజ్ఞాత వాసానంతరము ధర్మానుసారముగ తమకు రావలసిన రాజ్యభాగమునకై పాండవులు యుద్ధసన్నద్ధులైనట్లు ధృతరాష్ట్రునకు తెలిసెను. ధర్మాధర్మజ్ఞాలను తెలుసుకొనుటకై ధృతరాష్ట్రుడు సంజయుని శ్రీకృష్ణుని చెంతకు పంపెను. పాండవపక్షమునే ధర్మమున్నదని శ్రీకృష్ణుడు తెలిపెను. అదివిని హృదయవేదనతో తనకు హితమును ఉపదేశించవలసినదిగ విదురుని కోరెను. ధృతరాష్ట్ర విదురుల ఈ సంభాషణయే విదురనీతిగా ప్రసిద్ధినొందినది. ప్రస్తుత పాఠ్యభాగమున విదురుడు ధృతరాష్ట్రునకు ఉపదేశించి పండిత లక్షణములు ఈ విధము ప్రతిపాదింపబడినవి.

ప్రస్తుత పాఠ్యభాగమున విదురుడు ధృతరాష్ట్రునకు మూర్ఖలక్షణములనిలా వివరించెను.

మూర్ఖలక్షణములు :

अश्रुतश्य समुन्नद्धो दरिद्रश्यि महामना: ।
अर्थांश्चा कर्मणा प्रेप्सु: मूढ इत्युच्यते बुधै: ॥

మూర్ఖుడు శాస్త్రజ్ఞానము లేకున్ననూ విద్యాధికునిగా గర్వించును. దారిద్ర్యమునందునూ శక్తికిమించిన కోరికలతో విహరించునూ, తన కృషిలేకుండగనే ధనమును పొందగోరును. తనపనిని విడచి పరులపనులలో జోక్యముచేసుకొనును. మిత్రులకార్యమును భగ్నముచేయును. కోరదగని వారి(టి)ని కోరును, కోరదగివారి(టి)ని విడచిపెట్టును. బలవంతునితో విరోధము పెట్టుకొనును. శత్రువుని మిత్రునిగా, మిత్రుని శత్రువుగా భావించుచూ హింసించును. దుష్టకర్మలనాచరించును.

संसारयति कृत्यानि सर्वत्र विचिकित्सते ।
चिरं करोति क्षिप्रार्थे स मूढो भरतर्षभ ॥

మూర్ఖుడు తాను చేయవలసినపనులను ఇతరులపై మోపును. ప్రతివిషయమునకు సందేహించును, వెంటనే చేయవలసిన పనులను జాగుచేయును. పితృదేవతలకు శ్రాద్ధము పెట్టడు. దేవతలను ఆరాధించడు. ఆత్మీయుడైన మిత్రుని పొందలేడు. తనకు ఆహ్వానము లేకున్ననూ పరుల ఉత్సవములలో పాల్గొనును. తనను అడగకుండగనే మాటలు కలపి అతిగా వాగును. నమ్మదగనివారిని నమ్మి నశించును.

परं क्षिपति दोषेण वर्तमान: स्वयं तथा ।
यश्चि कृध्यत्यनीशान: स च मूढतरो नर: ॥

మూర్ఖుడు తాను దుష్టుడై ఇతరులను దూషించును. తన అసమర్థతను కప్పిపుచ్చుకొనుటకై ఇతరులపై కోపమును ప్రదర్శించును. తన బలము ఏ పాటిదో తెలుసుకొనుటకు ప్రయత్నించడు. ధర్మార్థములను విడచివర్తించును. తన ప్రయత్నములేకయే అలభ్యమైన విషయమును ఆశించును. తనకు శిష్యుడు కాని వానిని కూడ శాసించుటకై యత్నించును. శూన్యమును ఉపాసించును. లోభిని ఆశ్రయించును.

अशिष्यं शास्तियो राजन् यश्चि शून्यमुपासते ।
कदर्यं भजते यस्य तमाहु मूढ चेतसम् ॥

ఉపసంహారము : ఈ విధముగ విదురుడు కర్తవ్యమూఢుడైన ధృతరాష్ట్రుని హితము కోరి మూర్ఖలక్షణములను విపులముగా విశదపరచెను.

ఉపయుక్త గ్రంథములు :

1. మహాభారతము
2. డిగ్రీ ప్రథమ సంవత్సర పాఠ్యగ్రంథం

రచయిత
డా॥వి.యస్.శ్రీనివాస అయ్యంగార్
రీడర్, ఎస్.ఎస్. & ఎన్.కాలేజి
నర్సరావుపేట, గుంటూరు జిల్లా

ఖండం - 1 పాఠ్యభాగం - 3

# अपर्णाजटिलम्

**कालिदास:**

## విషయసూచిక


1 లక్ష్యం

2 గ్రంథకర్తృపరిచయం

3 పాఠ్యభాగ సందర్భం

4 ప్రతిపదార్థ తాత్పర్యాలు

5 పాఠ్యభాగ సారాంశం

6 ప్రశ్నలు - సమాధానాలు

7 సందర్భ సహితవ్యాఖ్యలు


## तृतीय: पाठ :

## अपर्णाजटिलम् - कालिदास:

లక్ష్యం : సంస్కృతభాషా సాహిత్యాల పట్ల విద్యార్థులకు అభిరుచి కల్పించడం ఈ పాఠ్యభాగం యొక్క ముఖ్యలక్ష్యాల్లో ఒకటి. ప్రాచీనకవుల్లో ఒకడైన కాళిదాసు రచించిన ఈ పాఠ్యభాగం ద్వారా భారతీయ సంస్కృతికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. బాహ్యసౌందర్యం కన్నా అంతస్సౌందర్యమే ముఖ్యమని ఈ పాఠంద్వారా విద్యార్థులు తెలుసుకోవచ్చు. అభిమానవతియైన స్త్రీ ఆత్మస్థైర్యంతో ఎటువంటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయగలదని మనం తెలుసుకోవచ్చు. ఎటువంటి ప్రలోభాలకులోనుగాక స్థిరనిశ్చయంగల్గి కార్యసాధకురాలైన పార్వతి నాటికి నేటికి ఏనాటికైనా మహిళాలోకానికి గొప్ప ఆదర్శం. పాఠ్యభాగంలో ప్రధాన విషయంతోబాటు ఎన్నో సూక్తులు; సామెతలు; లోకోక్తులు ధార్మికవిషయాలు కవిపొందుపరిచాడు. ఇవన్నీ ప్రతి విద్యార్థి తప్పక తెలుసుకోవలసిన అవసరముంది.

కవి పరిచయం : సంస్కృత సాహిత్యంలో వాల్మీకి వ్యాసమహర్షుల తరువాత పేరుపొందిన కవి కాళిదాసు. ఈయనకు కవికులగురువు అన్న బిరుదుకూడ ఉంది. ఈయన భారతీయ కవుల్లోనేకాక ప్రపంచకవుల్లోనే అగ్రగణ్యుడు. కాళిదాసు నాటినుండి నేటివరకు సంస్కృత కవులలో నిరుపమానంగా నిలిచాడు.

" పురాకవీనాం గణనాప్రసంగే
కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసా
అద్యాపి తత్తుల్యకవేరభావాత్
అనామికాసార్థవతీబభూవ"

పూర్వం సంస్కృత కవులను లెక్క పెట్టడానికి ప్రయత్నించి "కాళిదాసు" అని చిటికెనవేలు ముడిచారు. ఆ పిదప ఆయనతో సమానుడైనకవి వేరొకడు లేకపోవడం వల్ల ఆ తరువాతనున్న ఉంగరం వ్రేలు ఈనాటికీ అనామిక (పేరులేనిది) గానే వ్యవహరింపబడుతోంది.

ఈ కవి పుట్టిన ప్రాంతం, కాలం, జీవితవిశేషాలు ఖచ్చితంగా తెలియరాలేదు. కాళిదాసు సమకాలికులు, అతని తరువాత కాలానికి చెందిన కవులు కొంతమంది కాళిదాసును విశేషంగా స్తుతించినా అతని దేశకాల జీవితవిశేషాలను వివరించడంలో మౌనమే వహించారు. అయినప్పటికి కొన్ని గ్రంథములలోని ఆధారాలవల్ల శాసనాల ఆధారాలవల్ల పరిశోధకులు కాళిదాసుకు సంబంధించిన కొన్ని విషయాలను బయటపెట్టగలిగారు. అవన్నీ వివాదగ్రస్తాలైనప్పటికి తప్పక తెలుసుకోగదగినవి.

కాలం : కాళిదాసు తన రఘువంశంలో వర్ణించిన రఘుమహారాజు దిగ్విజయయాత్ర సముద్రగుప్తుని దిగ్విజయయాత్రను పోలి ఉండడం వల్ల సముద్రగుప్తుని కాలానికి చెందినవాడని కొంతమంది అభిప్రాయపడుతున్నారు సముద్రగుప్తునికాలం క్రీ॥శ॥ 1వ శతాబ్దమగుటచే అదే కాళిదాసు జీవించిన సమయంగా చెప్పుకోవచ్చు. కాళిదాసు ఉజ్జయినిని పాలించిన విక్రమాదిత్యబిరుదాంకితుడైన యశోవర్మ ఆస్థానకవియగుటచే యశోవర్మ కాలం క్రీ॥శ॥ 6వ శతాబ్దం కావడం వల్ల కాళిదాసు కాలం 6వ శతాబ్దమని కొందరు అభిప్రాయపడుచున్నారు. కాళిదాసు రచించిన మాళవికాగ్నిమిత్ర నాటకంలోని నాయకుడు అగ్నిమిత్రుడు శుంగవంశానికి చెందినవాడు అతనికి విక్రమాదిత్యుడు అనే బిరుదు కూడా ఉంది. అతని ఆస్థానకవియే కాళిదాసని భావించేవారు. కాళిదాసు కాలాన్ని క్రీ॥పూ॥ 1వ శతాబ్దంగా భావిస్తున్నారు.

జన్మస్థలం : కాళిదాసు కాల విషయంలో ఏకాభిప్రాయంలేనట్లే జన్మస్థలవిషయంలో కూడ ఏకాభిప్రాయం లేదు. ప్రతివాడు కాళిదాసును తమ దేశస్థుడుగా చెప్పుకోడం మనం గమనిస్తాం.

1) కాళిదాసు హిమాలయాలను సహజమనోహరంగా వర్ణించడంవల్ల ఆయన కాశ్మీరుదేశీయుడని కొందరి అభిప్రాయం.

2) కాళిదాసు కాళికాదేవి భక్తుడు కావడంవల్ల కాళీపూజ బెంగాలులో ఎక్కువ ప్రచారంలో ఉండడంవల్ల ఆయన బెంగాల్ దేవస్థుడని మరికొందరి భావన.

3) కాళిదాసు రచించిన మాళవికాగ్నిమిత్రానికి విదర్భదేశం నేపథ్యంగా ఉండడంవల్ల ఆయన విదర్భదేశీయుడని కొంతమంది నిర్ణయం.

4) కాళిదాసు మేఘసందేశంలో ఉజ్జయినీ నగరానికి ప్రత్యేకస్థానం కల్పించి విస్తృతంగా వర్ణించడంవల్ల అదే ఆయన జన్మస్థలమని పెక్కుమంది విమర్శకుల నిర్ణయం.

మొత్తంమీద చాలామంది పండితుల అభిప్రాయాన్ననుసరించి ఆయన కాలం క్రీ॥శ॥ 1వ శతాబ్దంగాను జన్మస్థలం ఉజ్జయినిగాను నిర్ణయించబడింది. ఆయన ఏ దేశకాలాలకు చెందినవాడైన తన కావ్యాలద్వారా అందించిన భావాలు సార్వదేశికాలు, సార్వకాలికాలు అనడంలో ఎటువంటి సందేహంలేదు.

కాళిదాసు రెండు మహాకావ్యాలు, రెండు ఖండకావ్యాలు, మూడు నాటకాలు రచించాడు.

**I.** మహాకావ్యాలు:

1. *రఘువంశం:* ఇందు దిలీపుని మొదలుకొని అగ్నివర్ణుని వఱకు గల 19 మంది రఘువంశ రాజుల చరిత్ర వర్ణించబడింది. ఇందు వారి గుణగుణాలను వర్ణించడం ద్వారా భారతీయ సంస్కృతిలోని ముఖ్యాంశాలను వివరించాడు. ఈ కావ్యంలో 19 సర్గలున్నాయి.
2. *కుమారసంభవం:* ఇందు కుమారస్వామి పుట్టుక తారకాసురుని సంహరించడం మొ॥ విషయాలు వర్ణించబడ్డాయి. ఇది 17 సర్గలకావ్యం.

**II.** ఖండకావ్యాలు :

1. మేఘసందేశం : కుబేరుని శాపానికి గురైన ఒక యక్షుడు అలకానగరంలో ఉన్న తన ప్రియభార్యకు మేఘంద్వారా సందేశాన్ని పంపించడమే ఈ కావ్యం యొక్క ఇతివృత్తం.

2. ఋతు సంహారం : ఆరు ఋతువుల యొక్క ప్రాధాన్యాన్ని సొయగాలను రసాత్మకంగా చిత్రించిన కావ్యమిది. ప్రకృతి వివిధ ఋతువుల్లో మానవజీవితంపై ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుందో కవి ఈ కావ్యంలో చాల సహజంగా వర్ణించాడు.

**III.** నాటకాలు :

1. మాళవికాగ్నిమిత్రం : శుంగవంశపు రాజు అగ్నిమిత్రుడు మాళవికను వివాహమాడిన వృత్తాంతమే ఈనాటకంలోని ప్రధానకథ.

2. విక్రమోర్వశీయం : అప్సరసయైన ఊర్వశికి పూరూరవునకు మధ్యగల ప్రణయవృత్తాంతమే ఈ నాటకానికి ప్రధానకథ

3. అభిజ్ఞానశాకుంతలం : ఇది కాళిదాసు రచనలలో అత్యుత్తమముగా నిలవడమేకాక ప్రపంచసాహిత్యంలోనే అగ్రస్థానమాక్రమించింది. కాళిదాసు మహాభారతంలోని చిన్నకథను తీసుకుని ఎన్నో రసవత్‌ఘట్టాలు కల్పించి ఈ నాటకాన్ని సంతరించాడు. ఇది సానపెట్టిన జాతిరత్నం.

## పాఠ్యభాగ సందర్భం

ప్రస్తుత పాఠ్యభాగమైన 'అపర్ణాజటిలం' కుమార సంభవం లోని 5వ సర్గనుండి స్వీకరించబడింది. కుమార సంభవ కథ హిమాలయ వర్ణనతో ప్రారంభమౌతుంది. తండ్రి చేసిన అవమానాన్ని భరించలేక ప్రాణత్యాగం చేసిన శివపత్ని సతీదేవి హిమవంతునకు పార్వతి పేరుతో కుమార్తెగా జన్మిస్తుంది. శివుడు తపస్సు చేసుకోడానికి హిమాలయ పర్వతంచేరి తపస్సు ప్రారంభిస్తాడు. హిమవంతుడు శివునకు సపర్యలు చెయ్యడానికి పార్వతిని నియమిస్తాడు. పార్వతి శివుణ్ణి సేవిస్తూ ఉంటుంది.ఆ తరువాత మన్మధుడు దేవతల కోరికపై శివపార్వతుల మధ్య ప్రణయం సృష్టించడానికి పూలబాణం ప్రయోగిస్తాడు. కాని అది శివుణ్ణి తాకలేక ఆ సమీపంలోనే ఉన్న పార్వతి గుండెలో లోతుగా గ్రుచ్చుకుంటుంది. శివుడు తన మూడవ కంటితో మన్మధుణ్ణి బూడిదచేసి ఆ ప్రాంతం విడిచిపోతాడు. నాటినుండి పార్వతి శివునిపై మరులుగొని ఆయన్ని భర్తగా పొందడానికి వేఱొక ఉపాయం లేదని తెలుసుకొని తీవ్రంగా తపస్సు చేస్తుంది. శివుడు ఆమె దృఢ దీక్షను, మనో నైర్మల్యాన్ని పరీక్షించడానికి బ్రహ్మచారి రూపం ధరించి పార్వతి తపస్సు చేస్తున్న వనంలోకి ప్రవేశిస్తాడు. ఈ ఘట్టంతో పాఠ్యభాగం ప్రారంభమౌతుంది.

## ప్రతిపదార్థ తాత్పర్యములు

**श्लोक :**

1. **अथाजिनाषाढधरः प्रगल्भवाक्**
**ज्वलन्निव ब्रह्ममयेन तेजसा**
**विवेशकश्चिजटिलस्तपोवनं**
**शरीरबद्धः प्रथमाश्रमो यथा ॥**
(అథాజినాషాఢధరః ప్రగల్భవాగ్
జ్వలన్నివ బ్రహ్మమయేన తేజసా
వివేశ కశ్చిజ్జటిలస్తపోవనం
శరీరబద్ధః ప్రథమాశ్రమో యథా)

**प्रतिपदार्थ :**

अथ = తరువాత

अजिन = నల్లలేడి చర్మమును
आषाढ = = మోదుగు దండమును
धर: = ధరించినవాడును
प्रगल्भवाक् = ప్రౌఢమైన వాక్కులు కలవాడును
ब्रह्ममयेन = వైదికమైన
तेजसा = కాంతితో, అనగా బ్రహ్మవర్చస్సుతో
ज्वलन् + इव = ప్రకాశించుచున్నవానివలె ఉన్నట్టి
कश्चित् = ఒకానొక
जटिल: = బ్రహ్మచారి
शरीरबद्ध: = రూపుదాల్చిన
प्रथमाश्रमो यथा = బ్రహ్మచర్యాశ్రమమా అన్నట్లుగా
तपोवनं = పార్వతి తపస్సు చేయుచున్న వనమునందు
विवेश = ప్రవేశించెను

**तात्पर्यम्** : ఆ తరువాత నల్లలేడి చర్మము మోదుగుదండమును ధరించినవాడు, ప్రౌఢంగా మాట్లాడువాడు, బ్రహ్మవర్చస్సుతో మూర్తీభవించిన బ్రహ్మచర్యాశ్రమంవలెన్న ఒక బ్రహ్మచారి పార్వతి తపస్సు చేస్తున్న వనంలోకి ప్రవేశించాడు.

**श्लोक :**

2. **तमातियोथी बहुमानपूर्वया**
**सपर्यया प्रत्युदियाय पार्वती**
**भवन्ति साम्येऽपि निविष्टचेतसां**
**वपुर्विशेषेष्वतिगौरवा: क्रिया: ।**
(తమాతిథేయీ బహుమానపూర్వయా
సపర్యయా ప్రత్యుదియాయ పార్వతీ
భవన్తి సామ్యేపి నివిష్టచేతసాం
వపుర్విశేషేష్వతిగౌరవాః క్రియాః)

**प्रतिपदार्थ :**

अतियेथी = అతిథుల యందు మక్కువగల
पार्वती = పార్వతీదేవి
तं = అతనిని (ఆ బ్రహ్మచారిని)
बहुमानपूर्वया = గౌరవపూర్వకమైన
सपर्यया = సేవతో
प्रत्युदियाय = ఎదురేగెను
निविष्टचेतसां = స్థిరమైన మనస్సు గల్గినప్పటికి
साम्ये + अपि = సమత్వము గల్గినప్పటికి

| | | |
|---|---|---|
| वपु: + विशेषेषु | = | వ్యక్తి విశేషముల యందు |
| अति गौरवा: | = | మిక్కిలి గౌరవములు గల |
| क्रिया | = | క్రియలు |
| भवन्ति | = | అగుచున్నవి |

**तात्पर्यम् :** అతిథుల యందు విశేషమైన ప్రేమగల పార్వతీదేవి ఆ బ్రహ్మచారిని ఎంతో గౌరవించి విశేషంగా సత్కరించింది. సుస్థిరమైన మనస్సు గల మహాత్ములు సమానవయస్సు గల విశిష్ట వ్యక్తులను కూడ గొప్పగా గౌరవింతురు.. అందుకే పార్వతి సమవయస్కుడైన ఆ బ్రహ్మచారిని విశేషంగా సత్కరించింది.

3. **विधिप्रयुक्तां परिगृहय सत्क्रियां**
**परिश्रमं नाम विनीय च क्षणम्**
**उमां सपश्यन्नृजुनैव चक्षुषा**
**प्रचक्रमे वक्तुमनुज्झित क्रमः ।।**
(విధిప్రయుక్తాం పరిగృహ్య సత్క్రియాం
పరిశ్రమం నామ వినీయ చ క్షణమ్
ఉమాం స పశ్యన్నృజునైవ చక్షుషా
ప్రచక్రమే వక్తుమనుజ్ఝితక్రమః)

**प्रतिपदार्थं :**

| | | |
|---|---|---|
| स: | = | ఆ బ్రహ్మచారి |
| विधिप्रयुक्तां | = | యథావిధిగా చేయబడిన |
| सत्क्रियां | = | సత్కారమును |
| प्रतिगृह्य | = | స్వీకరించి |
| क्षणं | = | ఒక్కక్షణకాలం |
| परिश्रमं | = | మార్గాయాసాన్ని |
| विनीय नाम | = | తీర్చుకున్నట్లుగా నటించి |
| उमां | = | పార్వతీదేవిని |
| ऋजुना + एव | = | తిన్నని |
| चक्षुषा | = | కంటితో |
| पइयन् | = | చూచుచూ |
| अनुज्झितक्रम | = | క్రమం తప్పక |
| वक्तुं | = | మాట్లాడుట(కు) |
| प्रचक्रमे | = | మొదలుపెట్టెను (ప్రారంభించెను) |

**तात्पर्यम् :** ఆ బ్రహ్మచారి పార్వతి యధావిధిగా తనకు చేసిన సత్కారాన్ని స్వీకరించి శ్రమను పోగొట్టుకున్నవానివలె నటించి రెప్పవేయని కళ్ళతో పార్వతి వంక చూస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడ్డం ప్రారంభించాడు.

4. **अपि क्रियार्थं सुलभं समित्कुशं**
**जलान्यपि स्नान विधि क्षमाणि ते**
**अपि स्वशकत्था तपसि प्रवर्तसे**
**शरीरमाद्यं खलु धर्मसाधनम् ॥**

(అపిక్రియార్థం సులభం సమిత్కుశం
జలాన్యప స్నానవిధి క్షమాణి తే।
అపి స్వశక్త్యా తపసి ప్రవర్తసే
శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్)

**प्रतिपदार्थं :**

| | | |
|---|---|---|
| क्रियार्थं | = | హోమము మొదలైన యాగక్రియలు ఆచరించుటకు |
| समितकुशं | = | సమిధలు, దర్భలు |
| अपि सुलभं | = | సులభంగా దొరుకుతున్నాయా? |
| ते | = | నీకు |
| जलानि | = | నీళ్ళు |
| अपि स्नानविधिक्षमाणि | = | స్నానం చేయుటకు అనుకూలంగా ఉన్నవా? |
| स्व शकत्था | = | శక్తి కొలది |
| तपसि | = | తపస్సునందు |
| अपि प्रवर्तसे | = | ప్రవర్తించుచున్నావు గదా! |
| शरीरम् | = | శరీరం |
| आद्यं | = | మొట్టమొదటి |
| धर्म साधनम् | = | ధర్మసాధనము |
| खलु | = | కదా! |

**तात्पर्यम् :** (ఓ పార్వతి) హోమము మొదలైన యాగక్రియలు నెరవేర్చడానికి నీకు సమిధలు దర్భలు సులభంగా దొరుకుతున్నాయా? నీళ్ళు నీవు స్నానం చెయ్యడానికి వీలుగా ఉన్నాయా? నీవు నీ శక్తికి లోబడి మాత్రమే తపస్సు చేస్తున్నావుకదా! ఎందుకంటే శక్తికి మించి తపస్సు చేస్తే ఆరోగ్యం చెడిపోతుంది. ఈ శరీరమే ధర్మం సాధించడానికి మొట్టమొదటి సాధనం. అందువల్ల ఆరోగ్యం చెడిపోకుండ శక్తికి లోబడే తపస్సు చేయుము.

5. **अपि त्वदावर्जित वारिसंभृतं**
**प्रवालामासामनुबन्धि वीरूधाम्**
**चिरोज्झितालक्तकपाटलेन ते**
**तुलां यदारोहति दन्तवाससा।**

(అపిత్వదావర్జిత వారి సంభృతం
ప్రవాల మాసామనుబంధి వీరుధామ్।
చిరోజ్ఝితాలక్తకపాటలేన తే
తులాం యదారోహతి దంతవాససా॥)

**प्रतिपदार्थं :**

| | | |
|---|---|---|
| त्वत् | = | నీ చేత |
| आवर्जित | = | తడుపబడిన, తీసుకొనిరాబడిన |
| वारि | = | నీటిచేత |
| संभृतं | = | పుట్టించబడిన |
| आसां | = | ఈ |
| वीरुधां | = | లతల యొక్క |
| प्रवालं | = | చిగురాకు |
| अनुबन्धि अपि | = | వర్థిల్లుచున్నదా? |
| यत् | = | ఏ చిగురుటాకు |
| चिर | = | చాలాకాలమునుండి |
| उज्झित | = | విడువబడిన |
| अलक्तक | = | లత్తుక రంగు పూత కలదగుటచే |
| पाटलेन | = | పాటల వర్ణముగల |
| ते | = | నీయొక్క |
| दन्तवाससा | = | అధరముతో |
| तुलां | = | సమానత్వమును |
| आरोहति | = | పొందుచున్నదో |

ఓ పార్వతి! నీవు చాలాకాలమునుండి లత్తుకరసము పూసుకొనకపోవుటవలన పాటలవర్ణము (తెలుపు మరియు ఎరుపు) కల్గిన నీ పెదవితో సమానమైన చిగురుటాకులను నీవు స్వయంగా నీరుపోసి పెంచిన లతలు చిగురిస్తున్నాయా!

6. **अपि प्रसन्नं हरिणेषु ते मनः**
**करस्थ दर्भप्रणायापहारिषु ।।**
**य उत्पलाक्षि ! प्रचलैर्विलोचनैः**
**तवाक्षिसादृश्यमिव प्रयुञ्चते ।।**
(అపిప్రసన్నం హరిణేషుతేమనః
కరస్థదర్భ ప్రణయాపహారిషు ।
యుత్పలాక్షి ! ప్రచలైర్విలోచనై
స్తవాక్షిసాదృశ్యమివ ప్రయుంజతే ॥)

**प्रतिपदार्थं :**

| | | |
|---|---|---|
| करस्थ | = | చేతియందున్న |
| दर्भ | = | దర్భలను |
| प्रणय | = | స్నేహపూర్వకమైన చనువుచే |
| अपहारिषु | = | అపహరించుచున్న |
| हरिणेषु | = | లేళ్ళయందు |
| ते | = | నీ యొక్క |

| | | |
|---|---|---|
| न: | = | మనస్సు |
| अपि प्रसन्नं | = | ప్రసన్నంగా ఉన్నదా? |
| उत्पलाक्षि! | = | నల్ల కలువలవంటి కండ్లుగల ఓ పార్వతి! |
| ये | = | ఏవి (ఏ లేళ్ళు) |
| प्रचलै: | = | చంచలమైన |
| विलोचनै: | = | నేత్రములతో |
| तव | = | నీ యొక్క |
| अक्षिसादृश्यं | = | నేత్రములతో పోలికను |
| प्रयुञ्जते इव | = | అభినయించుచున్నట్లున్నవో! |

**तात्पर्यम् :** నల్లకలువలవంటి కన్నులుగల ఓ పార్వతి! ఏ లేడిపిల్లలు చంచలమైన తమ నేత్రములతో నీనేత్రములను అనుకరిస్తున్నాయో అటువంటి లేళ్ళు నీ యందుగల చనువుచే నీ చేతిలోనున్న దర్భలను లాక్కుపోయేటప్పుడు నీవు వాటిపై కోపం ప్రదర్శించడం లేదు కదా! ఎందుకంటే తపస్సు చేసుకొనేవారికి కోపం తగదు.

7. **यदुच्यते पार्वति ! पापवृत्तये**
**न रुपमित्यव्यभिचारि तद्वच:**
**तथा हि ते शीलमुदार दर्शने**
**तपस्विनामप्युपदेशतां गतम् ॥**
(యదుచ్యతే పార్వతి! పాపవృత్తయే
న రూపమిత్య వ్యభిచారి తద్వచః।
తథాహి తే శీలముదార దర్శనే
తపస్వినామప్యుపదేశతాంతమ్ ॥)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| पार्वति | = | ఓ పార్వతి! |
| रूपं | = | సౌందర్యము |
| पापवृत्तये | = | పాపాచరణకు |
| न | = | కాదు |
| इति | = | అని |
| यत् | = | ఏది |
| उच्यते | = | చెప్పబడుచున్నదో |
| तत् | = | ఆ |
| वच: | = | మాట |
| अव्यभिचारि | = | తిరుగులేనిది (సత్యమైనది) |
| उदारदर्शने ! | = | ఔదార్యముతో కూడిన చూపు కలదానా! |
| ते | = | నీ యొక్క |
| शीलं | = | శీలము |
| तपस्विनामपि (तपस्विनाम् + अपि) | = | మహర్షులకు సైతము |

| | | |
|---|---|---|
| उपदेशतां | = | ఉపదేశమగుటను |
| गतम् | = | పొందినది |

**तात्पर्यम् :** ఓ పార్వతి! అందమైన రూపము పాపము చేయదు అనెడి మాట నీపట్ల ఎప్పుడు యదార్థమని భావించుచున్నాను. ఉదారమైన చూపులుగల ఓ పార్వతి! అందువల్లనే కాబోలు నీ నడవడి మహాతపస్సంపన్నులైన మునులకు కూడ ఆదర్శంగా నిలిచింది. నీవు చేయు తపస్సును చూచి మహర్షులు గూడ తమలోపములను సరిచేసుకొనుచున్నారని సారాంశము.

8. **विकीर्णसप्तर्षिबलिप्रहासिभिः**
**तथा न गाङ्गः सलिलै र्दिवच्युतैः**
**यथा त्वदीयैश्चरितैरनाविलैः**
**महीध्र : पावित एष सान्वयः**

(వికీర్ణ సప్తర్షి బలి ప్రహాసిభి,
స్త థా న గాంగై స్సలిలై ర్దివశ్చ్యుతైః
యథా త్వదీయై శ్చరితై రనావిలై,
ర్మహీధరః పావితషసాన్వయః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| एष | = | ఈ |
| महीधरः | = | హిమవంతుడు |
| विकीर्ण | = | వెదజల్లబడిన |
| (सप्त + ऋषि) सप्तर्षि | = | సప్తఋషులకు సంబంధించిన |
| बलि | = | పూజాకుసుమాలచే |
| प्रहासिभिः | = | నవ్వుచున్న |
| दिवसश्चयुतैः | = | ఆకాశమునుండి జాలువారుచున్న |
| गाङ्गैः | = | గంగా సంబంధమైన |
| सलिलैः | = | జలములచేత కూడ |
| न तथा, पावित | = | ఆ విధంగా పవిత్రుడు కాలేదు |
| थथा | = | ఏ విధంగా |
| अनाविलैः | = | స్వచ్ఛమైన |
| त्वदीयैः | = | నీ యొక్క |
| चरितैः | = | చరిత్రల చేత |
| स्वान्वयः | = | వంశముతోసహా |
| पावितः | = | పవిత్రుడయ్యెనో |

**तात्पर्यम् :** ఓ పార్వతి! నీ తండ్రియైన హిమవంతుడు స్వచ్ఛమైన గుణగణముగల నిన్ను కుమార్తెగా పొందడం వల్ల వంశంతో సహ పవిత్రుడైనట్లుగా సప్తర్షులు పూజచేసిన పువ్వులతో కూడిన గంగానది తన ఘుందు ప్రవహించడంవల్ల కూడ అంతగా పవిత్రుడు కాలేదు. హిమవంతునకు అంతటి పవిత్రత నిన్ను కుమార్తెగా పొందడంవల్లే సిద్ధించింది.

9. **अनेन धर्मः सविशेषमद्य मे**
**त्रिवर्गसारः प्रतिभाति भाविनि !**
**त्वया मनोनिर्विषयार्थ कामया**
**यदेक एव प्रतिगृंव सेव्यते ॥**
(అనేన ధర్మః సవిశేష మద్యమే
త్రివర్గ సారః ప్రతిభాతి భావిని,
త్వయా మనోనిర్విషయార్థకామయా
య దేక ఏవ ప్రతిగృహ్యా సేవ్యతే)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| भाविनि ! | = | పవిత్రమైన అభిప్రాయముగల ఓ పార్వతి! |
| अनेन | = | ఈ కారణముచే |
| धर्म : | = | ధర్మము అనెడి పురుషార్థము |
| सविशेषं | = | మూడు పురుషార్థములలో గొప్పదిగా |
| अद्य | = | నేడు |
| मे | = | నాకు |
| प्रतिभाति | = | తోచుచున్నది |
| यत् | = | ఎందువలననగా |
| मनो निर्विषय | = | మనస్సునకు పట్టని |
| अर्थकामया | = | అర్థకామములుగల |
| त्वया | = | నీచే |
| एक एव | = | ధర్మమొక్కటే |
| प्रतिगृह्य | = | స్వీకరించి |
| सेव्यते | = | సేవింపబడుచున్నదో! |

**तात्पर्यम् :** ఉన్నతమైన అభిప్రాయం గల ఓ పార్వతి! నీవు ధర్మార్థకామములనెడి మూడు పురుషార్థములలో అర్థకామముల యెడ మనస్సుని నిలుపక ధర్మమునే స్వీకరించి ఆచరించుచుండుటవలన ధర్మమే మూడు పురుషార్థములలో ఉత్తమమైనదని నాకు తోచుచున్నది.

10. **पयुक्त सत्कार विशेषमात्मना**
**न मां परं सम्प्रतिपत्तु मर्हसि**
**यतः सतां सन्नतगात्रि ! सङ्गतं**
**मनीषिभिः साप्तपदीनमुच्यते**
ప్రయుక్త సత్కార విశేష మాత్మనా
నమాం పరం సంప్రతిపత్తు మర్హసి,
యతః సతాం సన్నతగాత్రి! సంగతం
మనీషిభిః సాప్తపదీన ముచ్యతే.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| सन्नतगात्रि ! | = | వినయంచే వంగిన శరీరం గల ఓ పార్వతి |

| | | |
|---|---|---|
| आत्मना | = | తనచే అనగా నీచే |
| प्रयुक्त | = | చేయబడిన |
| सत्कार विशेषं | = | పూజావిశేషముగల |
| मां | = | నన్ను |
| परं | = | పరునిగా |
| सम्प्रतिपत्तुं | = | భావించుటకు |
| न + अर्हसि | = | తగవు |
| यत: | = | ఎందువలననగా |
| सतां | = | సత్పురుషులయొక్క |
| सङ्गतं | = | మైత్రి |
| साप्तपदीनं | = | ఏడు అడుగులు వేయుటచే లేదా ఏడు మాటలు మాట్లాడుటచే ఏర్పడునట్టిదిగా |
| मनीषिभि: | = | పండితులచే |
| उच्यते | = | చెప్పబడుచున్నది |

**तात्पर्यम् :** వినయంచే వంగిన శరీరంగల ఓ పార్వతి ఇప్పటికే నీవు నా కెన్నో సత్కారములు చేసితివి. ఇంక నన్ను పరునిగా భావింపదగదు. ఎందుకంటే సత్పురుషుల స్నేహం ఏడడుగులు వేయడంవల్లగాని లేదా ఏడు మాటలు మాట్లాడ్డంవల్లగాని ఏర్పడునని పండితులు చెప్పుచున్నారు. నీవు చేసిన సత్కారం వల్లనే అవి సిద్ధించాయి కాబట్టి నన్ను పరునిగా భావింపక ఆత్మీయునిగా పరిగణించుము.

11. **अतोऽत्र किञ्चिदभवतीं बहुक्षमां**
**द्विजाति भावादुपपन्न चापल:**
**अयं जन: प्रष्टुमनास्तपोधने ।**
**न चेद्रहस्यं प्रतिवक्तुमर्हसि**

**(అత్రో త్ర కించి ద్భవతీం బహుక్షమాం**
**ద్విజాతిభావా దుపపన్న చాపల:**
**అయం జన: ప్రష్టుమనా స్తపోధనే**
**నచేద్రహస్యం ప్రతివక్తు మర్హసి)**

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| तपोधने ! | = | తపస్సే ధనంగా గల ఓ పార్వతి! |
| अत: | = | అందువల్ల అనగా మన ఇద్దరి మధ్య ఏర్పడ్డ స్నేహంవల్ల |
| अत्र | = | ఈ విషయంలో |
| बहुक्षमां | = | ఎంతో ఓర్పుగల్గిన |
| भवतीं | = | నిన్ను |
| द्विजाति भावात् | = | బ్రాహ్మణుడనగుటవల్ల |
| उपपन्न | = | పొందబడిన |
| चापल: | = | చాపల్యముగల చపలత్వంచేత |
| अयं जन | = | ఈ జనుడు (అనగా నేను) |

| | | |
|---|---|---|
| किञ्चियत् | = | కొంచెము |
| पष्टुमना: | = | అడుగదలచినాడు |
| रहस्यं न चेत् | = | రహస్యం కానియెడల |
| प्रतिवक्तुं | = | సమాధానం చెప్పుటకు |
| अर्हसि | = | తగుదువు |

**तात्पर्यम् :** ఓ తపోధనురాలా! మన ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహాన్ని పురస్కరించుకొని ఈ విషయంలో నాకు గల చాపల్యంవల్ల నిన్నొక్కవిషయం అడగదలిచాను. ఒకవేళ రహస్యం కానిచో సమాధానం చెప్పుము.

12. **कुले पसूति: पयमस्य वेधस:**
**त्रिलोकसौन्दर्यमिवोदितं वपु:**
**उमां सपश्यन्नृजुनैव चक्षुषा**
**प्रचक्रमे वक्तुमनुज्झित क्रमं ।।**
(కులే ప్రసూతి: ప్రథమస్య వేధస
స్త్రిలోకసౌందర్య మివోదితం వపు:,
అమృగ్య మైశ్వర్య సుఖం నవం వయ
స్తప:ఫలం స్యాత్ కిమత: పరం పద)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| प्रयमस्य वेधस: | = | మొట్టమొదటి బ్రహ్మయగు హిరణ్యగర్భునియొక్క |
| कुले | = | వంశములో |
| प्रसूति: | = | పుట్టుక |
| वपु: | = | శరీరం |
| त्रिलोकसौन्दर्यं | = | మూడులోకముల యొక్క చక్కదనం ఒక్కచోట కూర్చినట్లుగా ఉంది. |
| उदितम् + इव | = | ఐశ్వర్యమువలన కల్గు సుఖము |
| अमृग्यम् | = | వెదుకనవసరంలేదు |
| वय: | = | వయస్సు |
| नवं | = | లేతది |
| अत:परं= | | ఇంతకంటె ఎక్కువ |
| किम् ? | = | ఏది? |
| तप: फलम् | = | తపస్సునకు ఫలంగా |
| किं स्यात् | = | కలదో |
| वद | = | చెప్పుము |

**तात्पर्यम् :** ఓ పార్వతీ! నీవు మొట్టమొదటి బ్రహ్మయగు హిరణ్యగర్భుని వంశంలో జన్మించావు. నీ అందం చూస్తే మూడులోకాల్లోనున్న అందమంతా ఒకేచోట ఏర్చికూర్చినట్లుంది. ఇక సంపదలా పుష్కలంగా ఉన్నాయి. వెదుకనవసరంలేదు. వీటికంటే అధికమైంది ఏది ఫలంగా కోరి తపస్సు చేస్తున్నావో చెప్పుము.

13. **भवत्यनिष्टादपि नाम दुस्सहा**
**न्मनस्विनीनां प्रतिपत्तिरीदृशी**
**विचारमार्गप्रहितेन चेतसा**
**न दृश्यते तच्च कृशादरि त्वयि ॥**
(భవ త్యనిష్టాదపి నామ దుస్సహా
న్మనస్వినీనాం ప్రతిపత్తి రీదృశీ,
విచారమార్గ ప్రహితేన చేతసా
న దృశ్యతే తచ్చ కృశోదరి త్వయి)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| दुस्सहात् | = | సహింప శక్యముకాని |
| अनिष्टात् + अपि | = | అప్రియము వల్ల కూడ |
| मनस्विनीनां | = | అభిమానవతులైన స్త్రీలకు |
| ईद्रशी | = | ఇటువంటి |
| प्रतिपत्तिः | = | ప్రవృత్తి |
| भवति नाम | = | ఉండవచ్చును |
| विचारमार्गप्रहितेन | = | విచారమార్గమునందు నడుపబడిన |
| चेतसा | = | మనస్సుతో |
| तत् + च (तच्च) | = | అది |
| कृशोदरि ! | = | సన్ననినడుముగల పార్వతి |
| त्वयि | = | నీయందు నీ విషయంలో |
| न दृश्यते | = | కనిపించుటలేదు |

**तात्पर्यम् :** సన్నని నడుముగల ఓ పార్వతి! లోకంలో కొందరు అభిమానవతులైన స్త్రీలు తమకు సహింపరాని అనిష్టము కల్గినప్పుడు ఈ విధంగా అడవులకు పోయి తపస్సుచేయుట కలదు. కాని ఎంత ఆలోచించిచూచినా అటువంటి పరిస్థితి నీయందు కనపడదు.

14. **अलभ्यशोकाभिभवेयमाकृतिः**
**विमानना सुभ्रु कुतः पितुर्गृहे**
**पराभिमर्शो न तवास्ति कः करं**
**प्रसारयेत् पन्नगरत्नसूचये ॥**
(అలభ్య శోకాభిభవేయ మాకృతి
ర్విమాననా సుభ్రు కుతః పితుర్గృహే,
పరాభిమర్శో న తవాస్తి కః కరం
ప్రసారయేత్ పన్నగరత్న సూచయే.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| सुभ्रु ! | = | ఓ అందమైన కనుబొమలు గల పార్వతి! |
| इयं आकृतिः | = | ఈ నీ ఆకారము |
| अलश्यशोकाभिवा | = | ఇతరులవలన తిరస్కారము పొందనిది |

पितु: = తండ్రి యొక్క
गृहे = ఇంటిలో
विमानना = అవమానము
कुत: ? = ఎక్కడిది?
तव = నీకు
पराभिमर्श: = ఇతరులవలన తిరస్కారము
न + अस्ति = లేదు
पन्नग = పాముయొక్క తలపైగల
रत्न = రత్నమును
सूचये = గ్రహించుటకు
क: = ఎవడు
करं = చేతిని
प्रसारयेत् = చాచును

**तात्पर्यम् :** ఓ అందమైన కనుబొమలుగల పార్వతి! నీ రూపము దు:ఖించుటకు అనువు కానిది. నీకు తండ్రి ఇంట అవమానము జరుగుటకు అవకాశమే లేదు. నీకు ఇతరులవలన కూడ అవమానము ఎదురగుటకు అవకాశము లేదు. ఎందువలనందువా! పాము తలపైగల రత్నాన్ని అందుకోడానికి ఎవడు చేయి చాపుతాడు? నిన్ను వ్యతిరేకించడం పాముతలపైగల మణికోసం చెయ్యి చాచడం వంటి సాహసకృత్యం. దానికెవ్వరు సాహసించరని భావం.

15. **किमित्यपास्याभरणानि यौवने**
**घृतं त्वया वार्धकशोभि वल्कलम्**
**वद प्रदोष स्फुटचन्द्रतारका**
**विभावरी यद्यरूणाय कल्पते ॥**

**(కిమి త్యపాస్యాభరణాని యౌవనే**
**ధృతం త్వయా వార్ధకశోభి వల్కలం,**
**వద ప్రదోషే స్ఫుటచంద్రతారకా**
**విభావరీ యద్యరుణాయ కల్పతే.)**

**प्रतिपदार्थ :**

(गौरि) = ఓ పార్వతి!
किमिति = ఏ కారణముచే
यौवने = యౌవనమునందు
त्वया = నీచే
आभरणानि = ఆభరణములను
अपास्य= విడిచిపెట్టి
वार्धकशोभि = ముసలితనమునందు ప్రకాశించు
वल्कलं= నారచీర
धृतं = ధరింపబడినది?

| | | |
|---|---|---|
| प्रदोषे | = | సాయంకాలమునందు |
| स्पुट | = | స్పష్టంగా కన్పించు |
| चन्द्र | = | చంద్రుడు |
| तारका | = | నక్షత్రములతోకూడిన |
| विभावरी | = | రాత్రి |
| अरुणाय | = | అరుణోదయముకొఱకు |
| यदि कल्पते | = | కల్పింపబడునా |
| वद | = | చెప్పుము |

**तात्पर्यम् :** ఓ పార్వతి! నీవు పడుచువయస్సులో ధరింపవలసినవి విడిచిపెట్టి కేవలం ముసలివారికి మాత్రమే అర్హమై శోభించు నారచీరను ఎందుకు ధరించితివి? చంద్రునితోను నక్షత్రములతోను ప్రకాశించు రాత్రి అరుణుని పొందుటకు అర్హమగునా? చంద్రుడు, నక్షత్రములతో కూడిన రాత్రి ఒక్కుమ్మడిగా అరుణోదయముగా మారినచో ఎట్లుండునో నీవే స్వయంగా ఆలోచించుకొని చెప్పుము.

16. **दिवं यदि प्रार्थयसे वृथा श्रमः**
**पितुः प्रदेशास्तव देवभूमयः ।**
**अथोपयन्तारमलं समाधिना**
**न रत्न मन्विष्यति मृग्यते हि तत् ॥**

(దివం యది ప్రార్థయసే వృథా శ్రమః
పితుః ప్రదేశాస్తవ దేవభూమయః
అథోపయంతార మలం సమాధినా
న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| दिवं | = | స్వర్గమును గురించి |
| यदि प्रार्यसे | = | ఒకవేళనువ్వు కోరుకొనుచున్నచో |
| श्रमः | = | నీవు పడుచున్న శ్రమంతా |
| वृथा | = | వ్యర్థమే |
| देवभूमयः | = | దేవతలు సంచరించు స్థలములన్నియు |
| तव | = | నీ యొక్క |
| पितु | = | తండ్రి యొక్క |
| प्रदेशाः | = | ప్రదేశములే |
| अथ | = | ఒకవేళ |
| उपयन्तारं | = | వరుని ఉద్దేశించి |
| प्रार्यसे यदि | = | ఒకవేళ కోరుకొనుచున్నచో |
| समाधिना | = | తపస్సు చేత |
| अलम् | = | చాలును (తపస్సు కట్టిపెట్టుము) |
| रत्नं | = | రత్నము |

न अन्विष्यति = (ఇతరులను) అన్వేషించదు
तत् = అది (రత్నము) (ఇతరులచేత)
मृग्यते हि = వెదుకబడుచున్నది కదా!

**तात्पर्यम् :** (ఓ పార్వతి!) నీవు స్వర్గమును కోరి ఒకవేళ తపస్సుచేయుచున్నచో అదంతయు వ్యర్థమే. ఎందుకంటే దేవతలు సంచరించు ప్రదేశములన్నీ నీ తండ్రివే. అట్లుకాక నీ వొకవేళ వరునిగూర్చి తపస్సు చేస్తోంటే అది కట్టిపెట్టు. ఎందుకంటే రత్నం ఇతరులను వెదకదు. అదెప్పుడు ఇతరులచే వెదుకబడుతుంది. రత్నం వంటి నీవు వరుని కోసం వెదుకవలసిన పనిలేదు. వరుడే నిన్ను వెదుక్కుంటూ వస్తాడని తాత్పర్యం.

17. **निवेदितं नि:शवसितेन सोष्मणा**
**मनस्तु में संशयमेव गाहते**
**न द्रश्यते प्रार्ययितव्य एव ते**
**भविष्यति प्रार्थितदुर्लभ: कथम् ?**
(నివేదితం నిశ్శ్వసితేన సోష్మణా
మనస్తు మే సంశయమేవ గాహతే,
న దృశ్యతే ప్రార్థయితవ్య ఏవ తే
భవిష్యతి ప్రార్థిత దుర్లభః కథమ్)

**प्रतिपदार्थ :**

सोष्मणा = వేడితో కూడిన
निश्वसितेन = నిట్టూర్పు చేత
निवेदितं = తెలియబడినప్పటికి
मे = నా యొక్క
मन: = మనస్సు
तु = మాత్రము
संशयमेव = సందేహమునే
गाहते = పొందుచున్న
ते = నీకు
प्रार्थयितव्य: एव = ప్రార్థింపదగినవాడే
न दृश्यते = కనబడడు
प्रार्थितदुर्लभ: = కోరినప్పటికి పొందశక్యము కానివాడు
कथं = ఎట్లు
भविष्यति ? = కాగలడు

**तात्पर्यम् :** ఓ పార్వతి! నీవు విడుస్తున్న వేడి నిట్టూర్పు వల్ల నీవు ఒక వరుని కొఱకు తపస్సు చేస్తున్నావనే విషయం స్పష్టంగా తెలుస్తున్నప్పటికి నా మనస్సు ఇంకను సందేహిస్తూనే ఉంది. ఎందుకంటే ఈ లోకంలో నీవు కోరదగినవాడే లేడు. ఇంక నీవే స్వయంగా కోరుకుంటే పొందశక్యంకాని వాడుంటాడా!

18. अहो स्थिरः कोऽपि तवेप्सितो युवा
चिराय कर्णोत्पलशून्यतां गते
उपेक्ष्यते यः श्लथलम्बिनीर्जटाः
कपोलदेशे कलमाग्रपिङ्गलाः ॥
(అహో స్థిరః కో పి తవేప్సితో యువా
చిరాయ కర్ణోత్పల శూన్యతాం గతే,
ఉపేక్షతే యః శ్లథలంబినీ ర్జటాః
కపోలదేశే కలమాగ్రపింగళాః)

**प्रतिपदार्थ :**

अहो ! = ఏమి విచిత్రము!
तव = నీకు
ईप्सितः= ఇష్టుడైనట్టి
कोऽपि युवा = ఒకానొక యువకుడు
स्थिरः = కఠినుడు
यः = ఎవడు
चिराय = చాలకాలమునుండి
कर्णोत्पलशून्यतां गते = కర్ణోత్పలములు లేని
कपोलदेशे = చెక్కిలి ప్రదేశమునందు
श्लथलम्बिनीः = స్వేచ్ఛగా వ్రేలాడుచున్న
कलमाग्रपिंगलाः = కలమధాన్యపు కొనవలె పసుపు పచ్చనైన
जटाः = జడలను
उपेक्षते = ఉపేక్షచేయుచున్నాడో!

**तात्पर्यम् :** ఓ పార్వతి! ఏమి విచిత్రము! చిరకాలమునుండి కర్ణోత్పలములులేక; పాలిపోయిన నీ చెక్కిళ్ళయందు సంస్కారవిహీనంగా వ్రేళాడుచున్న నీ జడలను చూచి కూడ ఇంతవఱకు కనికరించని నీ ప్రియుడైన ఆ యువకుడెవరో నిజంగా కఠినహృదయుడని నేను భావించుచున్నాను.

19. मुनिव्रतैस्त्वामतिमात्रकर्शितां
दिवाकराप्लुष्टविभूषणास्पदाम्
शशाङ्कलेखामिव पश्यतो दिवा
सचेतसः कस्य मनो न दूयते ॥
(మునివ్రతై స్త్వా మతిమాత్ర కర్శితాం
దివాకరాప్లుష్ట విభూషణాస్పదామ్
శశాంక లేఖా మివ పశ్యతో దివా
సచేతసః కస్య మనో న దూయతే)

**प्रतिपदार्थ :**

मुनिव्रतैः = చాంద్రాయణము మొదలగు కఠినమైన వ్రతములచేత

| | | |
|---|---|---|
| अतिमात्र | = | ఎక్కువగా |
| कर्शितां | = | కృశించినదానవు |
| दिवाकर | = | సూర్యునిచే |
| आप्लुष्ट | = | బాగుగా కమలకొట్టబడిన |
| विभूषणास्पदां | = | ఆభరణముల ప్రదేశములు కలదానవు |
| दिवा | = | పగటి వేళలో |
| शशाङ्कलेखाम् + इव | = | చంద్రరేఖనువలె (కాంతి విహీనంగా) |
| पश्यत: | = | చూచుచున్నటువంటి |
| सचेतस: | = | హృదయము కల్గినటువంటి |
| कस्य | = | ఎవనియొక్క |
| मन: | = | మనస్సు |
| न दूयते ? | = | పరితపించదు? |

**तात्पर्यम् :** ఓ పార్వతి! చాంద్రాయణము మొ॥ కఠినవ్రతములచే చాలకృశించి, సూర్యకిరణముల తాకిడిచే కమిలిపోయిన ఆభరణప్రదేశాలు కల్గి పగటివేళ కన్పించు చంద్రరేఖవలె కళావిహీనంగా ఉన్న నిన్ను చూస్తే మనసున్న ఎవడైనా బాధపడకమానడు. నేను మనసుగల వాణ్ణి అగుటచేత నీ దుస్థితికి చాలా విచారిస్తున్నాను.

20. **अवैमि सौभाग्यमदेन वञ्चितं**
**तव प्रियं यश्चतुरावलोकिन:**
**करोति लक्ष्यं चिरमस्य चक्षुषो**
**न वक्त्रमात्मीयमरालपक्ष्मण: ॥**

అవైమి సౌభాగ్య మదేన వంచితం
తవ ప్రియం య శ్చతురావలోకిన:
కరోతి లక్ష్యం చిరమస్య చక్షుషో:
న వక్త్ర మాత్మీయ మరాలపక్ష్మణ:)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| तव | = | నీ యొక్క |
| प्रियं | = | ప్రియుని |
| सौभाग्यमदेन | = | సౌందర్యగర్వముచే |
| वञ्चितं | = | వంచించబడినవానిగా |
| अवेमि | = | తెలుసుకొనుచున్నాను |
| य: | = | ఎవడు |
| चतुरावलोकिन: | = | అందమైన చూపులుగల్గినట్టి |
| अरालपक्ष्मण: | = | వంకర దిరిగిన కనురెప్పలుగల |
| अस्य चक्षुष: | = | ఈ నీ నేత్రమునకు |
| आत्मीयं | = | తనదైన |
| वक्त्रम् | = | ముఖమును |

| | | |
|---|---|---|
| चिरं | = | చిరకాలము |
| लक्ष्यं | = | గురిగా |
| न करोति | = | చేయడో |

**तात्पर्यम्** : ఓ పార్వతి! వంకరదిరిగిన కనురెప్పలు, అందమైన చూపులు గల నీ నేత్రములకు చిరకాలమునుండి కనిపించని ఆ యువకుడెవరో తన సౌందర్య గర్వంచే వచ్చిన అదృష్టాన్ని పోగొట్టుకున్న దురదృష్టవంతునిగా భావిస్తున్నాను.

21. **कियच्चिरं श्राम्यसि गौरि विद्यते**
**ममापि पूर्वाश्रमसञ्चितं तपः**
**तदर्धभागेन लभस्व कांक्षितं**
**वरं तमिच्छामि च साधु वेदितुम् ॥**
(కియచ్చిరం శ్రామ్యసి గౌరి విద్యతే
మమాపి పూర్వాశ్రమ సంచితం తపః
తదర్థభాగేన లభస్వ కాంక్షితం
వరం త మిచ్ఛామి చ సాధు వేదితుమ్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| गौरि | = | ఓ పార్వతి |
| कियत् + चिरं | = | ఎంతకాలము |
| श्राम्यसि | = | శ్రమపడెదవు |
| मम + अपि | = | నాకు కూడ |
| पूर्वाश्रम | = | పూర్వాశ్రమంలో అనగా బ్రహ్మచర్యాశ్రమంలో |
| सञ्चितं= | | సంపాదించిన |
| तपः | = | తపస్సు |
| विद्यते | = | ఉన్నది |
| तत् + अर्धभागेन | = | అందులోని సగభాగంలో |
| कांक्षितं वरं | = | కోరుకున్నవరుని |
| लभस्व | = | పొందుము |
| तं | = | ఆ వరుని గురించి |
| साधु | = | బాగుగా |
| वेदितुं | = | తెలిసికొనుటకు |
| इच्छामि | = | కోరుచున్నాను |

**तात्पर्यम्** : : ఓ గౌరి! నీవింకెంతకాలము శ్రమపడెదవు. నేను బ్రహ్మచర్యాశ్రమంలో సంపాదించిన తపస్సు కలదు. అందులో కొంతభాగము నీకు ధారపోస్తా. దాంతో నువ్వు కోరుకున్న వరుణ్ణి సులభంగా పొందగలవు. ఇంతకీ నువ్వు కోరుకున్న వరుని గూర్చి తెలుసుకోవాలని వేడుకపడుతున్నాను.

22. इति पविश्यभिहिता द्विजन्मना
मनोगतं सा न शशाक शंसितुम्
अयो वयस्यां परिपार्श्ववर्तिनीं
विवर्तितानञ्जननेत्रमैक्षत ॥

(ఇతి ప్రవిశ్యాభిహితా ద్విజన్మనా
మనోగతం సా న శశాక శంసితుమ్
అథో వయస్యాం పరిపార్శ్వవర్తినీం
వివర్తితానంజననేత్ర మైక్షత)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| इति | = | ఇట్లు |
| द्विजन्मना | = | బ్రాహ్మణునిచే |
| प्रविश्य | = | ప్రవేశించి |
| अभिहिता | = | అడుగబడినదై |
| सा | = | ఆమె (పార్వతి) |
| मनोगंत | = | మనస్సులోనున్న వరుని గూర్చి |
| शंसितुं | = | చెప్పుటకు |
| शशाक | = | సమర్థురాలు కాలేకపోయెను |
| अथ | = | ఆ తరువాత |
| परिपार्श्ववर्तिनीं | = | సమీపంలో సంచరించుచున్న |
| वयस्यां | = | సఖిని |
| विवर्तित | = | త్రిప్పబడిన |
| अनञ्जननेत्रं | = | కాటుకలేని కండ్లతో |
| ऐक्षत | = | చూచెను |

**तात्पर्यम् :** ఆ బ్రహ్మచారి తపోవనంలో ప్రవేశించి పైన పేర్కొన్నవిధంగా ప్రశ్నించగా ఆ పార్వతి సిగ్గుచే తన మనస్సులో నున్న వరుని గూర్చి చెప్పలేకపోయెను. ఆ తరువాత కాటుకలేని తనకళ్ళతో విలాసంగా తన చెలివైపు చూచెను.

23. सखी तदीया तमुवाच वर्णिनम्
निबोध साधो तव चेत् कुतूहलम्
यदर्थमम्भोजमिवोष्णवारणम्
कृतम् तपः साधनमेतया वपुः ॥

(సఖీ తదీయా తమువాచ వర్ణినం
నిబోధ సాధో తప చేత్ కుతూహలమ్, వ
యదర్థ మభోజ మివోష్ణవారణం
కృతం తపఃసాధన మేతయా వపుః)

**प्रतिपदार्थ :**

**కఠినపదాలకు అర్థాలు:**

अम्भोजम् = अम्भसि जायते इति अम्भोजः అని వ్యుత్పత్తి. దీన్ని బట్టి కాక ఈ శబ్దానికి 'పద్మం' అని రూఢ్యర్థం

| | | |
|---|---|---|
| तदीया | = | ఆ పార్వతియొక్క |
| सखी | = | చెలి |
| तम् वर्णिनम् | = | ఆ బ్రహ్మచారిని ఉద్దేశించి |
| उवाय | = | పలికెను |
| साधो ! | = | ఓ సజ్జనుడా! |
| एतया | = | ఈ పార్వతిచేత |
| यदर्थम् | = | ఎందుకొరకు |
| उष्णवारणम् | = | వేడిమిని నివారించుటకై |
| अम्भोजम् | = | పద్మమును |
| इव | = | వలె |
| वपुः | = | శరీరమును |
| तपः | = | తపస్సునకు |
| साधनम् | = | సాధనముగా |
| कृतम् | = | చేయబడినదో |
| तव | = | నీకు |
| कुतूहलम्चेत् | = | వినవలెనను కుతూహలమున్నచో |
| निबोध | = | తెలిసికొనుము |

తాత్పర్యం : కపటబ్రహ్మచారి పార్వతియొక్క తపస్సునకు కారణమును గురించి పరిపరివిధములుగా ప్రశ్నింపగా పార్వతి సంజ్ఞను అనుసరించి సఖి ఈ విధముగా పలికినది. ఓ సజ్జనుడా! ఎక్కువగా తపింపచేయు ఎండను నివారించుటకు సున్నితమైన పద్మమును ఉపయోగించిన విధముగా మా పార్వతి తన సున్నితమైన శరీరమును తపస్సునకు సాధనముగా ఎందుకు కావించినదో చెప్పెదను. మీకు కుతూహలమున్నయెడల తెలిసికొనుడు అని పలికినది.

**విశేషాంశాలు:**

ఎ) అలంకారం: ఉపమాలంకారం. పార్వతి తన సుకుమారమైన శరీరమును కఠినమైన తపస్సునకు సాధనముగా ఉపయోగించుట అను అంశము సున్నితమైన పద్మము పరితాపజనకమైన ఉష్ణమును నివారించుటకు ఉపయోగింపబడుటతో పోల్చబడినది.

బి) సంధయ:

1. तपः + साधनम् = तपस्साधनम् విసర్గసంధిః
2. यत् + अर्थम् = यदर्थम् జశ్త్వసంధి

సి) విగ్రహవాక్యాని:

1. वर्णिनम् = प्रशस्तः वर्णः अस्य अस्ति इति वणी, तम् = वर्णिनम्
2. उष्णवारणाम् = उष्णस्य वारणम् - षष्ठी
3. तपस्साधनम् = तपसः साधनम् - षष्ठी तत्पुरुष समासः

24. इयम् महेन्द्र प्रभृतीनधिश्रिम:
चतुर्दिगीशानवमत्य मानिनी
अरूपहार्यम् मदनस्य निग्रहात्
पिनाकपाणिं पतिमाप्तुमिच्छति
(ఇయం మహేంద్ర ప్రభృతీ నధిశ్రియ
శ్చతుర్దిగీశా నవమత్య మానినీ,
అరూపహార్యం మదనస్య నిగ్రహాత్
పినాకపాణిం పతి మాప్తు మిచ్ఛతి.

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| इयम् मानिनी | = | అభిమానవతి అయిన ఈ పార్వతి |
| अधिश्रिय: | = | మిక్కిలి ఐశ్వర్యము కలిగినవారైన |
| महेन्द्रप्रभृतीन् | = | మహేంద్రుడు మొదలైన |
| चतुर्दिगीशान् | = | నలుగురు దిక్పాలకులను (దేవతలను) |
| अवमत्य | = | తిరస్కరించి |
| मदनस्यनिग्रहात् | = | మన్మథుని అణచివేసినందువలన |
| अरूपहार्यम् | = | సౌందర్యముచేత వశము చేసికొనుటకు శక్యుడు కానటువంటి |
| पिनाकपाणिम् | = | పినాకము అను ధనుస్సు చేతియందున్న శివుని |
| पतिम् | = | భర్తగా |
| आप्तुम् | = | పొందుటకు |
| इच्छति | = | కోరుచున్నది |

**तात्पर्यम् :** అభిమానవతి అయిన పార్వతి మిక్కిలి సంపన్నులయిన మహేంద్రాది దేవతలను కూడ లక్ష్యపెట్టక, మన్మథుని భస్మము చేసినవాడును, సౌందర్యముచేత వశము చేసికొనుటకు సాధ్యముకాని వాడును అయిన ఈశ్వరుని పతిగా పొందగోరుచున్నది.

విశేషాంశ:

ఎ) సంధయ :

1. महा + इन्द्र: = महेन्द्र: = गुणसन्धि:
2. दिक् + ईश: = दिगीश: = जश्त्व सन्धि:

బి) సమాసా:

1. महान् चअसौ इन्द्र: च = महेन्द्र: विशेषण पूर्वपद् कर्मधारय:
2. अधिका श्री: येषां ते = अधिश्रिय: - बहुव्रीहि:
3. दिश: ईशा: = दिगीशा: - षष्ठी तत्पुरुष समास:
4. रूपेण हार्य: = रूपहार्य:, न रूपहार्य: = अरूपहार्य:
5. पिनाक: पाणौ यस्य स: = पिनाकपाणि: = बहुव्रीहि:

సి) విశేష : పరమశివుడు కేవలము సౌందర్యము చేత మాత్రమే వశుడుకాడు. అందువలననే 'అరూపహార్య:' అని చెప్పబడెను. పార్వతి తపస్సువంటి కఠినమైన మార్గమును అనుసరించుటకు శివుడు అరూపహార్యుడు కావుననే.

25. असह्यहुंकार निवर्तित: पुरा
पुरारिमप्राप्तमुख: शिलीमुख:
इमां हृदि व्यायतपातमक्षिणोत्
विशीर्णमूर्तेरपि पुष्पधन्वन: ॥

(అసహ్యహుంకార నివర్తితః పురా
పురారి మప్రాప్తముఖః శిలీముఖః,
ఇమాం హృది వ్యాయతపాత మక్షిణో
ద్విశీర్ణమూర్తే రపి పుష్పధన్వనః)

**प्रतिपदाथ:**

| | | |
|---|---|---|
| पुरा | = | పూర్వము |
| असह्य= | | సహింపశక్యముకాని |
| हुंकार | = | హూంకారముచేత |
| निवर्तित: | = | తొలగింపబడినదియు |
| पुरारिम् | = | త్రిపురాసురసంహారి అయిన శివునియందు |
| अप्राप्तमुख: | = | ఫలించని అగ్రభాగము కలిగినట్టిదియు |
| विशीर्णमूर्ते: अपि | = | నశించిన శరీరము కలిగినప్పటికిని |
| पुष्पधन्वन: | = | పుష్పబాణుడైన మదనుని యొక్క |
| शिलीमुख: | = | బాణము |
| इमां | = | ఈ పార్వతిని |
| हृदि | = | హృదయమునందు |
| व्यायतपातम् | = | (గాఢముగా నాటుకొని) |
| अक्षिणोत् | = | కృశింపచేసినది |

**तात्पर्यम् :** పూర్వము ఈశ్వరుడు తపస్సు చేయుచున్నప్పుడు మన్మథుడు ఆతనిపై గుఱిపెట్టి విడిచిన బాణము ఫలింపలేదు. శివుడు చేసిన భయంకరమైన హుంకారముచేత తొలగింపబడినది. మన్మథుని శరీరము కూడ దహింపబడినది. అయినప్పటికిని ఆ మన్మథబాణము పార్వతి హృదయమునందు నాటుకొని ఆమెను కృశింపచేసినది.

విశేషాంశాః

ఎ) సంధయః
1. पुर + अरि: = पुरारि: = सवर्णदीर्घ सन्धि:
2. विशीर्णमूर्ते: + अपि = विशीर्णमूर्तेरपि = विसर्गसन्धि:

బి) समासा:
1. न सह्य: = असह्य:, असह्य: च असौ हंकार: च = असह्य डुंकार:, असह्य हुंकारेण निर्तित: = असह्य हुंकारनिवर्तित: = तृतीया तत्पुरुष समास :
2. पुराणाम् अरि: = पूरारि: = षष्ठी तत्पुरूष समास:
3. न प्राप्तं = अप्राप्तम्, अप्राप्तम् मुखम् यस्य स: – अप्राप्तमुख: = बहुव्रीहि समास:
4. विशीर्णा मूर्ति: यस्य स: = विशीर्ण मूर्ति: = बहुव्रीहि समास:
5. षुप्पम् धनु: = यस्य स: = पुष्पधन्वा = बहुव्रिहि समास:

పూర్వము మన్మథుని చేత ప్రయోగింపబడిన బాణము కేవలము హుంకారము చేతనే శివునిచేత నివర్తింపబడినదనుటచే పరమశివునిలోని కామ వ్యతిరేక స్థిరత్వమను గుణము వెల్లడింపబడినది. రుద్ర స్వభావము గల శివుని ఆయుధము హుంకారము.

26. **तदा प्रभृत्युन्मदना पितुर्गृहे**
**ललाटिका चन्दन धूसरालका**
**न जातु बाला लभतेस्म निर्वृतिम्**
**तुषार संघात शिलातलेष्वपि**

**(తదాప్రభృ త్యున్మదనా పితుర్గృహే**
**లలాటికా చందన ధూసరాలకా,**
**న జాతు బాలా లభతే స్మ నిర్వృతిం**
**తుషార సంఘాత శిలాతలే ష్వపి)**

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| तदा प्रभृति | = | మన్మధబాణము హృదయములో నాటుకొన్ననాటినుండి |
| पितुः गृहे | = | తండ్రి అయిన హిమవంతుని గృహములో |
| उत् + मदना | = | అధికమైన మదన వికారము కలిగినదై |
| ललाटिका | = | నుదుటిభాగమునకు అలంకారమైన |
| चन्दन | = | మంచి గంధముచేత |
| धूसर | = | ధూసరవర్ణముపొందిన |
| अलका | = | ముంగురులు కలిగిన |
| बाला | = | ముగ్ధఅయిన పార్వతి |
| जातु | = | ఎప్పుడును |
| शिलातलेषु अपि | = | మంచుగడ్డలయొక్క పైభాగమునకూడ |
| निर्वृतिम् | = | సుఖమును (ఉపశమనమును) |
| न लभतेस्म | = | పొందలేదు |

**तात्पर्यम् :** మన్మథబాణము నాటిననాటినుండి పార్వతి విరహమును పొందియున్నది. విరహతాపమును తీర్చుకొనుటకు నుదుటిపై చందనమును అలదుకొనినది. కేశసంస్కారములేక యున్న ముంగురులు ఆ చందనమును తాకి ధూసర వర్ణమునందియున్నవి. ఇట్టి స్థితిలో ఉన్న పార్వతి మంచుగడ్డలమీద కూడ ఉపశమనమును పొందలేకపోయినది.

విశేషాంశా:

ఎ) సంధయః: उत् + मदना = उत्मदना = अनुनासिक सन्धिः

బి) సమాసః: उद्गतः मदनः यस्याः सा = उन्मदना = बहुव्रीहि समासः

విరహతాపమును ఉపశమింపచేయుటకు చందనమును అలదుటయు, మంచుగడ్డలతో చేయబడిన శయ్యలను ఏర్పాటుచేయుటయు శీతలోపచారములుగా కావ్యములలో వర్ణింపబడును.

27. **उपात्तवर्णे चरिते पिनाकिनः**
**स बाष्पकण्ठ स्खलितैः पदैरियम्**
**अनेकशः किन्नर राज कन्यका**
**वनान्त संगीत सखीररोदयत् ॥**

(ఉపాత్తవర్ణే చరితే పినాకినః
సబాష్పకంఠస్ఖలితైః పదై రియమ్
అనేకశః కిన్నర రాజకన్యకా
వనాంత సంగీతసఖీరరోదయత్.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| पिनाकिन: | = | ఈశ్వరునియొక్క |
| चरिते | = | కథలను |
| उपात्तवर्णे | = | గీతరూపములుగా పాడుటను ప్రారంభింపగా |
| कण्ठस्खलितैः | = | కంఠమునుండి వెలువడిన |
| पदै: | = | పదములచేత |
| वनान्त | = | ఆవనమధ్యభాగమున |
| संगीतसखी: | = | సంగీత సంబంధముచేత సఖులయిన |
| किन्नरराजकन्यका: | = | కిన్నర రాజకన్యకలను |
| अनेकश: | = | పెక్కుమారులు |
| अरोदयत् | = | రోదింపచేసెను |

**तात्पर्यम् :** పార్వతి ఈశ్వరునికి సంబంధించిన త్రిపురాసుర సంహారము మొదలైన విజయగాథలను గానము చేయుట ప్రారంభించినది. కాని కన్నీటిచేత కంఠము గద్గదతను పొంది అస్పష్టమైన పలుకులను పలికినది. ఆ పలుకులను విన్న ఆమె సంగీత స్నేహితురాండ్రయిన కిన్నర రాజకన్యకలు పార్వతి దుస్థితికి విలపించిరి.

విశేషాంశా:

ఎ) సంధయ: पदै: + इयम् = पदैरियम् = विसर्गसन्धि:

బి) సమాసా: वन + अन्त = वनान्त = सवर्णदीर्घसन्धि:
किन्नराणां राजा = किन्नरराज:
किन्नर राज्ञ: कन्यका: = किन्नर राज कन्यका : = षष्ठी तत्पुरुष समास:
वनस्य अन्त: = वनान्त:, वनान्ते संगीतम् = वनान्त संगीतम्
वनान्टत संगीतेन सख्य: वनान्त संगीत सख्य:

28. **त्रिभाग शेषासु निशासु य क्षणम्**
**निमील्य नेत्रे सहसा व्यबुध्यत**
**कब नीलकण्ठ ! व्रजसीत्यलक्ष्य वाक्**
**असत्य कण्ठमर्पित बाहुबन्धना**
(త్రిభాగశేషాసు నిశాసు చ క్షణం
నిమీల్య నేత్రే సహసా వ్యబుధ్యత.
క్వ నీలకంఠ వ్రజసీ త్యలక్ష్యవా
గసత్యకంఠార్పిత బాహుబంధనా)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| त्रिभाग शेषासु | = | మూడు భాగములు గడచిపోగా మిగిలిన |

| | | |
|---|---|---|
| निशासु | = | రాత్రి సమయములలో (నాల్గవ జామునందు) |
| क्षणम् | = | క్షణకాలము |
| नेत्रे | = | కన్నులను |
| निमील्य | = | మూసికొని |
| सहसा | = | వెనువెంటనే |
| नीलकण्ठ | = | ఓ శంకరా! |
| कब | = | ఎక్కడికి |
| व्रजासि | = | వెళ్ళుచున్నావు? |
| इति | = | అని |
| अलक्ष्यवाक् | = | సమన్వయములేని పలుకులు పలుకుచు |
| असत्य | = | శివుడు లేకున్నను ఉన్నట్లుగా భావించి |
| कण्ठ | = | అతని కంఠమునందు |
| अर्पित | = | అర్పించిన (ఉంచిన) |
| बाहुबन्धना | = | చేతులు కలిగినదై |
| व्यबुध्यत | = | మేల్కొనుచున్నది |

**तात्पर्यम् :** పార్వతి శివునియందలి విరహతాపముచే రాత్రి సమయములలో మూడుజాములకాలము నిద్రించక మేల్కొనియే ఉండును. నాల్గవజామున క్షణకాలము కన్నుమూసి అన్యమనస్కయై "ఓ నీలకంఠ! ఎక్కడికి వెళ్ళుచున్నావు?" అని అసంబద్ధముగ పలుకుచు శివుడు అచట లేకున్నను ఆతని కంఠమునందు తన బాహువులను అర్పించుచున్నదై నిద్రనుండి మేల్కాంచుచున్నది.

పార్వతి విరహాతిశయము ఇందు వ్యక్తీకరింపబడినది

విశేషాంశా:

ఎ) సంధయ:

1. कण्ठ + अर्पित = कण्ठर्पित = **सवर्णदीर्घ** सन्धि:
2. वि + अबुध्यत = व्यबुज्यत = **यणादेश सन्धि:**

బి) సమాసా:

1. तृतीय: भाग: = त्रिभाग:, त्रिभाग:, शेष: यासाम् ता: = श्रिभाग शेषा: = **बहुव्रीहि समास:**
2. नील: कण्ठ: यस्य स: = नीलकण्ठ: =बवुव्रीहि:
3. अलक्ष्या वाक यस्या:सा = अलक्ष्यवाक = **बहुव्रीहि समास:**
4. अनिधमानम् सत्यम् यस्मिन् स: = असत्य: = नञ् तत्पुरुष:
5. असत्यइय असौ कण्ठश्च = असत्यकण्ठ: = **विशेषण पूर्वपद कर्मधारय:**
6. असत्यकण्ठे अर्पितम् = असत्य कण्ठार्पितम् (सप्तमी तत्पुरुष:)
7. बहवो: बन्धनम् = बाहुबन्धनम् = षष्ठी तत्पुरुष:
8. असत्यकण्ठार्पितम्, बाहुबन्धनम् यस्या: सा = असत्य कण्ठार्पित बाहुबन्धना = **बहुव्रिइि समास:**

సి) అలంకార: భ్రాంతిమదలంకారము కలదు. పార్వతి శూన్యమునందును, శివుడు లేనిచోటను శివుడు నిలిచినట్లుగా భ్రాంతిని పొందుట ఇందు వర్ణింపబడినది.

29. यदा बुधैः सर्वगतस्त्वमुच्यसे
न वेत्सि भावस्थमिमम् कथम् जनम्
इति स्वहस्तोल्लिखितश्च मुग्धया
रहस्युपालभ्यत चन्द्रशेखरः

(యదా బుధై స్సర్వగత స్త్వ ముచ్యసే
న వేత్సి భావస్థ మిమం కథం జనమ్.
ఇతి స్వహస్తోల్లిఖితశ్చ ముగ్ధయా
రహస్యుపాలభ్యత చంద్రశేఖరః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| यदा | = | ఎందువలన |
| त्वम् | = | నీవు |
| बुधैः | = | పండితులచేత |
| सर्वगतः | = | సర్వవ్యాపివని |
| उच्यसे | = | చెప్పబడుచున్నావో (అందువలన) |
| भावस्थम् | = | నీ యందు అనురాగము కలిగిన నన్ను |
| कथम् | = | ఎట్లు |
| न वेत्सि | = | తెలిసికొనలేకపోవుచున్నావు |
| इति | = | అని |
| मुग्धया | = | అమాయకురాలైన పార్వతినేత |
| स्वहस्त | = | స్వీయ హస్తములచేత |
| उत् + लिखित | = | చిత్తరువునందు గీయబడిన |
| चन्द्रशेखरः | = | పరమశివుడు |
| रहसि | = | రహస్యముగా |
| उपालभ्यत | = | నిందింపబడుచున్నాడు |

**तात्पर्यम् :** ముగ్ధ అయిన పార్వతి తన చేతియందు శివుని చిత్రపటమును లిఖించి దానితో రహస్యముగా మాటలాడుచున్నది. ఓ ఈశ్వరా! నీవు సర్వవ్యాపివని పండితులు చెప్పుచుందురు. అటువంటి నీవు నీ యందే అనురాగము కలిగిన నన్ను తెలిసికొనలేక పోవుచున్నావు అని నిందించుచున్నది. చిత్తరువు తన మొఱ వినలేనిదను జ్ఞానమును కూడ పార్వతి కోల్పోవుచున్నది. "కామార్తాహి ప్రకృతికృపణాః చేతనాచేతనేషు" అని కాళిదాసు మేఘసందేశమునందు సమర్థించిన అంశము ఇక్కడ కూడ సమన్వయింపబడును.

విశేషాంశః అలంకారశాస్త్రములో నాయికలు ముగ్ధ, మధ్య, ప్రౌఢ అని 3 విధములుగా విభజింపబడిరి. వారిలో ముగ్ధ "ఉదితయౌవనా, లజ్జా విజిత మన్మథా" అని నిర్వచిపబడినది. అట్టి లక్షణములు కల పార్వతి ఈ శ్లోకములో వర్ణింపబడినది.

సంధయః

1. स्वहस्त + उल्लिखित : = सहस्तोल्लिखितः = गुणसन्धिः
2. रहसि + उपालभ्यत = रहस्युपालभ्यत = यणादेश सन्धिः

సమాసాః

1. भावे तिष्ठतीति भावस्थः = सप्तमी तत्पुरुष समासः

6

2. स्वहस्तेन उल्लिखित: = स्वहस्तोल्लिखित: तृतीया तत्पुरुष:

3. चन्द्र: शेखरे यस्य स: = चन्द्रशेखर:

30. **यदा च तस्याधिगमे जगत्पते:**
**अपश्यदन्यं न विधिम् विचिन्वती**
**तदा सहास्मामि रनुज्ञया गुरो:**
**इयम् प्रपन्ना तपसे तपोवनम्: ''**
**యదా చ తస్యాధిగమే జగత్పతే**
**రపశ్య దన్యం న విధిం విచిన్వతీ,**
**తదా సహాస్మాభి రనుజ్ఞయా గురో**
**రియం ప్రపన్నా తపసే తపోవనమ్)**

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| च | = | మఱియు |
| जगत्पते: | = | లోకనాయకుడైన |
| तस्य | = | ఆ ఈశ్వరునియొక్క |
| अधिगमे | = | ప్రాప్తియందు (పొందుటయందు) |
| अन्यम् | = | వేరొకటియగు |
| विधिम् | = | ఉపాయమును (మార్గమును) |
| विचिन्वती | = | అన్వేషించుచు |
| यदा न अपश्यत् | = | ఎప్పుడు కనుగొనలేకపోయినదో. |
| तदा | = | అప్పుడు |
| इयम् | = | ఈ పార్వతి |
| गुरो: | = | తండ్రియగు హిమవంతునియొక్క |
| अनुज्ञया | = | అనుమతిచేత |
| अस्माभि: सह | = | మాతో కూడినదై (చెలులతో) |
| तपसे | = | తపస్సు కొఱకు |
| तपोवनम् | = | తపోవనము |
| प्रपन्ना | = | ఆశ్రయించినది |

**तात्पर्यम् :** ఈ పార్వతి లోకనాయకుడగు ఈశ్వరుని సమాగమమును పొందుటకు వేరొక ఉపాయమును అన్వేషించి ఏమియు కానక తపమునే మార్గముగా నిర్ణయించుకొని తండ్రియగు హిమవంతుని అనుమతి గ్రహించి మాతో కూడి ఈ తపోభూమిని ప్రవేశించినది.

**విశేషాంశాః:**

ఎ) **సంధయః:**

1. तस्य + अधिगमे = तस्यधिगमे = सवर्णदीर्घ सन्धि:
2. तप: + वनम् = तपोवनम् = विसर्गसन्धि:

బి) **సమాసాః:**

1. जगत: पति: = जगत्पति:, तस्य = जगत्पते: = षष्ठीतत्पुरुष समास:

2. तपस: वनम् = तपोवनम् = षष्ठी तत्पुरुष:

31. **द्रुमेषु सख्या कृतजन्मसु स्वयम्**
**फलम् तपस्साक्षिषु दृष्टमेष्वपि**
**न च प्ररोहाभिमुखोऽपि दृश्यते**
**मनोरथोऽस्याश्शशिमौलि संश्रय:**
(ద్రుమేషు సఖ్యా కృతజన్మసు స్వయం
ఫలం తపస్సాక్షిషు దృష్ట మేష్వపి,
న చ ప్రరోహాభిముఖోపి దృశ్యతే
మనోరథో౽స్యాః శశిమౌళిసంశ్రయః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| सख्या | = | మా స్నేహితురాలగు పార్వతి చేత |
| स्वयम् | = | స్వయముగా (తన చేతులతో) |
| कृतजन्मसु | = | ఇవ్వబడిన జన్మకలవియగు |
| तप:साक्षिषु | = | పార్వతి తపస్సునకు సాక్షులుగా నిలిచిన |
| एषु द्रमेषु अपि | = | ఈ వృక్షములయందు కూడ |
| फलम् | = | ఫలితము |
| दृष्टम् | = | చూడబడినది |
| अस्या: | = | ఈ పార్వతి యొక్క |
| शशिमौलि संश्रय: | = | చంద్రశేఖరుని పొందవలెననెడి |
| मनोरथ: तु | = | కోరిక మాత్రము |
| प्ररोह + अभिमुख: | = | మొలకెత్తునట్టి స్థితి |
| अपि | = | కూడ |
| न दृश्यते | = | కనబడుటలేదు |

**तात्पर्यम्** :పార్వతి తాను తపస్సు చేయుచున్న ఆశ్రమములో మొక్కలను స్వయముగా పెంచి పోషించుచున్నది. అవి వృక్షములై మంచి ఫలములను అందించుచు పార్వతి తపస్సునకు సాక్షీభూతములుగ నిలిచినవి. కాని పార్వతియొక్క చంద్రశేఖరుని పొందవలెనను కోరిక మాత్రము మొలకెత్తు దశను కూడ పొందలేదు.

పార్వతి చిరకాలమునుండి తపస్సు చేయుచున్నదనుటకు ఆమె నాటిన మొక్కలు వృక్షములై ఫలితములనిచ్చుచున్నవను నంశము తార్కాణము. పార్వతి కోరిక మొలకెత్తు దశకు కూడ రాలేదనుటనుబట్టి ఆమె కోరిక తీరు మార్గము, అవకాశము ఏదియు లేదని చెప్పబడుచున్నది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. तप: + साक्षिषु = तपस्साक्षिषु = विसर्गसन्धि:
2. प्ररोह + अभिमुख: = प्ररोहाभिमुख: = सवर्णदीर्घसन्धि:
3. मन: + रथ: = मनोरथ: = विसर्गसन्धि:
4. मनोरथ: + अस्या: = मनोरथोऽस्या:= विगर्गसन्धि:

బి) సమాసాః

1. कृतम् जन्म येषां ते = कृत जन्मान: = बहुव्रीहि समास:
2. तपस: साक्षी = तपस्साक्षी – तेषु = तपस्साक्षिषु = बहव्रीहि:
3. प्ररोहस्य अभिमुख: = प्ररोहभिमुख: = षष्ठी तत्पुरुष समास:
4. शशि: मौल्याम् यस्य स: = शशिमौलि: = बहुव्रीहि समास:
5. शशिमौले: संश्रय: = शशिमौलिसंश्रय: = षष्ठी तत्पुरुष समास:

32. **न वेद्मि स प्रार्थित दुर्लभ: कदा**
**सखीभिरस्रोत्तरमीक्षितामिमाम्**
**तप: कृशामभ्युपपत्त्सयते सखीम्**
**वृषेव सीताम् तदवग्रहक्षताम्**
(న వేద్మి స ప్రార్థిత దుర్లభః కదా
సఖీభి రస్రోత్తర మీక్షితా మిమామ్,
తపః కృశా మభ్యుపతత్స్యతే సఖీం
వృషేవ సీతాం తదవగ్రహక్షతామ్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| प्रार्थितदुर्लभ: | = | ప్రార్థించుచున్నప్పటికిని లభింపనివాడగు |
| स: | = | ఆ పరమేశ్వరుడు |
| तप: | = | తపస్సువలన |
| कृशाम् | = | కృశించునటువంటియు, |
| सखीभि: | = | చెలికత్తెలమైన మాచేత |
| अस्र + उत्तराम् | = | కన్నీరు ప్రధానముగా కలిగి |
| इक्षिताम् | = | చూడబడుచున్నట్టి |
| इमाम् | = | ఈ పార్వతిని |
| तत् | = | ఆ |
| अवग्रह क्षताम् | = | అనావృష్టిచేత ఎండిపోయిన |
| सीताम् | = | సస్యమును పండించుటకై దున్నబడిన భూమి నాగేటిచాలును |
| वृषा इव | = | దేవేంద్రుని వలె |
| कदा | = | ఎప్పుడు |
| अभि + उपपत्स्यते | = | అనుగ్రహించునో |
| न वेद्मि | = | తెలియుటలేదు |

**तात्पर्यम् :** తపోదీక్షలో కృశించిపోవుచున్న మా స్నేహితురాలగు పార్వతిని మేము కన్నీటితో చూచుచున్నాము. వర్షము లేక ఎండిపోయిన భూమిని ఇంద్రుడు తన వర్షముతో అనుగ్రహించినట్లుగా శివుడు తపోదీక్షతో కృశించిన పార్వతిని ఎప్పుడు అనుగ్రహించునో తెలియకున్నది.

విశేషాంశః ఉపమాలంకారము కలదు. తపోదీక్షతో కృశించిన పార్వతిని నీరులేక ఎండిపోయిన పైరుతోడను, శివునియొక్క అనుగ్రహామును ఇంద్రుని వర్షముగాను కాళిదాసు పోల్చి వర్ణించెను.

ఎ) సంధయ:

1. अभि + उपपत्स्यते = अभ्युपपत्स्यते = यणादेश सन्धि:

2. वृषा + इव = वृषेव = गुण सन्धि:

బి) సమాసా:

1. प्रार्थितश्च असौ दुर्लभश्च = प्रार्थितदुर्लभ: = विशोषण उभयपद कर्मधारय समास:

2. तपसा कृशा = तप: कृशा, तां =- तप: कृशाम् = तृतीया तत्पुरुष समास:

3. तस्य अवग्रह: तेन तदवग्रहक्षता = तृतीय क्षता तत्पुरुष समास:

33. **अगूढ़ सद्भावमितीङ्गितज्ञया**
**निवेदितो नैष्ठिक सुन्दरस्तया**
**अयीदमेवं परिहास इत्युमा**
**मपृच्छदव्यञ्जित हर्षलक्षण:**

(అగూఢసద్భావ మితీంగితజ్ఞయా
నివేదితో నైష్ఠిక సుందర స్తయా
అయీద మేవం పరిహాస ఇత్యుమా
మపృచ్ఛ దవ్యంజిత హర్ష లక్షణః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| इङ्गितज्ञया | = | పార్వతి మనోగతమును బాగుగా తెలిసిన |
| तथा | = | ఆ స్నేహితురాలిచేత |
| इति | = | పై విధముగా (పార్వతి శివునిపై విరహముతో తపస్సు చేయుచున్నదని) |
| अगूढ़ | = | వెల్లడిచేయబడిన |
| सद्भावम् | = | సదభిప్రాయము కలుగునట్లుగా |
| निवेदित: | = | తెలియజేయబడిన |
| नैष्ठिकसुन्दर: | = | బ్రహ్మచర్యముచేత సుందరుడైన శివుడు |
| अव्यञ्जित | = | వ్యక్తము కావింపబడని |
| हर्षलक्षण: | = | సంతోష చిహ్నములు కలిగినవాడై |
| अयि | = | ఓ పార్వతీ! |
| इदम् | = | నీ చెలియగు ఈమె పలికిన పలుకులు |
| एवम् | = | సత్యమేనా? |
| परिहास: | = | లేక పరిహాసమా? |
| इति | = | అని |
| उमाम् | = | పార్వతిని |
| अपृच्छत् | = | అడిగెను |

**तात्पर्यम् :** పార్వతి మనస్సునందలి కోరికను, ఆమె తపస్సునకు గల కారణమును చెలి పలుకగా వినిన నైష్ఠిక సుందరుడైన శివుడు మిక్కిలి ఆనందించెను. అయినప్పటికిని తన మనస్సునందలి సంతోషమును ప్రకటింపకయే పార్వతిని చెలి పలుకులు సత్యములా? లేక పరిహాసములా? అని ప్రశ్నించెను.

విశేషాంశా: శివుని గురించి వర్ణించుచు కాళిదాసు ఈ శ్లోకములో "నైష్ఠికసుందర:" అను విశేషణమును ప్రయోగించుట విశేషము. బ్రహ్మచర్య నిష్ఠయే ఆ సర్వేశ్వరునికి సౌందర్యము నాపాదించునట్టిది కాని వేరు కాదు అనునంశము అందు సూచింపబడినది.

సంధయ:

1. सत् + भाव: = सद्भाव: = जश्त्व सन्धि:
2. इति + उमाम् = इत्युमाम् = यणादेश सन्धि:

బి) సమాసా:

1. नगूढ़: = अगूढ़: = नञ् तत्पुरुष समास:
2. इङ्गितम् जानाति इति = इङ्गितज्ञ:, तया = इङ्गितज्ञया = तृतीया तत्पुरुष समास:
3. नैष्ठिकश्च असौ सुंदरश्च = नैष्ठिक सुन्दर: = विशेषण उभयपद कर्मधारय:
4. न व्यञ्जित: = अव्यञ्जित: = नञ् तत्पुरुष समास:
5. हर्षस्य लक्षणम् = हर्षलक्षणम् = षष्ठी तत्पुरुष समास:
6. अव्यञ्जितम् हर्षलक्षणम् यस्य स: = अव्यञ्जित हर्षलक्षण: = बहुव्रीहि समास:

34. **अथाग्रहस्ते मुकुलीकृताङ्गुलौ**
**समर्पयन्ती स्फटिकाक्षमालिकाम्**
**कथञ्चिदद्रेस्तनया मिताक्षरम्**
**चिर व्यवस्थापित वागभाषत**
(అథాగ్రహస్తే ముకులీకృతాంగులౌ
సమర్పయంతీ స్ఫటికాక్షమాలికాం,
కథంచి దద్రే స్తనయా మితాక్షరం
చిరవ్యవస్థాపితవా గభాషత)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अथ | = | బ్రహ్మచారి పార్వతిని చెలిపలుకులు సత్యములేనా? అని ప్రశ్నింపగా |
| अद्रे:तनया | = | పర్వతపుత్రిఅయిన పార్వతి |
| मुकुलीकृत + अङ्गुलौ | = | ముడువబడిన వ్రేళ్ళు కలిగినదై |
| अग्रहस्ते | = | ముంజేతియందు |
| स्फटिक | = | స్ఫటికముయొక్క |
| अक्षमालिकाम् | = | జపమాలికను |
| समर्पयन्ती | = | నిలుపుకొనుచు |
| कथञ्चित् | = | మిక్కిలికష్టముతో |
| चिर | = | చాల సమయమునకు |
| व्यवस्थापित | = | స్వీకరింపబడిన |
| वाक् | = | మాట కలిగినదై |
| मित + अक्षरम् | = | స్వల్పములైన మాటలను |
| अभाषत | = | పలికెను |

**तात्पर्यम् :** ~~కపట బ్రహ్మ~~చారి అయిన శివుడు పార్వతి చెలిమాటలను గూర్చి తిరిగి పార్వతిని ప్రశ్నింపగా ఆమె తన చేతివ్రేళ్ళు

ముడిచిన ముంజేతియందు స్ఫటిక జపమాలను త్రిప్పుతూ సిగ్గుచే మిక్కిలి ప్రయత్నముతో చాలసేపటికి సంభాషణ ప్రారంభించి మితాక్షరములతో బదులు పలికినది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. अथ + अग्रहस्ते = अथाग्रहस्ते = सवर्णदीर्घ सन्धि:
2. मुकुलीकृत + अङ्गुलौ = मुकुलीकृताङ्गुलौ = सवर्ण दीर्घ सन्धि:
3. स्फटिक + अक्षमालिकाम् = स्पटिकाक्षमालिकाम् = सवर्णदीर्घ सन्धि:
4. अद्रे: + तनया = अद्रेस्तनया = विसर्ग सन्धि:
5. मित + अक्षरम् = मिताक्षरम् = सवर्णदीर्घ सन्धि:
6. वाक् + अभाषत = वागभाषत = जश्त्व सन्धि:

బి) సమాసా:

1. अग्रश्च असौ हस्तश्च = अग्रहस्त: = विशेषण पूर्वपदकर्मधारय:
2. मुकुलीकृता: अङ्गलय: यस्मिन् स: = मुकुलीकृताङ्गुलि: = बहुव्रीहि समास:
3. चिरेण व्यवस्थापिता वाक् यथा सा = चिरव्यवस्यापित वाक् = बहुव्रीहि समास:

35. **यथा श्रुतम् वेदविदाम् वर त्वया**
**जनोऽयमुच्चै: पदलंघनोत्सुक:**
**तप: किलेदम् तदवाप्ति साधनम्**
**मनोरथानामगतिर्न विघते ॥**

(యథా శ్రుతం వేదవిదాం వర త్వయా
జనోఽయ ముచ్చై: పదలంఘనోత్సుక:
తప: కిలేదం తదవాప్తి సాధనం
మనోరథానా మగతి ర్న విద్యతే.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| वेदाविदां वर | = | వేదవిదులలో శ్రేష్ఠుడైన బ్రహ్మచారీ! |
| त्वया | = | నీ చేత |
| यथा श्रुतम् | = | వినబడినది ఎట్లో అది సత్యమే |
| अयं जन: | = | ఈ నేను |
| उच्चै: | = | మిక్కిలి ఉన్నతమైన |
| पदलंघन | = | శివుని సమీపమును పొందవలెననెడి |
| उत्सुक: | = | కోరిన దాననై ఉంటిని |
| इदम् तप: | = | ఈ తపస్సు |
| तत् | = | ఆ ఉన్నత స్థానమును |
| अवाप्ति | = | పొందుటకు |
| साघनं किल | = | సాధనమై ఉన్నదికదా |
| मनोरथानाम् | = | కోరికలకు |

अगति: = విషయముకానిది
न विद्यते = లేదు

**तात्पर्यम् :** ఓ వేదవిదులలో గొప్పవాడవైన బ్రహ్మచారీ! నా చెలికత్తె వలన నీవు విన్నదంతయు సత్యమే. శివుని పొందదలచియే నేను ఈ తపస్సు చేయుచున్నాను. లోకములో కోరికలకు విషయము కానిది లేదుకదా.

విశేషాంశా:

అలంకార: అర్థాంతరన్యాసాలంకారము కలదు. పార్వతి లోకములో అసాధ్యమైనటువంటిదైన శివుని భర్తగా పొందదగిన వరము కొఱకు తపస్సు చేయుచున్నదను నంశమును కవి సమర్థించుటకు ఈ లోకోక్తిని ప్రయోగించినాడు.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. जन: + अयम् = जनोऽयम् = विसर्गसन्धि:
2. पदलंघन + उत्सुक: = पदलंघनोत्सुक:
3. मन: + रथ: = मनोरथ: = विसर्ग सन्धि:

బి) సమాసా:

1. वेदान् विदन्ति इति वेदविदा:, तेषाम् = वेदविदाम् सपतमी तत्पुरुष समास:
2. उच्चै: च तत् पदम् थ = उच्चै: पदम् = विशेषण पूर्वपद कर्मधारय समास:
3. उच्चै: पदस्य लंघनम् = उच्चै: पदलंघनम् = षष्ठी तत्पुरुष:
4. तसय अवाप्ति: तदवाप्ति: = षष्ठी तत्पुरुष समास:

డా॥చిలకమర్తి దుర్గాప్రసాద్ రావు
రీడర్, సంస్కృతవిభాగం
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ

# अपर्णाजटिलम्

(36 నుండి 57వ శ్లోకం వరకు)

- कालिदासः

36. अथाह वणी विदितो महेश्वरः
तदर्थिनी त्वं पुनरेव वर्तसे
अमङ्गलाभ्यासरतिम् विचिन्त्य तम्
तवानुवृत्तिम् न च कर्तुमुत्सहे ।
అథాహ వర్ణీ విదితో మహేశ్వర
స్తదర్థినీ త్వం పునరేవ వర్తసే
అమంగలాభ్యాసరతిం విచింత్య తం
తవాను వృత్తిం న చ కర్తు ముత్సహే)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अथ | = | పార్వతి తన మనోగతమును స్పష్టపరచిన తరువాత |
| वर्णा | = | బ్రహ్మచారి |
| आह | = | పలికెను |
| महा + ईश्वरः | = | పరమేశ్వరుడు |
| विदितः= | | నాకు తెలిసినవాడే |
| त्वम् | = | నీవు |
| पुनः | = | మరల |
| तत् + अर्थिनीऽएव | = | ఆతనినే కోరుచున్నదానవై |
| वर्तसे | = | ప్రవర్తించుచున్నావు |
| अमङ्गल | = | అశుభమైన |
| अभ्यास | = | ఆచారమునందు |
| रतिम् | = | కోరికగల |
| तम् | = | ఆ ఈశ్వరుని గురించి |
| विचिन्त्य | = | ఆలోచించి |
| तव | = | నీ యొక్క |
| अनवृत्तिम् | = | ప్రవర్తనను |
| कर्तुम् | = | చేయుటను |
| न च उत्सहे | = | అంగీకరింపలేకుంటిని |

**तात्पर्यम् :** పార్వతి తన తపఃకారణము శివుని వరించుటయే అను అంశమును స్పష్టము చేయగా బ్రహ్మచారి ఇట్లు పలికెను. ఆ

మహేశ్వరుడు నాకును పరిచితుడే. నీవు అతనిని కోరి తపస్సునందు ప్రవర్తించుచున్నావు. అశుభమైన ఆచారమునందు ఆసక్తిగల ఆ ఈశ్వరుని గురించి తపస్సు చేయుటను నేను అంగీకరింపలేకున్నాను.

విశేషాంశా: పూర్వము పార్వతి శివునికి పరిచర్యలు చేసినప్పుడు మన్మథుని దహించివేసి పార్వతిని లక్ష్యపెట్టక అటునుండి వెడలిపోయినవాడు శివుడు. పార్వతి తిరిగి ఆతనినే పతిగా వరించుట హాస్యాస్పదమని బ్రహ్మచారి పలుకులు. అంతేకాక శ్మశాన నివాసము మొదలైన అమంగళాచారములు కలిగినవాడు శివుడని బ్రహ్మచారి పలుకుల సారాంశము.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. महा + ईश्वर: = महेश्वर: गुणसन्धि:
2. तत् + अर्थिनी = तदर्थिनी = जश्त्व सन्धि:
3. अमङ्गल + अभ्यास = अमङ्गलाभ्यास = सवर्णदीर्घ सन्धि:
4. तव + अनुवृत्तिम् = तवानुवृत्तिम् = सवणदीर्घसन्धि:

బి) సమాసా:

1. न मङ्गल: = अमङ्गल: = नञ् तत्पुरुष समास:
2. अमङ्गलश्च, असौ अभ्यासश्च = अमङ्गलाभ्यास: विशेषण पूर्वपदकर्मधारय:
3. अमङ्गलाभ्यासे रति: यस्य स: = अमङ्गलाभ्यास रति: बहुव्रीहि:

37. **अवस्तु निर्बन्धपरे कथम् नु ते**
**करोयमामुक्त विवाह कौतुक:**
**करेण शम्भोर्वलयीकृताहिना**
**सहिष्यते तत्प्रथमावलम्बनम्**
(అవస్తు నిర్బంధపరే కథం ను తే
కరో యమాయుక్త వివాహ కౌతుకః,
కరణే శంభో ర్వలయీకృతాహినా
సహిష్యతే తత్ప్రథమావలంబనమ్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अवस्तु | = | నీచమైన వస్తువునందు |
| निर्बन्धपरे | = | పట్టుదలయే ప్రధానముగాకల పార్వతీ! |
| आमुक्त | = | ధరింపబడిన |
| विवाह कौतक: | = | వివాహ హస్తసూత్రము కలిగిన |
| ते | = | నీ యొక్క |
| अयं कर: | = | ఈ చేయి |
| वलयीकृत | = | కంకణముగా చేయబడిన |
| अहिना | = | పాము కలిగిన |
| शम्भो: | = | శివునియొక్క |
| करेण | = | చేతితో |
| पथम + अवलम्बनम् | = | మొదటి పాణిగ్రహణము |

| | | |
|---|---|---|
| कथम् नु | = | ఎట్లు |
| सहिष्यते | = | సహింపగలదు? |

**तात्पर्यम्** : ఓ పార్వతీ! నీవు లోకములో కోరదగని నీచవస్తువును కోరి పట్టుదలతో పొందగోరుచున్నావు. నీకు ఈశ్వరునితో వివాహ సందర్భమున కంకణమును ధరించిన నీ చేయి పాములను అలంకారములుగా ధరించిన ఈశ్వరుని చేతితో పాణిగ్రహణము చేయుటకు ఎట్లు సహించును?

విశేషాంశా: ఈ శ్లోకమునుండి కవి వ్యాజస్తుతి అలంకారమును ప్రయోగించి ఈశ్వరుని యొక్క మంగళకరములైన లక్షణములనన్నింటిని వర్ణించును.

''व्याजस्तुतिर्मुखे निन्दा स्तुतिर्वा रूढिरन्यथा'' అని వ్యాజస్తుతి అలంకార నిర్వచనము. పైకి నిందవలె భాసించినను అంతర్గతముగ స్తుతి కలిగినది వ్యాజస్తుతి. పై శ్లోకములో శివుని సర్పాలంకరణ అనునది పైకి నిందవలె భాసించుచున్నది. కాని అది శివుని ఉదారగుణవర్ణనము.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. कर: + अयम् = करोऽयम् = विसर्गसन्धि:
2. प्रथम + अवलम्बकम् = प्रथमावलम्बम् = सवर्णदीर्घ सन्धि:

బి) సమాసా:

1. न वस्तु = अवस्तु = नञ् तत्पुरूष समास:
2. अवस्तुन: निर्बन्ध: = अवस्तुनिर्बन्ध: = षष्ठी तत्पुरुष समास:
3. विवाहे कौतुकम् = विवाह कौतुकम् = सप्तमी तत्पुरुष समास:
4. आमुक्तम् विवाह कौतुकम् यस्य स: = बहुव्रीहि समास:

38. **त्वमेव तावत् परिचिन्तय स्वयम्**
**कदाचिदेते यदि योगमर्हत:**
**वधूदुकूलम् कलहंस लक्षणम्**
**गजाजिनम् शोणित बिन्दुवर्षिच**

(త్వమేవ తావత్ పరిచింతయ స్వయం
కదాచి దేతే యది యోగ మర్హత:
వధూదుకూలం కలహంస లక్షణం
గజాజినం శోణి తబిందువర్షి చ)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| त्वमेव | = | నీవే (ఓ పార్వతీ! అను సంబోధనను సమన్వయించుకొనవలెను) |
| स्वयम् | = | స్వయముగా |
| परिचिन्तय | = | ఆలోచించుకొనుము |
| कलहंसलक्षणम् | = | రాజహంసలతో ముద్రింపబడిన |
| वधूदुकूलम् | = | కొత్త పెండ్లికుమార్తె ధరించెడి పట్టువస్త్రమును |
| शोणित बिन्दु वर्षि | = | రక్తపు బిందువులు కారుచున్న |
| गजाजिनम् | = | శివుడు ధరించిన ఏనుగుచర్మమును |
| गते | = | ఈ రెండును |

| | | |
|---|---|---|
| कदाचित् | = | ఎప్పుడైనను |
| योगम् | = | పరస్పర సంబంధమునకు |
| अर्हत: यदि | = | తగినవియేనా? |

**तात्पर्यम् :** ఓ పార్వతీ! శివునితో నీ వివాహవిషయమునుగూర్చి వేరొక విషయమును చెప్పెదను. నీవే ఆలోచించుకొనుము. వివాహసమయములో నవ వధువుగా నీవు ధరించిన కలహంసలతో తయారుచేయబడిన పట్టువస్త్రమును, రక్తపుబిందువులు కారుచున్న శివుడు ధరించిన గజాజినమునకును ఎన్నడైనను సమన్వయము కుదురునా? స్వయముగా నిర్ణయింపుము.

విశేషాంశా: శివుడు గజచర్మాంబరధారియను నంశము దీనిలో వర్ణింపబడనది.

ఎ) సంధయ:

1. गज + अजिनम् = गजाजिनम् सवर्णदर्घ सन्धि:
2. कदाचित् + एते = कदाचिदेते = जश्त्व सन्धि:

బి) సమాసా:

1. वध्वा: दुकूलम् = वधूदुकूलम् = षष्ठी तत्पुरुष समास:
2. कलहंसा: लक्षणम् यस्य तत् = कलहंस लक्षणम् = बहुव्रीहि समास:
3. गजस्य अजिनम् = गाजाजिनम् = षष्ठी तत्पुरुष समास:

39. **चतुष्क पुष्प प्रकरावकीर्णयो:**
**परोऽपि को नाम तवानुमन्यते**
**अलक्तकाङ्कानि पदानि पादयो:**
**विकीर्णकेशासु परेत भूमिषु**
(చతుష్క పుష్పప్రకరావకీర్ణయో:
పరో౽పి కో నామ తవానుమన్యతే,
అలక్తకాంకాని పదాని పాదయో
ర్వికీర్ణ కేశాసు పరేత భూమిషు)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| चतुष्क | = | పవిత్రమైన |
| पुष्प प्रकर | = | పుష్పముల సమూహముచే నిండిన నేలలపై |
| अवकीर्णयो: | = | సంచరించదగిన |
| तव | = | నీ యొక్క |
| पादयो: | = | పాదములయొక్క |
| अलक्तक | = | పారాణి అలంకరింపబడిన |
| अङ्कनि | = | గుర్తులు కలిగిన |
| पादानि | = | పాదములు |
| विकीर्ण | = | వెదజల్లబడిన |
| केशासु | = | కేశములు కలిగిన |
| परेतभूमिषु | = | శ్మశాన భూములలో (సంచరించుటను) |
| पर: + अपि | = | శత్రువైనప్పటికిని |

| | | |
|---|---|---|
| क:नाम | = | ఎవడైనను |
| अनुमन्यते | = | అనుమతించునా? (అంగీకరింపడు) |

**तात्पर्यम् :** శ్మశాన నివాసియగు ఈశ్వరుని పరిణయమాడుటవలన నీకు కలుగు వైభవమును గూర్చి ఆలోచించుము. ప్రశస్తమైన పుష్పములను పరచిన సున్నితమైన ప్రదేశములలో సంచరించునట్టిదియు, పారాణితో అలంకరింపబడినట్టివియు అయిన నీ పాదముల గుర్తులు శవముల వెంట్రుకలు చెల్లాచెదురుగా పడియున్న శ్మశానభూములలో ఏర్పడుటను శత్రువైనను అంగీకరింపజాలడుకదా.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. प्रकर + अवकीर्ण = प्रकरावकीर्ण = सवर्णदीर्घ सन्धि:
2. तव + अनुमन्यते = तवानुमन्यते = सवर्णदीर्घ सन्धि:
3. अलक्तक + अङ्कगनि = अलक्तकाङ्कानि = सवर्णदीर्घ सन्धि:

బి) సమాసా:

1. पुष्पाणां प्रकर: = पुष्प प्रकर: = षष्ठी तत्पुरुष समास:
2. चतुष्के पुष्प प्रकर: = जतुष्कपुष्पप्रकर: = सप्तमी तत्पुरुष समास:
3. अलक्तकम् अङ्क: येषां तानि = अलक्तकांकानि =बहुव्रिहि समास:
4. विकीर्णा: केशा: यासु ता: = विकीर्णकेशा: = बहुव्रीहि समास:

**40. अयुक्त रूपम् किमत: परम् वद**
**त्रिनेत्रवक्ष: सुलभम् तवापि यत्**
**स्तनव्दयेऽसिन् हरिचन्दनास्पदे**
**पदम् चिताभस्मरज: करिष्यसि**

(అయుక్తరూపం కి మత: పరం వద
త్రినేత్ర వక్ష: సులభం తవాపి యత్
స్తనద్వయేఽ స్మిన్ హరిచందనాస్పదే
పదం చితాభస్మ రజ: కరిష్యతి)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| त्रिनेत्र वक्ष: | = | మూడు కన్నులు కలిగిన ఆ ఈశ్వరుని యొక్క ఆలింగనము |
| तव | = | నీకు |
| सुलभम् अपि | = | సులభముగా లభించునట్టిదే |
| अत: परम् | = | దానికంటె |
| अयुक्तरूपम् | = | అయోగ్యమైన విషయము ఏదికలదో |
| वद | = | చెప్పుము |
| यत् | = | ఎందువలననగా |
| हरिचन्दन | = | మంచిగంధమునకు |
| आस्पदे | = | ఆస్పదమయిన |
| अस्मिन् स्तनद्वये | = | ఈ నీ రెండు కుచములయందు |
| चिताभस्मरज: | = | శ్మశానమందలి బూడిద |
| पदम् करिष्यति | = | చోటు చేసికొనగలదు |

**तात्पर्यम् :** త్రినేత్రుడయిన ఆ శివుడు నిరంతరము శ్మశానములోని బూడిదను శరీరముపై పూసికొని సంచరించుచుండువాడు. ఆతనిని వివాహమాడుటవలన పార్వతికి శివునితో ఆలింగనము సులభముగా లభింపవచ్చునేమో. కాని ఆతని వక్షస్థలముపై అలదుకొనిన విభూతి హరిచందనము చేత అలంకరింపబడిన పార్వతి వక్షఃస్థలమునందు స్థానమును పొందును. అనగా ఏ విధముగా ఆలోచించినను పార్వతికిని, పరమశివునికిని వివాహసంబంధము సమన్వయమునందదని కపటబ్రహ్మచారి అభిప్రాయము.

విశేషాంశాః

ఎ) సంధయః

1. तव + अपि = तवापि = सवर्णदीर्घ सन्धिः
2. हरिचन्दरन + आस्पदे = हरिचन्दनास्पदे = सवर्णदीर्घ सन्धिः

బి) సమాసాః

1. त्रीणि नेत्राणि यस्य सः = त्रिनेत्रः = बहुव्रीहि समासः
2. त्रिनेत्रस्य वक्षः = त्रिनेत्र वक्षः = षष्ठी तत्पुरुष समासः
3. स्तनयोः द्वयम् = स्तनद्वयम् = षष्ठी तत्पुरुष समासः
4. हरेः चन्दनम् = हरिचन्दनम् = षष्ठी तत्पुरुष समासः
5. हरिचन्दनस्य आस्पदम् = हरिचन्दनास्पदम् = षष्ठी तत्पुरुष समासः
6. चितायाः भस्मः = चिता भस्मः = षष्ठी तत्पुरुष समासः
7. चिताभस्मनः रजः = चिताभस्मरजः = षष्ठी तत्पुरुष समासः

41. **इयम् च तेऽन्या पुरतो विडम्बना**
**यदूढया वारण राज हार्यया**
**विलोक्य वृद्वोक्षमधिष्ठितम् त्वया**
**महाजनः स्मेरमुखो भविष्यति।**

**(ఇయం చతేఽన్యా పురతో విడంబనా**
**యదూఢయా వారణ రాజహార్యయా,**
**విలోక్య వృద్ధోక్ష మధిష్ఠితం త్వయా**
**మహాజనః స్మేరముఖో భవిష్యతి)**

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| इयम् च | = | ఇదికూడ |
| ते | = | నీకు |
| पुरतः | = | ఎదురుగా |
| अन्या विडम्वना | = | శివుని పరిణయమాడుటవలన కలిగెడి వేరొక అవమానము |
| यत् | = | అది ఏది అనగా |
| उढ़या | = | నవవధువు అయినట్టి |
| वारणराज | = | గజేంద్రము చేత |
| हार्यया | = | ఊరేగింపు గౌరవమును పొందదగిన |
| त्वया | = | నీ చేత |
| आधिष्ठितम् | = | అధిరోహింపబడిన |

| | | |
|---|---|---|
| वृद्ध + उक्षम् | = | ముసలిఎద్దును |
| विलोक्य | = | చూసి |
| महाजन: | = | జనమంతయు |
| स्मेरमुख: | = | చిరునవ్వుతో కూడినది |
| भविष्यति | = | కాగలదు |

**तात्पर्यम् :** పార్వతి వివాహము అయిన పిమ్మట గజేంద్రుని పై ఊరేగింపునకు వెళ్ళవలసిన అర్హత కలిగినది. కాని శివుని వివాహము చేసికొన్నచో శివుడు అధిరోహించి సంచరించునట్టి ముసలిఎద్దును ఎక్కి ఊరేగినట్లయితే జనులెల్లరు అపహాస్యము చేయుదురు.

విశేషాంశా: శివుడు వృషభవాహనుడు. శివుని వివాహమాడినచో పార్వతి వృద్ధవృషభమునెక్కుట అపహాస్యకారణమగునని కవి వర్ణన.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. वृद्ध + उक्षम् = वृद्धोवोक्षम् = गुणसन्धि:

బి) సమాసా:

1. वारणानां राजा = वरणराजा = षष्ठी तत्पुरुष समास:
2. वारणराज्ञा हार्थ: = वारणराजहार्थ: = तृतीया तत्पुरुष समास:
3. वृद्धश्थ असौ उक्षश्च = वृद्धोक्ष: = विशेषण पूर्वपद कर्मधारय समास:
4. महान् च असौ जनश्च = महाजन: = विशेषण पूर्वपद कर्मधारय:
5. स्मेरम् मुखम् यस्य स: = स्मेरमुख: = बहुव्रीहि समास:

42. **द्वयम् गतम् संप्रति शोचनीयतां**
**समागमप्रार्थनया पिनाकिन:**
**कला च सा कान्तिमती कलावत:**
**त्वमस्य लोकस्य च नेत्रकौमुदी**

(ద్వయం గతం సంప్రతి శోచనీయతాం
సమాగమ ప్రార్థనయా పినాకిన:
కలా చ సా కాంతిమతీ కలావత స్త్వమస్య
లోకస్య చ నేత్రకౌముదీ)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| पिनाकिन: | = | ఈశ్వరునియొక్క |
| समागम प्रार्यनया | = | ప్రాప్తి అనెడి కోరిక చేత |
| संप्रति | = | ఇప్పుడు |
| द्वयम् | = | రెండును |
| शोयनीयतांगतम् | = | దు:ఖింపదగినవి అయినవి (అవి ఏవి అనగా) |
| कान्तिमती | = | నిరంతర కాంతి సంపద కలిగిన |
| कलावत: | = | చంద్రునియొక్క |
| कला य | = | కళయును |
| अस्य लोकस्य | = | ఈ లోకమునందలి జనులయొక్క |

| | | |
|---|---|---|
| नेत्र कौमुदी | = | కన్నులకు ఆనందము కలిగించునట్టి |
| त्वम् | = | నీవును |

**तात्पर्यम् :** ఈశ్వరునియందు వరునికి కావలసిన లక్షణములు లేవు. **అందు**వలన ఆతనిని ఆశ్రయింపవలెనని ఏ ఒక్కరును కోరుకొనరు. ఆ శివుని సమాగమమును కోరియుండుటచేత లోకములో ఇరువురు **శోకిం**పదగినవారైరి. వారు ఎవరనగా ఒకరు శివుని శిరస్సు పైనుండెడి చంద్రకళ. రెండవవారు లోకములకన్నిటికి వెన్నెలలను ప్రసాదించేటటువంటి పార్వతియు దు:ఖింపదగినవారైరని బ్రహ్మచారి అభిభాషణము.

విశేషాంశా:

సమాసా:

1. समागमस्य प्रार्थना = समागम प्रार्थना = षष्ठी तत्पुरुष समास:
2. कन्ति: अस्वा: अस्तीति = कान्तिमती = षष्ठी तत्पुरुष समास:
3. नेत्रयो: कौमुदी = नेत्रकोमुदी = षष्ठी तत्पुरुष समास:

43. **वपुर्विरूपाक्षमलक्ष्यजन्मता**
**दिगम्बरत्वेन निवेदितम् वसु**
**वरेषु यत्बालमृगाक्षि मृग्यते**
**तदस्ति किम् व्यस्तमपि त्रिलोचने**

(వపు ర్విరూపాక్ష మలక్ష్య జన్మతా
దిగంబరత్వేన నివేదితం వసు
వరేషు యద్బాలమృగాక్షి మృగ్యతే
తదస్తి కిం వ్యస్తమపి త్రిలోచనే)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| वपु: | = | ఈశ్వరుని యొక్క శరీరము |
| विरूप + अक्षम् | = | ఎగుడుదిగుడుకన్నులు కలిగినది |
| अलक्ष्यजन्मता | = | తెలియబడని పుట్టుక కలిగినవాడు |
| दिगम्बरत्वेन | = | వస్త్రధారణ లేకుండుటచేత |
| वसु | = | ఆతనికిగల ధనము (సంపద) |
| निवेदितिम् | = | తెలియచేయబడుచున్నది |
| हे बाल मृगाक्षि | = | ఓ లేడికనులవంటికనులు కలదానా! |
| वरेषु | = | వరులో |
| यत् मृग्यते | = | ఏది కన్యలచేత కోరబడుచున్నదో |
| तत् | = | ఆ లక్షణము |
| त्रिलोचने | = | త్రినేత్రుడైన శివునియందు |
| व्यस्तम् अपि | = | ఒక్కటిఅయినను |
| अस्ति किम् | = | ఉన్నదా? |

తాత్పర్యము : ఓ పార్వతీ! వరునియందు కన్యచేత కోరబడు లక్షణములేవియు శివునియందులేవు. కన్య కోరుకొను సౌందర్యమును చూసినచో అతడు విరూపాక్షుడు కనుక సౌందర్యవిహీనుడు. ఆతని వంశమును గూర్చి ఆలోచించెదమన్నచో ఆతని జననసంబంధ వివరములేవియు తెలియవు. సంపదను చూచినట్లయితే ఆతడు ధరించిన గజచర్మమే శివుని సంపదను తెలుపుచున్నవి. కావున కన్య అన్వేషించు గుణములు ఏవియు శివునిలో లేవనుట.

విశేషాంశా:

"కన్యా వరయతే రూపం మాతావిత్తమ్ పితాశ్రుతమ్

బంధుజనా: కులమిచ్ఛన్తి ఇతరే మృష్టాన్నభోజనమ్"

అను ఆర్యోక్తినను సరించి పైశ్లోకములో వర్ణన చేయబడినది

విశేషాంశా:

ఎ) సంధయ:

1. विरूप + अक्षम् = विरूपाक्षम् = सवर्णदीर्घ सन्धि:

బి) సమాసా:

1. विरूपाणि अक्षीणि यस्य स: = विरूपाक्ष: – बहुव्रीहि समास:
2. न लक्ष्यम् = अलक्ष्यम् = नञ् तत्पुरुष समास:
3. अलक्ष्यम् जन्म यस्य स: = अलक्ष्यजन्मा = बहुव्रीहि समास:
4. दिश: एव अम्बर: यस्य स: = दिगम्बर: = बहुव्रीहि समास:
5. बालश्य असौ मृगश्य = बालमृग: = विशेषण पूर्वपद कर्मधारय:
6. बालमृगस्य अक्षणी यस्या: सा = बालमृगाक्षी = बहुव्रीहि समास:

44. **निवर्तयास्मादसदीप्सितान्मन:**
**क्व तद्विधस्तवम् क्व च पुण्यलक्षणा**
**अपेक्ष्यते साधुजनेन वैदिकी**
**श्मशान शूलस्य न यूपसत्क्रिया**

(నివర్తయాస్మా దసదీప్సితా న్మన:
క్వ తద్విధస్త్వం క్వ చ పుణ్య లక్షణా,
ఆపేక్ష్యతే సాధుజనేన వైదికీ
శ్మశానశూలస్య న యూపసత్క్రియా.)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अस्मात् | = | ఈ |
| असत् इप्सितात् | = | అనిష్టమగు కోరికనుండి |
| मन: | = | మనస్సును |
| निवर्तय | = | మరలింపుము |
| तत् + विध: | = | పైనవివరింపబడిన రీతిలో అమంగళచరితుడైన శివుడు |
| क्व | = | ఎక్కడ? |
| पुण्यलक्षणा | = | ఉత్తమ భాగ్యలక్షణములు కలిగిన |
| त्वम् | = | నీవు |
| क्व च | = | ఎక్కడ? |
| साधुजनेन | = | సత్పురుషునిచేత |
| श्मशान शूलस्य | = | శ్మశానమునందు వధకై ఉపయోగించు శూలమును |
| वैदिकी | = | వేదనియమమునను సరించి చేయవలసిన |

| | | |
|---|---|---|
| यूपसत्क्रिया | = | యజ్ఞమునందు యూపస్తంభమునకు చేయు సంస్కారము |
| न अपेक्ष्यते | = | కోరబడదుకదా |

**तात्पर्यम् :** ఓ పార్వతి అసంగతమైన నీ కోరికను విడిచిపెట్టుము. అమంగళచరితుడైన ఈశ్వరుడెక్కడ? భాగ్యలక్షణములు కలిగిన నీవు ఎక్కడ? మీ ఇరువురకు సంబంధము కుదరదు. ఎందువలన ననగా సత్పురుషులు ఎవ్వరును శ్మశానమునందలి వధ్యశిలకు యాగసందర్భములోని యూపస్తంభము యొక్క సత్క్రియను ఆచరించుటకు అభిలషింపరు కదా.

విశేషాంశా: అర్థాంతరన్యాసాలంకారము కలదు. పుణ్యలక్షణములు కలిగిన పార్వతిని పవిత్రమైన యాగప్రదేశములోని యూపస్తంభముతోడను, అమంగళకరుడైన శివుని శ్మశానమునందలి వధ్యశిలతోడను ఉపమించి కవి ఈ అర్థాంతరన్యాసమును ప్రయోగించెను.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. असत् इप्सित = असदीप्सित = जश्त्वसन्धि:
2. इप्सितात् = मन: = ईप्सितान्मन: = अनुनासिक सन्धि:

బి) సమాసా:

1. पुण्यानि लक्षणानि यस्या: सा = पुण्यलक्षणा = बहुव्रीहि समास:
2. साधुश्च असौ जनश्च = साधुजन: = विशेषणपूर्वपद कर्मधारय:
3. श्मशाने शूल: = श्मशान शूल: = सप्तमी तत्पुरुष समास:
4. यूपस्य सत्क्रिया = यूप सत्क्रिया = षष्ठी तत्पुरुष समास:

45. **इति द्विजातौ प्रतिकूलवादिनि**
**प्रवेपमानाधर लक्ष्यकोपया**
**विकुञ्चित भ्रूलतमाहिते तया**
**विलोचने तिर्यगुपान्त लोहिते**

(ఇతి ద్విజాతౌ ప్రతికూలవాదిని
ప్రవేపమానాధరలక్ష్య కోపయా,
వికుంచిత భ్రూలత మాహితే తయా
విలోచనే తిర్యగుపాంత లోహితే.

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| इति | = | ఈ విధముగా |
| द्विजातौ | = | బ్రహ్మచారి బ్రాహ్మణుడు |
| प्रतिकूलवादिनि | = | పరమశివుని గూర్చి వ్యతిరేకముగా మాటలాడుచుండగా |
| प्रवेपमान | = | అధికముగా కంపించుచున్న |
| अधर | = | పెదవిచేత |
| लक्ष्य | = | ప్రకటింపబడిన |
| कोपया | = | కోపముకలిగిన |
| तया | = | ఆ పార్వతిచేత |
| उप + अन्त | = | సమీపప్రాంతమందు |
| लोहिते | = | ఎఱ్ఱబడిన |

| | | |
|---|---|---|
| लोचने | = | కన్నులు రెండు |
| विकुञ्चित | = | చిట్లించిన |
| भ्रूलतम् | = | కనుబొమలు కలుగునట్లుగా |
| तिर्यक् | = | అడ్డముగా |
| आहिते | = | ఉంచబడినవి |

**तात्पर्यम् :** కపట బ్రహ్మచారి పరిపరివిధములుగా పరమశివుని లక్షణములను గూర్చి ప్రతికూలముగా అప్రియములు పలుకుచుండగా పార్వతికి మిక్కిలి కోపము కలిగినది. ఆమె కోపమంతయు ఆమె యొక్క వణుకుచున్న పెదవులపై స్పష్టము కాగా కనులు ఎఱుపెక్కినవి. చిట్లించిన కనుబొమలతో ఆతనిని తిరస్కార భావముతో చూచినది.

విశేషాంశా: పార్వతి యొక్క కోపచిహ్నములుగా పెదవులువణకుట, కనులు ఎఱ్ఱబారుట, కనుబొమలు చిట్లించుట అను లక్షణములు వర్ణింపబడినవి.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. प्रवेपमान + अधर = प्रवेपमानाधर = सर्वर्णदीर्घ सन्धि:
2. तिर्यक + उपान्त = तिर्यगुपान्त = जश्त्व सन्धि:
3. उप + अन्त = उपान्त = सवर्णदीर्घ सन्धि:
4. द्विजातौ; पतिकूलवादिनि = सण्तम्यन्तौ इदम् सतिसप्तमी इति व्यवह्रियते ।

బి) సమాసా:

1. प्रवेपमानश्च असो अधरश्च = प्रवेपमानाधर: = विशेषण पूर्वपद कर्म धारय
2. उपन्तयो: लोहिते = उपान्त लोहिते = सप्तमी तत्पुरुष समास:

46. **उवाच चैनं परमार्थतो हरम्**
**न वेत्सि नूनम् यत एव मात्थ माम्**
**अलोकसामन्यमचिन्तयहेतुकम्**
**द्विषन्ति मन्दाश्चरितम् महात्मनाम्**
(ఉవాచ చైనం పరమార్థతో హరం
న వేత్సి నూనం యత ఏవ మాత్థమామ్
అలోక సామాన్య మచింత్య హేతుకం
ద్విషన్తి మందా శ్చరితం మహాత్మనామ్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| एनम् | = | శివునిగూర్చి ప్రతికూలముగా పలికిన బ్రహ్మచారిని గూర్చి |
| उवाच च | = | పార్వతి కోపమును ప్రదర్శించుటయేకాక ఇట్లు పలికినది |
| यत: | = | ఎందువలన |
| हरम् | = | ఈశ్వరుని గూర్చి |
| मां | = | నావద్ద (నాతో) |
| एवम् | = | ఈ విధముగా |
| आत्थ | = | పలికితివో (అందువలన) |

| | | |
|---|---|---|
| परम + अर्थत: | = | సత్యపూర్వకముగా |
| हरम् | = | ఈశ్వరునిగూర్చి |
| न वेत्सि | = | నీవు తెలిసినవాడవుకావు |
| नूनम् | = | ఇది నిశ్చయము |
| मन्दा: | = | అవివేకులు (మూఢులు) |
| अलोक सामान्यम् | = | లోకసామాన్యము కానటువంటి (ఇతర జనులలో లేనటువంటి) |
| अचिन्तय हेतुकम् | = | ఊహింప శక్యముకానట్టి |
| महात्मानाम् | = | మహాత్ములయొక్క |
| चरितम् | = | ప్రవర్తనను |
| द्विषन्त | = | నిందింతురు |

**तात्पर्यम् :** కపట బ్రహ్మచారి పలుకులకు కోపము వహించిన పార్వతి ఆతనితో ఇట్లు పలికినది. బ్రహ్మచారీ! నీవు పరమేశ్వరునిగూర్చి పరమార్థమును తెలిసినవాడవు కావు. అందువలననే పరమశివునియొక్క మహోదారములైన లక్షణములన్నియు నీచేత అనుచితములుగా భావింపబడుచున్నవి. అది యుక్తమే. ఎట్లనగా లోకములో అవివేకులు, మూఢులునైనవారు తాము భావింపజాలని అలోకసామాన్య లక్షణములు కలిగిన మహాత్ములను నిందింతురుకదా.

విశేషాంశా:

అలంకారం: అర్థాంతరన్యాసాలంకారము కలదు. మహేశ్వరునియొక్క దిగంబరత్వము, త్రిలోచనత్వము, శ్మశాననివాసము మొదలైన లక్షణముల పరమార్థము బ్రహ్మచారిచేత తెలిసికొనబడలేదు అను నంశమును కవి "ద్విషంతి మందాశ్చరితమ్ మహాత్మనామ్" అను వాక్యముతో సమర్థించెను.

ఎ) సంధయ:

1. मन्दा: + चरितम् = मन्दाश्चरितम् = विसर्ग सन्धि:

బి) సమాసా:

1. लोकस्य सामान्यम् = लोकसामान्यम् = षष्ठी तत्पुरुष समास:
2. न लोक सामान्यम् = अलोकसामान्यम् = नञ् तत्पुरुष समास:
3. न चिन्त्य: = अचिन्त्य: = नञ् तत्पुरुष समास:
4. महान् आत्मा येषां ते = महात्मान: = बहुव्रीहि समास:

**47. विपत्प्रतीकारपरेण मङ्गलम्**
**निषेव्यते भूति समुत्सुकेन वा**
**जगच्छरण्यस्य निराशिष: सत:**
**किमेभिराशोपहतात्मवृतिभि:**

(విపత్ప్రతీకార పరేణ మంగళం
నిషేవ్యతే భూతి సముత్సుకేన వా,
జగచ్ఛరణ్యస్య నిరాశిషః సతః
కిమేభి రాశోపహతాత్మవృత్తిభిః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| विपत् | = | తనకు కలిగిన అనర్థములను |

| | | |
|---|---|---|
| प्रतीकरपरेण | = | తొలగించుకొనదలచిన వానిచేతను |
| भूतिसमुत्सुकेन वा | = | ఐశ్వర్యమును కోరుకొనువారిచేతను |
| मङ्गलं | = | మంచి గంధము, పూలమాలలు మున్నగు మంగళ వస్తువులు |
| विषेव्यते | = | సేవింపబడును |
| जगत् | = | లోకములన్నిటికిని |
| शरण्यस्य | = | రక్షకుడైనవాడును |
| निराशिष: | = | కోరికలు లేనివాడును అయిన |
| सत: | = | సత్పురుషుడైన శివునికి |
| आशा | = | కోరికలచేత |
| उपहत | = | చెడగొట్టబడిన |
| आत्मवृत्तिभि: | = | చిత్తవృత్తి కలిగినటువంటి |
| एभि: | = | ఈ మంగళ వస్తువులతో |
| किम् | = | ప్రయోజనమేమికలదు? |

**तात्पर्यम् :** శివుడు లోకముల కన్నింటికి శరణు పొందదగినవాడు. కోరికలను జయించినవాడు. కనుక కోరికలను అభివృద్ది పరచునట్టియు, సంపదలను కాంక్షించువారు ధరించునట్టియు మంగళవస్తువులతో పనిలేదు.

విశేషాంశా: బ్రహ్మచారి శివునిగూర్చి పలికిన అనుచితవాక్యము లన్నిటికిని ఈ శ్లోకమునుండి ప్రారంభించి పార్వతి సమాధానము నిచ్చుచున్నది. "అమంగళాభ్యాసరతిం" అను బ్రహ్మచారి వాక్యమునకు సమాధానముగా ఈ శ్లోకమును పార్వతి పలికినది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. जगत् + शरण्यस्य = श्चुत्व सन्धि:
2. आशा = उपहत = आशोपहत = गणसन्धि:

బి) సమాసా:

1. विपदां प्रतीकार: = विपत्प्रतीकार: षष्ठी तत्पुरुष समास:
2. भूतौ समुत्सुक: भूतिसमुत्सकु: = सप्तमी तत्पुरुष समास:
3. जगत: शरण्य: जगच्छरण्य: = षष्ठी तत्पुरुष समास:
4. आशया उपहता = आशोपहता = तृतीया तत्पुरुष समास:

48. **अकिञ्चन: सन् प्रभवस्स संपदाम्**
**त्रिलोकनाथ: पितृसद्म गोचर:**
**स भीमरुप: शिव इत्युदीर्यते**
**न सन्ति याथार्थ्यविद: पिनाकिन:**

(అకించన: సన్ ప్రభవ: స సంపదాం
త్రిలోకనాథ: పితృసద్మగోచర:
స భీమరూప: శివ ఇత్యుదీర్యతే న సంతి
యాథార్థ్యవిద: పినాకిన:)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| स: | = | ఆ ఈశ్వరుడు |

| | | |
|---|---|---|
| अकिञ्चन: सन् | = | దరిద్రుడయ్యును |
| संपदाम् | = | ఐశ్వర్యములకు |
| प्रभव: | = | కారణభూతుడైనవాడును |
| पितृसद्मगोयर: सन् | = | శ్మశానమును నివాసముగా కలిగియున్నను |
| त्रिलोकनाथ: | = | ముల్లోకములకును ప్రభువు అయినవాడు |
| स: | = | ఆ ఈశ్వరుడు |
| भीमरूप: सन् | = | భయంకరమైన స్వరూపము కలవాడైనను |
| शिव इति | = | సౌమ్యరూపుడని |
| उदीर्यते= | | చెప్పబడుచున్నాడు |
| पिनाकिन: | = | ఈశ్వరుని యొక్క |
| याथार्थ्यविद: | = | సత్యమైన స్వరూపమును తెలిసినవారు |
| न सन्ति | = | లేరు |

**तात्पर्यम् :** ఆ ఈశ్వరుడు దరిద్రుడయినప్పటికిని లోకులకు ఐశ్వర్యములను కలిగించువాడు. గృహములేనివానివలె శ్మశానము నందు నివసించుచున్నను ముల్లోకములకు ప్రభుడైనవాడు. భయంకరమగు స్వరూపము కలవాడైనను సౌమ్యరూపుడు అని చెప్పబడుచున్నాడు. కావున పరమశివునియొక్క యదార్థస్వరూపము తెలిసినవారు ప్రపంచములో లేరు.

విశేషాంశా: శివుడు "అయుక్తరూపుడు" అను బ్రహ్మచారి పలుకులకు, శ్మశాన నివాసి యను పలుకులకును పార్వతి ఈ శ్లోకములో సముచిత సమాధానము నొసంగినది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. शिव: + इति = शिव इति = विसर्ग लोप सन्धि:

బి) సమాసా:

1. न विद्यते किञ्चन यस्य स: = अकिञ्चन: = बहुव्रीहि समास:
2. त्रयश्च ते लोकाश्च = त्रिलोका: = विशेषण पूर्वपदकर्मधारय:
3. त्रिलोकनां नाथ: = षष्ठी तत्पुरुष समास:
4. पित्रृणां सद्म = पितृसट्म = षष्ठी तत्पुरुष समास:
5. भीमम् रूपम् यस्य स: = भीमरुप: = बहुव्रीहि समास:
6. यथार्थस्य भाव: = याथार्थ्यम् = षष्ठी तत्पुरुष समास:

**49. विभूषणोद्भासि पिनद्भोगि वा**
**गजाजिनालम्बि दुकूलधारि वा**
**कपालि वा स्यादधवेन्दु शेखर**
**न विश्वमूर्तेरवधार्यते वपु:**

(విభూషణోద్భాసి పినద్ధభోగి వా
గజాజినాలంబి దుకూలధారి వా,
కపాలి వా స్యా దధవేందు శేఖరం
న విశ్వమూర్తే రవధార్యతే వపు:)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| विश्वमूर्ते: | = | ఈ ప్రపంచమే శరీరముగా కలిగిన ఈశ్వరునియొక్క |
| वपु: | = | శరీరము |
| विभूषण + उद्भसि वा स्यात् | = | ఆభరణములచేత ప్రకాశించునది కావచ్చును |
| पिनद्धभोगि वास्यात् | = | ధరింపబడిన పాములు కలిగినది కావచ్చును |
| गज + अजिन + आलम्बि वा स्यात् | = | గజచర్మమును ధరించినదైనను కావచ్చును |
| दुकूलधारि वा स्यात् | = | సన్నని పట్టువస్త్రమును ధరించునది అయినను కావచ్చును |
| कपालि वा स्यात् | = | కపాలమును శిరస్సునందు ధరింపవచ్చును |
| अथवा | = | అట్లుకానిచో |
| इन्दुशेखर: वास्यात् | = | చంద్రకళను శిరస్సుపై ధరించినవాడును కావచ్చును |
| न अवधार्यते | = | ఏదియు నిశ్చయించి చెప్పలేము. |

**तात्पर्यम् :** అష్టమూర్తియగు ఆ పరమశివుని శరీరము ఇట్టిదనిగాని ఈ విధముగా ఉండుననిగాని నిశ్చయించి చెప్పుట ఎవరికిని సాధ్యముకాదు. ఆ పరమశివుని శరీరము పాములనైనను ధరింపవచ్చును. గజచర్మమునుగాని, సన్నని పట్టు వస్త్రమునుగాని ధరింపవచ్చును. కపాలమునుగాని చంద్రవంకనుగాని అలంకరించుకొనవచ్చును. ఎట్లయినను ఆతని రూపము తెలియరానిది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. विभूषण + उद्भासि = विभूषणोद्भासि = गुणसन्धि:
2. गज + अजिनम् = गजाजिनम् = सवर्णदीर्घ सन्धि:

బి) సమాసా:

1. विभूषणै: उदभासते इति = तृतीया तत्पुरुष समास:
2. पिनद्वा: भोगिन: यस्मिन् तत् = पिनद्व भोगि
3. गजस्य अजिनम् = गजाजिनम् – षष्ठी तत्पुरुष समास:
4. इन्दु: शेखर: यस्य तत् = इदुशेखर: बहुव्रीहि समास:
5. विश्वम् मूर्ति: यस्य स: = विश्वमूर्ति: = बहुव्रीहि समास:

50. **तदङ्ग संसर्गमवाण्य कल्पते**
**ध्रुवम् चिता भस्मरजो विशुद्धये**
**तथाहि नृत्याभिनय क्रियाच्युतम्**
**विलिप्यते मौलिभिम्बरोकसाम्**
(తదంగ సంసర్గ మవాప్య కల్పతే
ధ్రువం చితాభస్మరజో విశుద్ధయే,
తథా హి నృత్యాభినయ క్రియాచ్యుతం
విలిప్యతే మౌళిభి రంబరౌకసామ్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| तत् | = | ఆ ఈశ్వరునియొక్క |
| अङ्गसंसर्गम् | = | అవయవముల కలయికను |

| | | |
|---|---|---|
| आवप्य | = | పొందినదైన |
| चिताभस्मरज: | = | శ్మశానమునందలి బూడిద |
| विशुद्धये | = | పవిత్రమైనదిగా |
| कल्पते | = | చేయబడుచున్నది |
| धृवम् | = | నిశ్చయము |
| तथाहि | = | అది సముచితమైనదియే |
| नृत्य+ अभिनय | = | శివుని తాండవమనెడి |
| क्रियाच्युतम् | = | క్రియాసందర్భములో నేలరాలినట్టి విభూదిని |
| अम्बर + ओकसाम् | = | దేవతలయొక్క |
| मौलिभि: | = | శిరస్సులచేత |
| विलिप्यते | = | పూసికొనబడుచున్నది |

**तात्पर्यम् :** శివుడు విభూదిని ధరించువాడు. శ్మశానమునందలి ఆ విభూది శివుని శరీరముపై పూయబడుటచేత పవిత్రతను పొందుచున్నది. అది యుక్తమే. ఎట్లనగా పరమశివుడు తాండవనృత్యము చేమునప్పుడు ఆతడి శరీరమునుండి రాలిపడిన విభూది దేవతలచేత శిరస్సులపై ధరింపబడుచున్నది.

విశేషాంశా:

అలంకార: అర్థాంతరన్యాసాలంకారము కలదు. శ్మశానమునందలి విభూతి శివుని శరీరమును తాకుటచే పవిత్రమైనదను నంశమును దేవతలు కూడ శివుని శరీరమునుండి తాండవసమయములో రాలిన విభూతిని శిరస్సులపై ధరించుచుండిరను నంశముతో సమర్థించి కవి అలంకార ప్రయోగము కావించెను.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. तत् + अङ्गम् = तदङ्गम् = जश्त्व सन्धि:
2. नृत्य + अभिनय = नृत्याभिनय = सवर्ण दीर्घ सन्धि:

బి) సమాసా:

1. तस्य अङ्गम् = तदङ्गम् = षष्ठी तत्पुरुष समास:
2. चिताया: भस्म:= चिताभस्म: = षष्ठी तत्पुरुष समास:
3. चिताभस्म : रूप = चिताभस्म रुप: = अवधारण पूर्वपद कर्मधाय समास:
4. अम्बरम् अेक: येषा ते = अम्बरौकस: = बहुव्रीहि समास:

51. **असंपदस्तस्य वृषेण गच्छत:**
**प्रभिन्न दिग्वारणवाहनो वृषा**
**करोति पादावुपागम्य मौलिना**
**विनिद्रमंदार रजोऽरुणाङ्गुली**

(అసంపద స్తస్య వృషేణ గచ్ఛత:
ప్రభిన్నదిగ్వారణ వాహనో వృషా
కరోతి పాదా వుపగమ్య మౌళినా
వినిద్రమందారరజోఽరుణాంగుళీ)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| असंपद: | = | దరిద్రుడయినట్టి (సంపదలేనివాడయిన) |
| वृषेण | = | ముసలి ఎద్దు అను వాహనముచేత |
| गच्छत: | = | వెళ్ళుచున్నటువంటి |
| तस्य | = | ఈశ్వరునియొక్క |
| पादौ | = | పాదములను |
| प्रभिन्न | = | మదము స్రవించుచున్న |
| दिग्वारणवाहन: | = | దిగ్గజమును (ఐరావతమును) వాహనముగా కలిగిన |
| वृषा | = | దేవేంద్రుడు |
| मौलिना= | | శిరస్సుచేత |
| उपगम्य | = | తాకి |
| विनिद्रमन्दाररज: | = | వికసించిన దేవతా మందారముయొక్క పరాగముచే |
| अरुण | = | ఎఱ్ఱనైన |
| अङ्गुली | = | వ్రేళ్ళుకలవానినిగా |
| करोति | = | చేయుచున్నాడు |

**तात्पर्यम् :** ఈశ్వరుడు సంపదలేనివాడై ముసలిఎద్దునెక్కి తిరుగుచుండువాడు. కాని మదపుటేనుగును వాహనముగా కలిగిన దేవేంద్రుడ స్వయముగా పరమశివుడు ఎదురయినప్పుడు తన మదకరీంద్రమును డిగ్గి శివుని పాదములపై శిరస్సును వంచి నమస్కరించును. అప్పుడ దేవేంద్రుని శిరస్సుపై అలంకరింపబడిన మందారపుష్పముల కాంతి, పరాగము శివుని పాదముల వ్రేళ్ళను ఎఱుపు చేయుచున్నది.

విశేషాంశా: మహేశ్వరుడు మహేంద్రాది దేవతలకు కూడ ఎంతటి పూజనీయుడో ఈ శ్లోకములో వివరింపబడినది.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. दिक् + वारण: = दिग्वरण: = जश्व सन्धि:
2. पादौ + उपगम्य = पम्दावुपगम्य = अयवायावसन्धि:
3. रज: + अरुणाङ्गुली = रजोररुणाङ्गली – विसर्गोत्वसन्धि:

బి) సమాసా:

1. नास्ति सम्पद: यस्य स: = असंपत् = बहुव्रीहि समास:
2. विनिद्राश्च ते मंदाराश्च = विनिद्रमंदारा: = किशेषणपूर्वपदकर्मधारय:
3. विनिद्रमंदाराणां रजांसि = विनिद्रमंदाररजांसि = षष्ठी तत्पुरुष समास:

52. **विवक्षता दोषमपि च्युतात्मना**
**त्वयैकमीशम् प्रति साधु भाषितम्**
**यमामनन्तमभुवोऽपि कारणम्**
**कथम् स लक्ष्यप्रभवो भविष्यति**
(వివక్షతా దోషమపి చ్యుతాత్మనా
త్వయైక మీశం ప్రతి సాధు భాషితమ్
యమామనం త్యాత్మభువోఽ పి కారణం
కథం స లక్ష్య ప్రభవో భవిష్యతి)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| च्युत + आत्मना | = | నశించిపోయిన మనస్సు కలవాడనై |
| दोषम् | = | శివునియందలి దోషములను |
| विवक्षता + अपि | = | చెప్పదలచినవాడవైనను |
| त्वया | = | నీచేత |
| ईशम् प्रति | = | ఈశ్వరుని గూర్చి |
| एगकम् | = | ఒకే ఒక్కమాట |
| साधु | = | చక్కగా |
| भाषितम् | = | చెప్పబడినది |
| यम् | = | ఏ ఈశ్వరుని |
| आत्मभुव: अपि | = | స్వయంభువు అయిన బ్రహ్మకుకూడ |
| कारणम् | = | కారణమైన వానినిగా |
| आमनन्ति | = | ఉదాహరించెదరో |
| स: | = | అతడు |
| लक्ष्यप्रभव: | = | పుట్టుక తెలిసినవాడు |
| कथम् | = | ఏ విధముగా |
| भविष्यति | = | కాగలడు? |

తాత్పర్యం: ఓ బ్రహ్మచారీ! దుష్టస్వభావుడవును, ఈశ్వరుని నిందింపదలచినవాడవును అయిన నీవు ఈశ్వరుని గూర్చి ఒక్క విషయమును మాత్రము సత్యమును వచించితివి. అది ఏమనగా ఈశ్వరుడు అలక్ష్యజన్ముడు అనుట. ఎందులకనగా స్వయంభువు అయిన బ్రహ్మయొక్క పుట్టుకకు కూడ ఈశ్వరుడు కారకుడగుటచే ఆతడు అలక్ష్య జన్ముడగుట సత్యము.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. च्युत + आत्मना = सवर्णदीर्घ सन्धि:
2. त्वया + एकम् = त्वयैकम् = वृद्धिसन्धि:

బి) సమాసా:

1. च्युत: आत्मा यस्य स: = च्युतात्मा = बहुव्रीहि:
2. लक्ष्य: प्रभव: यस्य स: = लक्ष्यप्रभव: = बहुव्रीहि:

53. **अलम् विवादेन यथा श्रुतस्त्वया**
**तथाविधस्तावदशेषमस्तुस:**
**ममात्रभावैकरसम् मन: स्थितम्**
**न कामवृत्तिर्वचनीयमीक्षते**

(అలం వివాదేన యథాశ్రుత స్త్వయా
తథావిధ స్తావ దశేష మస్తు సః
మమాత్రభావైకరసం మనః స్థితం
న కామవృత్తి ర్వచనీయ మీక్షతే)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| विवादेन अलम् | = | కలహమువలదు |
| त्वया | = | నీచేత |
| स: | = | ఆ ఈశ్వరుడు |
| यथा | = | ఏ విధముగా (ఎట్టివానిగా) |
| श्रुत: | = | వినబడినవాడో (తెలిసికొనబడినవాడో) |
| अशेषम्= | | సంపూర్ణముగా |
| तथाविध:तावत् | = | అట్టివాడే |
| अ स्तु | = | అగునుగాక |
| मम मन: | = | నా యొక్క మనస్సు |
| अत्र | = | ఆ ఈశ్వరుని విషయమున |
| भाव + एकरसम् | = | శృంగారభావమే ప్రధానముగా కలిగినదై |
| स्थितम् | = | ఉన్నది |
| कामवृत्ति: | = | స్వేచ్ఛతోకూడిన ప్రవర్తనకలవాడు |
| वचनीयम् | = | అపవాదును |
| न ईक्षते= | | లక్ష్యపెట్టడు |

**तात्पर्यम् :** ఓ బ్రహ్మచారీ! నీతో ఇక వివాదములు చాలును. ఈశ్వరుని విషయములో నీవు ఆతనిని ఎట్టివానిగా వినియుంటివో సంపూర్ణముగా ఆతడట్టివడే కావచ్చును. కాని నా మనస్సునందు మాత్రము ఆశివునియందే శృంగారభావము నిండియున్నది. అది యుక్తమే. ఎందువలననగా స్వేచ్ఛాప్రవర్తన కలిగినవ్యక్తి లోకములో ప్రచారములో ఉన్న అపవాదులను లక్ష్యపెట్టడుకదా.

**విశేషాంశా:**

**1.అలంకారము:** అర్థాంతరన్యాసము కలదు. శివుడెట్టివాడయినను పార్వతి ఆతనిపై భావమును కలిగియుంటినను నంశము "నకామవృత్తిర్వచనీయ మీక్షతే" అనునంశముతో సమర్థించి కవి అర్థాంతరన్యాసమును కూర్చెను.

ఎ) సంధయ:

1. मम + अत्र = ममात्र = सवर्णदीर्घ सन्धि:
2. भाव + एकरसम् = भावैकरसम् = वृद्रि सन्धि:

బి) సమాసా:

1. कामा वृत्ति: यस्य स: = कामवृति: = बहुव्रीहि समास:

**54. निवार्यतामलि किमप्ययम् वटु:**
**पुनर्विवक्षु: स्फुरितोत्तराधर:**
**न केवलम् यो महतोऽपभाषते**
**श्रृणोति तस्मादपि यस्स पापभाक्**

(నివార్యతా మాలి కిమప్యయం వటు:
పునర్వివక్షు స్ఫురితోత్తరాధర:
న కేవలం యో మహతోఽ పభాషతే
శృణోతి తస్మాదపి య: స పాపభాక్)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| आलि | = | ఓచెలీ |
| स्फुरित + उत्तर + अधर: | = | మిక్కిలిగా కదులుచున్న పెదవులు కలిగిన |
| अथ वटु: | = | ఈ బ్రహ్మచారి |
| पुन: | = | మరల |
| किमपि | = | ఏదియో అంశమును |
| विवक्षु: | = | చెప్పబోవుచున్నాడు |
| निवार्यताम् | = | అతడు నివారింపబడునుగాక |
| य: | = | ఎవరైతే |
| महत: | = | పూజింపదగినవారిని |
| अपभाषते | = | నిందించునో |
| केवलम् | = | కేవలము |
| स: | = | అతడుమాత్రమే |
| न पापभाक् | = | పాపమును పొందువాడుకాడు |
| तस्मात् | = | ఆ నిందించు వాని వాక్యములను |
| य: | = | ఎవరు |
| श्रृणोति | = | వినునో |
| स:अपि= | | అతడుకూడ |
| पापभाक् | = | పాపములను చేసినవాడగును |

**तात्पर्यम् :** కపట బ్రహ్మచారి ఇంకను ఏదో మాటలాడబోవుచుండగా పార్వతి తన చెలికత్తెతో ఇట్లు పలికినది. ఓ చెలీ! ఇతడు ఇంకనేదియు మాటలాడకుండునట్లు నిగ్రహింపుము. ఎందువలననగా మహనీయులను నిందించునప్పుడు వినువారికిని పాపము సంభవించును.

విశేషాంశః పార్వతి ఒకలోక జన సామాన్యవ్యవహారమును తెలిసి ఆ వివాదమునకు ముగింపు నిచ్చినది. లోకములో పాపము చేయువారే కాక అట్టి పాపమును ప్రోత్సహించువారును పాపాత్ములే అగుదురను సత్యమిందు నిబిడీకృతమైనది.

ఎ) సంధయః

1. स्फुरित + उत्तर = स्फरितोत्तर = गुणसन्धि:
2. उत्तर + अधर: = उत्तराधर: = सवर्णदीर्घसन्धि:

బి) సమాసాః

1. वक्तुम् इच्छा = विवक्षा, विवक्षा अस्यअस्तीति विवक्षु:
2. स्फुरितौ उत्तराधरौ यस्य स: = स्फुरितोत्तराधर: = बहुव्रीहि समास:

55. **इतो गमिष्याम्यथवेति वदिनी**
**चचाल बाला स्तनभिन्न वल्कला**
**स्वरूपमास्थाय च तां कृतस्मित:**
**समाललम्बे वृषराजकेतन:**

(ఇతో గమిష్యా మథ్యవేతి వాదినీ
చచాల బాలా స్తనభిన్నవల్కలా
స్వరూప మా స్థాయ చ తాం కృతస్మితః
సమాలలంబే వృషరాజకేతనః)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अथवा | = | ఈ బ్రహ్మచారిని నివారింపకున్నచో |
| इत: | = | ఈ ప్రదేశమునుండి |
| गमिष्यामि | = | వెడలిపోగలను |
| इति | = | అని |
| वादिवी | = | పలుకుచున్నదై |
| बाला | = | ముగ్ధయయిన పార్వతి |
| स्तनभिन्न | = | వేగముచేత స్తనములనుండిజారిన |
| वल्कला | = | నారచీర కలిగినదై |
| चचाल | = | అటనుండి కదలినది |
| वृषराजकेतन: च | = | ఈశ్వరుడును |
| स्वरूपम् | = | తన నిజరూపమును |
| आस्थाय | = | ధరించి |
| कृतस्मित: | = | చేయబడిన చిరునవ్వు కలిగినవాడై |
| तां | = | ఆ పార్వతీదేవిని |
| समाललम्बे | = | చేతితో పట్టుకొనెను |

**तात्पर्यम् :** పార్వతి ఆసన్నివేశమును భరింపజాలనిదై తన చెలికత్తెను నియమించి ఆ బ్రహ్మచారిని నివారింపకున్నచో తానే అటనుండి వెడలిపోయెదనని పేర్కొని వేగముగా బయలుదేరగా స్తనవల్కలము జారిపోయినది. పరమశివుడు ఆనందించినవాడై తన రూపమును దాల్చి చిరునవ్వుతో ఆ పార్వతి హస్తమును అందుకొనెను.

విశేషాంశాః ఈ శ్లోకములో కవి సరసమైన వర్ణన కావించెను. పార్వతి స్తనవల్కలము జారునట్లుగా అటనుండి బయలుదేరుట శివుడు హర్షామోదములతో ఆమెను అంగీకరించుట ఏకకాలములో వర్తితములు.

ఎ) సంధయ:

1. अथवा + इति = अथवेति = गुणसन्धि:

బి) సమాసా:

1. स्तनाभ्यां भिन्नम् = स्तनभिन्नम् = पञ्यमी तत्पुरुष समास:
2. स्तनभिन्नं वल्कलम् यस्या: सा = स्तनभिन्नल्कला बहुव्रीहि समास:
3. स्वस्य रूपम् = स्वरूपम् = षष्ठी तत्पुरुष समास:
4. कृतम् स्मितम् येन स: = कृतस्मित: = बहुव्रीहि समास:
5. वृषराज: केतने यस्य स: = वृषराजकेतन: = बहुव्रीहि समास:

56. **तम् वीक्ष्य वेपथुमतीसरसाङ्गयष्टि:**
**निक्षेपणाय पदमुद्धृतमुद्वहन्ती**
**मार्गाचलव्यतिकराकुलितेव सिन्धु:**
**शैलाधिराज तनया न ययौ न तस्थौ**
(తం వీక్ష్య వేపథుమతీ సరసాంగయష్టి
ర్నిక్షేపణాయ పద ముద్ధృత ముద్వహంతీ
మార్గాచల వ్యతికరాకులితేవ సింధుః
శైలాధిరాజ తనయా న యయౌ న తస్థౌ)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| तं | = | ఆ పరమశివుని నిజరూపమును |
| वीक्ष्य | = | చూచి |
| वेपथुमती | = | వణుకుచున్నదై |
| सरस | = | స్వేదముతో నిండిన |
| अङ्गयष्टि: | = | అవయవములు (అనెడి హారపు పేట కలిగినదై) |
| निक्षेपणाय | = | ముందునకు సాగుటకై |
| उद्धृतम् | = | పైకి ఎత్తిన |
| पदम् | = | పాదమును |
| उद्वहन्ती | = | ఎత్తియేయుంచి |
| शैलाधिराजतनया | = | పర్వతరాజు పుత్రికయగు పార్వతి |
| मार्ग | = | మార్గమునందు |
| अचल | = | పర్వతముయొక్క |
| व्यतिकर | = | అడ్డగింపువలన |
| आकुलिता | = | తొట్రుపాటు చెందిన |
| सिन्धु: इव | = | నదివలె |
| न ययौ | = | ముందుకు వెళ్ళలేకపోయినది |
| न तस्थौ | = | అచట నిలువలేకపోయినది |

**तात्पर्यम् :** హఠాత్తుగా స్వస్వరూపమును ధరించిన శివుని దర్శించిన వెంటనే పార్వతి శరీరము కంపమును, స్వేదమును పొందగా వెడలిపోవుటకు పైకి ఎత్తిన పాదమట్లేయుండగా పర్వతముచేత అడ్డగింపబడిన నదివలె ముందునకు వెళ్ళలేక అచట నిలువలేక ఉన్నది.

**విశేషాంశా:**

1. **అలంకార:** ఉపమాలంకారము కలదు. పార్వతి కదలిపోవనుద్యమించి పైకి ఎత్తిన పాదముతో నిలిచియున్న రూపమును కవి పర్వతముచేత నిరోధింపబడిన నదితో పోల్చి వర్ణించెను. 'ఉపమాకాళిదాసస్య' అను వ్యవహారమును సార్థకపరచునట్టి ఉపమాలంకారము. सरसाङ्गयष्टि అను సమాసపదములో అవయవములను 'యష్టి'గా పేర్కొనుట ఔచిత్యము. 'యష్టి' అను పదమునకు హారపుపేట, అతిమధురము అని అర్థములు. కవి ఈ పద ప్రయోగము చేత పార్వతీదేవి అవయవ సౌందర్యమును ద్యోతకము కావించెను. ప్రకృతివర్ణనలో కాళిదాసు వైశిష్ట్యమునిది నిరూపించును. అడ్డగింపబడిన నదీప్రవాహముతో పార్వతి పోల్చబడుట సహజసిద్ధమైన వర్ణన.

విశేషాంశా:

ఎ) సంధయ:

1. सरस + अङ्गयष्टि: = सरसाङ्गयष्टि: = सवर्णदीर्घ सन्धि:
2. शैल + अधिराज = शैलादिराज = सवर्णदीर्घ सन्धि:

బి) సమాసా:

1. वेपथु: अस्या: अस्तीति वेपथुमती = बहुव्रीहि समास:
2. अङ्गम् यष्टि: इव = अङ्गयष्टि: = उपमानोत्तरपद कर्मधारय:
3. सरसा अङ्गयष्टि: यस्या: सा = सरसाङ्गयष्टि: = बहुव्रीहि सामस:
4. मार्गे अचल: = मर्गाचल: = सप्तमी तत्पुरुष समास:

5. मार्गाचलस्य व्यतिकर: = मार्गाचलव्यतिकर: = षष्ठी तत्पुरुष समास:
6. शैलानाम् अधिराजा = शैलाधिराजा – षष्ठी तत्पुरुष समास:
7. शैलाधि राज्ञ: तनया = शैलाधिराजतनया – षष्ठी तत्पुरुष समास:

57. **अद्यप्रभृत्यवनताङ्गि ।तवास्मि दास:**
**क्रीतस्तपोभिरिति वादिनि चन्द्रमौलौ**
**अह्नाय सा नियमजं क्लममुत्ससर्ज**
**कलेश: फलेन हि पुनर्नवतां विधत्ते**
(అద్య ప్రభృత్యవనతాంగి తవాస్మి దాసః
క్రీత స్తపోభిరితి వాదిని చంద్రమౌళౌ
అహ్నాయ సా నియమజం క్లమ ముత్ససర్జ
క్లేశః ఫలేక హి పునర్నవతాం విధత్తే)

**प्रतिपदार्थ :**

| | | |
|---|---|---|
| अवनत + अङ्गि | = | (సిగ్గుతో) వంగిన అవయవములుకల పార్వతీ! |
| अद्यप्रभृति | = | నేటినుండి |
| तव | = | నీకు |
| दास: | = | దాసుడను |
| अस्मि | = | అయితిని |
| तपोभि: | = | నీతపస్సులచేత |
| क्रीत: | = | కొనబడినవాడను |
| इति | = | అని |
| चन्द्रमौलौ | = | చంద్రమౌళియగు శివుడు |
| वादिनि | = | సంభాషించుచుండగా |
| सा | = | ఆ పార్వతీదేవి |
| नियमजम् | = | తపోనియమము వలన కలిగిన |
| क्लमम् | = | దుఃఖము |
| फलेन | = | ఫలితమునందుటచేత |
| पुन: | = | మరల |
| नवताम् | = | క్రొత్తదనమును (అనగా దుఃఖము లేక పోవుటను) |
| विधत्ते | = | ధరించును |

**తాత్పర్యమ్ :** చంద్రమౌళియగు శివుడు పార్వతి నుద్దేశించి అవనతాంగి! నీవు నీ తపస్సులచేత నన్నుకొంటివి. నేటినుండి నీకు దాసుడను. అని సమాదరించెను. ఆ పలుకులను విన్న పార్వతి చిరకాలమునుండియు తాను పొందిన తపఃక్లేశమును పోగొట్టుకొని తిరిగి నూతనత్వమును పొందెను. అది యుక్తమే. ఎట్లన లోకములో క్లేశమునకు తగిన ఫలము లభించినప్పుడు ఆ క్లేశమును విస్మరించుట సహజము కదా.

**విశేషాంశాః**

1.అలంకారః : అర్థాంతరన్యాసాలంకారము కలదు. శివుని ప్రయోక్తులచే క్లేశమును పోగొట్టుకున్న పార్వతి మనోవస్థను ఒక లోకరీతిచే కవి కాళిదాసు సమర్థించి వర్ణించెను.

ఎ) సంధయ:

1. तव + अस्मि = तवास्मि = सवर्णदीर्घ सन्धि:

2. पुन: + नवतां = पुनर्नवतां = विसर्ग सन्धि:

3. वादिनि, चन्द्रमौलौ इत्यत्र सतिसप्तमी प्रयोग:

బి) సమాసా:

1. अवनतानि अङ्गानि यस्या: सा = अवन्ताङ्गी - बहुव्रीहि समास:

2. चन्द्र: मौलौ यस्य स: = चन्द्रमौलि: बहुव्रीहि समास:

## పాఠ్యభాగ సారాంశం

పిమ్మట ఒకనాడు నల్లలేడి చర్మాన్ని మోదుగుదండాన్ని ధరించి; బ్రహ్మవర్చస్సుతో ప్రకాశిస్తూ మూర్తీభవించిన బ్రహ్మచర్యాశ్రమంవలె వాక్చాతుర్యం గల ఒక బ్రహ్మచారి పార్వతి తపస్సుచేస్తున్న వనంలోకి ప్రవేశించాడు.

అతిథులయందు ఆదరంగల పార్వతి తన చెంతకు వచ్చిన బ్రహ్మచారిని ఎంతో గౌరవించి విశేషంగా సత్కరించింది. విశాలమైన హృదయంగల మహాత్ములు సమాన వయస్సుగల తమతోటివారినికూడ గొప్పగా గౌరవిస్తారుకదా!

ఆ బ్రహ్మచారి పార్వతి యథావిధిగా చేసిన సత్కారాన్ని స్వీకరించి కొంచెం అలసట పోగొట్టుకున్నట్లు నటించి ఆమెవంక రెప్పవేయని కళ్ళతో సూటిగా చూస్తూ ఇలా మాట్లాడుతున్నాడు.

ఓ పార్వతీ! నీవు హోమం మొదలగు యాగ సంబంధమైన పనులు పూర్తిచేసుకోడానికి సమిధలు దర్భలు సులభంగా దొరుకుతున్నాయా? నీళ్ళు నువ్వు స్నానం చెయ్యడానికి అనుకూలంగా ఉన్నాయా? నువ్వు నీ శక్తికి లోబడి మాత్రమే తపస్సు చేస్తున్నావు కదా? ఎందుకంటే ఈ శరీరమే ధర్మసాధనకు ముఖ్యమైన సాధనం కాబట్టి శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే తపస్సు చేస్తున్నావు కదా?

ఓ పార్వతీ! నీవు చాలకాలంనుండి లాక్షారసం పూసుకోకపోవడంచేత పాలిపోయి పాటలవర్ణంగల నీ పెదవితో సమానమైన చిగురుటాకులను నీవు రోజు నీరు తెచ్చి పోసిపెంచిన లతలు చిగురిస్తున్నాయా?

నల్లకలువలవంటి కన్నులుగల ఓ పార్వతీ! ఏ లేళ్ళు తమ చంచలమైన చూపులతో నీ నేత్రసౌందర్యాన్ని అనుకరిస్తున్నాయో అటువంటి లేళ్ళు చనువుచే నీ చేతిలోని దర్భలను లాక్కొని పోతున్నప్పుడు నీవు వాటిపై కోపించడంలేదుకదా! తాపసులకు కోపం తగదుసుమా!

ఓ పార్వతీ! ఎక్కడ మంచి రూపం ఉంటుందో అక్కడే గుణాలుకూడ ఉంటాయనే సూక్తి నీ పట్ల చాల యదార్థమని అనిపిస్తోంది. అందుకే కాబోలు నీ నడవడి తపస్సంపన్నులైన మహామునీశ్వరులకు కూడ ఆదర్శంగా నిల్చింది. నిన్ను చూచి వాళ్ళుకూడ తమ లోపాల్ని సరిచేసుకుంటున్నారు.

ఓ పార్వతీ! నీ తండ్రియైన హిమవంతుడు నిన్ను కుమార్తెగా పొందడం వల్ల పవిత్రుడైనట్లు గంగానది తనయందు ప్రవహించడం వల్ల కూడ అంత పవిత్రుడు కాలేదు. నీ తండ్రికి నీ వల్లనే గొప్పగౌరవం చేకూరింది.

ఉన్నతమైన ఆశయంగల ఓ పార్వతీ! నువ్వు ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాల్లో అర్థకామాల్ని విడిచిపెట్టి కేవలం ధర్మాన్నే ఆచరించడంవల్ల ధర్మార్థకామాల్లో ధర్మమే గొప్పదని తెలుస్తోంది.

ఓ పార్వతీ! ఇప్పటికే నీవు నాకు ఎన్నో సత్కారాలు చేశావు. అందువల్ల నన్ను పరునిగా భావింపవద్దు. ఎందుకంటె సత్పురుషుల స్నేహం సాప్తపదీనమని పెద్దలు చెప్పుచున్నారు. అందువల్ల నన్ను ఆత్మీయునిగా భావింపుము.

తపోధనురాలవైన పార్వతీ! మన ఇద్దరి మధ్య ఏర్పడ్డ స్నేహాన్ని పురస్కరించుకుని చాపల్యంతో నిన్నొక్క విషయం అడగదలిచాను. ఒకవేళ రహస్యం కానిచో సమాధానం చెప్పుము.

ఓ పార్వతీ! నీవు మొట్టమొదటి బ్రహ్మయగు హిరణ్యగర్భుని వంశంలో జన్మించావు. మూడు లోకాల్లోని సౌందర్యం ఒకచోట కూర్చినట్లుంది నీ అందం. నీకు సంపదలు పుష్కలంగా ఉన్నాయి. ఇక ఏమికోరి నువ్వు తపస్సు చేస్తున్నావో చెప్పుము.

ఓ పార్వతీ! ఈ లోకంలో కొందఱు అభిమానవతులైన స్త్రీలు తమకు సహింపరాని అనిష్టము కల్గినప్పుడు ఈ విధంగా అడవులకు పోయి తపస్సు చేయడం చూస్తూ ఉంటాం. కాని ఎంత ఆలోచించినా అటువంటి పరిస్థితి నీ యందు కనిపించదు.

ఓ పార్వతీ! నీ రూపము దుఃఖించుటకు తగనిది. నీకు తండ్రి ఇంట అవమానం జరుగుటకు అవకాశంలేదు. ఇంక ఇతరుల వల్ల కూడ నీకు అవమానం కల్గుటకు వీలులేదు. పాము తలపైనున్న మణి కోసం చేయి చాచేంత సాహసకృత్యం ఎవడూ చేయడుకదా!

ఓ పార్వతీ! నీవు పడుచువయస్సులో ధరించవలసిన ఆభరణములను విడిచిపెట్టి ముసలివారు ధరించు నారచీరను ఎందుకు ధరించావు? చంద్రునితోను, నక్షత్రములతోను ప్రకాశించురాత్రి అరుణునితో కూడియుండుటకు అనర్హము!

ఓ పార్వతీ! ఒకవేళ నువ్వు స్వర్గం కోరి తపస్సు చేస్తోంటే అది వ్యర్థం. ఎందుకంటే దేవతలు సంచరించు భూములన్నీ నీ తండ్రివేకదా! ఒకవేళ నీవు వరుని కోరి తపస్సు చేస్తుంటే అదీ వ్యర్థమే. ఎందుకంటే రత్నాన్ని వెదుక్కుంటు ఇతరులే వస్తారుగాని అది ఎవరిని వెదుకదు కదా!

ఓ పార్వతీ! నీవు విడుస్తున్న వేడి నిట్టూర్పువల్ల నీవొక వరుని కోసం తపస్సు చేస్తున్నావనే విషయం స్పష్టంగా తెలిసినప్పటికి నా మనస్సు ఇంకా సందేహిస్తూనే ఉంది. ఎందుకంటే నీవు కోరదగినవాడే ఈ లోకంలో లేడు. ఒకవేళ నీవే స్వయంగా కోరుకుంటే పొందుటకు సాధ్యపడనివాడుండునా?

ఓ పార్వతీ! నీవు కోరుకునే వరుడు తప్పకుండ కఠినాత్ముడైయుంటాడని నేననుకుంటున్నాను. ఎందుకంటే నీవు చాలకాలమునుండి కర్ణోత్పలములు ధరింపకపోవుటచే బోసిపోయి, కపోలములపై జారుతున్న పింగళవర్ణముగల జడలను చూచికూడ ఉపేక్ష చేస్తున్నాడు. అతని మనస్సు కరగడంలేదు.

ఓ పార్వతీ! అనేక కఠినవ్రతములచే చాల చిక్కిపోయావు. నీవు ధరించే ఆభరణప్రదేశాలన్నీ ఎండచే బాగా కమిలిపోయాయి. నువ్వు పగటివేళ చంద్రరేఖవలె కాంతివిహీనంగా కన్పిస్తున్నావు. అట్టి నిన్ను చూస్తే హృదయం గలవాడెవడైనా బాధపడక మానడు.

ఓ పార్వతీ! నువ్వు కోరుకుంటున్న ఆయువకుడెవడో చాల గర్వంతో చేజిక్కిన అదృష్టాన్ని జారవిడుచుకునే దురదృష్టవంతునిగా భావిస్తున్నాను. అందుకే అందమైన చూపులతో చూడబడే భాగ్యాన్ని స్వయంగా కాలదన్నుకుంటున్నాడు.

ఓ పార్వతీ! ఇంకా ఎంతకాలం శ్రమపడతావు. నేను ఇంతకుముందు సంపాదించిన తపస్సు ఉంది. అందులో సగభాగం నీకిస్తాను దాంతో నీవు నీ కోరికను పొందవచ్చు. ఇంతకీ నీవు కోరుకుంటున్న వరుడెవరో నాకు తెలుసుకోవాలనుంది. చెప్పుము.

అని బ్రహ్మచారి పార్వతినడగ్గా ఆమె సిగ్గుచే తను కోరుకుంటున్న వరుని గురించి స్వయంగా చెప్పలేకపోయింది. వెంటనే కాటుకలేని కళ్ళతో విలాసంగా తన సఖి వంక చూసింది. చెప్పమని సైగ చేసింది.

## ప్రశ్నలు - సమాధానాలు

1. **पार्वतीं प्रति जटिलस्य वचनानि वर्णयत**

**What did the celibate speak to Parvathi.**

**ఉపోద్ఘాతం: కవి పరిచయం; కావ్య పరిచయం సంగ్రహముగా చేయవలెను.**

2. **పూర్వకథ:** పర్వతరాజు హిమవంతుడు. అతని భార్య మేనాదేవి. దక్షప్రజాపతి కుమార్తె, శివుని భార్య అయిన సతీదేవి తన తండ్రి భర్తనవమానించగా సహించలేక ప్రాణత్యాగం చేసుకుని మరుజన్మలో పార్వతిగా మేనా హిమవంతులకు జన్మించింది. ఆమె శివునకు భార్య

8

ఔతుందన్నాడు దేవముని నారదుడు. అడిగితే ఆయన కాదంటాడేమోనని సందేహించి హిమవంతుడు తనకూతుర్ని ఇవ్వడానికి ఎటువంటి ప్రయత్నం చెయ్యలేదు. శివుడు హిమాలయాల్లో తపస్సు చేసుకుంటున్నాడు. అతనికి సేవలు చెయ్యడానికి హిమవంతుడు తన కూతుర్ని నియమించాడు. ఆమె కావలసిన పరిచర్యలు చేస్తోంది.

శివపార్వతులమధ్య ప్రేమ కలిగేటట్లు చెయ్యమని ఇంద్రుడు మన్మథుణ్ణి కోరాడు. మన్మథుడు తన మిత్రుడైన వసంతుణ్ణి వెంటబెట్టుకుని శివుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి వెళ్ళాడు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాడు. శివపార్వతులు ఒకచోట ఉన్న సమయం చూసి పూలబాణం ఉపయోగించాడు. అది శివుని పై ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోయింది. అమాయకురాలైన పార్వతి హృదయంలో లోతుగా గ్రుచ్చుకుంది. శివుడు తన మూడవ కంటితో మన్మథుణ్ణి బూడిద చేశాడు. తరువాత శివుడు ఆ ప్రదేశాన్ని విడిచివెళ్ళిపోగా హిమవంతుడు తన కుమార్తెను అక్కడనుండి తీసుకుపోయాడు.

నాటినుండి పార్వతి మన్మథుని బాణప్రభావంవల్ల శివునిపట్ల కోరిక కలద్దింది. ఎంతో విరహబాధ అనుభవించింది. శివునకు కనికరం కలుగలేదు. నిష్ఫలమైన తన సౌందర్యాన్ని నిందించుకుంది. ఆమెలో పట్టుదల పెరిగింది. చివరకు శివుణ్ణి పొందడానికి తపస్సు తప్ప వేరొకమార్గం లేదని నిశ్చయించుకుంది. తల్లి పార్వతి ప్రయత్నాన్ని విరమింప చెయ్యడానికి ప్రయత్నించింది. సాధ్యంకాలేదు. పార్వతి తన నిర్ణయాన్ని సఖి ద్వారా తండ్రికి తెలియజేసి అతని అనుమతితో తపోవనానికి బయలుదేరింది.

వేసవిలో పంచాగ్ని మధ్యంలోను; వర్షాకాలంలో వర్షానికి తడుస్తూ, శీతాకాలంలో చలిగాలులు మధ్యనిలిచి రానురాను మామూలుగా తినే రాలిపడిన ఆకులను కూడ తినకుండా అపర్ణగా పేరుపొంది కఠోరమైన తపస్సు చేసింది. ఆమె భక్తికి దృఢ దీక్షకు సంతోషించి ఆమెను ఇంకా పరీక్షించడానికా అన్నట్లు శివుడు బ్రహ్మచారి రూపం ధరించి పార్వతి తపోవనంలో ప్రవేశిస్తాడు.

### బ్రహ్మచారి ప్రవేశించుట:

ఒకనాడు ఒక బ్రహ్మచారి పార్వతి తపోవనం లోనికి ప్రవేశించాడు. అతడు నల్లలేడి చర్మాన్ని, మోదుగు దండాన్ని ధరించి, బ్రహ్మతేజస్సుతో ప్రకాశిస్తున్నాడు. రూపుదాల్చిన బ్రహ్మచర్యాశ్రమంలాగా ఉన్నాడు.

### పార్వతి సత్కారం:

పార్వతి అతన్ని చాల ఆదరంతో ఆహ్వానించి యథావిధిగా సత్కరించింది. ఆ బ్రహ్మచారి పార్వతి చేసిన సత్కారాన్ని స్వీకరించి శ్రమ పోగొట్టుకున్నవానివలె నటించి, ఆమెవంకే తిన్నగా చూస్తూ ఇలా ప్రశ్నిస్తున్నాడు.

### బ్రహ్మచారి కుశలప్రశ్నలు:

ఓ పార్వతి! హోమము మొ॥ పనులు నిర్వర్తించడానికి కావలసిన సమిధలు, దర్భలు నీకు సులభంగా దొరుకుతున్నాయా? స్నాన ఘట్టాలలోని నీళ్ళు నీవు స్నానం చెయ్యడానికి అనుకూలంగా ఉన్నాయా? నువ్వు నీ శక్తికి లోబడి మాత్రమే తపస్సు చేస్తున్నావుకదా! ఎందుకంటే ధర్మాన్ని సాధించడానికి శరీరమే ఉత్తమ సాధనం

''अपि क्रियार्थं सुलभं समितृकुशं जलान्यपि स्नान विधि क्षमाणि ते

अपि स्वशक्तया तपसि प्रवर्तसे शरीरमाद्यम् खलु धर्मसाधनम्''

ఓ పార్వతి! నీవు స్వయంగా నీరుపోసి పెంచిన లతలు చిగురుస్తున్నాయి గదా! ఓ కలువ కన్నులు గలదానా! తపోవనమునంలి లేళ్ళు చనువుచే నీ చేతిలోని దర్భలను లాక్కుపోతున్నప్పుడు నీవు వాటిపై కోపించడంలేదు కదా!

విశాలమైన దృష్టి గల ఓ పార్వతి!

ఎక్కడ అందం ఉంటుందో, అక్కడ గుణాలు కూడ ఉంటాయనే పెద్దలమాట తిరుగులేనిది. ''यत्राकृतिः तत्र गुणाः भवन्ति''

ఓ పార్వతి! నీ తండ్రి హిమవంతుడు నిన్ను కుమార్తెగా పొందడంవల్ల పవిత్రుడైనట్లుగా తనపై సప్తర్షుల పూజాకుసుమాలతో కూడిన గంగానది ప్రవహించడంవల్ల కూడ అంత పవిత్రుడు కాలేదు.

ఉన్నతాశయం గల ఓ పార్వతి! నీవు ధర్మార్థ కామములనే మూడు పురుషార్థాల్లో చివరి రెంటిని విడిచిపెట్టి కేవలం ధర్మాన్నే ఆశ్రయించి సేవించడం వల్ల ధర్మమే ఉత్తమ పురుషార్థమని తెలుస్తోంది.

ఓ పార్వతి! సజ్జనుల స్నేహం ఏడు మాటలవల్లగాని ఏడు అడుగులవల్లగాని ఏర్పడుతుందని పెద్దలు చెపుతున్నారు. ''सत्पुरुषाणाम् सनेह: साप्तपदीनम'' నన్ను నువ్వు ఎంతగానో సత్కరించావు. మన మధ్య స్నేహం ఏర్పడింది. కాబట్టి నన్ను పరునిగా భావించకు. ఇప్పుడు మన ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహాన్ని పురస్కరించుకుని నాకు గల సహజ చాపల్యంతో ఒక్క ప్రశ్న అడుగుతున్నాను. అది రహస్యం కాకపోతే చెప్పు.

నువ్వు బ్రహ్మయొక్క వంశంలో పుట్టావు. నీ అందం చెప్పాలంటే ముల్లోకాల్లోని అందం ఒకే చోట కూర్చినట్లుంది. నీకు సంపదలకు లోటులేదు. ఇంతకంటె ఏమి ఆశించి నువ్వు తపస్సు చేస్తున్నావో చెప్పుము.

''कुले प्रसूति: प्रधमस्य वेधस: त्रिलोकसौन्दयेमिवोदितं वपु: अमृग्यमैश्वर्थसुखं नवं वय: तप: फलंस्याक्रिमत: परंवद''

ఓ పార్వతి! ఈ లోకంలో కొరదటు అభిమానవతులైన స్త్రీలు తమకు సహింపలేని కష్టం వస్తే ఈ విధంగా తపస్సు చేయడం ఉంది. కాని ఎంత ఆలోచించినా అటువంటి పరిస్థితి నీకున్నట్లు కన్పించదు.

ఓ పార్వతి! నీ రూపం దుఃఖానికి అర్హమైందికాదు. నీ తండ్రి వల్ల నీకు కష్టం వచ్చే అవకాశమేలేదు. ఇంక ఇతరులవల్ల నీకు ఎట్టి అవమానము కలుగుటకు వీలు లేదు. ఎందుకంటె పాములపైనున్న మణికోసం ఎవ్వడు చెయ్యిచాచడు కదా!

ఓ పార్వతి! నువ్వు పడుచువయసులో ధరించవలసిన బంగారు ఆభరణములను ధరించకుండ ముసలివయస్సులో ధరించే నారచీరను ఎందుకు కట్టుకుంటున్నావు. రాత్రి చుక్కలు చంద్రునితోను కూడి ఉంటే బాగుంటుందిగాని అరుణునితో కలిసుంటే బాగుంటుందా! చెప్పు.

ఓ పార్వతి! నీవొకవేళ స్వర్గంకోరి తపస్సు చేస్తుంటే అది వ్యర్థం. ఎందుకంటే స్వర్గభూములన్నీ నీ తండ్రివే. ఒకవేళ నీవు వరుని కోసం తపస్సు చేస్తోంటే అదీ వ్యర్థమే. రత్నం ఎవరిని వెదుకదు. అందరు దాన్నే వెతుక్కుంటూ వస్తారుకదా!

ఓ పార్వతి! నువ్వు విడుస్తున్న ఈ వేడి నిట్టూర్పులవలన నీవొక వరునికోసం తపస్సు చేస్తున్నావనే విషయం స్పష్టమౌతున్నప్పటికి నాకింకా సందేహంగానే ఉంది. ఎందుకంటే నువ్వు కోరుకునే అర్హతగలవాడే ఈ లోకంలో లేడు. ఇక నువ్వే స్వయంగా కోరుకుంటే కాదనేవాడుంటాడా!

ఓ పార్వతి! నువ్వు కోరుకునే వరుడు చాల కఠినమైన మనస్సుగలవాడై ఉంటాడు. ఎందుకంటే చాల కాలంనుండి తపస్సు చేస్తూండటంవల్ల పాలిపోయిన చెక్కిళ్ళపై ఎటువంటి కేశ సంస్కారములేక వ్రేలాడే జడలను చూసి కూడ అతని మనస్సు కరగడం లేదు.

ఓ పార్వతి! నువ్వు కోరుకునే ఆ వరుడు సౌందర్య గర్వంతో చేజిక్కిన అదృష్టాన్ని జారవిడుచుకునే దురదృష్టవంతుడు. అందుకే ఇంతవరకు నీ కళ్లచే చూడబడే భాగ్యానికి నోచుకోలేదు.

ఓ పార్వతి! ఇంకా ఎంత కాలం నువ్వు శ్రమపడతావు. నేను పూర్వాశ్రమంలో సంపాదించిన తపస్సు కొంత ఉంది. సగభాగం నీకు ధారపోస్తాను. దాంతో నువ్వు కోరుకున్న వరుణ్ణి పొందవచ్చు. కాబట్టి ఆ వరుడెవరో నేను తెలుసుకోవాలని వేడుక పడుతున్నాను.

అని బ్రహ్మచారి పార్వతిని అడుగగా ఆమె సిగ్గుచే తన అభిప్రాయాన్ని స్వయంగా చెప్పలేకపోయింది. అందుకని వెంటనే కాటుకలేని కళ్లతో విలాసంగా తన చెలికత్తె వైపు చూసింది. చెప్పమని సైగ చేసింది.

2. पार्वत्या: सखी जटिलं प्रति किमुवाच वर्णयत

పార్వతి చెలి జటిలునితో పలికిన పలుకులు ఏవి?

'सखी तदीया तमुवाच वर्णिनम्'' - किमित्युवाच ?

ప్రాచీన భారతీయ సంస్కృతి చరిత్ర ముప్వురు పుణ్యమూర్తులుగా మూర్తీభవించినది. వారు వాల్మీకి, వ్యాస, కాళిదాసులు. ఈ త్రిమూర్తుల కావ్యములు భారతీయ సాంస్కృతిక సమగ్ర చరిత్రను భారతజాతికి ప్రసాదించునట్టివి. ప్రథమ సోపానము వాల్మీకిది. అది ధార్మిక సంబంధమైనది. రెండవది వ్యాసునిది. అది మేధస్సునకు సంబంధించినది. మూడవది కాళిదాసుది. అది రస సంపదతో అలరారునట్టిది.

కాళిదాసు జాతీయభావ విలసితుడు. ఇతిహాసశైలిని వదలి కావ్యశైలికి శ్రీకారము చుట్టినవాడు. కాళికాదేవి భక్తుడు. కవికులగురువైన ఈతని పాండిత్య ప్రకర్షను తెలుపునట్టి శ్లోకములు, నానుడులు ఎన్నియో ప్రచారమునందున్నవి.

पुरा कवीनां गणनाप्रसङ्गे कनिष्ठिकाधिष्ठित कालिदासा

अद्यापि तत्तुल्यकवेरभावात् अनामिका सार्थवती बभूव అను శ్లోకము కవి పండిత లోకములో కాళిదాసు స్థానమును నిరూపించునట్టిది. కాళిదాసు రచించిన మహాకావ్యము 'కుమార సంభవమ్' . ఇది సంస్కృతమునందలి పంచకావ్యములలో స్థానమును పొందినట్టిది. ఇది ఒక రసవంతమైన కావ్యము. అందు పార్వతి శివుని వరింపబూని తపస్సుచేసిన వృత్తాంతము పరమ రమణీయమైన, సరసమైన సన్నివేశము. 'उपमा कालिदासस्य' అను లోక వ్యవహారమును సార్థకమొనర్చునట్టి అలంకార ప్రయోగములతో సహజసిద్ధమైన ప్రకృతివర్ణనా సౌందర్యముతో భావనా చమత్కారముతో విరచితమైన కావ్యము కుమారసంభవము. అందలి పంచమ సర్గలో 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగము నిబిడీకృతమైయున్నది.

పార్వతి అపర్ణయై కఠోరమైన తపము నాచరించుచుండగా పరమశివుడు కపటబ్రహ్మచారి వేషముతో పార్వతి ఆశ్రమప్రాంతమునకు విచ్చేసి ఆమెను కుశలప్రశ్నలనడిగెను. అనంతరము ఆమె తపఃకారణమును గూర్చి అనేకవిధములైన భావములను ప్రకటించుచు కనుగాన ప్రశ్నించెను.

ఆ ప్రశ్నలను వినిన పార్వతి సిగ్గుతో తన మనస్సునందలి వరుని విషయమును వివరింపజాలక తన చెంతనున్న చెలికత్తెను కాటుకలేక నిరలంకారమైన నేత్రములతో చూచినది. ఆ సంజ్ఞను గ్రహించినచెలిబ్రహ్మచారి నుద్దేశించి ఇట్లు పలికినది.

ఓ సాధుపుంగవా! మిక్కిలి పరితాప కరమైన ఉష్ణమును నివారించుటకు సున్నితమైన పద్మమును ఉపయోగించిన విధముగా పార్వతి తన సుకుమారమైన వరీరమును కష్టసాధ్యమైన తపస్సునకు సాధనముగా కావించినది. అభిమానవతియగు పార్వతి మిక్కిలి సంపన్నులైన ఇంద్రాది దేవతలను ధిక్కరించి మదన సంహారియును, రూపముచేత హరింపదరని స్థిరత్వము కలిగినట్టియు శంకరుని పతిగా కోరుచున్నది.

పూర్వము మన్మథుడు శివుని పై తన పుష్పబాణములను ప్రయోగింపగా శివుడు దానిని తన హుంకారాతిశయముచేత నివృత్తి కావించెను. పురాసురుని పొందలేని ఆ మన్మథ బాణము పార్వతి హృదయమున నాటుకొని బాధింపసాగినది.

तदा प्रभृत्युन्मदना पितुर्गृहे
ललाटिका चन्दन धूसरालका
न जातु बाला लभतेस्म निर्वृतिम्
तुषार संघात शिलातलेष्वपि

మదనబాణము హృదిలో నాటుకొన్న నాటినుండి ఆమె తండ్రి గృహములో మిక్కిలి విరహతాపము నందినది. ఆ మదనజ్వరమును పోగొట్టుటకై శరీరమంతయు చందనమలదబడినది. నుదుటిపైనుండెడి ముంగురులు చందనమును తాకి ధూసరవర్ణమును పొందుచున్నవి. శైత్యోపచారము కొరకు ఏర్పాటుచేయబడిన చంద్రకాంత శిలా తల్పము కూడ ఆమె తాపమును పోగొట్టజాలకపోయినది.

ఒక్కొక్క పర్యాయము పార్వతి శివునిపై అనురాగముతో శివసంబంధ విజయగాధలను గానము చేయబూనుచున్నది. కాని దుఃఖాతిశయముచే కంఠము గద్గదతనొంది అస్పష్టమైన గానముచేయబడుచున్నది. ఆ దృశ్యమును చూచిన కిన్నెర రాజకన్యకలు పార్వతిని గూర్చి దుఃఖింపసాగిరి. రాత్రులలో మూడుజాములవరకు కన్ను మూయక నాల్గవజామున స్వల్పనిద్రను పొందును.వెనువెంటనే మేల్కాంచి అసంబద్ధముగ "ఓ నీలకంఠ ఎక్కడకు వెళ్ళుచున్నావు" అని ప్రలాపించుచున్నది.

''यदा बुधै: सर्वगतस्त्वमुच्यसे
न वेत्सि भावस्थमिमं कथम् जनम्
इति स्वहस्तोल्लिखितश्च मुग्धया
रहस्युपालाथ्यत चन्द्रशेखर:

ముగ్ధ అయిన పార్వతి తన చేతియందు చంద్రశేఖరుని చిత్రమును లిఖించుకొనును. చిత్రము తన మొఱ వినదను జ్ఞానమును పొందక నీవు సర్వవ్యాపివని పండితులు పేర్కొందురు. అట్టి నీవు అనురాగము కలిగిన నన్ను ఎట్లు తెలిసికొనలేకపోవుచున్నావు అని నిందించుచుండును. కామార్తులకు జడత్వభావన నశించునను సత్యమును పార్వతి నిరూపించుచున్నది.

జగత్పతియగునీశ్వరుని పతిగా పొందుటకు మార్గాంతరము లేక తండ్రి యనుమతితో చెలులతో కలసి తపస్సు చేయుటకై తపోవనము నాశ్రయించినది.

'द्रुमेषु सख्या कृतजन्मसु स्वयम्
फलम् तपस्साक्षिषु दृष्टमेष्वपि
न चप्रशेहाभिमुखोऽपि दृश्यते
मनोरयोऽस्य:ाशशिमौलि संश्र:य:

పార్వతి తపోవనములో స్వయముగా మొక్కలను నాటి పెంచుచున్నది. అవి వృక్షములై పార్వతి తపస్సునకు సాక్షీభూతములై ఫలములనిచ్చుచున్నవి. కాని ఈశ్వరుని పొందవలెననెడి పార్వతి కోరిక మాత్రము అంకురదశను కూడ పొందలేదు.

చెలులందఱు ఆమె కృశించిపోవుటను వీక్షించి దుఃఖించుచుండిరి. వర్షములేక ఎండిపోయిన పంటభూమిని దేవేంద్రుడు తన వర్షముచేత అనుగ్రహించినట్లుగా శివుడు కృశించిపోయిన ఈ పార్వతిని ఎప్పుడు అనుగ్రహించునో తెలియరాకున్నది.

ఈ విధముగా పార్వతి చెలి బ్రహ్మచారితో పార్వతి తపమును గూర్చి వివరించినది. ఈ సంభాషణయంతయు సహజరమణీయమైన భావనలతోడను, వర్ణనలతోడను ఒప్పిన సన్నివేశము.

2. **पार्वत्या: मन: निवर्तयितुम् जटिलेनोक्तानि वचनानि विवृणुत ? ( अथवा )**

**अव्यञ्जित हर्षलक्षण: शिव: पार्वती प्रति किमवोचत् ?**

**చెలిచెప్పిన మాటలను విన్న బ్రహ్మచారి పార్వతి మనస్సును మరల్చుటకు చెప్పిన మాటలను వ్రాయుము?**

సంస్కృత సాహిత్యములో వాల్మీకి, వ్యాసుల తరువాత జాతీయకవిగా ప్రసిద్దినందిన మహాకవి, కవికుల గురువు కాళిదాసు. కాళికామాత భక్తునిగా ప్రపంచ సాహిత్యమునందే సంస్కృత సాహిత్యమునకు గౌరవము నాపాదించిన పండితకవిగా ఖ్యాతినందినవాడు.

కాళిదాసు క్రీ.పూ. ప్రథమ దశాబ్దికి చెందినవాడని కొందఱు చరిత్రకారులు కాలనిర్ణయము కావించిరి. ఉజ్జయినీ ప్రభువైన విక్రమాదిత్యుని ఆస్థానములోని నవరత్నములలో ఒకనిగా కొందఱు పేర్కొందురు. కాళిదాసు యొక్క కావ్యరచనా వైదుష్యము, ఆతడు రచించిన 'అభిజ్ఞాన శాకున్తలమ్' జగద్విఖ్యాతి నార్జించినట్టివి.

'కుమార సంభవము' పంచమాశ్వాసములోని పార్వతీ తపః ఘట్టము మాధుర్యగుణముతో వైదర్భీరీతితో సాగిన రచనము. ఆ రచనావిధానము

పలువురు సంస్కృతాంధ్ర కవులు బహు భంగుల అనుకరించిరి. ''वदेभी रीति संदर्भे कालिदासो विशिष्यते'' అను ప్రసిద్ధిని పొందినవాడు కాళిదాసు.

పార్వతి తపోదీక్షను పరిశీలించుటకై కపటబ్రహ్మచారి వేషమున మూర్తీభవించిన ప్రథమాశ్రమము వలె మహేశ్వరుడు పార్వతి తపోవనమునుకు విచ్చేసెను. పార్వతితో కుశల ప్రసంగము కావించి ఆమె తపఃకారణమును గూర్చి ప్రశ్నించెను. పార్వతి సఖి ఆమె శివుని వరింపబూనినదనియు మార్గాంతరములేక తపోమార్గమునవలంబించినదనియు బదులిచ్చినది. ఆ మాటలను విన్న పరమేశ్వరుడు తన సంతోష లక్షణములను కాన్పింపనీయక అందలియదార్థ్యమును గూర్చి పార్వతి వలన నిర్ధారణము కావించుకొని ఈ విధముగా పలుకసాగెను.

కాళిదాసు వ్యంగ్యరచనావైభవమునకు మచ్చుతునక ఈ సంభాషణము. పరమేశ్వరునియొక్క దిగంబరత్వము మొదలైన లక్షణములన్నియు నిందు నిందాపాత్రములుగా కపట బ్రహ్మచారిచేత చిత్రీకరింపబడినవి.

మహేశ్వరుడు పూర్వము పార్వతిచేత పరిచర్యలను పొందిన సందర్భములో ఆమెను తిరస్కరించి వెడలిపోయెను. అయినప్పటికిని తిరిగి పార్వతి అతనినే వరించుట అయుక్తము. అమంగళాభ్యాసరతుడైన పరమశివుని వరించుటను తాను అంగీకరింపజాలనని పేర్కొనెను.

''अवस्तु निर्बन्धपरे कथम् नु ते
करोयनमामुक्त विवाह कौतुक:
करेण शम्भोर्वलयीकृताहिना
सहिष्यते तत्प्रथमावलम्बनम्''!

పార్వతి నీచమైన వస్తువునందు కోరిక కలిగి తపముయాచరించుచున్నది. శివుని వివాహమాడదలచినచో వివాహసందర్భముననే అందలి అనౌచిత్యము కన్పట్టును. పార్వతి యొక్క హస్తము వివాహసూత్రము ధరింపబడి మంగళప్రదమై యుండును. ఈశ్వరుని యొక్క హస్తము పాములచేత చుట్టబడియుండును. కావున పాణిగ్రహణ సందర్భమున పార్వతి యొక్క హస్తము దానినెట్లు భరింపగలదు?

వివాహ సందర్భములోని రెండవ సన్నివేశము వస్త్రములను ముడివేయుట. కలహంస లక్షణములతో అలంకరింపబడిన పార్వతినవ వధూదుకూలము, శివుని శరీరముపైనున్న రక్తపు బిందువులు నేలరాలుచున్న గజాజినముతో ముడివేయుట ఎంతయు అనుచితము. కావున వీరిరువురికిని వివాహబాంధవ్యము సముచితముకాదు.

మఱియు పార్వతి పుష్పములను పరచిన సున్నితములైన భవనప్రదేశములలో సంచరించునట్టిది. శివుని యొక్క నివాసము కేశములతో నిండియున్న శ్మశానభూమి. కావున లత్తుక పూయబడిన ఆమె పాదముల చిహ్నములు పరేత భూములలో సంచరించుటకు శత్రువైనను అంగీకరింపడుకదా.

శ్మశానమునందలి బూడిదను శరీరమునందు అలముకొని సంచరించువాడు శివుడు. అందుచే అతనిని పరిణయమాడినచో హరిచందనముతో అలంకరింపబడిన పార్వతీదేవి స్తనద్వయము చితాభస్మరజమునకు ఆలవాలము కాగలదు.

इयम् च तेन्या पुरतो विडम्बना
यदूढया वारणराजहर्यया
विलोकय वृद्वोक्षमधिष्ठितम् त्वया
महाजन: स्मेरमुखो भविष्यति

శివపార్వతుల వివాహము వలన పార్వతీదేవికి సంభవించెడి అవమానము వేరొకటి కలదు. నవ వధువైన పార్వతి మదపుటేనుగుపై నధిరోహించి ఊరేగవలసియున్నది. కాని శివుడు తాను వాహనముగా నుపయోగించు ముసలియెద్దునెక్కి వెడలినచో మహాజనులెల్ల హసింపగలరు.

ఈశ్వరుని ఆశ్రయించి ఆతని తలపై ఆభరణముగా నున్న చంద్రకళను గూర్చియే ఇంతకాలము దుఃఖింపవలసియుండగా ఇప్పుడు అతనిని వరింపబూనిన పార్వతిని గూర్చి కూడ దుఃఖింపవలసి యున్నది.

वपुर्विरूपाक्षमलक्ष्यजन्मता
दिगम्बरत्वेन निवेदितम् वसु
वरेषु यदबालमृगाक्षि मृग्यते
तदस्ति किम् व्यस्तमपि त्रिलोचने

పరమేశ్వరునిలో కన్య కోరుకొనెడి ఏ లక్షణమును కానరాదు. ఆతడి శరీరము ఎగుడు దిగుడు కన్నులు కలిగినది. పుట్టుకను గూర్చి తెలియనివాడు. తల్లిదండ్రులెవరో తెలియదు. ఆతడు ధరించిన గజచర్మాంబరములు ఆతని సంపదను తెలుపుచున్నవి. కావున వరునిలో ఉండవలసిన ఏ లక్షణము శివుని యందు లేదు. కావున పార్వతి వరింపబూనుట సమంజసము కాదు. ఈ విషయములను వివరించినవాడై ఆ కపటబ్రహ్మచారి చివరిపలుకులుగా ఇట్లు పలికెను. ఓ పార్వతీ! శివుని వరింపబూనిన నీ కోరికనుండి నీ మనస్సును మరల్పుము. పుణ్యలక్షణములతో కూడిన నీవెక్కడ? అమంగళ స్వరూపుడైన ఆ పరమశివుడెక్కడ? శ్మశానమునందలి వధ్యశిలకు పవిత్రమైన యాగసమయములోని యూపస్తంభ యొక్క గౌరవమును కలిగించుటకు సాధుజనుడు అంగీకరించునా?

ఈ విధముగా సంభాషణా చాతుర్యముతో, వ్యాజస్తుతి అలంకారము నాధారముగా గొని కవి కాళిదాసు కపట బ్రహ్మచారి సంభాషణను చమత్కారవంతముగా రచించెను.

3. जटिलस्य वादम् श्रुत्वा पार्वती तं प्रति किमुवाच ? अथवा

**शिवनिन्दाम् श्रुत्वा पार्वती वर्णिनम् किमुवाय ? अन्ततः किमभूत् ?**

శివనిందను ఆలకించిన పార్వతి వటువుతో ఏమి పల్కెను? దాని పర్యవసానమేమి?

భారతీయ భాషలయందే కాక ప్రపంచమునందు కూడా జగద్విఖ్యాతిగాంచిన మహాకవి కాళిదాసు. 'కవికులగురు' బిరుదాంకితుడైన యీతనిని గూర్చి "Kalidas is our Naional poet" అని రాఘవన్ అను ఆంగ్ల విమర్శకులు అభివర్ణించిరి.

''कालिदास कविता नवंवय:
माहिषं दधि सशर्करम् पय:
ऐणमांसमबलाच कोमला
संभवन्तु मम जन्म जन्मनि

ఒక రసజ్ఞుడు తనకు కావలసిన రసవద్వస్తువులను గూర్చి ప్రస్తావించుచు ఆ పట్టికలో 'కాళిదాస కవిత' కు ప్రథమస్థానమునిచ్చెను. దీనిని బట్టి కాళిదాస కవిత్వ మహత్త్వము వెల్లడియగుచున్నది.

కాళిదాసు రచించిన కావ్యములలో కుమారసంభవము మహాకావ్యము 17 సర్గల పర్యంతము కలిగినది. దీనిలో శివపార్వతుల వివాహము మొదలుకొని కార్తికేయ జననము, తారకాసురసంహారము మున్నగు విషయములు సురుచిర కావ్య కళాపూర్ణముగా వర్ణింపబడినది. అందలి పంచమాశ్వాసములో 'అపర్ణాజటిలమ్' అను సన్నివేశములో పార్వతీ బ్రహ్మచారుల సంభాషణము మిక్కిలి రసవత్తరమైనది.

పార్వతి తపోవనమునకేతెంచిన కపటబ్రహ్మచారి ఆమె తపస్సునకు గల కారణమును సఖి వలన తెలుసుకొని ఆ పరమశివుని జననాది లక్షణములను నిందాపూర్వకముగా పేర్కొని పార్వతి శివుని వివాహాడుట మిక్కిలి అనుచితమని నిరూపించెను. ఆ నిందావాక్యములను, శివుని గూర్చిన ప్రతికూలవాక్యములను విన్న పార్వతి వణకుచున్న పెదవులచేత ప్రకటింపబడిన కోపములో ఆ బ్రహ్మచారితో ఇట్లు పలికినది.

పరమశివునియొక్క పరమార్థమును గూర్చి సంపూర్ణముగా తెలియకపోవుటవలన బ్రహ్మచారి శివుని గూర్చి ప్రతికూలవాక్యములను పలికెను. లోకములో అసామాన్యములును, అచింత్యములు అయిన మహిమలను కలిగిన మహాత్ములను అవివేకులు నిందింతురు.

विपत्प्रतीकारपरेण मङ्गलम्
निषेव्यते भूति समुत्सुकेन वा
जगच्छरण्यस्य निराशिषः सतः
किमेभि राशोपहतात्म वृत्तिभिः

లోకములో సామాన్యజనులు తమకు కలిగిన అనర్థములను తొలగించుకొనుటకును, లేదా ఐశ్వర్యమును పొందవలెనని

కోరుకొనెడివారును మంగళప్రదములైన వస్తువులను ధరింతురు. కోరికలు లేనివాడును, లోకములన్నింటిని రక్షించువాడును అగు శివునికి మంగళకరమైన వస్తువులను ధరింపవలసి ఆవశ్యకత లేదు. 'శివుడు అమంగళాభ్యాసరతుడు' అను బ్రహ్మచారి పలుకులకు పార్వతి పై విధముగా బదులు పల్కినది.

ఆ ఈశ్వరుడు నిర్ధనుడైనను ఐశ్వర్యములనిచ్చువాడు. గృహములేని వానివలె శ్మశానమందు నివసించువాడైనను ముల్లోకములకు నాథుడైనవాడు. భయంకరమగు స్వరూపము కలవాడైనప్పటికిని సౌమ్యరూపుడనియే చెప్పబడుచున్నవాడు. ఆలోచించినచో ఆ మహేశ్వరుని యథార్ధ స్వరూపము తెలిసినవారు ఎవ్వరునూ లేరు. ఈ ప్రపంచమంతయు నీశ్వరుని అష్టదేహములుగా చెప్పబడుచున్నవి. అట్టి యా పరమశివుని శరీరము ఇట్టిదనిగాని, ఈ విధముగా ఉండునని గాని నిర్ధారించుట ఎవ్వరికిని సాధ్యముకాదు. అతడు ఆభరణములను ధరింపవచ్చును. సర్పములను ధరించినవాడు కావచ్చును. గజచర్మాంబరధారియు కావచ్చును. సన్నని పట్టువస్త్రములనైనను ధరించియుండవచ్చును. కపాలమునుగాని, చంద్రకళనుగాని శిరస్సున ధరించినవానిగా కానవచ్చును. అట్టివాని స్వరూపము తెలియరానిది.

శివుడు విభూతిధారియే కావచ్చును. ఆతడి శరీర స్పర్శవలన విభూతియు పవిత్రతనందినట్టిది. శివుని తాండవ నృత్యసందర్భమున మహేశ్వరుని శరీరమునుండి జారిన విభూతి మహేంద్రాది దేవతలచేత శిరస్సులపై ధరింపబడుననగా నీ పరమశివుని యౌన్నత్యమెట్టిదో వెల్లడియగుచున్నది.

''विभूषणोद्भासि पिनद्धभोगिवा
गजाजिनालम्बि दूकूलधारि वा
कपालि वा स्यादयवेन्दुशेखर
न विश्वमूर्तेरखधार्यते वपुः''

శివుడు సంపద లేనివాడై ముసలిఎద్దునెక్కి పోవుచుండవచ్చును. కాని మదపుటేనుగుపై వెడలుచున్న దేవేంద్రుడు కూడ తన వాహనము దిగి మహేశ్వరుని పాదములపై తన శిరస్సును మోపి శిరస్సునందలి మందారపుష్పముల రజస్సుచే శివుని పాదములను అరుణీకృతము చేయును.

కపట బ్రహ్మచారి శివుని గూర్చి ప్రతికూల వచనములను పలికినను ఒక్క విషయమును గూర్చి సత్యమును పలికినవాడయ్యెనుఅది ఏమనగా స్వయంభువు అయిన బ్రహ్మదేవుని యొక్క జననమునకును కారణభూతుడైన శివుని జన్మరహస్యము ఎవరికిని తెలుసుకొన శక్యముకాదు. కావున 'అలక్ష్యజన్ముడు' అనుట పరమసత్యము.

మిక్కిలి కాఠిన్యముతో పార్వతి చేసిన ఈ సంభాషణములో కపటబ్రహ్మచారి నిందార్థములుగా వర్ణించిన మహోదార లక్షణములన్నింటికి తర్కసమముగా పార్వతి బదులిచ్చినది. అంతిమముగా ఇట్లు నిర్ధారించినది.

''असंपदस्तस्य वृषेण गच्छतः
प्रभिन्न दिग्वारण वाहनो वृषा
करोति पादावुपगम्य मौलिना
विनिद्रमन्दार रजोररुणाङ्गली

"శివుడు అమంగళకరుడే కావచ్చును. అయినను నా భావము అతనియందే లగ్నమైయున్నది. లోకములో స్వేచ్ఛా ప్రవృత్తి గలవారు నిందలను పరిగణింపరు" అని పలికి తన సఖితో నిట్లు చెప్పినది. ఈ వటువు మరియు నేదియో సంభాషింపబోవుచున్నాడు. కనుక ఈతనిని నివారింపుము లేనిచో నేనే ఇటనుండి వెడలిపోవుదును. అని తీవ్రముగా పలుకుచు స్తనవల్కలములు జారుచుండగా నటనుండి తొలగిపోనుద్యమించినది. వెనువెంటనే కపటబ్రహ్మచారి అయిన శివుడు తన స్వస్వరూపమును ఆవిష్కరించి మందస్మిత వదనారవిందుడై సాక్షాత్కరించెను.

''तं वीक्ष्य वेपथुमती सरसाङ्गयष्टिः
निक्षेपणाय पदमुद्धृतमुद्वहन्ती
मार्गाचल व्यतिकराकुलितेव सिन्धुः
शैलाधिराजतनया न ययौ न तस्थौ

హఠాత్తుగా స్వరూపమును ధరియించి నిలిచిన ఈశ్వరుని వీక్షించిన పార్వతి శరీరములో కంపమును, స్వేదమును పొందినదై వెడలిపోవుట పైకిఎత్తిన పాదమునట్లే నిలిపినట్టిదియై మార్గమునందు పర్వతముచేత అడ్డగింపబడి తొట్రుపాటు చెందిన నదివలె ముందునకు పోలేక, సిగ్గ్గుచే నట నిలువలేక ఆశ్చర్యమునందియున్నది.

చంద్రమౌళియగు మహేశ్వరుడు పార్వతినుద్దేశించి ఇట్లు పల్కెను. అవనతాంగీ! నీవు నీ తపశ్శక్తిచేత నన్ను దాసునిగా కొన్నదానవయితివి. ఆ పలుకులను విన్న పార్వతి తాను పొందిన తపఃక్లేశమును మరచి ఆహ్లాదమునందినది. ఆ యంశమును వివరించుచు కాళిదాసు

''अह्नाय सा नियमंज क्लममुत्ससर्ज
क्लेशः कलेन हि पुनर्नवतां विधत्ते ।

అని వర్ణించెను. 'కుమార సంభవము' లో 'అపర్ణాజటిలమ్' లను సన్నివేశము మిక్కిలి రసోదంచితమై సాహిత్యమూల్యములు కలిగి యొప్పారినది.

'कवयः कालिदासाद्याः

## సందర్భసహిత వ్యాఖ్యలు

1. **शरीरबद्धः प्रथमाश्रमोयथा**

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం: పార్వతిని పరీక్షించడం కోసం బ్రహ్మచారి వేషంలో వచ్చిన శివుని వర్ణిస్తూ కవి చెప్పిన మాటలివి.

భావం: ఒక బ్రహ్మచారి లేడి చర్మాన్ని మోదుగు దండాన్ని ధరించి బ్రహ్మవర్చస్సుతో ప్రకాశిస్తూ రూపుదాల్చిన బ్రహ్మచర్యాశ్రమమా అన్నట్లున్నాడని భావము. ఆశ్రమాలు నాల్గు. బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం. బ్రహ్మచర్యం అనేది ఒక మనిషి రూపం ధరించివస్తే ఎలా ఉంటుందో ఆ బ్రహ్మచారి అలా ఉన్నాడని తాత్పర్యం.

2. **वपुर्विशेषेष्वतिगौरवाः क्रियाः**

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- అతిథులయందు ప్రేమగల ఆ పార్వతి తన చెంతకు వచ్చిన బ్రహ్మచారిని యథావిధిగా పూజించి సత్కరించెను. పార్వతి తనతో సరిసమానుడైన ఆబ్రహ్మచారిని అంత ఘనంగా సత్కరించవలసిన అవసరమున్నదా అనే సందేహాన్ని నివారించడం కోసం ఆమె చర్యను కవి సమర్థిస్తూ పలికిన సందర్భంలోనిది.

భావం:- ఉన్నతమయిన వ్యక్తిత్వం గలవారు తమతో సమానమైనవారియందు కూడ ఎంతో గొప్ప గౌరవాదరములు ప్రదర్శిస్తారు అని భావం.

3. प्रचक्रमे वक्तुमनुज्झित क्रमः

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- పార్వతిని పరీక్షించడానికి బ్రహ్మచారి రూపం ధరించి వచ్చిన శివుడు ఆమె చేసిన సత్కారాలన్నిటిని స్వీకరించి కొంత బడలిక తీర్చుకున్నవానివలె నటించి పార్వతి వంక తిన్నగాచూస్తూ ఆమెతో మాట్లాడ్డం ప్రారంభించిన తరుణంలో కవి ఆతని మాట తీరు వర్ణిస్తూ పల్కిన సందర్భం లోనిది ఈ వాక్యం.

భావం:- మాట్లాడ్డం ఒక గొప్ప కళ. అది పొందికగా అందంగా ఆహ్లాదంగా ఉండాలి. సక్రమంగా సాగాలి. ఇవన్నీ 'అనుజ్ఝితక్రమ' అనే పదంలో ఇమిడిఉన్నాయి.

4. शरीरमाद्यं खलु धर्मसाधनम्

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి రూపంలోనున్న శివుడు పార్వతిని కుశలప్రశ్నలడుగుచు పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! హోమాదిక్రియలు నెరవేర్చుకోడానికి నీకు సమిధలు దర్భలు సులభంగా దొరుకుతున్నాయా! నువ్వు స్నానం చెయ్యడానికి నీళ్ళు అనుకూలంగా ఉంటున్నాయా? నువ్వు నీ శక్తికి మించి తపస్సు చెయ్యడం లేదుగదా! ఎందుకంటే శక్తికి మించి తపస్సు చేస్తే శరీరారోగ్యం చెడుతుంది కాబట్టి, ధర్మానికి శరీరము ప్రధానమైన సాధనం కాబట్టి శక్తికి లోబడే తపస్సు చేయమని బ్రహ్మచారి మాటలలోని తాత్పర్యం.

5. तपस्विनामप्युपदेशतां गतम्

**కవి, కావ్య పరిచయం:-** ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి పార్వతిని కుశలప్రశ్నలడుగుచు పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! 'యత్ర ఆకృతిః తత్రగుణాఃభవంతి' అనే నానుడి ననుసరించి రూపమున్నచోట గుణాలు కూడ ఉంటాయనేది నిర్వివాదాంశం. నీ రూపాన్ని బట్టి నువ్వు గొప్ప పుణ్యశీలవని భావించవచ్చు. అందుకే కాబోలు నీ నడవడి మహా తపస్సంపన్నులైన యోగులకు కూడ ఆదర్శప్రాయమైంది. మునులు కూడ నిన్ను బట్టి తమ నడవడిని మార్చుకుంటున్నారు. వారి లోపాలు సవరించుకుంటున్నారని భావం. ఓ పార్వతి! నువ్వు చాల అందగత్తెవు అనే అభిప్రాయం బ్రహ్మచారి మాటల్లో వ్యక్తమౌతోంది.

6. सङ्गतं मनीषिभिः साप्तपदीनमुच्यते

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- పార్వతిని పరీక్షించడానికి బ్రహ్మచారి రూపంలో వచ్చిన పరమేశ్వరుడు ఆమెను కుశలప్రశ్నలడుగుచు ఆమెతో స్నేహం పెంచుకోదలచినవాడై స్నేహం యొక్క స్వభావాన్ని తెలియజేస్తూ పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! ఇంతవఱకు నీవు నాకు ఎన్నో సత్కారాలు చేశావు. సజ్జనుల మధ్య స్నేహం ఏడు మాటలతో గాని ఏడడుగులతో గాని ఏర్పడుతుందని పెద్దలు చెబుతున్నారు. మనం ఇంతవఱకు ఎన్నో అడుగులు కలిసి నడిచాం. అలాగే ఎన్నో మాటలు మన ఇరువురి మధ్య చోటుచేసుకున్నాయి. మన ఇద్దరి మధ్య స్నేహం బలపడింది. కాబట్టి నన్ను పరాయివానిగా భావించక ఆత్మీయునిగా భావించుము.

7. न चेद्रहस्यं प्रतिवक्तुमर्हसि

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి రూపంలో పార్వతిని పరీక్షించడానికి ఆమె వద్దకు చేరిన శివుడు కుశలప్రశ్నలతో చనువు ఏర్పరచుకున్నపిదప తపస్సు చేయడానికి గల కారణాన్ని ప్రశ్నిస్తూ పలికిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! నీవు నాకు చేసిన సత్కారం వల్ల, మన మధ్య చోటుచేసుకున్న స్నేహం వల్ల, బ్రహ్మచారినగు నాకు గల సహజమైన చాపల్యం వల్ల నిన్నొక ప్రశ్న అడగదలిచాను. అది రహస్యం కాకపోతేనే చెప్పు సుమా! ఒకవేళ రహస్యమైతే వద్దులే అని భావం

8. तप: फलं स्यात्किमत: परं वद

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి పార్వతి తపస్సు చేయుటకు గలకారణమును తెలుసుకొనగోరి ఆమెను ప్రశ్నించుచు పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! ఎంతటి బుద్ధిహీనుడైనా ప్రయోజనం లేకుండ ఏ పని చెయ్యడు. నువ్వు ఏ ప్రయోజనాన్ని ఆశించి తపస్సు చేస్తున్నావో నాకు తెలియరాదు. ఎందుకంటె నువు చాల ఉన్నతమైన వంశంలో పుట్టావు. కులీనత కలదానవు. ఇక అందం చూస్తే ముల్లోకాల్లోని సౌందర్యమంతా ఒకే చోట చేర్చినట్లుంది. వయస్సా చాల లేతది. ఇంతకంటె అధికంగా దేన్ని సాధించదలచి నీవు తపస్సు చేస్తున్నావో నాకు చెప్పుము అని భావం.

9. क: करं प्रसारयेत्पन्नगरत्न सूजये

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- పార్వతిని పరీక్షించడానికి బ్రహ్మచారి రూపంలో వచ్చిన శివుడు, ఆమె తపస్సుకు కారణము తెలుసుకొనగోరి అడిగిన సందర్భంలోనిది ఈ వాక్యము.

భావం:- ఓ పార్వతి! నీ అందం చూస్తే నువ్వు ఎక్కడ అవమానింపబడే ప్రసక్తే లేదు. నీ తండ్రి ఇంట నీకు అవమానం ఎదురయ్యే అవకాశమే లేదు. ఇక ఇతరుల వలన నీకు అవమానం జరుగుటకు వీలులేదు. ఎందుకంటే పాముతలపై గల రత్నమును తాకుటకు ఎవడు సాహసిస్తాడు. అనగా నిన్నవమానించడం పాము తలపై గల రత్నాన్ని అందుకోడానికి చెయ్యిచాపడమంత సాహసకార్యమని భావం.

10. विभावरी यद्यरूणाय कल्पते

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- పార్వతిని పరీక్షించడానికి బ్రహ్మచారి రూపంలో వచ్చిన శివుడు ఆమెను కుశలప్రశ్నలడుగుచు ఆమె తపస్సుకు కారణాన్ని తెలుసుకోడానికి ప్రయత్నించుచున్న సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! నువ్వు ఏ కారణంచేత యౌవనంలో ధరించవలసిన బంగారు ఆభరణాలు విడిచిపెట్టి వార్ధక్యంలో ధరించవలసిన నారచీరలు ధరించుచున్నావు. సాయంకాలమందు ప్రస్ఫుటమైన చంద్రునితోను నక్షత్రములతోను ప్రకాశించురాత్రి అరుణునితో ప్రకాశిస్తుందా! నీవే చెప్పుము. అనగా నువ్వు కాలానుగుణంగా అందమైన ఆభరణములు ధరించాలిగాని నారచీరలు ధరించరాదని భావం.

11. न रत्न मन्विष्यति मृग्यते हितत्

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి వేషంలో వచ్చిన శివుడు పార్వతితో ఓ పార్వతి నీవెందుకు తపస్సు చేస్తున్నావు. నేను ఎంత ఆలోచించినా నువ్వు తపస్సు చెయ్యడం వృధాయే అనిపిస్తోందని పల్కుతూ తన అభిప్రాయాన్ని సమర్ధిస్తూ పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి నువ్వు స్వర్గం కోరి తపస్సు చేస్తున్నచే అది వృధా. ఎందుకంటే దేవతలు సంచరించే ప్రదేశాలన్నీ నీ తండ్రివే. ఒకవేళ వరుణ్ణి కోరి తపస్సు చేస్తూంటే అదీ వ్యర్ధమే. ఎందుకంటే లోకంలో రత్నం ఎవరిని వెదకదు. అదే అందటిచేత వెదకబడుతుంది. అంటే రత్నం లాంటి నువ్వు వరుని కోసం వెదకవలసిన పనిలేదు. వరుడే నిన్ను వెదుక్కుంటూ వస్తాడని భావం.

12. ''भविष्यति प्रथितदुर्लभ: कथम ।

**కవి, కావ్య పరిచయం:-** ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి పార్వతితో ఆమె యొక్క తపస్సుకు కారణం ఒకవేళ వరుడే అయితే దానికోసం తపస్సు చెయ్యడం వృధా అనే తన అభిప్రాయాన్ని సమర్ధిస్తూ పల్కిన సందర్భంలోనిది ఈ వాక్యం.

భావం:- ఓ పార్వతి! నీవు విడుస్తున్న వేడి నిట్టూర్పువల్ల నీవొక వరుని కోసం తపస్సు చేస్తున్నావనే విషయం తెలిసినప్పటికి నా మనస్సు ఇంకా సందేహిస్తూనే ఉంది. ఎందుకంటే ఈ లోకంలో నీవు కోరుకోదగినవాడే లేడు. ఒకవేళ నువ్వే కోరితే లభించనివాడుంటాడా. అనగా నీవే స్వయంగా వలచినచో నీ కోరికను తిరస్కరించేవాడు ఉండనే ఉండడని భావం.

13. सचेतस: कस्य मनो न दूयते

కవి, కావ్య పరిచయం:- ఈ వాక్యం అపర్ణాజటిలం అనే పాఠ్యభాగంనుండి స్వీకరింపబడింది. ఈ పాఠ్యభాగం కుమారసంభవం కావ్యంలోని 5 వ సర్గనుండి గ్రహింపబడింది. కవి కాళిదాసు. ఇతనికి కవికులగురువు అనే బిరుదు ఉంది.

సందర్భం:- బ్రహ్మచారి, పార్వతి ఆశ్రమానికి వచ్చి ఆమె కఠినంగా తపస్సు చేస్తూండడంవల్ల కల్గిన కష్టానికి, దీనావస్థకు తన సానుభూతిని తెలుపుచు పల్కిన సందర్భంలోనిది.

భావం:- ఓ పార్వతి! నువ్వు చాంద్రాయణము మొ॥ కఠిన వ్రతాలు ఎన్నో చేస్తున్నావు. చాల కృశించిపోయావు. నువ్వు ఆభరణాలు పెట్టుకునే ప్రదేశాలన్నీ ఎండవేడికి కందిపోయాయి. అంతేగాక పగటి పూట కన్పించే చంద్రరేఖ వలె చాల కళావిహీనంగా తయారయ్యావు. ఇటువంటి నిన్ను చూస్తే మనసున్న ప్రతివాడు బాధపడతాడు. నీ దీనస్థితి మనసున్న నాకు చాల బాధాకరంగా ఉందని భావం.

14. **मनोरथानामगतिर्नविद्यते**

**कविपरिचय :** ఈ వాక్యము మహకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు **'उपमा कालिदासस्य'** అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**संदर्भ:** పార్వతి కపట బ్రహ్మచారితో ఈ వాక్యము పలికెను. తపము చేయుచున్న పార్వతి ఆశ్రమమునకు కపటబ్రహ్మచారియై వచ్చిన శివుడు ఆమె తపఃకారణమును గూర్చి పరిపరివిధములుగా ప్రశ్నించెను. పార్వతి శివుని వరింపబూని తపము చేయుచున్నదని సఖి తెలిపెను. శివుడు సఖి చెప్పిన కారణము సత్యమైనదో కాదో తెలిసికొనవలెనని మరల ప్రశ్నించెను.ఆ సందర్భమున పార్వతి తాను శివుని పత్నిగా ఉన్నతస్థానమునలంకరింపగోరితినని పలుకుచు ఈ వాక్యమును పలికెను.

**अर्थ:** కోరికలకు విషయము కానిది ఈ లోకములో లేదు. కావున తాను శివుని పొందుటకై తపస్సు చేయుట యనునది అనుచితము కాదని పార్వతి పలికెను.

**विशेष :** ఇందు అర్థాంతరన్యాసమున్నది. పార్వతి శివుని పతిగా కోరి తపము నాచరించుచున్నదను విషయమును కాళిదాసు "లోకములో కోరికలకు విషయము కానిది లేదు కదా" అను వాక్యముతో సమర్ధించెను.

15. **अपेक्ष्यते साधुजनेन वैदिकी**
**श्मशान शूलस्य न यूप सत्क्रिया**

**कविपरिचय :** ఈ వాక్యము మహకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు **'उपमा कालिदासस्य'** అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**सन्दर्भ :** కపటబ్రహ్మచారి పార్వతితో పలికిన వాక్యము. పరమశివుడు బ్రహ్మచా[illegible] [illegible]ము[illegible] పార్వతి తపోవనమునకే[illegible] [illegible]ర్వతి తపఃకారణమును సఖి వలన తెలిసికొని శివుని వరింపబూనిన ఆమె కోరిక అనుచితమనియు, శివుడు అమంగళకరుడనియు నిందావాక్యములను పలుకుచు ఈ వాక్యమును పలికెను.

**अर्थ :** శ్మశానములో వధ్యశిలగా ఉపయోగపడు స్తంభమునకు పవిత్రమైన యాగ సందర్భమునందలి యూపస్తంభమునకు చేయు సత్కారములను చేయుటకు సజ్జనుడెవరును అంగీకరింపడు.

శ్మశానమునందలి వధ్యస్తంభము అమంగళకరమైనది. శివుడు అట్టివాడు. పవిత్రయాగ సందర్భములోని యూపస్తంభము పవిత్రమైనది. పార్వతి అట్టి పవిత్రత కలిగినట్టిది. కావున వారిరువురికి సాంగత్యము పొసగదని భావము. ఈ వాక్యములో అర్థాంతరన్యాసము కలదు.

16. **द्विषन्ति मन्दाश्चरितम् महात्मनाम्**

**कविपरिचय :** ఈ వాక్యము మహాకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు '**उपमा कालिदासस्य**' అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**सन्दर्भ :** పార్వతి బ్రహ్మచారితో పలికిన వాక్యము. కపట బ్రహ్మచారియై పార్వతి తపోవనమునకేతెంచిన శివుడు శివుని గూర్చి నిందావాక్యములను పలికెను. ఆ నిందా వాక్యములకు కోపించిన పార్వతి ఆతనికి బదులిచ్చుచు ఇట్లు పలికినది.

**अर्थ:** లోకములో మహాత్ములైనవారిని అవివేకులు, మందబుద్ధులు దూషించుచుందురు.

బ్రహ్మచారి పరమశివుని మహత్త్వమును తెలియనివాడు. అజ్ఞానులు అవివేకులు మహాత్ముల గొప్ప లక్షణములను గూర్చి నిందించినట్లుగనే బ్రహ్మచారి శివుని నిందించెను. అర్థాంతరన్యాసాలంకారము కలదు.

17. **न कामवृत्तिर्वचनीयमीक्षते**

**कविपरिचय :** ఈ వాక్యము మహాకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు '**उपमा कालिदासस्य**' అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**अर्थ :** పార్వతి బ్రహ్మచారితో పలికిన వాక్యము. బ్రహ్మచారి రూపమున పార్వతి తపోవనమునకు వచ్చిన మహేశ్వరుడు ఆమె శివుని వరించి తపము చేయుచున్నదని తెలిసికొని శివుని గూర్చి నిందావాక్యములను పలికెను. పార్వతి బ్రహ్మచారి వాక్యములకు తీవ్రముగా బదులు పలికి తాను ఈశ్వరునే వరించితినని నిర్ధారించుచు ఈ వాక్యములను పలికెను.

**अर्थ:** లోకములో స్వేచ్ఛాప్రవర్తన కలిగినవారు అనగా స్వేచ్ఛగా నడచుకొనువారు ఇతరులు చేయు లోకాపవాదమును లక్ష్యపెట్టరు.

**विशेष :** శివుడు బ్రహ్మచారి ఆక్షేపించినవిధముగా అమంగళుడే అయినను పార్వతి ఈశ్వరునినే పతిగా కోరినదను నంశమును 'స్వేచ్ఛా ప్రవర్తన గలవారు ఇతరుల ఆక్షేపణలను పరిగణింపరు' అను వాక్యముతో సమర్థించి కవి అర్థాంతరన్యాసమును ప్రయోగించెను.

18. **शैलाधिराजतनया न ययौ न तस्थौ**

**कविपरिचय :** ఈ వాక్యము మహాకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు '**उपमा कालिदासस्य**' అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**अर्थ :** ఈ వాక్యము మహాకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు.... అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**संदर्भः** కవి కాళిదాసు పలికిన వాక్యము. బ్రహ్మచారి చేసిన శివుని అధిక్షేపణమును ప్రతిఘటించిన పార్వతి మహాత్ములను నిందించుటయే కాక ఇతరుల నిందావాక్యములను వినుటయును పాపకృత్యమే యగునని పలికి అటనుండి కోపముతో వెడలిపోవనుద్యమించినది. శివుడు తన స్వరూపమును ఆవిష్కరించి పార్వతికానందమును కలుగచేసెను. ఆ సందర్భమున వృషరాజకేతనుని దర్శించిన ఆమె సందిగ్ధావస్థను కవి ఈ వాక్యములో వర్ణించెను.

శివుని దర్శించిన పర్వతరాజపుత్రి పార్వతి వెడలుటకు ఎత్తిన పదమును అట్లేయుంచి మార్గమధ్యములో పర్వతముచేత అడ్డగింపబడిన నదివలె ఆప్రదేశమునుండి వెడలలేక, సిగ్గుతో అచ్చటనే నిలువలేక ఉండిపోయినది.

**विशेष :** ఉపమాలంకారము కలదు. వెడలిపోనుద్యమించి వెడలలేక యున్న పార్వతి యవస్థ పర్వతముచేత నిరోధింపబడిన నదీ ప్రవాహముతో పోల్చబడినది..... అను ప్రసిద్ధిని నిరూపించునట్టి అలంకార ప్రయోగమిది.

19. **क्लेशः फलेन हि पुनर्नवतां विधत्ते**

**कविपरिचय :** ఈ వాక్యము మహాకవి కాళిదాసుచే రచింపబడిన 'కుమారసంభవమ్' అను మహాకావ్యములోని పంచమసర్గనుండి స్వీకరింపబడిన 'అపర్ణాజటిలమ్' అను పాఠ్యభాగమునుండి స్వీకరింపబడినది.కాళిదాసు కవికుల గురువు '**उपमा कालिदासस्य**' అని ఉపమాలంకార ప్రయోగములో ప్రఖ్యాతి వహించినవాడు.

**संदर्भ :** కవి కాళిదాసు పలికిన వాక్యము. వృషరాజకేతనుడైన శివుడు పార్వతి యెదుట ప్రత్యక్షమయ్యెను. తాను పార్వతి తపస్సుచేత ఆమెకు దాసుడనయితినని పల్కెను. ఆపలుకులను విన్న పార్వతి తన తపఃక్లేశమును విస్మరించినదని చెప్పుచు కవి ఇట్లు సమర్థించెను.

**अर्थ :** లోకములో మానవుడు తన శ్రమకు తగిన ఫలితమును సాధించినప్పుడు తాను చిరకాలమునుండి పొందిన శ్రమనుండి తిరిగి క్రొత్తదనమును, ఉత్సాహమును పొందును కదా.

**विशेष :** అర్థాంతరన్యాసాలంకారము కలదు. పార్వతి శివదర్శనముచే తన క్లేశమును పోగొట్టుకొన్నదను నంశము అర్థాంతర న్యాసాలంకారముతో వర్ణింపబడినది.

ఉపయుక్త గ్రంథములు


1. కాళిదాసకృత కుమారసంభవ మహాకావ్యమ్
2. సంస్కృత సాహిత్య చరిత్ర
3. డిగ్రీ ప్రథమ సంవత్సర పాఠ్యగ్రంథము



డా.వి.నాగరాజ్యలక్ష్మి
ఎమ్.ఎ. (తెలుగు) ఎమ్.ఏ. (సం) పి.హెచ్.డి.
రీడర్, ప్రభుత్వ మహిళా కళాశాల,
గుంటూరు.

# ऋतुघोषणा (ఋతుఘోషణ)

## (1 నుండి 11వ శ్లోకం వరకు)

## కవి : శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ

## విషయసూచిక


| | |
|---|---|
| 1-5-0 | లక్ష్యం |
| 1-5-1 | కవి - కావ్యపరిచయం |
| 1-5-2 | పాఠ్యభాగ సందర్భం |
| 1-5-3 | ప్రతిపదార్థ తాత్పర్యములు |
| 1-5-4 | ప్రశ్నలు - సమాధానములు |
| 1-5-5 | వ్యాకరణాంశములు |


### 1 - 5 - 0 లక్ష్యం

ఈ పాఠ్యభాగం చదివే విద్యార్థులు గమనించవలసినవి:

ఒక్కొక్క ఋతువులో ప్రకృతి యందు కలిగే మార్పుల్ని తెలుసుకోవచ్చు.

రచయిత ఆయా ఋతువులలో తెలుగు వారి అలవాట్లను, సంప్రదాయాలను వర్ణించిన తీరును పరిశీలించవలెను.

మహాకావ్య లక్షణాలలో ఒకటైన ఋతువర్ణన కవి ప్రతిభకు, ప్రకృతి పరిశీలనాశక్తికి నిదర్శనంగా నిలిచింది.

యశోధర యొక్క మనఃస్థితిని, భౌతిక పరిణామాలను ప్రకృతితో పోల్చటం ద్వారా స్త్రీ ప్రకృతికి ప్రతిరూపం అని కవి సూచించాడు.

ఆధునిక సంస్కృత కవుల రచనాశైలిని ఈ పాఠం ద్వారా తెలుసుకోవచ్చు.

### 1-5-1 కవి-కావ్య పరిచయం

ఈ పాఠ్యభాగం సంస్కృతాంధ్ర భాషలలో ప్రవీణులైన శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారిచే రచింపబడిన "యశోధరా" అనే మహాకావ్యం నుండి గ్రహింపబడినది. ఈ కావ్యంలో 20 సర్గలు కలవు. ఈయన ఆధునిక సంస్కృత కవులలో సుప్రసిద్ధులు. శ్రీ శర్మగారు ఆంధ్రదేశంలో జన్మించారు. తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, హిందీ, మరాఠీ భాషలలో నిష్ణాతులు.

ఈయన "గీర్వాణగేయ కవి మండల చక్రవర్తి" "శ్రీ కళా ప్రపూర్ణ" మొదలైన బిరుదులను పొందారు యశోధరాకావ్యానికి అఖిల భారత కాళిదాస పురస్కారం, "శ్రీమత్ ప్రతాపరాణాయనమ్" అనే కావ్యానికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించాయి. శ్రీ శర్మగారు లలితగీతాలహరి, జానపదనృత్యగీతమంజరి, అక్షయగీత రామాయణమ్, సౌందర్య మీమాంస, పరీక్షిన్నాటక చక్రమ్ మొదలైన రచనలు సంస్కృత భాషలో గావించారు.

ఈ పాఠ్యభాగం యశోధరామహాకావ్యం లోని 17వ సర్గనుండి స్వీకరింపబడినది. ఆరు ఋతువుల స్వరూపాన్ని ఈ పాఠ్యభాగంలో చక్కగా వివరించారు. హిందీలో శ్రీ మైథిలీశరణగుప్త రచించిన "యశోధర" అనే ఖండకావ్యం ఈ సంస్కృత కావ్యరచనకు ప్రేరణనిచ్చింది.

## 1-5-2 పాఠ్యభాగ సందర్భం

నిర్వాణం పొందటానికి మహాభినిష్క్రమణం చేసిన గౌతమబుద్ధుని ఎడబాటును పొందిన "యశోధర" చరిత్రయే ఈ మహాకావ్యం ఇందలి ఋతువర్ణనయే "ఋతుఘోషణ".

## 1-5-3 అర్థతాత్పర్యములు

### 1. वसन्त : (వసంతఋతువు)

1. **वसन्तवायुर्वि मलं वहन् प्रियं लताद्रुमाभं तनुयष्टिभासुरम् ।**
**विलीनजीवामलसार पूरितं करोति सत्वं ननु चेतनं सदा ॥**

(వసన్త-వాయు ర్విమలం వహన్ ప్రియం లతాద్రుమాభం తనుయష్టి భాసురమ్
విలీన జీవామల సారపూరితం కరోతి సత్త్వం నను చేతనం సదా)

| | | |
|---|---|---|
| वसन्तवायु: | = | వసంత ఋతువునందలి గాలి |
| विमलं | = | స్వచ్ఛంగా |
| प्रियं | = | ప్రియముగా |
| वहन् | = | ప్రసరిస్తూ |
| लताद्रुमाभं | = | తీగెలతో, చెట్లతో ప్రకాశించునట్టి |
| तनुयष्टिभासुरम् | = | కర్రవంటి శరీరములతో భాసించునట్టి |
| विलीनजीव + अमलसारपूरितं | = | కోల్పోయిన జీవుల యొక్క స్వచ్ఛమైన బలముతో కూడినట్టి |
| सत्त्वं | = | ప్రాణికోటిని (ప్రకృతిని) |
| सदा | = | ఎల్లప్పుడు |
| चेतनं | = | చైతన్యము కలదిగా |
| करोति ननु | = | చేయుచున్నది కదా! |

2. **चूतप्रवालान् बहुधानुभूय पुंस्कोकिलोऽयं निज-कण्ठरावै: ।**
**मत्त: परं कूजति मञ्जुरागं वसन्तरागेण मनोजमूर्तिम् ॥**

(చూత ప్రవాలాన్ బహుధానుభూయ పుంస్కోకిలోఽయం నిజకంఠరావై:
మత్త: పరం కూజతి మంజురాగం వసంత రాగేణ మనోజ మూర్తిమ్)

వసంత ఋతువులో గాలి స్వచ్ఛంగా వీస్తూ లతలతో, వృక్షములతో కూడినది, శరీరములతో శోభించేది, కోల్పోయిన జీవం గల ప్రకృతిని చైతన్యంతో నింపుతోంది.

| | | |
|---|---|---|
| अयं पुंस्कोकिल: | = | ఈ గండుకోయిల |
| बहुधा | = | మిక్కిలిగా |
| चूतप्रवालान् | = | మామిడి చిగుళ్ళను |
| अनुभूय | = | ఆస్వాదించి |
| परं मत्त: | = | మిక్కిలి మదించినదై |
| निजकण्ठरावै: | = | తన కంఠధ్వనులచే |
| मञ्जुरागं | = | మనోహరమైన రాగమును కలిగిన |
| मनोजमूर्तिम् | = | మన్మథుని యొక్కరూపమును గూర్చి |
| कूजति | = | గానము చేయుచున్నది |

వసంత ఋతువులో మామిడి చిగుళ్ళను ఆస్వాదించి మిక్కిలి మదించిన గండుకోయిల తన మధురమైన కంఠంతో మన్మథుని యొక్క రూపాన్ని గూర్చి మనోహరమైన వసంతరాగంతో గానం చేస్తోంది.

3. **लोके जनास्तत्परमानसा भवन् चिञ्चाल पत्रै: कृतसूपभक्षणे ।**
**हैयङ्गवीनाकलिते सुगन्धिले कुस्तुम्भरी शाकविलिप्त भोजने ॥**

**(లోకే జనాస్తత్పరమానసా భవన్ చించాల పత్రైః కృత సూపభక్షణే**
**హైయంగవీనా కలితే సుగన్ధిలే కుస్తుంభరీ-శాక-విలిప్త భోజనే)**

| | | |
|---|---|---|
| लोके | = | లోకమునందు |
| जना: | = | జనులు |
| चिञ्चालपत्रै: | = | చింతచిగురుతో |
| कृतसूपभक्षणे | = | చేయబడిన పప్పును తినడంలో |
| सुगन्धिले | = | సువాసన గల |
| हैयङ्गवीनाकलिते | = | వెన్నకాచిన నెయ్యితో కూడిన |
| कुस्तुम्भरी शाकविलिप्त | = | కొత్తిమీర కలిపిన భోజనమునందు |
| तत्परमानसा: | = | లగ్నమైన మనస్సుకలవారు |
| अभवन् | = | అయ్యిరి |

తాత్పర్యము : వసంత ఋతువులో లోకంలో జనులు రుచికరమైన చింత చిగురు పప్పు, వెన్నకాచిన నెయ్యి, సువాసన గల కొత్తిమీర కలిపిన భోజనాన్ని తినడానికి ఇష్టపడుతున్నారు.

4. **मनोज्ञपङ्केरूहचारूगन्धै: गुञ्जन्मधुव्रातरवै: प्रमोदम् ।**
**नानाविधै-पक्षिगणाभिभान्तं सरोवरं सर्वसुखावृतं चं ॥**

**(మనోజ్ఞ పఙ్కేరుహ-చారుగన్ధైః గుఞ్జన్మధు వ్రాతరవైః ప్రమోదమ్**
**నానావిధైః పక్షిగణాభిభాంతం సరోవరం సర్వ సుఖావృతంచ)**

| | | |
|---|---|---|
| गुञ्जन्मधुव्रातरवै: | = | తుమ్మెద యొక్క ఝుంకారధ్వనులతో |
| मनोज्ञ | = | మనోహరమైన |
| पङ्केरूह चारूगन्धै: | = | పద్మముల సుగంధముతో |

| | | |
|---|---|---|
| प्रमोदम् | = | ఆనందమును కలిగించునది |
| नानाविधै: | = | అనేకరకములైన |
| पक्षिगणाभिभान्तं | = | పక్షి సమూహముతో శోభించుచున్న |
| सरोवरं | = | సరస్సు |
| सर्वसुखावृतं च | = | అన్ని సుఖములతో కూడినది. |

తాత్పర్యము : పద్మముల సువాసనతోను, ఆనందంతో తుమ్మెదలు చేయు ఝుంకార ధ్వనులతోను, అనేకరకములైన పక్షి సమూహములతో ప్రకాశించునవి ఐన సరోవరములు అన్ని సుఖములకు నిలయములై వసంత కాలమున విలసిల్లుచున్నవి.

5. **सुपुष्पिता: वृक्षलता: प्रहर्षिता: मदाञ्चितैर्बम्भर गुञ्जनैस्तदा ।**

**विराजमाना: फलगर्भतुन्दिला: भवन्ति नूनं मधुमासशोभिता: ॥**

**(సుపుష్పితా: వృక్షలతా: ప్రహర్షితా: మదాంచితైర్బంభర గుఞ్జనైస్తదా**

**విరాజమానా: ఫలగర్భ-తుందిలా: భవన్తి నూనం మధుమాస శోభితా:)**

| | | |
|---|---|---|
| नूनं | = | నిశ్చయముగా |
| तदा | = | అప్పుడు |
| मधुमास शोभिता: | = | మధుమాస శోభనుపొంది |
| वृक्षलता: | = | వృక్షములు, లతలు |
| सुपुष्पिता: | = | బాగుగా పుష్పించినవై |
| मदाञ्चितै: | = | మత్తెక్కిన |
| बम्भर - गुञ्जनै: | = | తుమ్మెదల ఝుంకారములతో |
| प्रहर्षिता: | = | ఆనందించినవై |
| फलगर्भ - तुन्दिला: | = | =రసభరితమైన పండ్లతో |
| विराजमाना: | = | ప్రకాశించునవి |
| भवन्ति | = | అగుచున్నవి |

తాత్పర్యము : మధుమాస శోభను పొందిన వృక్షములు, లతలు బాగుగా పుష్పించినవై మత్తెక్కిన తెమ్మెదల ఝుంకారముతో ఆనందించినవై రసభరితమైన బాగుగా పండిన పండ్లతో విరాజిల్లుచున్నవి

6. **प्राप्ते वसन्ते नववत्सरे मुदा जना: सदाशावृतभावचित्ता: ।**

**आम्लाम्रनिम्बाकृतव्यञ्जनादीन् आस्वादयन्त: सुखमाप्नुवन्ति ॥**

**(ప్రాప్తే వసన్తే నవవత్సరే ముదా జనా: సదాశావృత భావచిత్తా:**

**ఆమ్లామ్ర నిమ్బాకృతవ్యజ్ఞనాదీన్ ఆస్వాదయన్తో సుఖమాప్నువన్తి)**

नववत्सरे = నూతన సంవత్సరములో

वसन्ते प्राप्ते = వసంతకాలము రాగా

मुदा = సంతోషముతో

जना: = జనులు

सदाशावृतभावचित्ता: = క్రొత్తఆశలతో నిండిన భావములు గల మనస్సు కలవారై

आम्ल = చింతపండు

आम्र = మామిడి

निम्ब = వేపపూలతో

कृत = చేయబడిన

व्यञ्जगनादीन् = పచ్చడి మెదలగు వాటిని

आस्वादयन्तो = ఆస్వాదించుచున్నవారై

सुखम् = సుఖమును

आप्नुवन्ति = పొందుచున్నారు

తాత్పర్యము : నూతన సంవత్సరంలో వసంతకాలం రాగా జనులు మిక్కిలి సంతోషంతో, కొత్త కోరికలతో నిండిన మనస్సు గలవారై చింతపండు, మామిడికాయ, వేపపూలతో చేయబడిన పచ్చడి మొదలగువాటిని ఆస్వాదించుచు సుఖమును పొందుచున్నారు.

7. **अनारतं रागपरीतचेता: वसन्तमूर्ति: सुतरां न रेजे ।**
**अनन्त भावाविलमानसां तां यशोधरां वीक्ष्य वियोगिनीं तु ॥**

(అనారతం రాగపరీతచేతా: వసంతమూర్తి: సుతరాం న రేజే।
అనంత భావావిల మానసాంతాం యశోధరాం వీక్ష్య వియోగినీంతు॥)

अनारतं = ఎల్లప్పుడు

रागपरीत चेता: = కోరికలు నిండిన మనస్సుగల

वसन्तमूर्ति: = వసంతుడు

अनन्तभावाविलमानसां = అనంతమైన భావములను అణచుకున్న

वियोगिनीं = విరహముతో నున్న

तां यशोधरां वीक्ष्य = ఆయశోధరను చూచి

सुतरां = కొంచెముకూడ

न रेजे = ప్రకాశించుటలేదు

తాత్పర్యము : ఎల్లప్పుడు కోరికలతో నిండిన మనస్సుగల ఆ వసంతుడు అంతులేని భావములను మనస్సులో నుంచుకొని విరహము ననుభవించుచున్న యశోధరను చూసి ఏ మాత్రము ఆనందించుట లేదు.

**ग्रीष्मर्तुः**

8. **समस्तजीवानिलतापितं बृहत् नितान्तवात्युध्दतभीकरंमहत् ।**
**प्रचण्डसूर्यातपदीपितं जगत् बभूव सर्वं ग्लपितान्तरालकम् ॥**

(సమస్త-జీవానిల-తాపితం బృహత్ నితాన్త-వాత్యుద్ధత-భీకరం మహత్
ప్రచండ సూర్యాతప దీపితం జగత్ బభూవ సర్వం గ్లపితాన్తరాలకమ్)

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| जगत् सर्वं | = | ప్రపంచమంతటా |
| समस्त जीव | = | జీవులన్నిటియొక్క |
| अनिल तापितं | = | ప్రాణవాయువులను తపింపచేయుచు |
| बृहत् | = | అధికమయిన |
| नितान्त | = | ఎల్లప్పుడు |
| वाति + उदधूत भीकरं | = | భయంకరములైన వడగాల్పులచే |
| महत् | = | ఎక్కువగా |
| प्रचण्ड सूर्य + आतपदीपितं | = | ప్రచండమైన సూర్యుని యొక్క వేడిచేత ప్రకాశించుచూ |
| ग्लपित + अन्तरालकम् | = | లోపలిభాగమంతయు ఎండిపోవునది |
| बभूव | = | అగును |

భావము : ప్రచండమైన సూర్యుని ఎండవలన భయంకరముగా వీచే వడగాడ్పులు, ప్రాణికోటి యొక్క ప్రాణవాయువులన శుష్కింపచేయుచూ లోకమంతటా జీవులను తపింపచేయుచున్నది.

వ్యాకరణ విశేషములు :

जीवानिल – जीवा + अनिल – सवर्ण दीर्घ सन्धिः

सूर्यातपः – सूर्य + आतपः – सवर्ण दीर्घ सन्धिः

ग्लपितान्तरालकम् – ग्लपित + अन्तरालकम् सवर्ण दीर्घ सन्धिः

वात्युद्धत – वाति + उद्धत – यणादेश सन्धि

9. **ग्रीष्माऽतपे चण्डरविप्रभावैः विदीर्णगर्भार्कफलानि वेगम् ।**
**तन्वन्ति वात्धतवेगकीर्णैः वातूल – पुञ्जैः निभृतं च शून्ये ॥**

గ్రీష్మాఽ తపే చణ్డరవిప్రభావైః విదీర్ణ గర్భార్కఫలాని వేగమ్
తన్వన్తి వాత్యోద్ధత వేగకీర్ణైః వాతూల పుంజైః నిభృతం చ శూన్యే

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| ग्रीष्म + आतपे | = | గ్రీష్మఋతువులోని వేడియందు |
| च | = | మరియూ |
| चण्डरवि प्रभावैः | = | ప్రచండమైన సూర్యుని కాంతిచేత |

| | | |
|---|---|---|
| विदीर्ण + गर्भ + अर्कफलानि | = | పొట్టలు విచ్చుకొనిన జిల్లేడుకాయలు |
| वात्या | = | వాయువుచేత |
| उद्धतवेग कीर्णे: | = | అధికవేగముగా ఎగురుచూ |
| वातूल, पुञ्जै: | = | వాయు సమూహములచేత |
| शून्ये | = | ఆకాశమునందు |
| निभृतम्: | = | మౌనముగా |
| वेगम् | = | వేగముగా |
| तन्वन्ति | = | వ్యాపించుచున్నవి. |

భావము: భయంకరమైన గ్రీష్మతాపమునకు జిల్లేడు కాయలు పొట్టపగిలి వేడిగాలులచే పైకి ఎగిరి నింగి అంతటా వేగముగా వ్యాపించుచున్నవి.

**व्यकरणांशा:** వ్యాకరణాంశములు

| | | | | |
|---|---|---|---|---|
| ग्रीष्मातपे | – | ग्रीष्म + आतपे | – | सवर्ण दीर्घ सन्धि: |
| गर्भार्क | – | गर्भ + अर्क | – | सवर्ण दीर्घ सन्धि: |
| वत्योद्धत | – | वात्या + उद्धत | – | गुण सन्धि: |
| ग्रीष्म आतप: | – | ग्रीष्मातप: | – | षष्टी तत्पुरूष: |
| वातूलस्य पुञ्जानि | – | वातूल पुञ्जानि तै: | – | वातूल पुञ्जै: षष्ठी तत्पुरुष: |

.0. **स्वल्पाम्बु - संभासित - पल्वलेषु स्वपन्ति तप्ता द्युमणीर्वितप्ता: ।**
**अर्धाङ्ग - मग्ना: - प्रचुरं लुलाया: तदा शृङ्ग - खनित्र - कूर्दला ॥**

**(స్వల్పామ్బు సంభాసిత - పల్వలేషు స్వపన్తి తృప్తా ద్యుమణీర్వితప్తా:**
**అర్ధాఙ్గమగ్నా: ప్రచురం లులాయా: తదా తదా శృఙ్గ ఖనిత్ర కూర్దలా:)**

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| तप्ता: | = | తపించు పోవుచున్న |
| द्युमणि वितप्ता: | = | సూర్యుని వేడిచే బాధింపబడుచున్న |
| शुङ्गखनित्र कूर्दला: | = | కొమ్ములు అను గడ్డిపాఱలతో త్రవ్వి క్రీడించుచున్న |
| लुलाया: | = | అడవిదున్నలు |
| तदा तदा | = | అప్పుడప్పుడు |
| स्वल्प + अम्बु संभासित | | |
| पल्वलेषु | = | స్వల్పమైన నీరుగల కుంటల యందు |
| अर्ध + अङ्ग मग्ना: | = | సగము శరీరమును ముంచి |
| प्रचुरं | = | అధికముగా |
| स्वपन्ति | = | విశ్రమించుచున్నవి |

భావము: గ్రీష్మకాలములో అడవిదున్నలు సూర్యుని ప్రతాపమునకు శుష్కించి పోవుచున్నవై కొమ్ములతో భూమిని త్రవ్వి కొద్దిపాటి నీరుగల కుంటలయందు శరీరమును సగము ఉంచి సేద తీర్చుకొనుచున్నవి

**(వ్యాకరణ విశేషము)**

स्वल्पाम्बु - स्वल्प + अम्बु - सवर्ण दीर्घ सन्धि:

अर्धाङ्गमग्ना: = अर्ध + अङ्गमग्ना: - सवर्ण दीर्घ सन्धि:

11. **प्रवीक्ष्य तत् घोरममुष्य कृत्यं गभस्तिमान् नैव सहिष्णुभाव: ।**
**रौद्रं प्रचण्डानल मूर्तिमन्तं स्वीयं प्रतापं बहुकोपपूर्णम् ।**

(ప్రవీక్ష్య తత్ ఘోరమముష్య కృత్యం గభస్తిమాన్ నైవ సహిష్ణు భావః
రౌద్రం ప్రచణ్డానల మూర్తిమంతం స్వీయం ప్రతాపం బహు కోప పూర్ణమ్

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| अमुष्य | = | అతని యొక్క |
| तत् | = | ఆ |
| घोरम् | = | ఘోరమయిన |
| कृत्यम् | = | పనిని |
| प्रवीक्ष्य | = | గమనించి (చూచి) |
| गभस्तिमान् | = | సూర్యుడు |
| न एव सहिष्णुभाव: | = | సహించలేనివాడై |
| प्रचण्ड + अनल | = | అతితీవ్రమైన అగ్ని యొక్క |
| मूर्तिमन्तं | = | స్వరూపము కలిగిన |
| बहुकोपपूर्णम् | = | మిక్కిలి కోపముతో నిండిన |
| स्वीयं | = | తనకు సంబంధించిన |
| रौद्रं | = | రౌద్రమైన |
| प्रतापं | = | ప్రతాపమును(చూపుచున్నాడు) |

గౌతమబుద్ధుని ఘోరమైన కృత్యాన్ని చూసి సహించలేక సూర్యుడు ప్రచండమైన అగ్నివంటి స్వరూపం కలవాడై మిక్కిలి కోపంతో తన రౌద్ర ప్రతాపాన్ని చూపుతున్నాడు.

## 1 - 5 -4 ప్రశ్నలు- సమాధానములు

1. 'यशोधरा' महाकाव्ये वर्णितरीत्या वसन्तर्तुं संग्रहेण वर्णयत ।

(యశోధర మహాకావ్యంలోని వసంత ఋతువర్ణనను సంగ్రహముగా వ్రాయండి)

జ. సంస్కృతాంధ్ర భాషలయందు ప్రవీణులైన శ్రీ ఓగేటి పరీక్షిత్‌శర్మగారు యశోధర కావ్యంలో వసంత ఋతువర్ణనను కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారు.

వసంత ఋతువులో గాలి స్వచ్ఛంగా వీస్తూ, కొత్త చిగుళ్ళతో కూడిన లతలతో, వృక్షములతో శోభిస్తూ, శిశిర ఋతువులో కోల్పోయిన జీవాన్ని తిరిగి పుంజుకుంటూ ప్రాణికోటిని చైతన్యవంతం చేస్తోంది.

లోకంలో జనులు రుచికరమైన చింతచిగురుపప్పు, అప్పుడే కాచిననెయ్యి, సువాసనగల కొత్తిమీర కలిపిన భోజనాన్ని తినడానికి ఇష్టపడుతున్నారు. సరోవరాలన్నీ పద్మముల సుగంధంతోను, తుమ్మెదల ఝుంకారధ్వనితోను, రకరకాల పక్షులతోను ఆహ్లాదకరంగా ప్రకాశిస్తున్నాయి.

మత్తెక్కిన తుమ్మెదల ఝుంకారంతో మధుమాస శోభను సంతరించుకొన్న వృక్షములు, లతలు, పుష్పములతో, రసభరితమైన పండ్లతో

విరాజిల్లుతున్నాయి. కొత్త సంవత్సరంతో బాటుగా వసంతకాలం ప్రవేశించగానే ప్రజల మనస్సులు సంతోషంతో, కొత్తకోరికలతో నిండిపోతున్నాయి. చింతపండు, మామిడికాయ, వేపపూలతో చేయబడిన పచ్చడిన ఆస్వాదిస్తూ ఆనందిస్తున్నారు. నిరంతరం కోరికలతో నిండిన మనస్సుకల కాలస్వరూపుడైన వసంతుడు, భర్త ఎడబాటును అనుభవించుచున్న యశోధరను చూసి ఎంతమాత్రము ఆనందించుటలేదు.

2. ग्रीष्मर्तुं वर्णयत । (గ్రీష్మ ఋతువును వర్ణించండి.)

సంస్కృతాంధ్ర భాషలయందు ప్రవీణులైన శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మగారు యశోధర కావ్యంలో గ్రీష్మఋతువు వర్ణనను కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారు.

భయంకరముగా వీచు వాయువు అన్ని ప్రాణులయొక్క ప్రాణవాయువులను తపింపజేస్తూ సూర్యుని యొక్క తీవ్రమైన వేడిమి చేత ప్రపంచములోని సమస్తమును ఇంకిపోవునట్లు చేయుచుండెను. సూర్యుని యొక్క వేడికి జిల్లేడు కాయలు పగిలి వేగంగా వీచేగాలికి వెదజల్లబడిన దూదిపింజలు ఆకాశంలో దట్టంగా వ్యాపిస్తున్నాయి. ఎండవేడికి తాపం కలిగిన గేదెలు చిన్న చిన్న నీటి గుంటల్లో సగం శరీరం మునిగి ఉండగా పడుకొని సేదతీరుతున్నాయి.

బుద్ధుడు చేసిన ఘోరమైన కృత్యాన్ని చూసి, సహించలేని సూర్యుడు ప్రచండమైన అగ్నివంటి ఆకారము కలవాడై తన రౌద్రమైన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.

## 1 - 5 - 5వ్యాకరణాంశములు

సంధులు

वायु: + विमलं = वायुर्विमलं ( विसर्गसन्धि: )

कोकिल: + अयं = कोकिलोऽयं ( विसर्ग सन्धि: )

बहुधा + अनुभूय = बहुधानुभूय ( सर्वर्णदीर्घ सन्धि: )

सुख + आवृतम् = सुखावृतम् ( सवर्ण दीर्घ सन्धि: )

गुञ्जनै: + तदा – गुञ्जनैस्तदा ( ऊष्म सन्धि )

సమాసములు

वसन्तरागेण = वसन्त: इति राग: तेन – सम्भावनापूर्वपद कर्मधारय:

मनोजमूर्ति: = मनोजस्य मूर्ति: – षष्ठी ततनपुरूष:

सुपुष्पिता: = सुष्ठु पुष्पिता: – अव्ययीभाव:

वृक्षलता: = वृक्षाश्च लताश्च द्वन्द्वसमास:

नववत्सर: – नवश्ज असौ वत्सरश्च – विशेषण पूर्वपदकर्मधारय:

ఉపయుక్త గ్రంథములు

1. శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ రచించిన "యశోధరా" సంస్కృత కావ్యం
2. డిగ్రీ ప్రథమ సంవత్సర పాఠ్యగ్రంథం

రచయిత
**డా॥ దీవి నరసింహ దీక్షిత్**
రీడర్, సంస్కృత విభాగం
హిందూకళాశాల, గుంటూరు

# ऋतुघोषणा (ఋతుఘోషణ II)

## (12 నుండి 29వ శ్లోకం వరకు)

## కవి : శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ

## విషయసూచిక


| | |
|---|---|
| 1-6-0 | లక్ష్యం |
| 1-6-1 | కవి - కావ్యపరిచయం |
| 1-6-2 | పాఠ్యభాగ సందర్భం |
| 1-6-3 | ప్రతిపదార్థ తాత్పర్యములు |
| 1-6-4 | ప్రశ్నలు - సమాధానములు |
| 1-6-5 | సందర్భ వాక్యములు |


**1-6-3- అర్థ తాత్పర్యములు**

12. **वर्षागमः सान्द्रघनावृतस्तुरं विद्यल्लता – दर्शित – लोकमार्गः ।**
**निरन्तरं दर्दुरवेदपाठकैः संकीर्तितो पश्यति जीवलोकम ॥**

(వర్షాగమః సాన్ద్రఘనావృతస్తురం విద్యుల్లతా దర్శిత లోకమార్గః
నిరన్తరం దర్దుర వేద పాఠకైః సంకీర్తితో పశ్యతి జీవలోకమ్)

**अन्वयक्रमः** అన్వయ క్రమము विद्युल्लादर्शित लोकमार्गः निरन्तरं, दर्दुखेदपाठकैः संकीर्तितः, सान्द्रघन + आवृतः, वर्षागमः, तुरम्, जीवलोकं, पश्यति ।

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| विद्युल्लता दर्शितलोकमार्गः | = | మెఱుపు తీగలచే చూపబడిన లోకమార్గము గల |
| दर्दुरवेदपाठकैः | = | కప్పలు అనెడి వేద పాఠకుల చేత |
| संकीर्तितः | = | కొనియాడబడుచున్న |
| सान्द्रघनावृतः | = | దట్టమయిన మేఘములచే కూడినట్టి |
| वर्षागमः | = | వర్షఋతువు యొక్క రాక |

तुरम् = వేగముగా

जीवलोकं = జీవలోకమును

पश्यति = చూచుచున్నది

భావము: మెఱుపు తీగలు లోకమార్గమును చూపుచుండగా కప్పలు అనెడి వేద పండితులు కీర్తించుచుండగా దట్టమైన మేఘపంక్తితో కూడుకొనియున్న వర్షఋతువు (వర్షాగమము) వేగముగా లోకమును చూచుచున్నది

**व्यकरणांश** వ్యాకరణాంశము

वर्षागम: - वर्षा + आगम: - सवर्ण दीर्घ सन्धि:

वर्षस्य आगम: - वर्षागम: - षष्ठी तत्पुरूष समास:

दर्दुरा एव वेदपाठका: दर्दुरवेदपाठका:

13. **अनारतं सान्द्रमनोविकार: मयूरलास्यामलचित्तवृति: ।**
**सशीकाराम्भ: कणमण्डितश्च प्रभाति संपच्चयमुच्छलीन्द्र: ॥**

(అనారతం సాంద్ర మనోవికార: మయూర లాస్యామల చిత్తవృత్తి:
సశీకారాంభ: కణమణ్డితశ్చ ప్రభాతి సంపచ్చయ ముచ్ఛిలీన్ద్ర)

**प्रतिपदार्थ :** ప్రతిపదార్థము:

मयूरलास्यामलचित्तवृति: = నెమలి నాట్యము చే స్వచ్ఛమయిన మానసిక ప్రవృత్తిగల

सान्द्रमनोविकार: = దట్టమయిన మనోవికారము గల

सशीकराम्भ: कणमण्डित: = తుంపురుల యొక్క నీటిబిందువులచే అలంకరించబడిన

उच्छिलीन्द्र: = పుట్టగొడుగులు

संपत् + चयम् = సంపదల యొక్క సమూహమును

प्रभाति = ప్రకాశింపచేయుచున్నది

భావము: ఈ వర్షఋతువు ఎల్లవేళలల్లో దట్టమైన మనోవికారములుగల తుంపురుల యొక్క నీటిబిందువులచే అలంకరింపబడిన పుట్టగొడుగులు సంపదలుగా కలిగి ప్రకాశించుచున్నది.

14. **सकेतकीगन्धरजोगुणात्त: निरस्तरोलम्ब - मनोहर - ध्वनि: ।**
**छिद्रातिभारेण - विमृष्टशोभ: कल्हार - पत्राञ्चत - वर्षबिन्द: ॥**

(సకేతకీ గన్ధరజోగుణాత్త: నిరస్తరోలమ్బ మనోహరధ్వని:
ఛిద్రాతిభారేణ విమృష్టశోభ: కల్హార పత్రాంచిత వర్షబిన్దు:)

**प्रतिपदार्थ:** ప్రతిపదార్థము:

सकेतकीगन्धरजोगुण + आत: = మొగలి పువ్వుయొక్క పుప్పొడిచే సుగంధమును పొందినట్టి

निरस्तरोलम्ब मनोहर ध्वनि: = మదించిన తుమ్మెదల యొక్క మనోహర ధ్వనులచే

छिद्र + अति भारेण = మిక్కిలి భారముచే భిన్నమైన

विमृष्ट शोभ: = సౌందర్యమును కోల్పోయిన

कल्हार पत्र + अञ्चित वर्षबिन्दु: = వర్షబిందువులతో నిండిన తామరాకులతో కూడిన

భావము: మొగలి పూవుల యొక్క పరాగముతో పరిమళమును పొంది మదించిన తుమ్మెదలు మనోహర ధ్వనులతో నిండిన వర్షబిందువుల బరువుచే కొద్దిగా చినిగి శోభను కోల్పోయిన తామరాకుల నుండి వర్షఋతువు ప్రకాశించుచున్నది.

15. **यशोधरा – दुर्दिन भावरूपै: वर्षाकृतै: दुर्दिनकालमार्गै: ।**
**एकीकृतं भाति घनान्धकारे धाराप्रवाहैर्गगनं च भूमि: ॥**
(యశోధరా-దుర్దిన భావరూపై: వర్షాకృతై: దుర్దినకాలమార్గా
ఏకీకృతం భాతి ఘనాన్ధకారే ధారాప్రవాహైర్గగనం చ భూమి:)

**प्रतिपदार्थ :** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| यशोधरा दुर्दिन भावरूपै: | = | యశోధర యొక్క చెడ్డదినములు భావరూపమును పొందిన |
| दुर्दिन कालमार्गै: | = | వర్షాకాలపు మార్గములతో |
| वर्षाकृतै: | = | వర్షాకృతిని పొంది |
| धाराप्रवाहै: | = | నిరంతర వర్షధారలతో |
| धन + अन्धकारे | = | దట్టమైన చీకటియందు |
| गगनम् | = | ఆకాశము |
| भूमि: च | = | భూమియు |
| एकीकृतम् | = | ఒకటిగా అయినట్లుగా |
| भाति | = | ప్రకాశించుచున్నది |

**भाव: భావము:** యశోధర చెడుదినములు వర్షాకృతిని పొంది నిరంతరము వర్షధారలను కురియుచుండగా దట్టమైన అంధకారముతో భూమి, ఆకాశము ఏకమయినట్లు ప్రకాశించుచున్నవి.

**व्याकरणांश:**

वर्षाकृतै: – वर्षा + आकृतै: – सवर्ण दीर्घ सन्ध:

घनान्धकार: – घन + अन्धकार: – सवर्ण दीर्घ सन्ध:

**शरदृतु: శరదృతువు**

**आभूषिता: कार्तिकमेघपुञ्जै: पसन्नशीतांशुमयूखजालै: ।**
**ज्योत्स्नांशुलावण्य – परीतदेहा ग्लौबिम्बवक्रामलतारका बभौ ॥**
(ఆభూషితా: కార్తిక మేఘపుంజై: ప్రసన్న శీతాంశు మయూఖజాలై:
జ్యోత్స్నాంశు లావణ్యపరీత దేహా గ్లౌబిమ్బవక్త్రా మలతారకా బభౌ)

**प्रतिपदार्थ :** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| प्रसन्नशीता = अंशुमयूखजालै: | = | ఆహ్లాదకరమైన చల్లనైన వెన్నెల యొక్క కిరణములతో కూడిన |
| कार्तिकमेघपुञ्जै: | = | కార్తీక మాసము యొక్క మేఘములతో |
| आभूषिता | = | అలంకారములతో (ప్రకాశించిన) |
| ज्योत्सना + अंशुलावण्य परीतदेहा | = | వెన్నెల అనెడి వస్త్రముతో కూడుకొనిన |
| ग्लौबिम्बवक्रा | = | పున్నమినాటి చంద్రుని వంటి ముఖముతో |
| अमलतारका | = | స్వచ్ఛమైన నక్షత్రములతో |
| बभौ | = | ప్రకాశించెను. |

**भाव :** భావము: ఆహ్లాదకరమైన, చల్లనైన చంద్రకిరణములతో నిండిన కార్తీకమేఘములు అనెడి అలంకారములతో, వెన్నెల అనెడి వస్త్రముతో, పున్నమి చంద్రుని వంటి ముఖముతో ప్రకాశించు తారకలతో శరదృతువు నందు ఆకాశము ప్రకాశించుచున్నది.

**व्यकरणांश:**

ज्योत्स्ना + अंशु – ज्योत्स्नांशु – सवर्ण दीर्घ सन्धि:

17. **अम्भोधि – कल्लोलपुनीतदेहा कार्तीकराकानिशि पूर्णवक्त्रा ।**
**कल्हारमालाम्बुरूहाभिरूपा ज्ञानाच्छवर्णावृत – शारदा हि ॥**

**(అమ్భోధి కల్లోల పునీత దేహా కార్తీక రాకా నిశి పూర్ణ వక్త్రా**
**కల్హార మాలామ్బురుహాభిరూపా జ్ఞానాచ్ఛవర్ణావృత శారదా హి)**

**प्रतिपदार्थ** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| अम्भोधि कल्लोल पुनीतदेहा: | = | సముద్ర తరంగములచే పునీతమైన దేహముగల |
| कार्तीकराकानिशि | = | కార్తీకపున్నమినాటి రాత్రి |
| पूर्णवक्त्रा | = | నిండు చంద్రుని వంటి ముఖముగల |
| कल्हारमाला + अम्बुरूह + अभिरूपा | = | కలువలు మరిము పద్మములతో ప్రకాశించుచున్న |
| ज्ञान + अच्छवर्णा + आवृत शारदा | = | జ్ఞానమనెడి నిర్మలమైన అక్షరములతో ప్రకాశించుచున్న (శరదృతువు) సరస్వతీదేవి |
| बभौ हि | = | ప్రకాశించుచుండెను గదా! |

**भाव :** భావము: సముద్ర తరంగములతో పవిత్రమైన దేహమును పొంది కార్తీకమాసపు వెన్నెల రాత్రులవలె ప్రకాశించు ముఖముతో, కలువలు పద్మములు అనెడి మాలలను ధరించి జ్ఞానమనెడి నిర్మలమైన వర్ణములతో శరదృతువు శారదవలె ప్రకాశించెను.

విశేష భావము: సరస్వతి అని చెప్పినపుడు ఆమె కలువలు, పద్యములను ధరించినదనియు జ్ఞానమనెడి స్వచ్ఛమైన వర్ణములతో ప్రకాశించుచున్నదని చెప్పుకొనవలెను.

18. **ईशान – हैमावलि – नारदाभा कुन्देन्दुहंसच्छवि – भासमाना ।**
**शेषेन्द्र – मल्लीसुम – शङ्खर्णा सा शारदा कामदुहामला हि ॥**

**(ఈశాన హైమావలి నారదాభా కున్దేన్దు హంసచ్ఛవి భాసమానా**
**శేషేంద్ర మల్లీసుమ శంఖవర్ణా సా శారదా కామదుహామలా హి)**

**प्रतिपदार्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| ईशान | = | ఈశ్వరుడు |
| हैमावलि | = | మంచుసమూహము |
| नारदाभा | = | నారదాది మునులతో ప్రకాశించుచున్న |
| कुन्द | = | మల్లెపుష్పము |
| इन्दु | = | చంద్రుడు |
| हंसच्छवि | = | హంసకాంతులతో |
| भासमाना | = | భాసించుచున్న |
| शेषेन्द्र | = | ఆదిశేషుడు |
| मल्लीसुम | = | మల్లెపుష్పము |

शङ्ववर्णा = శంఖవర్ణముతో
अमला = స్వచ్ఛమైన
सा शारदा = ఆ శరదృతువు (సరస్వతీదేవి)
कामदुहा हि = కోరిన కోర్కెలను తీర్చుచున్నది కదా!

**भव:** భావము: ఆ పరమశివుడు, మంచు సమూహము నారదుడు, మల్లెలు, చంద్రుడు, హంస, ఆదిశేషుడు, శంఖములవలె తె నిర్మలమైన ఆ శరదృతువు (చదువుల తల్లివలె) కోరిన కోర్కెలను తీర్చుచున్నది కదా!

19. **सा शारदा शुभ्रतनुप्रकाशा यशोधरासाम्यमनुव्रजन्ती ।**
**चन्द्रार्भकाशन्तपरिभ्रमन्ती प्रकाशते गौतमभावशुभ्रा ॥**

**(సా శారదా శుభ్రతనుప్రకాశా యశోధరాసామ్యమనువ్రజన్తీ**
**చంద్రార్భకాశాన్తపరి భ్రమన్తీ ప్రకాశతే గౌతమభావశుభ్రా)**

**प्रतिपदार्थ :** ప్రతిపదార్థము:

शुभ्रतनुप्रकाशा = స్వచ్ఛమైన శరీరముతో ప్రకాశించుచున్న
गौतमभावशुभ्रा = గౌతమబుద్ధుని భావములతో పవిత్రమైన
चन्द्र + अर्भक + आशन्तपरिभ्रमन्ती= చంద్రుడు అనెడి కుమారునితో దిక్కులు అన్నింటిని సంచరించుచున్న
सा शारदा = ఆ శరదృతువు
यशोधरासाम्यं = యశోధరతో సమానత్వమును
अनुव्रजन्ती = అనుకరించుచూ (పొందుతూ)
प्रकाशते = ప్రకాశించుచున్నది

**भाव:** భావము: స్వచ్ఛమైన ఆకాశముతో ప్రకాశించుచూ గౌతమబుద్ధుని భావముతో పవిత్రమై చంద్రుడనెడి కుమారునితో దిక్కులన్నిం సంచరించుచూ ఆ శరదృతువు యశోధరవలె ప్రకాశించుచ్నుది

**व्याकरणांश:**

चन्द्र + अर्भक – चन्द्रार्भक – सवर्ण दीर्घ सन्धि:

## हेमन्तर्तु: హేమంత ఋతువు

20. **शरद्व्यापाये हिमबिन्दुरम्य: हेमन्तकाल: समुपागतोऽयम् ।**
**नीहारपूर्ण पटुभीकरात्मा सस्यावृतो जीवन - जीवदायी ॥**

**(శరద్వ్యాపాయే హిమబిన్దురమ్య: హేమంతకాల: సముపాగతోఽ యమ్**
**నీహారపూర్ణ: పటుభీకరాత్మా సస్యాకృతో జీవన జీవదాయీ)**

**अर्थ :** ప్రతిపదార్థము:

शरत् + व्यपाये = శరత్ ఋతువు వెళ్ళిపోగా
हिमबिन्दुरम्य: = మంచుబిందువుతో రమ్యమైన
नीहारपूर्ण: = మంచుతో నిండిన
पटुभीकरात्मा = భయంకరాకారముతో

ावृत: = పంటలతో నిండిన

जीवनदायी = ప్రజలకు జీవనమును కల్గించు

हेमन्तकाल: = ఈ హేమంత ఋతువు

ागत: = సమీపించినది

**भाव:** భావము : శరత్ కాలము వెళ్ళిన తరువాత మంచుబిందువులతో రమ్యమైన, మంచుతో నిండి, భయంకరాకారము కల్గిన, ులతో సమృద్ధమైన జనులకు జీవనమును కల్గించునదైన హేమంతకాలము వచ్చినది.

**करणांश:** వ్యాకరణ విశేషము

हिमव्यपाये - हिम + वि + अपाये - यणादेश सन्धि:

समुपागतोयं - समुपागत: + अयम् - विसर्ग सन्धि:

21. **संध्यारूणाभावृतरागलोक: केदार - भूभाग - मनोहराकृति: ।**
**अम्बारवोत्प्लावित - धेनुलोक: विचित्र - धान्यावृत - जीवलोक: ॥**

సంధ్యారుణాభావృత రాగలోకః కేదార భూభాగ మనోహరాకృతిః
అమ్బారవోత్ప్లావిత ధేనులోకః విచిత్ర ధాన్యావృత జీవలోకః)

**अर्थ:** ప్రతిపదార్థము:

सन्ध्या + अरूण + आभा +

आवृतरागलोक: = సంధ్యాకాలపు రక్తవర్ణముతో ప్రకాశించు అనురాగపు లోకము కలిగినటువంటి

केदार भूभाग मनोहराकृति: = పంటలతో మనోహరమైన భూభాగము గల

ाम्बारखोत्फलावित धेनुलोक: = "అంబ" అను ధ్వనితో నిండిన గో సమూహము కలిగిన

ाचित्र धान्यावृत जीवलोक: = వివిధములైన ధాన్యములతో నిండిన జీవలోకము గల (హేమంత కాలః సముపాగతః హేమంత కాలము వచ్చినది)

**भाव:** భావము : సంధ్యాకాలపు రక్తవర్ణముతో ప్రకాశించుచూ పంట భూములతో- మనోహరమై గోవుల అంబారవములతో, వివిధములైన ాన్యములతో నిండిన హేమంత ఋతువు ప్రకాశించుచున్నది.

**याकरणांश:** వ్యాకరణ విశేషములు

संध्यारूण - संध्या + अरूण - सवर्ण दीर्घ सन्धि:

मनोहराकृति: - मनोहर + आकृति: - सवर्ण दीर्घ सन्धि:

धान्यावृत - धान्य + आवृत - सवर्ण दीर्घ सन्धि:

अम्बारवोत्प्लावित - अम्बारव + उत्फलावित - गुण सन्धि:

2. **संक्रान्तसूर्यातपकोष्णलोक: सानन्द - शीतोष्ण - समानदर्शी ।**
**समस्त - सस्यावलि - दृत्परूपी प्रपञ्चितापूर्ण - समस्तधान्य: ॥**

(సంక్రాన్త సూర్యాతపకోష్ణలోకః సానన్ద శీతోష్ణ సమానదర్శీ
సమస్త సస్యావళి దృప్తరూపీ ప్రపంచితాపూర్ణ సమస్త ధాన్యః)

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| संक्रान्तसूर्य + आतपकोष्णलोक: | = | సంక్రాంతి సూర్యుని ఎండచే స్వల్పముగా వేడియైన |
| सानन्द शीत + उष्ण समानदर्शी | = | శీతోష్ణములను సమానముగా చూచుచూ ఆనందించునట్టి |
| समस्त सस्यावलि दृप्तरूपी | = | అన్నిరకములైన పంటలచే సంతృప్తిని పొందిన రూపముగల |
| प्रपञ्चित + आपूर्ण समस्तधान्य: | = | అన్ని విధములైన ధ్యానములతో నిండియున్న (వసంతకాలం సమీపించినది) |

భావము: హేమంత ఋతువు సంక్రాంతి సూర్యుని ఎండచే స్వల్పముగా వేడియైనది. శీతోష్ణములను సమానముగా చూచి ఆనందించ చున్నది. అన్నిరకముల పంటలతో ప్రకాశించుచూ అనేకములైన ధ్యానములతో నిండియున్నది.

**व्यकरणांश:**

सूर्यातप - सूर्य + आतप - सवर्ण दीर्घ सन्धि:

सस्यावलि - सस्य + आवलि - सवर्ण दीर्घ सन्धि:

प्रणञ्चितापूर्ण - प्रपञ्चित + आपूर्ण - सवर्ण दीर्घ सन्धि:

शीतोष्ण - शीत + उष्ण - गुण सन्धि:

23. **श्रीरामचन्द्राभिमत: प्रकामं कूष्माण्ड - पङ्कत्यावलिह - सूनराशि: ।**
**रसार्द्र - पूर्णामलकैर्लसन्त: रामाधराभै: बदरी - फलैश्च ॥**

(శ్రీరామ చన్ద్రా భిమత: ప్రకామం కూష్మాణ్డ పంక్త్యావలి సూనరాశి:
రసార్ద్ర పూర్ణామల కైర్లసన్త: రామాధరాభై: బదరీఫలైశ్చ)

**अर्थ:**ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| श्रीरामचन्द्रभिमत: | = | శ్రీరాముని అభిమతమైన |
| प्रकामम् | = | మిక్కిలి |
| कूष्माण्ड पङ्कत्यावलि | | |
| सूनराशि: | = | మంచు గుమ్మడిపూల వరుసలతో |
| रसार्दपूर्ण आमलकै: | = | దయఅనెడి రసముతో నిండిన ఉసిరిక కాయలతోను |
| रामाधराभै: | = | రాముని అధరమువలె ప్రకాశించునట్టి |
| बदरी फलैश्च | = | రేగు పళ్ళతోను |
| लसन्त:= | | ప్రకాశించుచున్నది |

**भाव:** భావము: శ్రీరామచంద్రుని అభిమతము వంటి మంచి గుమ్మడి పూల వరుసలతో దయారసము వంటి రసముతో నిండి ఉసిరిక కాయలతోను రాముని అధరము వలె ఎర్రగా ప్రకాశించుచూ రేగుపళ్ళతో హేమంతకాలము ప్రకాశించుచున్నది.

**व्यकरणांश:**

रामचन्दाभिमत: - रामचन्द्र + अभिमत: - सवर्ण दीर्घ सनधि:

पडक्ल्यावलि - पडक्ति = आवलि - यणदेश सन्धि:

**समास:**

रामचन्द्राभिमत: - रामचन्द्रस्य अभिमत: - षष्ठी तत्पुरूष समास:

बदरीफलानि - बदरी इति फलनि - सम्भावन पूर्वपद कर्मदारय

24. **सर्वत्र देशे च जलाशयेषु नीहार - रूपेण विनिर्गतोऽसौ ।**
**यशोधरा - शोक - कृपीटयोने: विनिर्गतो धूमइवावभासे ॥**

(సర్వత్ర దేశే చ జలాశయేషు నీహార-రూపేణ వినిర్గతోసౌ
యశోధరా-శోక-కృపీటయోనేః వినిర్గతో ధూమఇవావభాసే)

**अर्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| देशे सर्वत्र | = | ప్రపంచమంతట |
| जलाशयेषु च | = | జలాశయముల యందును |
| नीहार रूपेण | = | మంచురూపములో |
| विनिर्गत: | = | వచ్చిన |
| असौ | = | ఈ హేమంతము |
| यशोधरा शोक कृपीटयाने: | = | యశోధర యొక్క గుప్తము అనెడి అగ్నినుండి |
| विनिर्गत: | = | బయటపడిన |
| धूम इव | = | ధూమమువలె |
| अवभासे | = | ప్రకాశించెను |

**भाव:** భావము: దేశజలాశయములయందు కూడా మంచు రూపముతో నిండిన ఈ హేమంతుడు యశోధర శోకమనెడి అగ్నిలోనుడి బయ్యటికి వచ్చిన పొగవలె ప్రకాశించుచున్నది

**व्याकरणांश**

धूम इव - धूम: + इव - विसर्ग सन्धि:

विनिर्गतोऽसौ - विनिर्गत: + असौ - विसर्ग सन्धिः

**शिशिरर्तु:** శిశిరఋుతువు

25. **शनैः शनैश्चाशिशिरप्रभुत्वं ततान लोके पटुशीतदृष्ट्या ।**
**जडत्वमापाद्य जडप्रपञ्चे स जाडयभावं वितनोति नूनम् ॥**

శనైఃశనైశ్చా శిశిర ప్రభుత్వం తతాన లోకే పటుశీత దృష్ట్యా
జడత్వ మాపాద్యజడప్రపంచేశ జాద్య భావం వితనోతి నూనమ్)

**अर्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| शनै: शनै: च | = | మెల్లమెల్లగా |
| लोके | = | లోకమునందు |
| शिशिर प्रभुत्वम् | = | శిశిరము అనే ప్రభుత్వము |
| आततान | = | వ్యాప్తిని చెందెను |
| पटुशीतदृष्टया | = | గొప్పదైన చలిగాలిచే |

| | | |
|---|---|---|
| जडप्रपञ्चे | = | ఈ జడమైన లోకములో |
| जाड्यभावं | = | జడభావమును (మందగొండితనము) |
| आपाद्य | = | ఆపాదింప చేసి |
| जडत्वम् | = | బద్ధకమును |
| नूनम् | = | నిశ్చయముగా |
| वितनोति | = | కలిగింపచేయుచున్నది |

**भाव:** భావము: మెల్లమెల్లగా ఈ లోకమునందు శిశిర ప్రభుత్వము వ్యాపించినది. గొప్ప చలిగాలితో ఈ ప్రపంచమున బద్ధకమును పెంచి ఈ జనమును బద్ధకస్తులుగా మార్చుచున్నది

26. **शैत्यानिल प्रभाव दीर्णदेह: शिव ! शिवाया हि समस्तलोकम् ।**
**रक्षस्व जाड्यादिति लोकजीवा: प्रियस्तवैर्जागरयन्ति देवम् ॥**

(శైత్యానిల ప్రాభవ దీర్ణదేహః శివ! శివాయా హి సమస్త లోకమ్
రక్షస్వ జాడ్యాదితి లోకజీవాః ప్రియస్త వైర్జాగరయన్తి దేవమ్)

**अर्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| शिव शिव | = | ఓ సదాశివ |
| आयाहि | = | రావయ్యా |
| शैत्य + अनिलप्रभावदीर्णदेहम् | = | చలిగాలులతో పగిలిన దేహము గలిగిన |
| समस्त लोकं | = | ఈ లోకమంతటిని |
| जाडयात् | = | చలిగాలినుండి |
| रक्षस्व | = | కాపాడుము |
| इति | = | ఈ విధముగ |
| लोकजीवा: | = | లోకమునందలి ప్రాణులు |
| देवम् | = | పరమాత్మను |
| प्रियस्तवै: | = | ప్రియమైన స్తోత్రములతో |
| जागरयन्ति | = | మేల్కొల్పుచున్నారు |

**भाव:** భావము: ఓ సదాశివా! ఇటు రావయ్యా! చలిగాలులతో పగిలిన శరీరము కలిగిన ఈ ప్రాణులను రక్షింపుము. ఈ లోకమునందలి జీవులు భగవంతుని ప్రియమైన స్తోత్రములతో స్తుతించుచూ జాగరూకులు అగుచున్నారు

**व्याकरण**

शैत्यानिल – शैत्य + अनिल – सवर्ण दीर्घ सन्धि:

शिवायाहि – शिव + आयाहि – सवर्ण दीर्घ सन्धि:

27. **लोक: समस्तो विकृतिं समाप्य वार्धक्य चिह्नोऽपि परिष्वजन्ती ।**
**पत्राम्बरा निर्गत देहयष्टि: विराजते कान्ति विहीन जीव: ॥**

(లోకః సమస్తో వికృతిం సమాప్య వార్ధక్య చిహ్నోఽపి పరిష్వజన్తీ
పత్రామ్బరా నిర్గత దేహయష్టిః విరాజతే కాన్తి విహీన జీవః)

**अर्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| समस्त: लोक: | = | ఈ లోకము అంతా |
| विकृतिम् | = | వికృతిని |
| समाप्य | = | పొంది |
| वार्धक्यचिन्ह्नोनि + अपि | = | ముసలితనమునకు గుర్తులైన వానిని |
| परिष्वजन्ती | = | పొందుచున్నదై |
| पत्र + अम्बरा निर्गत देहयष्टि: | = | ఆకులు రాలగా మిగిలిన వృక్షమువంటి శరీరముతో కన్పించుచున్న |
| कान्ति विहीन जीव: | = | కాంతిని పోగొట్టుకొనిన జీవలోకము |
| विराजते | = | ప్రకాశించుచున్నది |

భావము: ఈ లోకము సమస్తము భావవికారములను పొంది ముసలితనమునకు గుర్తులైన వణుకుట, తలనెఱయుట, నడుము వంగుట మొదలగు వానిని పొంది ఆకులు రాలిన వృక్షములాగా శరీరము మాత్రమే మిగిలి కాంతివిహీనుడై ఉన్నట్లుగా ఈ శిశిర లోకము ప్రకాశించుచున్నది.

**व्याकरणांश:**

वार्धक्यचिन्होऽपि – वार्धक्यचिन्ह: + अपि – विसर्ग सन्धि:

28. **दृष्ट्वा तदीयं पटुशोच्यभावं विमुञ्चयन् बाष्पमिवावधुन्वन्।**
**स्वकीयपत्राणि दिवानिशं च अन्तर्गतं क्रन्दति शीकृतै: स: ॥**

(దృష్ట్వా తదీయం పటు శోచ్యభావం విముఞ్చయన్ బాష్పమివావధున్వన్
స్వకీయపత్రాణి దివానిశం చ అన్తర్గతం క్రన్దతి శీత్కృతైఃసః)

**अर्थ:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| तर्दीयम्= | | ఆమెయొక్క |
| पटु शोच्यभावम् | = | గొప్పదైన దీనస్థితిని |
| दृष्ट्वा | = | చూచి |
| अवधुन्वन | = | వణికిపోవుచు |
| बाष्पम् इव | = | కన్నీటి బిందువువలె |
| स्वकीयपत्राणि | = | తనవియైన ఆకులను |
| विमुञ्चयन् | = | విడిచి పెట్టుచూ |
| शीकृतै:= | | శ్, శ్ అని నిట్టూర్పులు విడుచుచూ |
| दिवानिशम् | = | రాత్రింబవళ్ళు |
| अन्तर्गतम् | = | తనలోతాను |
| क्रन्दति च | = | దుఃఖించుచుండెను |

**भाव:** భావము: ఆ యశోధర యొక్క గొప్పదైన దీనస్థితిని చూచి శిశిరఋుతువు వణికిపోవుచూ కన్నీటి బిందువులవలె ఆకులను రాల్చుచూ నిట్టూర్పులను విడచుచూ పగలు రాత్రి కూడా తనలో తాను దఃఖించుచుండెను.

29. समागतं पूजित कामदेवं वसन्त बन्धुं शिशिर: प्रवीक्ष्य।
शनै: शनैर्नग्नशरीर - रोगै: तिरोगतिं प्राप विभिन्नुचित्त: ॥

(సమాగతం పూజితి కామదేవం వసన్త బన్ధుం శిశిర: ప్రవీక్ష్య
శనై: శనైర్నగ్నశరీర రోగై: తిరోగతిం ప్రాప విభిన్న చిత్త:)

**भाव:** ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| समागतम् | = | సమీపించిన |
| वसन्तबन्धम् | = | వసంతుని బంధవైన |
| पूजितकामदेवम् | = | పూజింపదగిన మన్మథుని |
| प्रवीक्ष्य | = | చూచి |
| शिशिर: | = | శిశిర ఋతువు |
| विभिन्न चित्त: | = | కంగారుపడిన మనస్సు గలదై |
| नग्नशरीर रोगै: | = | నగ్నమనెడు శరీర రోగముతో |
| शंनै: + शनै: | = | మెల్లమెల్లగా |
| तिरोगतिं प्राप | = | వెనుతిరిగి పోయెను |

**भाव:** భావము: సమీపించిన వసంతుని బంధువైన మన్మధుని చూచి వ్యాకులము చెందిన శిశిరఋతువు నగ్నమనెడు శరీరరోగంతో నెమ్మదిగా వెనుకకు తిరిగి పోయెను.

**विशेषांश:** శిశిర ఋతువు చివరలో మరనోత్సవము జరుపుకొనుట సాంప్రదాయము. ఈ మదనోత్సవము వసంతుని రాకకు చిహ్నము.

**समास:**

वसन्त बन्धु: - वसन्तस्य बन्धु: - षष्ठी तत्पुरूष

विभिन्न चित्त: - विभिन्नम चित्तम यस्य स: - बहुव्रीहि:

## 1-6-4- ప్రశ్నలు - సమాధానములు

1. **पाठ्यभाग नु सृप्म षड्ऋतून् विवृणुत ?**

పాఠ్యభాగము ననుసరించి ఆరు ఋతువులను వివరింపుము? **( अथवा )** లేక

**ऋतुघोषणामधिकृत्य संग्रहेण लिखत ?** ఋతుఘోషణను ఉద్దేశించి సంగ్రహముగా వ్రాయుము?

కవి పరిచయం: ఋతుఘోషణమను ప్రస్తుత పాఠ్యభాగము గీర్వాణాంధ్ర భాషా ప్రవీణులైన శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ చే రచింపబడిన (యశోధరా) ''यशोधरा'' అను మహాకావ్యములోని 17 వ సర్గనుండి గ్రహింపబడినది. ఇతనికి ''महाकवि, गीर्वाणगेय कविमण्डल चक्रवर्ती'''' श्री कलापूर्ण''మొదలగు బిరుదములుగలవు. శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ అఖిల భారతీయ కాళిదాస పురస్కారము చేత సాహిత్య అకాడమి పురస్కారము చేత సన్మానింపబడిరి.

**रचना विशेष:** ( రచనలు ) : శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ లలిత గీతాలహరి, జానపద నృత్యమంజరి, శ్రీమత్ ప్రతాపరాణాయనమ్, అక్షయ గీత రామాయణము, సౌందర్య మీమాంస, పరీక్షిన్నాటక చక్రమ్, కాలాయతస్మైనమ: అను రచనలను గావించెను.

**यशोधरा:** (యశోధరా) ఇందు 20 సర్గలు గలవు. గౌతమబుద్ధుని ఎడబాటును పొందిన అతని భార్య యశోధర కథ ఇందు వర్ణింపబడినది. హిందీ భాషలో మన రాష్ట్రకవి మైథిలీ శరణగుప్త మహాదయునిచే రచింపబడిన "యశోధరా" అను పేరుగల ఖండకావ్యమే, ఈ సంస్కృత "यशोधरा" అను కావ్యరచనకు ప్రేరణ అని చెప్పవచ్చును. ఇది ఒక కరుణరసప్రధానమైన కావ్యము. ఈ కావ్యములో ప్రసాదమాధుర్యమను గుణములు ఎక్కువగా కావ్యమంతటా నాట్యము చేయుచున్నవి. వర్ణనా శైలి, పదముల అల్లిక అలంకార ప్రయోగము విషయమునకు తగిన వాక్యముల ప్రవాహము ఈ కావ్యమునందు గల విశిష్టత.

**वसन्तर्तु:** (వసంత ఋతువు)

వసంత ఋతువులో స్వేచ్ఛగా వీచుగాలి నిర్మలమై, అందమైన తీగెలను, చెట్లను, కొమ్మలను ప్రకాశింపజేయుచూ, శిశిర ఋతువులో నిస్సారము గావించబడిన, జీవులన్నిటిలో నూతనమైన ఉత్తేజమును నింపుచూ నిత్యమూ ప్రాణికోటిని చైతన్యవంతునిగా చేయుచున్నది.

మామిడి చిగురును ఎక్కువగా తిని మదించిన గండుకోయిల తన శ్రావ్యమైన కంఠముతో సౌందర్యవంతుడౌన మన్మథుని గురించి వసంతరాగములో గానము చేయుచున్నది.

"मत्तं परं कूजन्ति मञ्जुरागं वसन्त रागेण मनोजमूर्तिम्"

ఈ లోకము నందు జనులు చింతచిగురులో వండిన పప్పునే తినుటలో, వెన్నకాచిన నెయ్యితో కొత్తిమీరతో కూడిన భోజనము చేయుట యందు మనస్సు పడుచున్నారు.

ఝుమ్మని తుమ్మెదలు చేయు శబ్దములతో మనస్సును రంజింపజేయు పద్మముల నుండి వెలువడు సువాసనలతో, అనేక రకముల పక్షుల గుంపుతో ప్రకాశించు సరస్సులు సర్వసుఖములు అందించుచున్నవి.

వసంతకాల శోభచే చెట్లు మరియూ తీగెలు బాగుగా చిగురించినవై మత్తెక్కిన తుమ్మెదల రొదలతో సంతోషమును వ్యక్తపరుస్తూ పండ్లలోపల చేవగలగినవై ప్రకాశించుచున్నవి. నూతన సంవత్సరమున వసంతకాల ప్రారంభమున మంచి కోరికలతో నిండిన, మంచి భావములు గల మనస్సులతో జనులు చింతపండు, మామిడి, వేపపువ్వులతో చేసిన పచ్చడి మొదలగు వాటిని రుచి చూస్తూ సుఖమును పొందుచున్నారు. నిత్యమూ కోరికతో నిండిన మనస్సుగల వసంతకాల స్వరూపుడు భర్త ఎడబాటుచే హద్దులు లేని భావములను అణచుకొనిన యశోధరను చూచి ఎంత మాత్రమూ ప్రకాశించుటలేదు.

**ग्रीष्मर्तु:** (గ్రీష్మఋతువు)

గ్రీష్మఋతువులో సమస్త జీవరాశుల ప్రాణవాయువును తపింపజేయుచూ, గొప్పదైన నిరంతర వాయువుల ఉధృతిచే భయంకరమై మండు సూర్యుని వేడిచే మండింపబడి ప్రపంచపులోపల భాగమంతయూ వెచ్చగా చేయబడినది. వేసవికాలములోని ఎండలో ప్రచండభానుని కిరణములతో వేగముగా పగులగొట్టబడిన జిల్లేడుకాయల పొట్టలోని దూదిపింజలు గాలి వేగముతో వెదజల్లబడి దట్టముగా ఆకాశములో వ్యాపించెను.

"वातूलपुन्जै: निभृतं च शून्ये"

సూర్యుని వేడిచే తాపము నొందిన గేదెలు అప్పుడప్పుడు కొమ్ములనే గడ్డపారలతో నేలను త్రవ్వుచూ నీరు తక్కువగల చిన్నచిన్న గుంటలలో సగము శరీరము మాత్రమే మునగగా పరుండినవి. ఈ భూమిపై నివసించువారి ఘోరకృత్యములకు సాక్షియైన సూర్యుడు సహనమును కోల్పోవుటచే మిక్కిలి ఎండవేడియను ఆకారమును ధరించి కోపముతో నిండిన తన భయంకర ప్రతాపమును చూపుచుండెను.

**वर्षर्तु:** (వర్షఋతువు)

దట్టమైన మబ్బులు గలదై, మెరుపు తీగెలచే లోకమునకు మార్గము చూపుచూ, నిత్యము వేదమును పఠించు వారిలా అరుచు కప్పలతో కీర్తింపబడుచూ వర్షాకాలము ప్రాణులసమూహము వైపు చూచుచుండెను

"निरन्तर दर्दुर वेदपाठकै: संकीर्तितो पश्यति जीवलोकम्"

నిరంతరము మనస్సులో ఏర్పడు భావ వికారములతో, నెమళ్ళ నాట్యముచే మనసులను పరిశుద్ధము గావించుచూ, చినుకులచే అలంకరింపబడుచూ, తుంపరులతో కూడిన నీరు మొలకలకు కారణమగుచూ సంపదల సమూహములచే ప్రకాశించుచున్నది. మొగలి పూవుల సుగంధమును వెదజల్లు పుప్పొడితో, తుమ్మెదలరొదవలె మనోహరమైన ధ్వని గలిగి, ఎక్కువగా కురువుటచే ఏర్పడిన చిగురులతో

ప్రకాశించుచూ, తామరాకులపై అంటుకొని యున్న వర్షపు చినుకులతో వర్షాకాలము ప్రారంభమైనది. వర్షముచే ఏర్పడిన మబ్బులు క్రమ్ముటచే మార్గములు చీకటిగా ఉండుట యశోధరకు చెడు రోజులు వచ్చెనను భావమునకు ఆకారము దాల్చినట్లు ఉండెను. ప్రవాహము వలె కురియు వానధారలతో దట్టమైన అడవి చీకటి లో ఆకాశము, భూమి కలసిపోయినట్లుండెను.

''ऐकीकृतं भाति घनान्धकारे धारा प्रवाहै: गगनं च भूमि:''

**शरदृतु: (శరదృతువు)**

కార్తీకమాసములోని మబ్బుల సమూహము చేత ప్రసన్నతతో కూడిన చంద్ర కిరణముల సమూహముల చేత, వెలుగులు విరజిమ్ము కిరణముల వలన సౌందర్యము పొందిన శరీరములతో, వంకరగా నున్న చంద్రబింబము (నెలవంక) తో స్వచ్ఛమైన నక్షత్రాలే అలంకారములుగా శోభిల్లుచుండెను. సముద్రములోని అలలు చేత పవిత్ర శరీరముగల, కార్తీక మాసపురాత్రుల యందు నిండు చంద్రునితో కూడిన, కలువల దండను ధరించి పద్మమువలెయ ప్రకాశించుచున్న జ్ఞానముచే స్వచ్ఛమైన వర్ణములతో శోభించి శారదాదేవి (సరస్వతి)వలె శరదృతువు ప్రకాశించుచున్నది. శివుడు, హిమవంతుడు, నారదునివలెనున్న మొల్లలు చంద్రుడు హంసల కాంతితో ప్రకాశించుచున్న ఆదిశేషుడు మల్లెపూలు శంఖము వంటి తెల్లనైన రంగుగల ఆ శరత్కారము కామధేనువు వలె పవిత్రమైనది.

''शेषेन्द्र, मल्लीसुम शङ्खवर्णा सा शारदा कामदुह्यमला हि''

స్వచ్ఛమైన శరీరముతో ప్రకాశించుచున్న యశోధర పోలికను అనుసరించుచున్న బాలచంద్రుని దిశగా పరిభ్రమించుచున్న గౌతముని మనోభావాలతో శరత్కాలము నిర్మలముగా ప్రకాశించుచున్నది.

**हेमन्तर्तु: (హేమంత ఋతువు)**

శరత్కాలము గడిచి పోయి హేమంత ఋతువు సమీపించెను. మంచుతో నిండిన, పచ్చని చేలతో కూడి ఈ హేమంత ఋతువు జీవులకు జీవనము కలుగజేయుచూ ప్రకాశించుచున్నది. సంధ్యాకాలపు లేత ఎరుపు రంగు కలిగి లోకమంతా ఆవరించి ఉండగా మనోహరమైన పంటపొలములతో కూడి, "అంబా" అని అరుచు ఆవుల సమూహములతో, అనేక రకములైన ధాన్యములతో నిండినదై హేమంత ఋతువు ప్రకాశించుచుండెను. శ్రీరామచంద్రునికి ఇష్టమైన అధికమైన గుమ్మడిపూల వరుసలతోన ఊట గలిగిన ఉసిరికాయలతో, అందమైన స్త్రీ పెదవులను పోలిన రేగు పండ్లతో హేమంత ఋతువు ప్రకాశించెను. దేశమంతటా జలాశయముల యందు మంచురూపములో బహిర్గతమైన హేమంతము యశోధర శోకమనెడు అగ్నినుండి వెలువడిన పొగవలె ప్రకాశించెను.

''यशोधरा शोके कृपीटयोने: विनिर्गतो धूम इवावभासे''

**शिशिरर्तु: (శిశిర ఋతువు)**

శిశిర ఋతువు తన చల్లని చూపుతో లోకమంతయూ మెలమెల్లగా వ్యాపించుచూ, తన అధికారమును విస్తరించుచూ, చలి వలన ప్రాణులు ఉత్సాహముగా కదలలేని స్థితిని కలిగించుచూ, జడత్తమును వ్యాపింపజేయుచున్నది. చలిగాలిచే పగిలిన శరీర భాగములు గల జనులందరినీ చలి ప్రభావము చే వచ్చిన జడత్వము నుండి రక్షించి చైతన్యవంతులుగా చేయమని సమస్త ప్రాణులు ప్రియమైన స్తోత్రములచే "శివనాయని" దేవుని మేలుకొలుపు చున్నారు.

శిశిర ఋతువునందు లోకమంతయూ మార్పును పొంది, ముసలి ఛాయలను కలిగి ఉన్నప్పటికీ కౌగలించుకొనుచున్నదై ఆకులనెడు వస్త్రముల నుండి బయటపడిన శరీరములు గలిగిన కాంతిలేని జీవమును కలిగినదై ప్రకాశించుచున్నది.

''विराजते कान्ति विहीन जीव:''

ప్రకృతియొక్క విచారించదడిన పరిస్థితిని చూచి కన్నీటిని కార్చుచున్నట్లు, తన ఆకులను రాల్చుచూ శిశిర ఋతువు రాత్రి పగలు నిట్టూర్పులతో లోలోపల దుఃఖించుచున్నది. మన్మధుని పూజించి వచ్చిన వసంతుడను సోదరునికి స్వాగతమును పలుకుచూ నగ్న శరీరమును

కలిగి యుండుట అను రోగముతో శిశిరము నెమ్మదిగా వెనుకకు మరలెను. అరుగా వసంతకాలములో చెట్లు నగ్నత్వమును వదలి తిరిగి చిగురించి నూతనత్వమును పొందును.

ఈ విధముగా ఓగేటి పరీక్షిత్ శర్మగారు ఆరు ఋతువులను వర్ణించెను.

## 1-6-5 सन्दर्भ वाक्यानि : సందర్భ వాక్యములు

1. **करोति सत्वं ननु चेतनं सदा ।**

**कवि परिचय:** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన "यशोधरा" కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన "ऋतुघोषण" అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भ:** (సందర్భము) : వసంత ఋతువును వర్ణించుచూ కవి ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थ:** (వాక్యార్థము) నిశ్చయముగా జీవులకు చైతన్యము కలిగించునది కదా ! అని వాక్యార్థము.

**भाव:** (భావము) నిర్మలముగా వీచుచున్న వసంతవాయువు, లతలు వృక్షాలతో సమానమైన మనోహరాకృతిని పొంది సమస్త జీవకోటి యొక్క జీవనసారమును తనలో నింపుకొని జీవులకు చైతన్యము కలిగించుచున్నది గదా ! అని భావము.

2. **भवन्ति नूनं मधुमासशोभिता: ।**

**कवि परिचय:** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన "यशोधरा" కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన "ऋतुघोषण" అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भ:** (సందర్భము) : కవి వసంత ఋతువును వర్ణించుచూ ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थ:** (వాక్యార్థము) వసంత కాలపు శోభను పొందుచున్నవి కదా ! అని వాక్యార్థం.

**भाव:** (భావము) పుష్పించిన పూవులతోను, ఝుంకారము చేయు తుమ్మెదలతోనూ పండి, పరిపక్వమైన ఫలములతోనూ నిండిన లతలు, వృక్షములు ఈ వసంతకాలము నందు శోభించుచున్నది.

3. **बभूव सर्वं ग्लपितान्तरालकम् ।**

**कवि परिचय:** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన "यशोधरा" కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన "ऋतुघोषण" అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भ:** (సందర్భము) : గ్రీష్మ ఋతువును కవి పలురకాలుగా వర్ణించుచూ ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थ:** (వాక్యార్థము) లోకమంతయునూ శుష్కించిపోయినది అగుచుండెను.

**भाव:** (భావము) భీకరముగా వీచు గ్రీష్మవాయువు జీవుల యొక్క ప్రాణవాయువులను హరించుచున్నది. జగమునంతటినీ అధికమైన సూర్యతాపముచే తపింపజేయుచున్నది. అందరి శరీరములను శుష్కింపజేయుచున్నది.

4. **आस्वदयन्त: सुखमाप्नुवन्ति ।**

**कवि परिचय:** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన "यशोधरा" కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన "ऋतुघोषण" అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भ:** (సందర్భము) : వసంత ఋతువును వర్ణించుచూ కవి ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थ:** (వాక్యార్థము) ఆస్వాదించుచూ సుఖమును పొందుచుండిరి.

**भाव:** (భావము) వసంత ఋతువులో ప్రవేశించిన క్రొత్త సంవత్సరమున జనులు కోరికలతో నిండిన మనస్సులు కలవారై చింతపండు, మామిడి, వేపపూవు కలిపిన పచ్చడిని తిని దాని రుచులను ఆస్వాదించుచూ, సుఖమును పొందుచుండిరి.

1. **स्वपन्ति तृप्ता द्युमणीर्वितप्ता: ।**

**कवि परिचय:** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన "यशोधरा" కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన "ऋतुघोषण" అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भः** (సందర్భము) : కవి గ్రీష్మ ఋతువును వర్ణించుచూ ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थः** (వాక్యార్థము) సూర్యుని వేడికి శుష్కించి పోవుచున్న జీవులు సేదతీరుచున్నవి.

**भावः** (భావము) గ్రీష్మ ఋతువులోని ఎండను భరింపలేని అడవి దున్నలు సగము నీటితో మిగిలియున్న చెఱువుల యందు తమ శరీరములను ముంచి సేదతీరుచున్నవి.

6. **संकीर्तितो पश्यति जीवलोकम्**

**कवि परिचयः** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన ''यशोधरा'' కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన ''ऋतुघोषण'' అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भः** (సందర్భము) : కవి వర్షఋతువును వర్ణించుచూ ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थः** (వాక్యార్థము) వర్షఋతువు లోకమును వీక్షించుచుండెను.

**भावः** (భావము) నల్లటి మేఘములతో కప్పబడిన వరుణుడు, మెరుపులు ఈ లోకమునకు మార్గము చూపించుచుండగా, కప్పలను వేదపండితులలు కీర్తించుచుండగా, వేగముగా ప్రయాణించుచూ ఈ లోకమును వీక్షించుచుండెను.

7. **सा शारदा कामदुहामला हि ।**

**कवि परिचयः** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన ''यशोधरा'' కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన ''ऋतुघोषण'' అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भः** (సందర్భము) : శరదృతువును వర్ణించుచూ కవి ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थः** (వాక్యార్థము) స్వచ్ఛమైన, నిర్మలమైన ఆ శరదృతువు (శారద) కోరిన కోర్కెలను తీర్చును గదా!

**भावः** (భావము) శివుడు, మంచు సమూహము, నారదుడు, మల్లె, చంద్రుడు, హంస, ఆదిశేషుడు, శంఖము వలె తెల్లనైన మరియు స్వచ్ఛమైన ఆ శారద వంటి శరదృతువు కోరిన కోరికలను తీర్చును గదా !

8. **विनिर्गतो धूम इवावभासे ।**

**कवि परिचयः** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన ''यशोधरा'' కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన ''ऋतुघोषण'' అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भः** (సందర్భము) : హేమంతఋతువును వర్ణించుచూ కవి ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थः** (వాక్యార్థము) వాయ్వుఇంచిన పొగవలె కనిపించుచుండెను.

**भावः** (భావము) హేమంత ఋతువులు లోకమునందంతటా జలాశయముల యందు కూడా వ్యాపించిన మంచు సమూహము, యశోధర విరహమనెడి అగ్నినుండి పుట్టిన పొగవలె కనిపించుచుచుండెను.

9. **प्रियस्तवैर्जागरयन्ति देवम् ।**

**कवि परिचयः** (కవిపరిచయము) ఈ వాక్యము శ్రీ ఓగేటి పరీక్షిత్ శర్మ గారు రచించిన ''यशोधरा'' కావ్యములోని, 17వ సర్గ నుండి గ్రహింపబడిన ''ऋतुघोषण'' అనెడి పాఠ్యభాగము లోనిది.

**सन्दर्भः** (సందర్భము) : కవి శిశిర ఋతువును వర్ణించు సందర్భములో ఈ వాక్యమును పలికెను.

**वाक्यार्थः** (వాక్యార్థము) ప్రియములైన స్తవములతో జనులు దేవుని మేల్కొలుపుచుండిరి. (జనులు మేల్కొనుచుండిరి)

**भावः** (భావము) "ఓ పరమశివుడా! రమ్ము. శీతబాధచే పగిలిన శరీరములు కలిగిన ఈ జనులను చలిగాలి నుండి రక్షింపుము" అని దేవుని స్తుతించుచూ జనులందరూ రాత్రి సమయములందు మేల్కొనుచుండిరి.

ఉపయుక్త గ్రంథములు

1. "యశోధరా" సంస్కృత కావ్యం
2. డిగ్రీ ప్రథమ సంవత్సర పాఠ్య గ్రంథం

రచయిత :

సి.హెచ్. శ్రీరామమూర్తి

అధ్యాపకులు, సంస్కృతవిభాగం

హిందూ కళాశాల, గుంటూరు

# गद्यभागः (గద్యభాగం)

# द्विजोपकृतिः

## కవి : మహాకవి దండి

## విషయసూచిక


| | |
|---|---|
| 2-7-0 | పాఠ్యపరిచయం |
| 2-7-1 | అర్థ తాత్పర్యములు |
| 2-7-2 | వ్యాసరూప ప్రశ్నలు - సమాధానములు |
| 2-7-3 | సందర్భ వాక్యములు |
| 2-7-4 | వ్యాకరణాంశములు |


### 2 -7-0 పాఠ్య పరిచయం

దండి జీవన వృత్తాంతం గురించి ఇంతవరకు తెలియదు. అయినప్పటికీ అవంతీ సుందరి కథ అను గ్రంథములో దండి జీవన వృత్తాంతము కొంచెము వివరముగా లభించుచున్నవి. దానిని అనుసరించి దండి మహా కవి విద్వద్వరేణ్యుడగు దామోదరుని మునిమనుమడు. ఈ దామోదరుడు భారవి మహా కవి అని కొందరు అభిప్రాయపడగా, మరికొందరు భారవి ఆంతరంగిక స్నేహితుడని చెప్పుచున్నారు. దామోదరుని కుమారుడు మనోరధుడు అతనికి నలుగురు కుమారులు. వారిలో చిన్నవాడైన వీరదత్తుడు గొప్ప దార్శనికుడు. అతనికి గౌరి యందు జన్మించిన వాడే దండి.కాంచీపురము అతని నివాస స్థానము. బాల్యములోనే ఇతని తల్లిదండ్రులు స్వర్గస్థులైనారు. దండ ధారి యగు ఈ దండి నైష్ఠిక బ్రహ్మచారిగా ఉండెడివాడు.

దండి కాల నిర్ణయ విషయమును అనేకమంది అనేక విధములుగా ప్రతిపాదించుచున్నారు. కొందరు ఈ దండిని బాణ భట్టుకంటే ముందు పుట్టినవాడని, మరికొందరు తరువాత పుట్టినవాడని అభాప్రాయపడుచున్నారు. కాని దండి కాల నిర్ణయ విషయంలో అందరికీ సమ్మతమైన నిర్ణయము లేదు. కొందరు దండి క్రీస్తు శకము 8వ శతాబ్దము వాడని, మరికొందరు 6వ శతాబ్దము వాడని భావించుచున్నారు. ఐనప్పటికీ విద్వద్వరేణ్యుడగు కాణే వంటి మహానుభావులుకూడా దండి 6వశతాబ్దమునకు చెందిన వాడుగనే చెప్పుచున్నారు. కానీ ఆచార్య బలదేవోపాధ్యాయుడు తాను రచించిన సంస్కృతసాహిత్య చరిత్రలో దండి 7వ శతాబ్దము చివరన గానీ, 8వ శతాబ్దము ప్రారంభములో కానీ జన్మించి ఉండవచ్చునని తమ అభిప్రాయమును వెలిబుచ్చినారు. కాని దండి మహా కవి 6వ శతాబ్దమునకు చెందినవాడను విషయము ఈ క్రింద వ్రాసిన కారణములు తెలియచేయుచున్నవి. దండి శైలి బాణుని శైలివలె క్లిష్టమైన సమాసములతో, వక్రోక్తి మొదలైన అలంకారములతో

లేదు. దండి శైలి సరళము, ప్రసాదగుణ సహితమై అలరారుచున్నది. ఒక వేళ దండి బాణుని తరువాతనే జన్మించినవాడైతే అతని శైలి కూడా బాణుని శైలితో ప్రభావితమై ఉండెడిది. ఆవిధముగా కొంచెముకూడా కనిపించుటలేదు .

దశ కుమార చరిత్రలోని భౌగోళిక వర్ణనలు, రాజనీతి చిత్రణము, మహారాజు హర్షవర్ధనుని కంటె ముందున్న స్థితిని సూచిస్తున్నది. అందువలన దండి కాలము 6వ శతాబ్దమే తప్పనిసరిగా అయి ఉండునని ఊహించవచ్చును. ఈ ప్రకారము దండి కాలము క్రీస్తు శకము 600 గానే బావించవలెను.

దండి కృతులుగా మూడు గ్రంథములు ప్రధానముగా ప్రకాశిస్తున్నాయి. అవి గద్యకావ్యమగు దశకుమారచరితము, అలంకార శాస్త్ర గ్రంథమగు కావ్య దర్శము ఛందశ్శాస్త్ర మగు ఛందోవిచితి. కనుకనే కవిరాజగు రాజశేఖరుడు “మూడు అగురలు, ముగ్గురు దేవతలు, మూడు వేదములు మూడు గుణములు మూడు దండి గ్రంథములు ఈ మూడు లోకములలో ప్రసిద్ధిగాంచినవి. అని పలికినాడు కాని మూడవగ్రంథమగు ఛందోవిచితి విషయములోనే విమర్శకులు విభేదిస్తున్నారు. కొందరు మృచ్ఛకటికం అను నాటకమును, మరికొందరు మల్లికా మురుతమను నాటకమును, ఇంకొందరు అవంతిసుందరీ కథను దండి మూడవ కృతిగా బావిస్తున్నారు.

## దండి శైలి

గద్య కవి బృందమునకు అలంకారప్రాయుడు, మహాప్రజ్ఞావంతుడు వశ్యవాక్కుకలవారిలో మొట్టమొదటివాడు, పండితులలో ఇంద్రుడు అయిన దండి మహాకవి సంస్కృత సాహిత్య మహాకాశములో సూర్యునివలే ప్రకాశించుచున్నాడు. లలిత పతవిన్యాసముతో, మదుర తర భావావేశముతో, ప్రసాదగుణముతో కూడిన ఇతని కావ్యములు కావ్యరసికుల మనస్సుకు ఆనందమును కలిగించుచున్నవి కనుకనే ఈ కవి గద్య కవులలో శ్రేష్ఠమైన కీర్తిని పొందినాడు. అందువల్లనే కవి అంటే దండి మహాకవే అను ప్రసిద్ధి లోకమున వచ్చినది. ఒక మహనీయుడు దండి విషయములో ఇట్లు ప్రశంసించినాడు. “భూ మండలమునకు అలంకారప్రాయుడు కవిసూర్యుడు అగు దండి మహాకవి కవితాకాశములో ఉదయించి ప్రకాశిస్తున్నాడు. అతని అర్థవంతమైన కవిత్వమును అమృతముతో సమానమైనదానిగా విద్వాంసులు భావించుచున్నారు.

## దశకుమార చరిత పరిచయం

దశకుమార చరిత్రము దండి రచించిన సుప్రసిద్ధ గద్య కావ్యము. అందుకే పూర్వపీఠిక, చరితమ్, ఉత్తర పీఠిక అను మూడు భాగములు, ఎనిమిది ఉచ్ఛ్వాసములు కలవు. ఇతని భాషా విధానమును ఉద్దేశించి కేవలము చరితము అను మధ్యభాగము మాత్రమే దండి వ్రాసినాడు. అని విమర్శకులు అభిప్రాయపడుచున్నారు. ఎందువల్లననగా మధ్యభాగమగు చరితమునకు సంబంధించిన భాష లలితపదవిన్యాసముతో, ప్రసాదగుణములతో కూడి ఉన్నది. పూర్వోత్తర పీఠికల భాషాభేదమును పరిశీలించిన అవి రెండు రండి రచించినవి కావు అని విమర్శకులు చెప్పుచున్నారు. కాని భాషాగతభేదాన్ని పురస్కరించుకొని ఆ విధముగా భావించుట తగదు. ఆమాత్రమునకే దశకుమారచరితమును అనేకమంది రచించినారు అని పలుకుటకూడ సమంజసము కాదు.

భావము: ఈ దశకుమార చరిత్రలో కవి పదిమంది కుమారుల దేశవిదేశటనానుభవములను, క్రియాకలాపములను, వివిధ పరాక్రమ విశేషములను మనస్సును ఆనందపరచు మనోహరశైలిలో లలితపదజాలముతో రచించినాడు ఈ గద్యకావ్యములో పూర్వపీఠికలో ద్వితీయోచ్ఛ్వాసము పాఠ్యభాగముగా స్వీకరింపబడినది.

### 2-7-1- అర్థ తాత్పర్యములు

अथैकदा वामदेव: सकलकलाकुशलेन कुसुमसायकसंशयितसौन्दर्येण कल्पितसौदर्येण साहसापहसित कुमारेण सुकुमारेण जयध्वजातपवरण कलशाभ्तिकरेण कुमार निकरेण परिवेष्टितं राजानमानतशिरसं समभिगम्य तेन तां कृतां परिचर्यामङ्गीकृत्य निजचरणकमलयुगलमिलन्मधु – करायमान काकपक्षं विदलिष्यमाणविपक्षं कुमार – चयं गाढमालिङ्य मितसत्यवाक्येन विहितीर

ప్రతి పదార్థము

| | | |
|---|---|---|
| अथ | = | తరువాత |
| एकदा | = | ఒకనాడు |
| वामदेव: | = | వామదేవుడు |
| सकलकलाकुशलेन | = | అన్నికళలలో సమర్థమైనది (నేర్పుగలిగినది) |
| कुसुमसायक | = | పువ్వులే బాణములుగా కలిగినవాడు అగు మన్మథునితో |
| संशयित | = | సమానమైన |
| सौन्दर्येण | = | =సౌందర్యము కలిగినది |
| कल्पित | = | కల్పించబడిన |
| सौन्दर्येण | = | సోదరభావము కలిగినది |
| साहस | = | పరాక్రమముతో |
| अपहसित | = | అపహసించబడిన |
| कुमारेण | = | కుమారస్వామి కలిగినది |
| सुकुमारेण | = | మృదువైన |
| जयध्वज | = | జయధ్వజము(జెండా) |
| आतपवारण | = | గొడుగు |
| कलश | = | కలశము, వీటితో |
| अङ्कत | = | కూడిన |
| करेण | = | చేతులు కలిగినది అగు |
| कुमार निकरेण | = | కుమార సమూహముతో |
| परिवेष्टित | = | చుట్టబడియున్నవాడు (కూడుకొనియున్నవాడు) |
| आनतशिरसं | = | వంచిన శిరస్సు కలిగినవాడు అగు |
| राजानं | = | రాజహంసుని |
| समभिगम्य | = | సమీపించి |
| तेन | = | ఆరాజ హంసునిచేత |
| कृतां | = | చేయబడిన |
| तां | = | ఆ |
| परिचर्यां | = | సేవను |
| अङ्गीकृत्य | = | స్వీకరించి |
| निज | = | తనయొక్క |
| चरणकमलयुगल | = | పాదపద్మముల జంటను |
| मिलन् | = | తాకుచున్న |

| | | |
|---|---|---|
| मधुकरायमान | = | తుమ్మెదలతో సమానమైన |
| काकपक्षं | = | ముంగురులు కలిగినది |
| विदलिष्यमाण | = | సంహరించబడుచున్న |
| विपक्षं | = | శత్రువులు కలిగినది అగు |
| कुमारचंय | = | కుమారసమూహమును |
| गाढं | = | గట్టిగా |
| आलिड्य | = | కౌగిలించుకొని |
| मित सत्यवाक्येन | = | పరిమితమైన సత్యావాక్యముతో |
| विहित | = | ఇవ్వబడిన |
| आशी: | = | ఆశీస్సులు కల వామదేవుడు |
| अभ्यभाषत | = | పలికెను |

భావము: తరువాత ఒకనాడు వామదేవుడు అన్నికళలలో ఆరితేరినవారు, మన్మథునితో సమానమైన (మన్మథుని మించిన) సౌందర్యము కలిగినవారు, కల్పించబడిన సోదరభావము కలిగినవారు, తమ పరాక్రమముతో కుమారస్వామిని పరిహసించువారు, జయధ్వజము, గొడుగు, కలశము వంటి పవిత్ర రేఖలతో కూడిన హస్తములు కలవారు అగు రాజకుమారులతో కూడి ఉన్న రాజహంసుని వద్దకు వెళ్ళెను. తన వద్దకు వచ్చిన వామదేవునకు శిరస్సు వంచి రాజహంసుడు నమస్కరించెను. అప్పుడు వామదేవుడు ఆ రాజహంసుడు చేసిన సేవలను స్వీకరించి తన పాదపద్మములను తాకుతున్న తుమ్మెదల వంటి ముంగురులు కలవారు, భవిష్యత్తులో శత్రువులను సంహరించగలవారు అగు ఆ రాజకుమారులను గట్టిగా కౌగలించుకొని పరిమితమైన సత్యావాక్యములతో ఆశీర్వదించి రాజహంసునితో ఇట్లు పలికెను.

भूवल्लभ ! भवदीयमनोरथफलमिव समृद्धलावण्यं तारुण्ययं नुतमित्रों भवपुत्रोऽनुभवति । सहचरसमेतस्य नूनमेतस्य दिगिवजयारम्भसमय एष: तदस्य सकलक्लेशसहस्य राजवाहनस्य दिग्विजयप्रयाणं क्रियतामिति।

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| भूवल्लभ | = | ఓ మహారాజా |
| भवदीय | = | నీ మనోరథఫలము వలె ఉన్నవాడు |
| मनोरथफलमिव | = | ప్రస్తుతించదగిన మిత్రులుగలవాడు అగు |
| नुतमित्र: | = | నీ కుమారుడగు రాజవాహనుడు |
| समृद्धला वण्यं | = | అద్భుత సౌందర్యమును |
| तारुण्यं | = | యౌవనమును |
| अनुभवति | = | అనుభవించుచున్నాడు |
| नूनं | = | నిశ్చయముగా |
| एष: | = | ఇది |
| सहचरसमेतस्य | = | సహచరులతో కూడిఉన్న |
| एतस्य: | = | ఇతని యొక్క (ఈ రాజవాహనుని యొక్క) |
| दिग्विजयारम्यसमय: | = | దిగ్విజయయాత్రను ప్రారంభించవలసిన సమయము |

| | | |
|---|---|---|
| तत् | = | అందువలన |
| सकलक्लेशसहस्य | = | సమస్త కష్టములను సహించ గలిగిన వాడు అగు |
| अस्य राजवाहनस्य | = | ఈ రాజ వాహనునకు |
| दिग्विजयप्रयाणं | = | దిగ్విజయ ప్రయాణము |
| क्रियाम् | = | ఏర్పాటు చేయబడుగాక |

భావము: ఓ మహారాజా! నీ మనోరథ ఫలితమా అన్నట్లున్నవాడు, ప్రస్తుతించదగిన మిత్రులు కల వాడగు నీ కుమారుడు రాజవాహనుడు సౌందర్యముతో కూడిన యౌవనమును అనుభవించుచున్నాడు. సహచరులతో కూడ ఉన్న ఇతడు (రాజవాహనుడు) దిగ్విజయ యాత్రను ప్రారంభించవలసిన సమయము ఇదియే. కనుక సమస్త క్లేశములను సహించగల ఇతనికి (ఈ రాజవాహనునకు) దిగ్విజయ ప్రయాణమును ఏర్పాటు చేయవలసినది.

कुमारा माराभिरामा रामद्यपौरुषा रुषा भस्मी – कृतारयो रयापहसितसमीरण रणाभियानेन – यानेन तेनाभ्युदयाशंसं राजनमकार्षुः । तत् साचिव्य – मितरेषां विधाय समुचितां बुद्धिमुपदिश्य शुभे मुहूर्ते सपरिवारं कुमारं विससर्ज ।

ప్రతి పదార్థము:

| | | |
|---|---|---|
| माराभिरामा | = | మన్మథుని వంటి సౌందర్యము కలిగిన వారు |
| रामाद्यपौरुषाः | = | రామాదులవంటి (పరశురామ, శ్రీరామ, బలరామాదులవంటి) పౌరుషము కలవారు |
| रुषा | = | క్రోధముతో |
| भस्मीकृत | = | భస్మముగా చేయబడిన |
| अरयः | = | శత్రువులు కలవారు |
| या | = | వేగముతో |
| अपहसित | = | ఎగతాళి చేయబడిన |
| समीरण | = | గాలి కలవారు అగు |
| कुमाराः | = | ఆ కుమారులు |
| रणाभियानेन | = | యుద్ధ ప్రయాణముతో సమానమైన |
| तेन | = | ఆ |
| यानेन | = | నడకతో |
| राजानं | = | రాజును, (రాజహంసుని) |
| शंसं | = | అభివృద్ధిని కోరెడువానినిగా |
| अकार्षुः | = | చేసిరి |
| तत् | = | అందువలన ఆ రాజహంసుడు |
| इतरेषां | = | ఇతర కుమారులకు |
| साचिव्यं | = | మంత్రిత్వమును |
| विधाय | = | విధించి |
| समुचितां | = | తగినటువంటి |
| बुद्धिं | = | బుద్ధిని (నీతిని) |

उपदिश्य = ఉపదేశించి

शुभे = శుభకరమైన

मुहूर्ते = ము

विजयाय = దిగ్విజయయాత్రకై హూర్తమునందు

सपरिवारं = పరివారముతో కూడిఉన్న

कुमार = కుమారుని (రాజవాహనుని)

विससर्ज = విడిచిపెట్టెను

భావము: మన్మథుని వంటి సౌందర్యము కలిగినవారు, రామాదుల వంటి పరాక్రమము కలిగినవారు, క్రోధముతో శత్రువుల భస్మము చేయగలవారు (చేయువారు) తమ వేగముతో గాలి ఎగతాళి చేయువారు, (వాయువేగమున కంటె మించిన వేగము కలవారు) అగు కుమారులు యుద్ధ ప్రయాణము వంటి నడకతో రాజహంసుని అభ్యుదయమును కోరెడివానిగా చేసిరి. అప్పుడు ఆ రాజహంసుడు ఇతరకుమారులను తన కుమారునకు మంత్రులుగా నియమించి, తగినటువంటి నీతి విషయములను ఉపదేశించి, ఒక శుభముహూర్తమున పరివారముతో కూడి ఉన్న తనకుమారుని దిగ్విజయ యాత్రకు పంపెను.

राजवाहनो ................................ पुरूषं ददर्श ।

ప్రతిపదార్థము:

राजवाहन: = రాజవాహనుడు

मङ्गलसूचकं = శుభమును సూచించినటువంటి

शुभशकुनं = మంచి శకునమును

विलोकयन् = చూస్తూ

कञ्चित् = ఒకానొక

देशं = దేశమును

अतिक्रम्य = దాటి

विन्ध्याटवीमध्यं = వింధ్యారణ్య మధ్య భాగమును

अविशत् = ప్రవేశించెను

तत्र = అక్కడ

किणाङ्कं = శరీరముపై ఽ యుధముల దెబ్బలవలన కలిగిన గాయముల గుర్తులు కలిగినవాడు

कालायसकर्कशकायं = ఇనుమువలె కఠినమైన (ధృఢమైన) శరీరము కలిగినవాడు

यज्ञोपवीतेन = యజ్ఞోపవీతముతో

अनुमेय = ఊహింపదగిన

विप्रभावं = బ్రాహ్మణత్వము కలిగినవాడు

व्यक्त = కనులకు భయంకరముగా కనపడుచున్నవాడు అగు

कमपि = ఒకానొక

पुरुषं = పురుషుని

ददर्श = చూచెను

భావము: రాజవాహనుడు మంగళమును సూచిస్తున్న శుభశకునాన్ని చూస్తూ ఒకానొక దేశమును దాటి వింధ్యారణ్యమున ప్రవేశించెను. అక్కడ శరీరముపై ఆయుధముల దెబ్బలవలన కలిగిన గాయముల గుర్తులతో, ఇనుమువంటి దృఢశరీరముతో, యజ్ఞోపవీతమును ధరించుటవలన బ్రాహ్మణుడని తెలియజేయబడుచూ, కిరాతుని వలె ఉన్న కఠురమైన ఒక పురుషుని చూచెను.

तेन विहितपूजनो ............................ कथय किमेतत् ?''

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| तेन | = | అతని చేత |
| विहितपूजन: | = | చేయబడిన పూజకలిగినవాడగు |
| राजवाहन: | = | రాజవాహనుడు |
| अभाषत | = | పలికెను |
| ननुमानव ! | = | ఓ మానవా! |
| जनसङ्गरहिते | = | జన సమూహములేని, (నరసంచారము లేని) |
| मृगहिते | = | క్రూరమృగములకు నిలయమైన |
| धोरप्रचारे | = | భయంకరమైన |
| कान्तारे | = | అరణ్యమునందు |
| विन्धयाटवीमध्ये | = | వింధ్యారణ్య మధ్యభాగమున |
| भवान् | = | నీవు |
| एकाकी | = | ఒంటరిగా |
| किमिति | = | ఎందుకని |
| निवसति | = | నివసించుచున్నావు? |
| भवत् | = | నీయొక్క |
| ंसोपनीतं | = | భుజముపై ఉన్న |
| यज्ञोपवीतं | = | యజ్ఞోపవీతము |
| भूसुरभावं | = | బ్రాహ్మణుడను విషయమును |
| द्योत यति | = | తెలియజేయుచున్నది |
| हेतिहतिभि: | = | ఆయుదముల గాయముల వలన ఏర్పడిన మచ్చలతో |
| किरातरीति | = | కిరాతుడన్న విధానమును |
| अनुमीयते | = | అనుమానించవలసివచ్చుచున్నది |
| किमेतत् | = | ఏమిటిది? |
| कथय | = | చెప్పవలసినది |
| इति | = | అని |
| अभाषत | = | పలికెను |

భావము: అతడు చేసిన సత్కారమును స్వీకరించిన రాజవాహనుడు "ఓ మానవా! జనసంచారము లేక క్రూర మృగములకు నిలయమై భయంకరమైన ఈ వింధ్యారణ్యములో నీవు ఒంటరిగా ఎందుకు నివసించుచున్నావు? నీ భుజముపై ఉన్న యజ్ఞోపవీతము బ్రాహ్మణత్వమును

సూచించుచుండగా నీ శరీరముపై ఆయుధముల దెబ్బలవలన కలిగిన మచ్చలు నీవు కిరాతకుడవను విషయమును తెలుపుచున్నవి. ఇక ఏమిటో చెప్పవలసినది అని తనకు కనిపించిన మానవునితో పలికెను.

**तेजोमयोऽयं मानुषमात्रपौरुषो ............................ मातङ्गो नामाहम् ।**

ప్రతి పదార్థము:

| | | |
|---|---|---|
| तेजोमय: | = | తేజస్స్వరూపుడగు |
| अयं | = | ఇతడు |
| मानुषमात्रपौरुष | = | మానవ మాత్రుడైన పురుషుడు |
| नूनं | = | నిశ్చయముగా |
| न भवति | = | కాదు |
| इति | = | అని |
| मत्वा | = | తలచి |
| सपुरुष: | = | ఆ పురుషుడు |
| तद्वभस्यमुखात् | = | ఆరాజవాహనుని మిత్రులవలన |
| नामजनने | = | పేరు పుట్టుకలను |
| विज्ञाय | = | తెలుసుకొని |
| तस्मै | = | అతని కొరకు (ఆ రాజవాహనుని |
| निजवृत्तान्तं | = | తన వృత్తాంతమును |
| अकयथत् | = | చెప్పెను |
| राजन्दन | = | రాజకుమారా! |
| अस्यां | = | ఈ |
| अटव्यां | = | అరణ్యమునందు |
| केचित् | = | కొందరు |
| वेदादिविद्याभ्यासं | = | వేదము మొదలుగాగల విద్యాభ్యాసమును |
| अपहाय | = | తొలగించి ,మానివేసి |
| निजकुलाचारं | = | తమ వంశాచారమును |
| दूशीकृत्य | = | దూరముగా చేసుకొని |
| सत्यशैचादिधर्मव्रतं | = | సత్యము, శౌచము మొదలుగా గల ధార్మిక లక్షణములను |
| परिहृत्य | = | విడిచి |
| किल्बिषं | = | పాపమును |
| अन्विष्यन्त | = | అనుసరించుచున్నవారు |
| पुलिन्दपुरोगमा: | = | బోయవారిని అనుసరించుచున్నవారు |
| तदन्नं | = | ఆ బోయవారి అన్నమును |

| | | |
|---|---|---|
| उपयुभज्जाना: | = | తినుచున్నవారు అగు |
| बहव: | = | అనేకమంది |
| ब्राह्मणबुवा | = | బ్రాహ్మణులమని చెప్పుకొనుచున్నవారు |
| निवसन्ति | = | నివసించుచున్నారు |
| तेषु | = | వారియందు |
| कस्यचित् | = | ఒకానొకని |
| पुत्र: | = | కుమారుడను |
| चरित्र: | = | నిందించుటకు అనువైన నడవడిక కలవాడను అను |
| अहं | = | నేను |
| मातङ्गोनाम | = | మాతంగుడను పేరు కలవాడను |

భావము: తేజస్సంపన్నుడగు ఈ పురుషుడు నిశ్చయముగా మానవమాత్రుడా కాడు అని భావించిన ఆ పురుషుడు రాజవాహనుని మిత్రులవలన అతని పేరు పుట్టుకలను తెలుసుకొని అతనికి (ఆ రాజవాహనునకు) తన వృత్తాంతమును ఇట్లు వివరించెను. "రాజకుమారా! ఈ అరణ్యములో కొందరు వేదాది విద్యాభ్యాసమును, తమ కులాచారమును, సత్యము శౌచము మొదలుగాగల ధార్మిక లక్షణములను విడచి పాప కర్మలను ఆచరిస్తూ, బోయవారిని అనుసరిస్తూ వారి అన్నమును తింటు బ్రాహ్మణులమని చెప్పుకొనువారు నివసించుచున్నారు. వారిలో ఒకానొకని కుమారుడను, నిందా పాత్రమైన చరిత్ర గల నా పేరు మాతంగుడు.

सच किरातजालेन जानपदं प्रविश्य .......................................... गतजीवितोऽभवम् ।

ప్రతి పదార్థము:

| | | |
|---|---|---|
| च | = | మరియు |
| स: | = | అటువంటినేను |
| किरातजालेन | = | కిరాతసమూహముతో |
| जानपदं | = | జనపదమును |
| प्रविश्य | = | ప్రవేశించి |
| ग्रामेषु | = | గ్రామములందున్న |
| स्त्रीबालसहितान् | = | స్త్రీలు బాలురతో కూడియున్న |
| धनिन: | = | ధనవంతులను |
| आनीय | = | తీసుకొనివచ్చి |
| बन्धने | = | బంధనమునందు |
| निधाय | = | ఉంచి |
| तेषां | = | వారియొక్క |
| सकलधनं | = | సమస్త ధనమును |
| उद्धृत्य आहरन् | = | అపహరించుచు |
| वीतदया | = | దయలేనివాడనై |
| व्यचरम् | = | నిహసించితిని |

| | | |
|---|---|---|
| कदाचित् | = | ఒకానొకరోజు |
| एकस्मिन् कान्तारे | = | ఒక అరణ్యములో |
| मदीय | = | నా యొక్క |
| सहचरगगेन | = | సహచరణ సమూహముచే |
| जिघांस्यमानं | = | చంపబడుచున్న |
| भूसुरं | = | ఒక బ్రాహ్మణుని |
| अवलोक्य | = | చూచి |
| दयायत्तचित्तः | = | దయతో కూడిన మనస్సు కలవాడనై |
| अवोचम् | = | పలికితిని |
| ननुपापाः | = | ఓ పాపాత్ములారా! |
| ब्राह्मणः | = | బ్రాహ్మణుడు |
| न हन्तव्यः | = | చంపదగినవాడు కాడు |
| इति | = | అని |
| रोषरुणनयनाः | = | కోపముతో ఎఱ్ఱబడిన కన్నులు కలవారగు |
| तं | = | వారు |
| मां | = | నన్ను |
| बहुधा | = | అనేక విధములుగా |
| निरभर्त्सयन् | = | భయపెట్టిరి |
| तेषां | = | వారి యొక్క |
| भाषणपारुष्यं | = | కఠినములైన మాటలను |
| हिष्णुः | = | సహించలేని |
| अहं | = | నేను |
| अवनिसुररक्षणाय | = | బ్రాహ్మణోత్తముని సంరక్షణకై |
| चिरं | = | చాలాసేపు |
| प्रयुध्य | = | యుద్ధముచేసి |
| तैः | = | వారిచేత |
| अभिहतः | = | కొట్టబడినవాడనై |
| गतजीवितः | = | ప్రాణములను కోల్పోయిన వాడనుగా |
| अभवम् | = | అయితిని |

భావము: అటువంటినేను కిరాతకులతో (బోయవారితో) కలిసి జనపదమును ప్రవేశించి గ్రామములందలి స్త్రీ బాల వృద్ధులైన ధనవంతులను తీసుకొనివచ్చి బంధించి వారి సమస్తిత ధనమును దోచుకొనుచు నిర్దయుడనై నివసించసాగితిని. ఇట్లుండగా ఒకానొకరోజు అరణ్యములో నా సహచర సమూహము ఒక బ్రాహ్మణుని చంపుటకు సిద్ధపడగా ఆ దృశ్యమును చూచి దయార్ద్రహృదయుడనైన నేను "ఓ పాపాత్ములారా! బ్రాహ్మణుని చంపవద్దు" అని వారించితిని నా మాటలకు కోపముతో ఎఱ్ఱబారిన కన్నులు గల నా అనుచరులు

ఎన్నోవిధములుగా నన్ను భయపెట్టినారు. వారి పరుషములైన మాటలను సహించలేని నేను బ్రాహ్మణోత్తముని రక్షించుటకై వారితో చాలాసేపు యుద్ధము చేసి వారిచేతిలో ప్రాణములను కోల్పోయితిని.

ततः प्रेतपुरीमुपेत्य .......................... गम्यतामिति ।

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| ततः | = | తరువాత |
| प्रेतपुरीं | = | యమలోకమును |
| उपेत्य | = | పొంది |
| तत्र | = | అక్కడ |
| देहधारिभिः | = | దేహధారులైన |
| पुरूषैः | = | పురుషులతో |
| परिवेष्टितं | = | పరివేష్టించబడి (చుట్టబడి) ఉన్నవాడు |
| समाभध्ये | = | సభ మధ్యలో |
| रत्नखचितसिंहासनं | = | రత్నములచే పొదగబడిన సింహాసనముపై |
| आसीनं | = | కూర్చొని ఉన్నవాడగు |
| शमनं | = | యమధర్మరాజును |
| विलोक्य | = | చూచి |
| तस्मै | = | అతనికి |
| दण्डप्रणामं | = | దండ ప్రణామమును(సాష్టాంగ నమస్కారమును) |
| अकरवम् | = | చేసితిని |
| सोऽपि | = | ఆ యమధర్మరాజు కూడా |
| मां | = | నన్ను |
| अवेक्ष्य | = | చూచి |
| चित्रगुप्तं नाम | = | చిత్రగుప్తుడను పేరుగల |
| मां | = | తన |
| अमात्यं | = | మంత్రిని |
| आहूय | = | పిలిచి |
| तं | = | అతనిని గురించి,(అతనితో) |
| अवोचत् | = | పలికెను. |
| सचिव | = | ఓ మంత్రి |
| अमुष्यमृत्यसमयः | = | ఇతని మృత్యు సమయము |
| एषः न | = | ఇది కాదు |
| अयं | = | ఇతడు |
| निन्दितचरितोऽपि | = | నిందింపదగిన నడవడి కలిగిన వాడు ఐనప్పటికినీ |

| | | |
|---|---|---|
| महीसुर निमित्तं | = | బ్రాహ్మణుని నిమిత్తముగా(బ్రాహ్మణ రక్షణకై) |
| गतजीवित | = | ప్రాణములను కోల్పోయిన వాడుగా, |
| अभूत् | = | అయ్యెను. |
| इत: प्रभति | = | ఇప్పటి నుండి, |
| विगलित | = | పోయినటువంటి, |
| कल्मषस्य | = | పాపము కలిగిన, |
| अस्य | = | ఇతనికి |
| पुण्यकर्मकरणे | = | పుణ్యకర్మలను అనుసరించు విధానమునందు |
| रुचि | = | ఇష్టము, |
| उदेव्यति | = | పుట్టగలదు. |
| पापिष्ठै | = | పాపాత్ములచేత, |
| अनुभूयमानं | = | అనుభవించబడుచున్న, |
| यातनाविशेषं | = | యాతనా విశేషమును(కష్టములను) |
| विलोक्य | = | చూచి, |
| पुनरपि | = | తిరిగి |
| पुर्वशरीरम् | = | పూర్వశరీరము, |
| अनेन | = | ఇతని చేత |
| गम्यताम् | = | పొందబడుగాక |
| इति | = | అని |

భావము : తరువాత యమలోకమునకు చేరిన నేను అక్కడ సభలో దేహ దారులైన పురుషులు పరివేష్టించి యుండగా నవరత్న ఖచిత సింహాసనముపై కూర్చొని ఉన్న యమధర్మరాజుని చూచి, అతనికి సాష్టాంగనమస్కారము చేసితిని. అతడు కూడా నన్ను చూచి చిత్రగుప్తుడను తన మంత్రిని పిలిచి అతనితో యిట్లనెను."ఓ మంత్రి! ఇది ఇతడు మరణించవలసిన సమయం కాదు. ఇతడు ఎంత నిందింపదగిన నడలడి కలిగిన వాడైనప్పటికీ బ్రాహ్మణ రక్షణకై ప్రాణత్యాగం చేసినవాడు. ఇప్పటి నుండి సమస్త పాపములను నశింపజసుకున్న ఇతనికి పుణ్య కర్మల పట్ల ఆసక్తి పుట్టగలదు. ఈ నరకంలో పాపాత్ములు అనుభవించు కష్టములను చోచిన తరువాత ఇతడు తిరిగి తనపూర్వ శరీరమును పొందగలడు.

चित्रगुप्तोऽपि तत्र तत्र ..................................... क्षणमतिष्ठम् ।

ప్రతిపదార్థము

| | | |
|---|---|---|
| चित्रगुप्त: + अपि | = | చిత్రగుప్తుడు కూడా |
| तत्र तत्र | = | అక్కడక్కడ |
| सन्नतप्तेषु | = | చక్కగా కాలిన |
| स्तम्भेषु | = | ఇనుప స్తంభములందు, |
| बध्यमानान् | = | బంధించబడిన వారిని, |
| अत्युष्णीकृते | = | బాగా కాచబడిన |

| | | |
|---|---|---|
| विततशरावतैले | = | నూనెతో కూడిన పాత్రలందు, |
| विक्षिप्य | = | ముంచబడుతున్న వారిని, |
| लगुडै: | = | కట్టెలతో కొట్టగా, |
| जर्जरीकृत | = | శిధిలముగా చేయబడిన, |
| अवयवान् | = | అవయములు కలవారిని, |
| निशितटङ्कै | = | పదునైన రంపములతో, |
| परितक्ष्यमाणानपि | = | కోయబడుచున్న పాపాత్ములను కూడా, |
| दर्शवित्वा | = | చూపించి, |
| पुण्यबुद्धिं | = | మంచి బుద్ధిని, |
| उपदिश्य | = | ఉపదేశించి, |
| मां | = | నన్ను, |
| अमुञ्चत् | = | విడిచెను. |
| तदेव | = | ఆ |
| पूर्वशरीरं | = | నాపూర్వశరీరమును, |
| प्राप्त: | = | పొందిన |
| अहं | = | నేను, |
| महाटवीमध्ये | = | మహారణ్య మధ్యభాగమున, |
| शीतलोपचारं | = | శీతలోపచారమును, |
| रचयता | = | చేయుచున్న, |
| महीसुरेण | = | బ్రాహ్మణునిచే |
| परीक्षयमाण: | = | రక్షించబడుచున్న వాడనై, |
| शिलायां | = | రాతి పైన |
| शयित: | = | పడుకున్న వాడనై, |
| क्षणं | = | క్షణకాలము, |
| अतिष्ठम् | = | ఉంటిని. |

భావము :- చిత్రగుప్తుడు కూడా అక్కడక్కడా కాలిన ఇనుపస్తంభములకు కట్టబడిన వారిని, మరిగిన నూనె పాత్రలలో ముంచబడుచున్న వారిని,కట్టెదెబ్బలతోశిధిలములైన అవయవములు గల వారిని, పదునైన రంపములతో కోయబడుచున్న వారిని చూపించి, మంచి బుద్ధిని ఉపదేశించి నన్ను విడిచి పెట్టెను. తిరిగి నేను నా పూర్వ శరీరమును పొందితిని. ఆ మహారణ్యములో నేను ఎవరి కొరకు ప్రాణములు విడిచితినో ఆ బ్రాహ్మణుడు శైత్యోపచారములు చేసి, రక్షించుచుండగా, శిలపై శయనించిన నేను క్షణకాలము అక్కడే ఉంటిని.

तदनु विदितोदन्तो मदीय बन्धुगण: ............................................ वसामि ।

ప్రతిపదార్థము :

| | | |
|---|---|---|
| तदनु | = | తరువాత |
| विदित + उदन्त: | = | తెలుసుకొనబడిన వృత్తాంతము గల, |

| | | |
|---|---|---|
| मदीय बन्धुगण: | = | నా బంధుసమూహము, |
| सहसा | = | వెంటనే, |
| समागत्य | = | వచ్చి, |
| मां | = | నన్ను, |
| मन्दिर | = | ఇంటికి, |
| आनीय | = | తీసుకునివచ్చి,(తీసుకువెళ్ళి) |
| अपाक्रान्तव्रणम् | = | పోగొట్టబడిన వ్రణము(గాయము)కలిగిన వానినిగా |
| अकरोत् | = | చేసెను, |
| कृतज्ञ: | = | కృతజ్ఞుడను, |
| द्विजन्मा | = | బ్రాహ్మణుడు, |
| मह्यं | = | నాకై,(నాకు) |
| अक्षरशिक्षां | = | అక్షర జ్ఞానమును, |
| विधाय | = | కలిగించి, |
| विविधागमतन्त्रं | = | అనేక విధములైన ఆగమములను, తంత్ర రహస్యములను, |
| आख्याय | = | బోధించి, |
| कल्मषक्षयकारणं | = | పాపము నశించుటకు కారణమైన, |
| सदाचारं | = | మంచి ఆచారమును(నడవడిని) |
| उपदिश्य | = | ఉపదేశించి, |
| ज्ञानेक्षणगम्यमानस्य | = | జ్ఞాన దృష్టికి మాత్రమే గోచరమగునట్టి,(కనిపించునట్టి) |
| शशिखण्ड शेखरस्य | = | చంద్రవంకను శిరస్సున ధరించిన పరమేశ్వరునుయొక్క, |
| पूजाविधानं | = | పూజావిధానమును, |
| अभिधाय | = | తెలిపి, |
| मत्कृतां | = | నా చేత చేయబడిన, |
| पूजां | = | పూజను, |
| अङ्गीकृत्य | = | స్వీకరించి, |
| निरगात् | = | వెడలెను. |
| तदारभ्य | = | ఆనాటినుండి |
| अहं | = | నేను, |
| किरातकृत | = | కిరాతులచే చేయబడిన |
| संसर्गबन्धुवर्गं | = | సంబంధముగల బంధుసమూహమును, |
| उत्सृज्य | = | విడిచి, |
| सकललोकैकशुरूं | = | సకలలోకములకు నాధుడగు, |

इन्दुकलावतंसं = చంద్రశేఖరుని(పరమ శివుని)
चेतसि = మనస్సునందు,
स्मरन् = స్మరించుచు,
अस्मिन् कानने = ఈ అరణ్యమునందు,
दूरीकृतकलङ्क = దూరముగా చేయబడిన కళంకము(పాపము)కలిగినవాడినై,
वसामि = నివశించుచున్నాను.

భావము : తరువాత నా వృత్తాంతము తెలుసుకున్న నా బంధుసమూహము నా వద్దకు వచ్చి, నన్ను ఇంటికి తీసుకునని వెళ్ళి, సేవలు చేసి నా గాయములు మాన్పిరి. కృతజ్ఞుడను. ఆ బ్రాహ్మణుడు నాకై అక్షర జ్ఞానమును కలిగించి, అనేక విధములైన ఆగమ మంత్ర తంత్ర రహస్యములను, పాపమును నశింపచేయు సదాచారమును నాకు బోధించి,జ్ఞాన దృష్టికి మాత్రమే కనిపించునట్టి పరమేశ్వర పూజా విధానమును నాకు నేర్పినాడు. తరువాత నేను చేసిన పూజను స్వీకరించిన ఆ బ్రాహ్మణుడు తన నివాసమునకు వెళ్ళినాడు. ఆ నాటి నుండి కిరాత సంబంధం వలన ఏర్పడిన బంధు బృందమును విడిచిన నేను సకలలోక నాధుడగు, పరమేశ్వరుని మనస్సులో ధ్యానించుచు ఈఅరణ్యములో దూరముగా చేయబడిన పాపములు కలవాడనై నివసించుచున్నాను.

देव : भवते विज्ञापनीयं रहस्यं ............................................ बिलं विद्यते ।

ప్రతిపదార్థము :

देव = ఓ మహానుభావా !
भवते = నీకై
विज्ञापनीयं = విజ్ఞాపన చేసుకొనదగిన,
रहस्यं = రహస్యము,
किञ्चित् = కొంచెము,
अस्ति = ఉన్నది,
आगम्यतां = రావలసినది
इति = అని,
च = మఱియు,
स: = ఆ మాతంగుడు,
वयस्यगणात् = స్నేహితుల బృందమునుండి రాజు వాహనుని,
अपनीय = ప్రక్కకు తప్పించి,
रहसि = రహస్యముగా,
पुन: = మరల,
एनम् = ఈ రాజ వాహనుని గూర్చి,(రాజ వాహనునితో)
अभाषत = పలికెను.
राप्नन् = ఓ మహారాజా !
अतीते = గడచిన
विशान्ते = రాత్రి చివరన (తెల్లవారు ఝామున)

प्रसन्नवदनकान्ति: = ప్రశాంతమైన వదన కాంతి కల
गौरीपति: = పరమేశ్వరుడు
स्वप्नसन्निहित: = కలలో కనిపించినవాడై,
निद्रामुद्रिललोचनं = నిద్రతో మూసిన నేత్రములుగల నన్ను,
विबोध्य = లేపి,
प्रश्रयाननं = వినయముతో వంచిన ముఖముగల,
मां = నన్ను గూర్చి(నాతో)
अवोचत् = పలికెను.
मातङ्ग = ఓ మాతంగా !
दण्डकारण्यान्तरालगामिन्या: = దండకారణ్యమునందలి మధ్యభాగమున ప్రవహించెడి,
तटिन्या = నది యొక్క,
तीरभूमौ = ఒడ్డున,
सिद्धसाध्याराध्यमानस्य = సిద్ధులచే, సాధ్యులచే ఆరాధించబడెడి,
स्फटिकलिङ्गस्य = స్ఫటిక లింగము యొక్క,
पश्चात् = వెనుక భాగమున,
अद्रिकन्यापदपङ्कित चिह्निश्रतस्य = పార్వతీ దేవి పాద గుర్తులతో ఉన్న,
अशमन: = రాతి యొక్క,
सविधे = దగ్గరగా
विधे: = బ్రహ్మయొక్క,
आननमिव = ముఖమువలె (నోరు వలె ఉన్న)
किमपि = ఒకానొక,
बिलं = బిలము
विद्यते = ఉన్నది.

**భావము :** ఓ దేవా !మీకు చెప్పవలసిన రహస్యమొకటి ఉన్నది. నాతో రావలసినది. ఆ మాతంగుడు రాజవాహనుని మిత్రబృందమును దూరంగా తీసుకుని వచ్చి, అతనితో యిట్లనెను. "రాజా !గడచిన రాత్రి తెల్లవారు ఝామున ప్రసన్నమైన ముఖకాంతి కగ్గిన పరమేశ్వరుడు కలలో కనిపించి, నిదురించెడి నన్ను నిదుర లేపి, ఇట్లు పలికినాడు. "మాతంగా !దండకారణ్య మధ్యభాగమునందలి నదీ తీరమున సిద్ధులు, ఆరాధించెడి ఒక స్ఫటిక లింగము కలదు. దానిని వెనుక ప్రక్కగా పార్వతీ దేవి పాదముల గుర్తులు గల ఒక శిల కలదు. దాని సమీపమున భ్రహ్మదేవుని ముఖము వంటి ఒక బిలము కలదు.

तत्र निक्षिप्तं ताम्रशासनं विधातुरिव शासनं .................................. वनान्तरमवाप ।

ప్రతిపదార్థము :

तत्र = అక్కడ
निक्षिप्तं = ఉంచబడిన,
ताम्रशासनं = తామ్ర శాసనమును (రాగి రేకుపై గల శాసనమును)

| | | |
|---|---|---|
| विधातु : | = | బ్రహ్మయొక్క, |
| शासनमिव | = | శాసనమువలె, |
| समादाय | = | తీసుకుని, |
| दिष्टविजयमिव | = | విజయము సిద్ధింపజేయు, |
| तदुपदिष्ट | = | ఆశాసనముపై ఉన్న విధానమును, |
| विधाय | = | ఆచరించి, |
| भवता | = | నీచేత, |
| पाताललोका धीश्वरेण | = | పాతాళలోకమునకు రాజువు, |
| भवितव्यं | = | కాదగినది, |
| भवत्साहारयकर: | = | నీకు సహాయ చేయగలిగిన, |
| राजकुमार | = | రాజకుమారుడు, |
| अद्वा | = | ఈరోజు గానీ , |
| शव:का | = | రేపు కానీ, |
| समागमिष्यति | = | రాగలడు. |
| इति | = | అని, |
| तत् | = | ఆమహనీయునియొక్క, |
| आदेशानुगुणमेव | = | ఆదేశానుసారమే, |
| भवदागमनं | = | మీ రాక, |
| अभूत् | = | ఐనది. |
| साधनाभिलाषिण | = | సాధనమును కోరుచున్న వాడను, |
| तोषिण | = | సంతోషించుచున్నవాడను అగు, |
| मम | = | నాకు, |
| साहास्यं | = | సహాయమును, |
| रचय | = | చేయవలసినది. |
| इति | = | అని |
| तथेत्युक्तवा | = | అట్లే అని పలికిన, |
| वाहन: | = | రాజవాహనుడు, |
| नमितोत्तमाङ्गेन | = | వినయముతో వంగిన శరీరము గల, |
| मरतङ्गेन | = | మాతంగునితో, |
| साकं | = | కలసి, |
| निद्रापरतन्त्रं | = | నిద్రాపరవశమైఉన్న, |
| मित्रगणं | = | మిత్రబృందము, |

विहाय = విడచి,

अर्धरात्रे = అర్ధరాత్రి సమయమున,

वनान्तरं = వేరొక అరణ్యమును,

अवाप = పొందెను

భావము : ఆ బిలములో ఉన్న తామ్ర శాసనముపై పాతాళమునకు రాజు కాదగిన విధానమున్నది. దానిని నీవు ఆచరించి, పాతాళమునకు రాజువు కావలసినది. నీకు సహాయము చేయుటకు నేడో రేపో ఒక రాజకుమానుడు నీవద్దకు రాగలడు. ఆ మహనీయుని ఆదేశానుసానమే మీరు నావద్దకు వచ్చినారు. సాధనాభిలాషియై సంతోషించుచున్న నాకు మీరు సహాయము చేయవలసినది. అని మాతంగుడు రాజవాహనునితో పలికెను. అతని కోరికను అంగీకరించిన రాజవాహనుడు, నిద్రాపరవశులైన మిత్రులను విడచి, అర్ధరాత్రి సమయమున మాతంగునితో కలసి, వేరొక అరణ్యమునకు ప్రయాణమయ్యెను.

तदनु तदनुचरा: साकल्येन राजकुमारमनव - लोकयन्ते विषणहृदयास्तेषु वनेषु सम्यगन्विष्या - न वेक्षमाणा एत दन्वेषण मनीष्या देशान्तरं चरिष्णवो निश्चितपुन: सङ्गमसङ्केतस्याना: परस्परं वियुज्य ययु:

ప్రతి పదార్థములు :

तदनु = అటు పిమ్మట

तदनुचरा: = అతని అనుచరులు,

साकल्येन = అందరు,

राजकुमारं = రాజకుమారుని,

अनवलोकयन्त: = చూడనివారై,

विषणवदना: = విషాదముతో నిండిన హృదయం కలిగిన వారై

तेषु = ఆ,

वनेषु = అడవులందు,

सम्यक् = చక్కగా,

अन्विष्य = వెతికి,

अनवेक्षमाणा: = చూడనివారై,

एतदन्वेषणमनीषया: = ఇతనిని వెతుకవలెనను బుద్ధితో,

देशान्तरं= వేరొక ప్రదేశమునకు,

चरिष्णव: = వెళ్ళదలచిన వారై,

निश्चित = నిశ్చయించబడిన,

पुन: = మరల,

सङ्गमसङ्केतस्याना: = కలుసుకొనుటకు సంకేతస్థానము కలవారై,

परस्परं = పరస్పరము,

वियुज्य = విడిపోయి,

भयु: = వెడలిరి.

భావము : ఆ తరువాత రాజవాహనుని అనుచరులు అందరు రాజవాహనుని చూడక విషాద హృదయములైరి.వారు అరణ్యమంతా

వెదకినను రాజవాహనుని జాడ వారికి కనిపించలేదు. అప్పుడు అవక్రమపరాక్రమ సంపన్నులగు ఆ రాజకుమారులు, రాజవాహనుని వెతుకుటకు వేరొక దేశములకు వెళ్ళదలచి, దాను తిరిగి కలుసుకొనుటకు, సంకేతస్థానములను నిచ్చయించుకుని ఒకరికొకరు విడిపోయిరి.

लोकैकवीरेण कुमारेण रस्यमाण: .................................... दिव्यां तनुमलभत ।

ప్రతిపదార్థములు :

| | | |
|---|---|---|
| लोकैकवीरेण | = | లోకైకవీరుడగు, |
| कुमारेण | = | రాజకుమారునిచేత,(రాజవాహనునిచేత) |
| रक्ष्यमाण | = | రక్షించబడుచున్నవాడు, |
| सन्तुष्टान्तरङ्ग | = | సంతోషమును పొందినమనస్సు కలవాడగు, |
| मातङ्गोऽपि | = | మాతంగుడుకూడా, |
| शशिशेखर | = | పరమేశ్వరుని చేత, |
| कथित | = | చెప్పబడిన |
| अभिज्ञानपरिज्ञान | = | గుర్తులతో తెలుసుకొనదగిన, |
| बिलं | = | బిలమును, |
| नि:शङ्क | = | నిస్సంకోచంగా, |
| प्रविश्य | = | ప్రవేశించి, |
| गृहीत | = | గ్రహించబడిన, |
| ताम्रशासन: | = | తామ్రశాసనము కలవాడై, |
| तैनैवपथा | = | ఆమార్గము ద్వారానే, |
| रसातलं= | | పాతాళమును |
| उपेत्य | = | పొంది, |
| तत्र | = | అక్కడ , |
| कस्य चित् | = | ఒకానొక, |
| पट्टनस्य | = | పట్టణము యొక్క, |
| निकटे | = | సమీపమున, |
| केलीकाननकासारस्य | = | క్రీడోద్యానవనమునకు సంబంధించిన, |
| विगतसासस्य | = | సరస్సు యొక్క, |
| समीपे | = | సమీపంనందు, |
| नानाविधेन | = | అనేక విధములుగా, |
| शासन | = | తామ్రశాసనమునందలి, |
| विधान | = | విధానముతో, |
| उपपादितेन | = | సంపాదించబడిన, |
| हविषा | = | హవిస్సుతో, |
| होमं | = | హోమమును, |

विरच्य = చేసి,
प्रत्यूहपरिहारिणि = విఘ్నములను నశింపచేయువాడగు,
राजवाहने = రాజవాహనుడు,
सविस्मयं = ఆశ్చర్యముతో,
विलोकयति = చూచుచుండగా,
समिधाज्यसमुज्ज्वलिते = సమిధలు,నెయ్యి, మొదలగు హోమద్రవ్యములతోప్రకాశించెడి,
ज्वलने = అగ్నియందు,
पुण्यगेहं = పుణ్యమునకు ఇల్లైన,
देहं = శరీరమును,
मन्त्रपूर्वं = మంత్రపూర్వకముగా,
आहुतीकृत्य = ఆహుతి చేసుకుని,
तडिसमानकान्ति = మెరుపుతీగతో సమానమైన కాంతి కలిగిన,
देव्यां = దివ్యమైన,
तनुं = శరీరమును,
अलभत = పొందెను.

భావము : లోకైక వీరుడగు రాజవాహనుని సంరక్షణలో మాతంగుడు పరమేశ్వరుడు తనకు కలలో చెప్పిన గుర్తులతో ఉన్న, బిలమును నిస్సంకోచంగా ప్రవేశించెను.అక్కడి తామ్రశాసనంపై గల విధానము ప్రకారము పాతాళమును ప్రవేశించెను.అక్కడ గల ఒకానొక పట్టణమునకు దగ్గరగా ఉన్న క్రీడోద్యానవనమునందలి సరస్తీరమున విధి విధానము ప్రకారము సమిధలతో, ఆజ్యముతో హోమము చేసెను.విఘ్నధ్వసకారియగు రాజవాహనుడు ఆశ్చర్యముతో చూస్తూ ఉండగా, మాతంగుడు పుణ్యములకు పుట్టినిల్లైన తన శరీరమును అగ్నిలో మంత్రపూర్వకముగా ఆహుతి చేసుకుని, దివ్యమైన శరీరమును పొందెను.

तदनु मणिमयमण्डनमण्डलमण्डिता ........................................ सिद्धतापस: अभाषत।

ప్రతిపదార్థములు :

तदनु = అటు పిమ్మట
मणिमयमण्डन मण्डलमण्डिता = మణులలో పొదగబడిన అలంకారముల సమూహంతో అలంకరించబడిఉన్న,
काचन = ఒకానొక,
कन्यका = కన్యక,
विनीत = వినయముతో ఉన్న,
अनेक = చాలామంది,
सखीजन = చెలికత్తెల చేత,(సఖులచేత),
अनुगम्य-माना = అనుసరించబడుచున్నదై,
कलहंसगत्या = కలహంస గమనముతో,
शनै: = మెల్లగా,
आगत्य = వచ్చి,

अवनिसुरोत्तमाय = బ్రాహ్మణోత్తముని కొరకు,
एकं = ఒక,
उज्ज्वलाकारं = మిక్కిలి ప్రకాశవంతమైన,
मणिं = మణిని,
उपायनीकृत्य = ఇచ్చి,
तेन = ఆ బ్రాహ్మణుని చేత,
त्वं = నీవు,
का = ఎవరు?
इति = అని,
पृष्टा = అడుగబడినదై,
सोत्कण्ठा = ఉత్కంఠభరితురాలైన ఆమె,
कलकण्ठस्वरेण = కలకంఠస్వరముతో,
मन्दंमन्दं = మెల్లమెల్లగా,
उदञ्जलि: = అంజలిఘటియించినదై (చేతులెత్తి నమస్కరించినదై)
अभाषत = పలికెను.
भूसुरात्तम = ఓ బ్రాహ్మణోత్తమా !
अहं = నేను,
असुरोत्तमनन्दिनी = అసురోత్తముని (రాక్షస చక్రవర్తి) కుమార్తెను.
कलिन्दीनाम = కాళింది అను పేరు కల దానను.
मम = నాయొక్క,
पिता = తండ్రి,
अस्य = ఈ,
लोकस्य = లోకమునకు,
शासिता= रాజు(శాసించువాడు)
महानु भाव: = గొప్పవాడు,
विजपराक्रमासहितष्णुना = తన (నాతండ్రియొక్క) పరాక్రమమును సహించలేని,
विष्णुना = విష్ణువు చేత,
दूरीकृतामरे = తిరస్కరించబడిన దేవతలు కల,
समरे = యుద్ధమునందు,
यमनगरतिथि: = మన నగరమునకు అతిధిగా,
अकारि = చేయబడెను.
तद्वियोग = అతని వియోగము వలన ఏర్పడిన,

| | | |
|---|---|---|
| शोकसागरमग्नां | = | శోకసముద్రములోమునిగిన, |
| मां | = | నన్ను, |
| अवेक्षय | = | చూచి, |
| कोऽपि | = | ఒకానొక, |
| कारुणिक: | = | దయకలవాడగు, |
| सिद्धतापस: | = | సిద్ధతాపసుడు, |
| अभाषत | = | పలికెను. |

భావము : తరువాత మణిమయసువర్ణాభరణములను ధరించిన ఒక దివ్యకన్యక చెలికత్తెలు వెంటరాగా, కలహంస నగరములో బ్రాహ్మణుని వద్దకు వచ్చి, అతనికి ఒక దివ్యమున మణిని ఇచ్చెను. అతడు ఎవరు నీవు ? అని ప్రశ్నింపగా, ఆమె ఇట్లనెను."ఓ బ్రాహ్మణోత్తమా! నేను ఈ పాతాళ లోకానికి రాజైన అసురోత్తముని కుమార్తెను. నాపేరు కాళింది. దేవదానవ సంగ్రామంలో నా తండ్రి పరాక్రమమును సహించలేని శ్రీ మహా విష్ణువు నాతండ్రిని సంహరించినాడు. ఆనాటినుంచి పితృవియోగముతో బాధపడుతున్న నన్ను చూచి, ఒక సిద్ధతాపసుడు ఇట్లు పలికెను.

बाले ! कश्चिद्दिव्यदेहधारी मानवो ........................ परमानन्दमाससाद ।

ప్రతిపదార్థములు :

| | | |
|---|---|---|
| बाले | = | ఓ అమ్మాయీ ! |
| नव: | = | నూతనమైన |
| दिव्यदेहधारी | = | దివ్యశరీరమును ధరించిన, |
| कश्चित | = | ఒకానొక |
| मानव: | = | మానవుడు, |
| तव | = | నీకు, |
| वलभ: | = | భర్తగా, |
| भूत्वा | = | అయి, |
| सकलरसातलं | = | ఈ సమస్త పాతాళమును, |
| पालयिष्यति | = | పాలించగలడు. |
| इति | = | అని, |
| तदादेशं | = | ఆ మహనీయుని ఆదేశమును, |
| निशम्य | = | విని, |
| वषर्शगमनं | = | వర్షపు రాకకై, |
| धनोन्मुखी | = | మేఘమునకై ఎదురుచూచెడి, |
| चातकी इव | = | చాతక పక్షివలె, |
| तव | = | నీయొక్క, |
| आगमनकाङ्क्षिणी। | = | రాకకై ఎదురుచూచుచున్న దానినై, |
| चिरं | = | చాలాకాలము |

अतिष्ठम् = ఉంటిని.
मन्मनोरथ फलाथमानं = నా కోరికను ఫలింపచేయునట్టి,
भवदागमनं = నీరాకను,
अवगमस्य = తెలుసుకుని,
मद्राज्य = నారాజ్యమునకు,
अलम्बनभूत = ఆధారముగానున్న,
अमात्यानुमत्या = మంత్రుల అంగీకారంతో,
मदनकृतसारथ्येन = మన్మధునిచే నడిపించబడుచున్న,
मनसा = మనస్సుతో,
भवन्तं = మీగురించి (మీవద్దకు)
आगच्छम् = వచ్చితిని.
अस्य लोकस्य = ఈ పాతాళలోకముయొక్క,
राज्यलक्ष्मीं = రాజ్యలక్ష్మిని,
अङ्गीकृत्य = అంగీకరించి,
मां = నన్ను,
तत्सपत्नीं = ఆ రాజ్యలక్ష్మి సవతిగా,
भवान् = నీవు,
करोतु = చేయుదువు గాక.
इति = అని,
मातङ्गोऽपि = మాతంగుడు కూడా,
राजवाहनानुमत्या = రాజవాహనుని అనుమతితో,
तां = ఆ,
तरुणीं = కన్యకను (కాళిందిని)
परिणीयषः = పెండ్లిచేసుకుని,
लाभेनः = దివ్యకన్యకా లాభముతో,
हृष्टतरः= అపారమైన సంతోషమును పొందినవారై,
रसातलराज्यं = ఈ పాతాళరాజ్యమును,
उररीकृत्य = అంగీకరించి,
परमानन्दं = అపరిమితమైన ఆనందమును,
आससाद = పొందెను (అనుభవించెను)

భావము : ఓ! అమ్మాయి! దివ్యశరీరధారియైన ఒక మానవుడు నీకు భర్తకాగలడు. అతడే ఈ సమస్త పాతాళలోకమునకు ప్రభువు కాగలడు. అన్న సిద్ధతాపసుని ఆదేశానుసారము, వర్షమునకై ఎదురుచూచు చాతక పక్షి మలె, నీరాకకై ఎదురుచూచుచు చాలాకాలము వేచిఉంటిని. నాకోరికను ఫలింపచేయు మీ రాకను తెలుసుకుని, నా మంత్రుల అనుమతితో, మిమ్ములను వివాహమాడవలెనని, ఇక్కడి

వచ్చితిని. మీరు దయ చేసి నారాజ్యమును స్వీకరించి, ఈ రాజ్యలక్ష్మికి నన్ను సవతిని చేయవలసినది. ఆ మాటలను విన్న మాతంగుడు రాజవాహనుని అనుమతితో కాళిందిని వివాహము చేసుకొనెను. దివ్యాంగనా లాభముతోఆనందమును పొందిన మాతంగుడు పాతాళలోకమునకు ప్రభువై, అపరిమితమైన ఆనందమును పొందెను.

वञ्चयिता वयस्यगणं समागतो राजवाहन: ........................................... पुरुषं अपश्यत् ।

ప్రతిపదార్థములు:

| | | |
|---|---|---|
| वयस्यगणं | = | స్నేహబృందమును, |
| वञ्चयित्वा | = | మోసగించి (వారికి తెలియకుండా) |
| समागत: | = | వచ్చిన, |
| राजवाहन: | = | రాజవాహనుడు, |
| कौतूहलेन | = | వారిని చూడవలెనను కుతూహలంతో, |
| भुवं | = | భూలోకమునకు, |
| गमिष्णु | = | వెళ్ళదలచిన వాడై, |
| कलिन्दी | = | కాళిందిచే ఇవ్వబడిన, |
| क्षप्रिपासादिक्लेशनाशनं | = | ఆకలి, దప్పికలు మొదలగు కష్టములను నశింపచేసెడి, |
| मणिं | = | మణిని, |
| साहाय्यकरणसन्तुष्टात् | = | సహాయముచేయుటవలన (పొందుట వలన)సంతోషించిన, |
| मातङ्गात् | = | మాతంగుని నుండి |
| लब्ध्वा | = | పొంది, |
| कञ्चन | = | కొంత, |
| अध्वानं= | | మార్గమును, |
| अनुवर्तमानं | = | అనుసరించి వచ్చిన, |
| तं | = | అతనిని, |
| विसृज्य= | | విడిచిపెట్టి, |
| बिलपयेन | = | బిలమార్గముగుండా, |
| निर्ययौ | = | బయటకు వెళ్ళెను. |
| तत्त | = | అక్కడ, |
| मित्रगणं | = | మిత్రబృందమును, |
| अनव लोक्य | = | చూడక, |
| भुवं | = | భూమిపైన, |
| बभ्राम | = | తిరిగెను. |
| च | = | మఱియు, |
| भ्रमन् | = | తిరుగుచు, |
| पशल्ये | = | గ్రామసీమ యందలి, |

| | | |
|---|---|---|
| ꣳमपि | = | ఒకానొక, |
| ꣳाक्रीडं | = | ఉద్యానవనమును, |
| ꣳासाद्य | = | పొంది, |
| वेश्रमिषु: | = | విశ్రమించదలచిన ఆ నాజవాహనుడు, |
| ꣳान्दोलिकारूढं | = | పల్లకిఎక్కినవాడు, |
| ꣳमणीसहितं | = | భార్యతో కూడి ఉన్నవాడు, |
| आप्तजनपरिवृतं | = | ఆప్తజనులతో కూడి ఉన్నవాడు, |
| उद्यानेसमागतं | = | ఉద్యానవనమునకు వచ్చిన, |
| एकं | = | ఒక, |
| पुरूषं | = | పురుషుని, |
| अपश्यत् | = | చూచెను. |

157

భావము : మిత్రబృందమును మోసగించి, మాతంగునితో వచ్చిన రాజవాహనుడను తిరిగి వారిని చూడవలెనను కోరికతో భూలోకమునకు బయలుదేరెను.అప్పుడు మాతంగుడు కాళింది తనకు ఇచ్చిన, ఆకలి దప్పికలను పోగొట్టే, ఓ మణిని తనకు రాజవాహనుడను చేసిన ఉపకారమునకు కృతజ్ఞతగా అతనికి ఇచ్చెను. దానిని తీసుకొని బయలుదేరిన రాజవాహనుడు కొంతదూరము తన వెంట వచ్చిన మాతంగుని వెనుకకు పంపించి బిలమార్గము ద్వారా భూలోకమును చేరెను. అక్కడ అతని మిత్ర బృందము అతనికి కనిపించలేదు. వారిని వెతుకుచు బయలుదేరిన రాజవాహనుడు మార్గమధ్యమున ఒక గ్రామసీమయందలి ఉద్యానవనములో విశ్రాంతిని పొందదలచెను. ఇంతలో ఆప్త జనులు వెంటరాగా పల్లకిలో భార్యతో కలసి ఉద్యానవనమునకు వచ్చిన ఒక పురుషుని రాజవాహనుడు చూచెను.

सोऽपि परमानन्देन पल्लवितचेता विकसितवदना-रविन्दो ............................ मौलिना पस्पर्श ।

ప్రతిపదార్థము:

| | | |
|---|---|---|
| परमान्नदेन | = | ఆ పురుషుడు కూడ |
| परमान्नदेन | = | పరమానందముతో |
| पल्लवितचेता: | = | చిగురుతొడిగిన మనస్సుకలవాడై |
| विकसितवदनारविन्द: | = | వికసించిన వదనారవిందము(పద్మము వంటి ముఖము) కలవాడై |
| ममस्वामी | = | నారాజు |
| सोमकुलावतस: | = | చంద్రవంశోద్భవుడు |
| विशुद्धयशोनिधी | = | పవిత్రమైన |
| बिशुद्धयशोनिधी | = | కీర్తి నిధిగా కలిగినవాడగు |
| राजवाहन: | = | రాజవాహనుడు |
| एष: | = | ఇతడు |
| महाभाग्यतया | = | మహా అదృష్టమువలన |
| अकाणडएव | = | అకారణముగానే |
| अस्यपादमूलं | = | ఈతని పాదమూలమును |

गतवानस्मि = పొందినవాడనైతిని
संम्प्रति = ఇప్పుడు
महान् = గొప్ప
नयनोत्सव: = నయనోత్సవము
जात: = అయినది
इति = అని
ससम्भ्रमं = ఆశ్చర్యముతో (తొట్రుపాటుతో)
आन्दोलिकाया: = పల్లినుండి
अवतीर्य = దిగి
सरभसपदविन्यास = ఆనందముతో తడబడుచుండగా అడుగునలను వేయుచు
विलासिहर्षीतकर्ष – चरित: = విలాసముతో, సంతోషముతో నిండిన మనస్సు కలవాడై
त्रिचतुपदानि = మూడు, నాలుగు అడుగులను
उद्गतस्य = వేసినవాడై
चरणकमलयुगल = రాజవాహనుని పాదపద్మముల జంటను
गलत् = కదులుచున్న
उल्लसत् = ప్రకాశించుచున్న
मल्लिकावलयेन = మల్లెపూలమాలకల
मौलिना= (తలతో) శిరస్సుతో
पस्पर्श = తాకెను

భావము: ఆ పురుషడు అపారమైన ఆనందమును పొందిన వాడై ఈ మహానుభావుడు చంద్రవంశోద్భవుడగు రాజవాహనుడు అప్రయత్నముగా ఇతని దర్శనము నాకు లభించినది. ఇది నాకు కన్నులపండువుగా ఉన్నది. అని పల్లకి దిగిన ఆ పురుషుడు ఆశ్చర్యముతో అడుగులు తొట్రుపాటు పడుచుండగా మూడు నాలుగు అడుగులు వేసి రాజవాహనుని పాదములను మల్లెపూలమాలలను ధరించిన శిరస్సుతో స్పృశించెను.

प्रमोदाश्रुपूर्णो राजा पुलकिताङ्गं तं गाढमालिङ्य ................ प्रकार मवोचत्

प्रमोदाश्रुपूर्ण: = ఆనంద బాష్పములు నిండిన కన్నులుగల
राजा = రాజవాహనుడు
पुलकिताङ्गं = పులకించిన శరీరముగల
तं = ఆ పురుషుని
गाढं = గట్టిగా
आलिङ्य = కౌగలించుకొని
अये सोमदत्त = అరే! సోమదత్తా!
इति = అని

| | | |
|---|---|---|
| वयाजहार | = | పిలిచెను |
| ततः | = | తరువాత |
| कस्यापि | = | ఒకానొక |
| पुन्नागभूरूहस्य | = | పున్నాగవృక్షము యొక్క |
| प्रच्छाय शीतले | = | చల్లని నీడగల |
| तले | = | ప్రదేశమునందు |
| संविष्टेन | = | కూర్చొని ఉన్న |
| मनुजनाथेन | = | రాజవాహనుని చేత |
| सप्रणयं | = | ప్రేమతో |
| अभाणि | = | పలుకబడెను |
| सखे | = | మిత్రమా! |
| एतावन्तंकालं | = | ఇంతకాలము |
| कस्मिन् देशे | = | ఏదేశమునందు |
| केनप्रकारेण | = | ఏ ప్రకారము |
| भवता | = | నీ చేత |
| आस्यांयि | = | ఉండబడినది |
| सम्प्रति | = | ఇప్పుడు |
| कुत्र | = | ఎక్కడకు |
| गम्यते | = | వెళ్ళుచున్నావు? |
| इयं | = | ఈ |
| तरूणी | = | స్త్రీ |
| का | = | ఎవరు |
| एषः | = | ఈ |
| परिजनः | = | సేవకజనము |
| कथं | = | ఏవిధముగా |
| सम्पदितः | = | సంపాదించబడినది? |
| कथय | = | చెప్పవలసినది |
| इति | = | అని |
| सोऽपि | = | ఆ సోమదత్తుడు కూడ |
| मित्तसन्दर्शन | = | మిత్రుని సందర్శనము వలన కలిగిన |
| व्यतिकर | = | ఆనందముచే |
| अपगत = | = | పోగొట్టబడిన |

12)

| | | |
|---|---|---|
| चिन्ताज्वरातिशय: | = | (బాధకలిగినవాడై) చింతా జ్వరము కలిగినవాడై |
| मुकुलितकरकमल: | = | రెండు చేతులను జోడించినవాడై (నమస్కరించినవాడై) |
| सविनयं | = | సవినయముగా |
| आत्मीयप्रचारप्रकारं | = | తన వృత్తాంత ప్రకారమును |
| अवोचत् | = | పలికెను |

## 2-7-2 వ్యాస ప్రశ్నలు - సమాధానములు

**1. राजवाहनकृतं द्विजोपकृतिं विशदयत**

కవి పరిచయము :

कविरविरूदितो दण्डी भूमण्डलमण्डनीभूत: सततम् ।

यस्य हि कवितासार्थं सुधासदृशं बुधा भजन्ते ॥ అని పండితులు ప్రస్తుతించిన మహనీయుడు, లలిత పదజాలముతో, రసభరితముగా, గుణరహితముగా కావ్యరచన చేయుటలో సమర్థుడు దండి మహాకవి. ఇతడు సంస్కృత భాషలో దశకుమార చరితము, కావ్యాదర్శము, ఛందోవిచితి అను మూడు గ్రంథములను రచించెను. వానిలో దశకుమారచరితము గద్య కావ్య ప్రపంచమేన విశిష్టస్థానమును అలంకరించెను. అందలి పూర్వపీఠిక లోని 'द्विजोपकृति:' అను ద్వితీయోచ్ఛ్వాసము పాఠ్యభాగముగా స్వీకరింపబడినది. ఇందు రాజవాహనుడు మాతంగుడను పేరు గల బ్రాహ్మణునకు చేసిన ఉపకారమును కవి అద్భుతముగా వివరించెను.

ద్విజోపకృతి కథ: రాజహంసుని కుమారుడు రాజవాహనుడు. అతడు తన మిత్రులతో కలిసి పెరిగి పెద్దవాడై సర్వకళలలో సమస్త విద్యలలో ఆరితేరెను. ఇట్లుండగా ఒకనాడు వామదేవుడను మహర్షి రాజహంసుని వద్దకు వచ్చి అతనిని దీవించి ఇట్లనెను. "మహారాజా! నీ మనోరథమును ఫలింపజేయగల అవక్ర పరాక్రమశాలి నీ కుమారుడు. సహచరులతో కూడియున్న ఇతని దిగ్విజయయాత్రారంభయునకు ఇదే మంచి సమయము.

सहचरसमेतस्य नूनमेतस्य दिग्विजयारम्भ समय एष: ।

ఆమాటలను విన్న రాజహంసుడు రాజవాహనునకు, అతని మిత్రులకు చక్కని ఉపదేశమును చేసి ఒక శుభముహూర్తమున వారిని దిగ్విజయయాత్రకు పంపెను.

మాతంగుని దర్శనము: ఆ విధముగా బయలుదేరిన రాజవాహనుడు తన మిత్రులతో కలిసి వింధ్యారణ్యమును ప్రవేశించెను. అక్కడ అతనికి ఒక మానవుడు కనిపించెను. అతని రూపురేఖలను చూచి ఆశ్చర్యపడిన రాజవాహనుడు

''ननु मानव ! जनसङ्गरहिते मृगहिते धारेप्रचारे कान्तारे विन्धयाटवीमध्ये भवानेकाकी किमिति निवसति'' ?

"ఓ మానవా! నరసంచారములేని ఈ భీకర కీకరారణ్యములో నీవు ఎందుకు నివసించుచున్నావు? నీ భుజముపై ఉన్న యజ్ఞోపవీతము బ్రాహ్మణత్వమును శరీరముపై ఉన్న గాయముల మచ్చలు కిరాతత్వమును తెలియజేయుచున్నవి. ఇంతకు మీరెవరు?" అని ప్రశ్నింపగా అతడు ఇట్లనెను.

మాతంగుని వచనములు: ఓ రాజకుమారా! బ్రాహ్మణవంశములో జన్మించిన నేను వేదాధ్యయనమును, సదాచారమును విడిచి భ్రష్టుడనై బోయవారితో కలిసి నివసించుచున్నాను. నావంటి మరికొంతమంది భ్రష్టబ్రాహ్మణులు, నేను ఈ బోయవారితో కలిసి ధనవంతులను, బాటసారులను దోచుకొనుచు అనేక అకృత్యములను చేయుచు కాలము గడుపుచున్నాము. ఒకనాడు నా అనుచరులు ఈ అరణ్యములో ఒక బ్రాహ్మణోత్తముని హింసించసాగిరి. ఆ దృశ్యమును చూచి తట్టుకొనలేని నేను ''ननु पापा: न हन्तष्यो ब्राह्मण:'' "ఓ పాపాత్ములారా! బ్రాహ్మణుని చంపరాదు." అని వారికి హితమును ఉపదేశించితిని. ఆ పాత వాక్యములు రుచింపని నా అనుచరులు నన్ను కొట్టి పారిపోయిరి. ఆ దెబ్బలకు మృతిచెందిన నేను యమలోకమునకు వెళ్ళితిని.

యమసందర్శనము: అక్కడ నవరత్నఖచిత సింహాసనముపై కూర్చొని ఉన్న యమధర్మరాజు నన్నుచూచి "सचिव! नैषोऽमुष्य मृत्युसमयः" ఓ చిత్రగుప్తా! ఇతని మరణసమయము ఇదికాదు. ఇతడు ఎన్ని ఘోరకృత్యములను చేసినప్పటికిని బ్రాహ్మణుని రక్షించుటకై ప్రాణార్పణ చేసినాడు. కనుక ఇతని పాపములు నశించినవి. అందువలన ఇక్కడ పాపాత్ములు అనుభవించెడి నరకములను ఇతనికి చూపించి ఇతని శరీరములోనికి తిరిగి ఇతనిని ప్రవేశపెట్టవలసినది." అని చిత్రగుప్తుని ఆజ్ఞాపించగా అతడు అట్లే చేసెను. ఆ విధముగా ప్రాణములను తిరిగి పొందిన నేను శీతలోపచారములతో నన్ను రక్షించుచున్న బ్రాహ్మణుని చూచి నమస్కరించితిని. అతడు నా గాయములకు పసరుపూసి గాయములు మానిన పిదప నాకు పరమేశ్వరుని పూజావిధానమును నేర్పి తన నివాసమునకు వెడలినాడు. ఆనాటినుండి నా బంధువర్గమును, కిరాతవర్గమును విడిచి వారికి దూరముగా ఈ అరణ్యములో పరమేశ్వర ధ్యానము చేయుచు కాలము గడుపుచున్నాను." అని తన వృత్తాంతమును రాజవాహనునకు వివరించెను.

మాతంగునకు స్వప్నములో పరమేశ్వర సాక్షాత్కారము:

పిమ్మట ఒంటరిగా రహస్యముగా మిత్రులనుంచి దూరముగా రాజవాహనుని తీసుకొని వెళ్ళిన మాతంగుడు రాజవాహనునితో ఇట్లనెను. "ఓ రాజకుమారా! గడచిన రాత్రి పరమేశ్వరుడు నా స్వప్నమున సాక్షాత్కరించి "మాతంగా! దండకారణ్యమున ప్రవహించెడి ఒక నదీతీరమున సిద్ధులు, సాధ్యులు ఆరాధించెడి ఒక స్ఫటికలింగము కలదు. దానికి సమీపమునగల బిలములో ఉన్న తామ్రశాసనముపై పాతాళలోకమునకు ప్రభువు కాదగిన విధానమున్నది. దానిని నీవు ఆచరించి పాతాళలోకమునకు రాజువు కావలసినది. నీకు సహాయార్థమై నేడో రేపో ఒక రాజకుమారుడు నీ వద్దకు రాగలడు." అని నాకు చెప్పినాడు. ఆ మహనీయుని వచనానుసారము మీరు వచ్చితిరి "तदादेशानुसारमेव भवदागमनं अभूत् ।" అని రాజవాహనునితో పలికి అతనితో కలిసి బిలమువద్దకు వెళ్ళి అందలి తామ్రశాసనమును గ్రహించెను. పిమ్మట ఆ శాసనముపైగల విధానము ప్రకారము రాజవాహనునితో కలిసి పాతాళమునకు వెళ్ళెను. అక్కడ విధివిధానము ప్రకారము హోమము చేసిన మాతంగుడు ఆ హోమాగ్నిలో తన శరీరమును దగ్ధము చేసుకొని దివ్యదేహమును పొందెను. అదే సమయమున ఒక దివ్యకన్యక కలహంస గమనముతో మాతంగుని వద్దకు వచ్చి నమస్కరించి అతనికి ఒక దివ్య మణిని ఇచ్చి ఇట్లనెను.

కాళింది వచనములు: భూసురోత్తమా! నేను అసురచక్రవర్తి కుమార్తెను. నా పేరు కాళింది. దేవదానవ సంగ్రామములో విష్ణువు చేతిలో నా తండ్రి మరణించినాడు. పితృవియోగముతో నేను బాధపడుచుండగా ఒక సిద్ధతాపసుడు నావద్దకు వచ్చి "అమ్మా! దివ్య దేహధారియైన ఒక మానవుడు నిన్ను వివాహమాడి ఈ పాతాళలోకమునకు ప్రభువు కాగలడు అని నాకు చెప్పినాడు. ఆనాటినుండి వర్షాగమనమునకై ఎదురుచూచెడి జాతకపక్షివలె మీ ఆగమనమునకై చిరకాలమునుండి ఎదురుచూచుచున్నాను. "चातकी वर्षागमनमिव तवालोकनकाङ्क्षिणी चिरं अतिष्ठम्" । ఈ నాటికి నా నిరీక్షణ ఫలించినది. ఆ మాటలను విన్న మాతంగుడు రాజవాహనుని అనుమతితో కాళిందిని వివాహమాడి పాతాళలోకమునకు రాజయ్యెను. తన మిత్రులకు తెలియకుండా రహస్యముగా వచ్చిన రాజవాహనుడు తిరిగి తన మిత్రులవద్దకు బయలుదేరెను.

ఉపసంహారము: అప్పుడు మాతంగుడు కాళింది తనకు ఇచ్చిన దివ్యమణిని రాజవాహనునకు ఇచ్చెను. దానిని తీసుకొని బయలుదేరిన రాజవాహనునకు మార్గమధ్యములో సోమదత్తుడు కనిపించెను. అతని సందర్శనముతో రాజవాహనుడు రాజవాహనుని సందర్శనముతో సోమదత్తుడు పరమానందమును పొందిరి.

## 2-7-3 सन्दर्भवाक्यानि

### 1. नूनमेतस्य दिग्विजयारम्भ समय एषः ।

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన द्विजोपकृतिः అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: రాజహంసుని కుమారుడు రాజవాహనుడు అతడు తన మిత్రులతో కలిసి పెరిగి పెద్దవాడై సర్వకళలలో సమస్త విద్యలలో ఆరితేరెను. ఇట్లుండగా ఒకనాడు వామదేవుడను మహర్షి రాజహంసుని వద్దకు వచ్చి అతనిని దీవించి "మహారాజా! నీ మనోరథమును ఫలింపజేయగల అవక్రపరాక్రమశాలి నీ కుమారుడు." అని రాజహంసునితో పలికిన సందర్భమున వామదేవుడు పలికిన పలుకులివి.

భావము: ఓ మహారాజా! ఇదియే ఇతని దిగ్విజయారంభమునకు తగిన సమయము.

**2. विन्ध्याटवीमध्ये भवान् किमित्येकाकी वसति ?**

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన **द्विजोपकृतिः** అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: వామదేవుని ఉపదేశానుసారము రాజహంసుడు తన కుమారుడగు రాజవాహనుని, అతని మిత్రులను దిగ్విజయయాత్రకు పంపెను. ఆ విధముగా మిత్రులతో కలిసి బయలుదేరిన రాజవాహనుడు వింధ్యారణ్యమును ప్రవేశించెను. అక్కడ అతనికి ఒక మానవుడు కనిపించెను. అతని రూపురేఖలను చూచి అపరిమితమైన ఆశ్చర్యమును రాజవాహనుడు పొందెను. ఆ సందర్భమున అరణ్యమున తనకు కనిపించిన మానవునితో రాజవాహనుడు పలికిన పలుకులివి.

భావము: ఓ మానవా! నరసంచారములేని ఈ వింధ్యారణ్యమున నీవు ఒంటరిగా ఎందుకు నివసించుచున్నావు?

**3. सचिव ! नैषोऽमुष्यमृत्युसमयः ।**

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన **द्विजोपकृतिः** అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: మాతంగుడు తన అనుచరులతో కలిసి అరణ్యములో బాటసారులను దోచుకొనుచుండగా ఒక బ్రాహ్మణుడు వారికి కనిపించెను. అతనిని మాతంగుని అనుచరులు హింసించసాగిరి. ఆ దృశ్యమును చూచి తట్టుకొనలేని మాతంగుడు వారిని వారించగా వారు ఆగ్రహించి అతనిని కొట్టి పారిపోయిరి. ఆ దెబ్బలకు మృతిచెందిన మాతంగుడు యమలోకమునకు వెళ్ళెను. ఆ సందర్భమున మాతంగుని చూచిన యమధర్మరాజు చిత్రగుప్తునితో పలికిన పలుకులివి.

**4. अस्मिन् कानने दूरीकृतकलङ्को वसामि ।**

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన **द्विजोपकृतिः** అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: మాతంగుడు తన వృత్తాంతమును రాజవాహనునకు వివరించుచు "రాజకుమారా! యమధర్మరాజు ఆజ్ఞానుసారము నా ప్రాణములను నా శరీరములోనికి చిత్రగుప్తుడు ప్రవేశపెట్టినాడు. ఆ విధముగా ప్రాణములను పొందిన నేను శీతలోపచారములతో నన్ను రక్షించెడి బ్రాహ్మణుని చూచి నమస్కరించగా అతడు నా గాయములు మానిన పిదప నాకు పరమేశ్వరుని పూజావిధానమును నేర్పి తన నివాసమునకు వెళ్ళినాడు. ఆనాటినుండి నేను నా బంధువర్గమును, కిరాతవర్గమును విడిచి అరణ్యములో నివసించుచున్నాను." అని తన వృత్తాంతమును రాజవాహనునకు వివరించిన సందర్భమున రాజవాహనునితో మతంగుడు పలికిన పలుకులివి.

భావము: ఈ అడవిలో కళంకరహితుడనై నివసిస్తున్నాను.

**5. तदादेशानुसारमेव भवदागमनमभूत् ।**

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన **द्विजोपकृतिः** అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: మిత్రులనుండి రాజవాహనుని దూరముగా తీసుకొని వెళ్ళిన మాతంగుడు అతనితిన నమస్కరించి "రాజకుమారా! గడచిన రాత్రి పరమేశ్వరుడు నా స్వప్నములో సాక్షాత్కరించి "మాతంగా దండకారుణ్యమున ప్రవహించెడి ఒక నదీతీరమున సిద్ధులు, సాధ్యులు ఆరాధించెడి ఒక స్ఫటికలింగము కలదు. దానికి సమీపమునగల బిలములో ఉన్న తామ్రశాసనములో పాతాళమునకు ప్రభువు కాదగిన విధానమున్నది. దానిని నీవు ఆచరించి పాతాళమునకు రాజువు కావలసినది. నీకు సహాయార్థమై నేడో రేపో ఒక రాజకుమారుడు నీ వద్దకు

రాగలడు" అని నాతో పలికినాడు. అని తన వృత్తాంతమును రాజవాహనునకు వివరించిన సందర్భమున మాతంగుడు పలికిన పలుకులివి.

భావము: ఆ పరమేశ్వరుని వచనానుసారమే మీరు నావద్దకు వచ్చితిరి.

6. **चातकी वर्षागमनमिव तवालोकनकाङ्क्षिणी चिरमतिष्ठम् ।**

కవిపరిచయము: ఈ వాక్యము దండిమహాకవి రచించిన దశకుమారచరితమునందలి పూర్వపీఠికనుండి గ్రహించబడిన ద్విజోపకృతి: అను పాఠ్యభాగమునుండి స్వీకరించబడినది.

సందర్భము: హోమాగ్నిలో తన శరీరమును దగ్ధము చేసుకొని దివ్య దేహమును పొందిన మాతంగుని వద్దకు ఒక ద్విజకన్యక వచ్చి "ఓ భూసురోత్తమా! నేను అసురచక్రవర్తి కుమార్తెను. నా పేరు కాళింది. దేవదానవ సంగ్రామములో విష్ణువు చేతిలో నా తండ్రి మరణించినాడు. పితృవియోగముతో బాధపడెడి నావద్దకు ఒక సిద్ధతాపసుడు వచ్చి "అమ్మా! ఒక దివ్యదేహధారియైన మానవుడు నిన్ను వివాహయాడి ఈ పాతాళలోకమునకు ప్రభువు కాగలడు." అని నాతో చెప్పినాడు అని తన వృత్తాంతమును మాతంగునకు వివరించిన సందర్భమున కాళింది పలికిన పలుకులివి.

భావము: వర్షాగమనమునకై ఎదురుచూచెడి చాతకపక్షివలె మీ ఆగమునకై చిరకాలమునుండి ఎదురు చూచుచుంటిని.

## 2-7-4 వ్యాకరణాంశములు

### सन्धय:

| | | | |
|---|---|---|---|
| 1. | सोऽपि | – स: + अपि | – विसर्गोत सन्धि: |
| 2. | नैषोऽमुष्य | – नैष: + अमुष्य | – विसर्गोत सन्धि: |
| 3. | चरितोऽप्ययम् | – चरित: + अत्ययम् | – विसर्गोत सन्धि: |
| 4. | अत्यष्णी | – अति + उष्णी | – यणादेशसन्धि: |
| 5. | स्मरनस्मिन् | – स्मरन् + असिमन् | – डमुशागमसन्धि: |
| 6. | राजन्नतीते | – राजन् + अतीते | – ड.मुडगमसन्धि: |
| 7. | तथेत्युक्ता | – तथा = इत्युक्ता | – गुणसधि: |
| 8. | लोकैककवीर: | – लोक+ एकवीर: | – वृद्धिसन्धि: |
| 9. | तेनैवोपेत्य | – तेनैव + उपेस | – गुणसन्धि: |
| 10. | सुरोत्मय | – सुर + उत्तमाय | – गुणसन्धि: |
| 11. | सोत्कण्ठा | – सा + उत्कण्ठा | – गुणसन्धि: |
| 12. | भूसुरोत्तम | – भूसुर + उत्तम | – गुणसन्धि: |
| 13. | हर्षोत्कर्ष | – हर्ष + उत्कर्ष | – गुणसन्धि: |
| 14. | केयम् | – का + इयम् | – गुणसन्धि: |

समार्से

| समस्तपदम् | | विग्रहवाक्यम् | सामास नाम |
|---|---|---|---|
| 1. | आनतशिरा: | - आनतं शिर: यस्य स: | - द्विपद बहुव्रीहि समास |
| 2. | विहिताशी: | - विहिता: आशी: येन समास | - द्विपद बहुव्रीहि समास |
| 3. | नुतमित्र: | - नुतानि मित्राणि यस्य स: | - द्विपद बहुव्रीहि समास |
| 4. | अपहसितसमीरण | - अपहसित: समीरण: येन स: | - द्विपद बहुव्रीहि समास |
| 5. | लोचनपुरूषम् | - लोचनायरो: परुषम् | - षष्ठी तत्पुरुष समास: |
| 6. | विहितपूजन: | - विहितं पूजनं यस्य स: | - द्विपद बहुव्रीहि समास |
| 7. | शेरुणनयना: | - रोषेण अरुणानि नयनानि | - द्विपद बहुव्रीहि समास |
| 8. | गतजीवित: | - गतम् जीवतिम् यस्य स: | - द्विपद बहुव्रीहि समास |
| 9. | दयायत्तचिन्त: | - दयया आयत्तं चित्तम् यस्य स: | - द्विपद बहुव्रीहि समास |
| 10. | शीतलोपचारम् | - शातलमूच तत् उपचारम् च | - विशेषण पूर्वपद कर्मधारय समास |
| 11. | विदितो दन्त: | - विदित: उदन्त: येन स: | - द्विपद बहुव्रीहि समास |
| 12. | दूरोकृतकलङ्क: | - दूरीकृतॅ कलङ्क: येन स: | - द्विपद बहुव्रीहि समास |
| 13. | त्रिचतु: | - त्रणि का चतारि क | - संख्योभयपद बहुव्रीहि समास |

రచయిత

**డా॥ కె.వి.యల్.యన్. అప్పలాచార్యులు**

సంస్కృత అధ్యాపకులు

జె.కె.సి. కళాశాల, గుంటూరు.

# मृतोज्जीवनम्

## విషయసూచిక

| | |
|---|---|
| 2-8-1 | గ్రన్థ పరిచయము |
| 2-8-2 | మృతోజ్జీవనము పాఠ్యభాగము |
| 2-8-3 | విశేష శబ్దార్థములు |
| 2-8-4 | సన్ధికార్యములు |
| 2-8-5 | సమాసములు |
| 2-8-6 | సందర్భ వాక్యములు |
| 2-8-7 | నిబంధ ప్రశ్న |

# मृतोज्जीवनम्

### 2 -8-1 ग्रन्थपरिचय:

గ్రన్థ పరిచయము : महाराज ................ निश्चेतुमशक्य एव ।

'ద్వాత్రింశత్పుత్తలికాసింహాసనమ్' అను గ్రంథము నుండి గ్రహించబడిన పాఠ్యభాగమిది. ముప్పది రెండు బొమ్మలు చెక్కబడి యున్న మహారాజ విక్రమాదిత్యుని సింహాసన మొకటుండెను. ఆ బొమ్మలచే వర్ణింపబడిన కథలే ఈ గ్రంథమున కూర్చబడినవి. ఆ సింహాసనమును ఇంద్రుడు విక్రమాదిత్యునకు ఇచ్చెను. విక్రమాదిత్యుడు చనిపోయిన పిదప భోజమహారాజునకు ఆ సింహాసనము లభించినది. ఆ సింహాసనమును అధిష్ఠించ గోరుచున్న భోజరాజునుద్దేశించి సింహాసనమున చెక్కబడిన బొమ్మలు కథలను క్రమముగా చెప్పినవి. (ఇలా రోజు కొక కథ చెప్పిన బొమ్మలు, భోజరాజుని సింహాసన మధిష్ఠించకుండా చేస్తాయి).

ఈ కథా గ్రంథము బహురూపములుగా లభించుచున్నది. ఒకటి వర్ణనలతో కూడిన పద్యబాహ్యాళిముతో కూడిన గద్యమయరూపము. వేరొకటి ఉపదేశ పద్యములతో నిండియున్న పద్యమయ రూపము. వేరొకటి ఉపదేశ పద్యములతో నిండియున్న పద్యమయ రూపము. మరియొకటి కేవలము పద్యాలతో కూడిన కథారూపము. ఆధునిక భాషలలో అనువదింపబడుట చూచినచో ఈ గ్రంథమునకు కల లోక ప్రియత్వము తెలియుచున్నది. బేచతాల పంచవింశంతి' గ్రంథము తరువాత రచింపబడిన గ్రంథమైనప్పటికి ఈ గ్రంథము రచయిత విషయమున మౌనమునే వహించినది.ఈ గ్రంథము యొక్క కర్తను కాలమును నిర్ణయించి చెప్పుట అశక్యమే.

### 2 -8-2 मृतोज्जीवनम् -

अथापरे द्युः सुखेन वर्तते । పిమ్మట మరుసటి దినమున మేల్కొన కోరికచే పరవశుడై సింహాసనమును అధిష్ఠించవలెనను కోరికచే

సింహాసనమును మురిపెముగా చూచుచున్న భోజుని మాటల సంకెళ్ళతో నిరోధించుచూ మరియొక బొమ్మ పలికెను.

మహారాజా ! భోజదేవా ! విక్రమార్కుడు రాజ్య పాలన చేయుచుండగా సమస్త జనులు సుఖముగా యుండిరి. లోకమున కంటక ప్రాయులైన దుర్జనుల బాధలేదు. సర్వజనులు సదాచార సంపన్నులై యున్నారు. బ్రాహ్మణులు వేద శాస్త్రములను అధ్యయనము చేయుచూ స్వధర్మమును ఆచరించుచూ యజన యాజన అధ్యయన అధ్యాపన దాన పరిగ్రహ రూపములైన షట్ కర్మలను నిర్వర్తించువారుగా ఉండిరి. సమస్త వర్ణములకు సిద్ధియందు యశస్సు నందు అభిరుచి, పరోపకారము చేయుసంస్కారము. అసత్యము నందు అప్రీతి, లోభమునందు ద్వేషము, ఇతరులపై అపవాదము మోపుట యందు అనాదరము, జీవకారుణ్యము నందు అనురాగము, పరమేశ్వరుని యందు భక్తి, దేహమునందు మమకారము లేకుండుట, నిత్యా నిత్య వస్తు వివేక దర్శనము. పరలోక విషయమున అభీష్టము, వాక్కున సత్యము. ఇచ్చిన మాటను కాపాడుకొనుట యందు దృఢనిశ్చయము, హృదయము నందు ఔదార్య గుణము. ఈ విధముగ సర్వ ప్రజ సత్సంస్కారమును ఆశ్రయించి, పవిత్రమైన హృదయము కలిగి రాజానుగ్రహము వలన సుఖముగా ఉండెను.

**तस्मिनन्नगरे ........................ नित्यम् । यतः -**

ఆ నగరమున ధనదుడను పేరు గల ఒకానొక వైశ్యుడుండెను. అతని సంపదకు హద్దులేదు. అందుచే అతడే వస్తువు కోరితే ఆ వస్తువు అతనిగృహము నందే లభించుచుండెను. ఈ విధముగ సకల సంపదలకు నిలయమైన వైశ్యునకు సర్వవస్తువులందు అనిత్యమను ఆలోచన కలిగెను. ఈ సంసారము నిస్సారమైనది. సుదుర్లభమైన సర్వవస్తువులు అనిత్యములై. ఎందుకనగా -

**गगन ...................... संसारवृत्तम्**

ప్రియరాంద్రతో సంగమము ఆకాశనగరం లాంటిది. యౌవనము గాని ధనముకాని మేఘ సమూహముతో సమానము. ఆత్మీయులు, బిడ్డలు, దేహము మొదలగు వన్నియు మెరుపువలె చంచలములు. ఈ సమస్త లోకవృత్తము క్షణికమైనది. తెలుసుకొనుము.

**उक्तञ्च - शरण .... कर्मपाइाम् ।**

పెద్దలచే ఇట్లు చెప్పబడెను.

మనలను ఆశ్రయించి యున్ననూ, ఆశ్రయించకున్ననూ బాంధవ్యము బంధనానికి మూలము. మనలను ఆశ్రయించియున్నప్పటికి భార్య ఆపదలకు ద్వారము, మతి చలించిన పుత్రులు శత్రువులు. ఈ కర్మ పాశమంతటిని విడువుము. నిర్మలమైన ధర్మమును సేవించుము.

**अतः संसारिणां ....... दानं सुप्रात्रगम् ॥**

కనుక ఈ లోకమందున్న జీవులకు ధర్మమే శరణ్యము. అటులనే చెప్పబడెను.

ప్రాణులచే పాలించబడిన ధర్మము ప్రాణులను రక్షించును. మనచే హానిని పొందిన ధర్మము మనకు హానిని కలిగించును. కనుక ధర్మమునకు హాని చేయరాదు. ధర్మమే ఈ లోకమందలి ప్రాణులందరికి శరణ్యము.

ధర్మము సంపదలు చేకూర్చును, యోగులు ధ్యానించెదరు. ధర్మము మించిన మిత్రుడు లేడు. ధార్మికుని కంటె సౌఖ్యవంతుడు లేడు పండితుడునూ లేడు.

ధర్మము మానవునకు శాశ్వతానందమును ప్రసాదించును. ధర్మము స్వర్ణపర్వతమున నిరంతర సుఖానుభూతులను కలిగించుటకు సమర్థమైనది. ధర్మము మోక్షకాంతా సమాగమ సమర్థమైన శరీరమందించదా ?

కనుక బుద్ధిమంతులు, ధర్మోపార్జనకై సంపాదించిన ధనమును యోగ్యులకు దానము చేయవలెను. అట్టి వారికి ఇచ్చిన ధనము పనేక ప్రకారముల వృద్ధి నొందును. అదియే పెద్దలచే చెప్పబడెను.

మేఘము నుండి జాలువారిన నీటిబిందువు సముద్రము నందలి ఆలి చిప్పలో ముత్యముగా పరిణమించినట్లు సత్పాత్రులందుంచబడిన దాత ధనము విశేష వృద్ధి నొందును.

మరియు -

మంచినేలను చేరిన అత్యల్పమైన మఱ్ఱి విత్తనము మిక్కిలి విస్తరించినట్లు యోగ్యులను చేరిన దానము బహు ప్రకారములు అభ్యుదయము నొందించును.

**इति बहुधा ......................... निर्गतः ।**

అని బాగుగా యోచించి సదాచార సంపన్నులైన బ్రాహ్మణులను పిలచి, వారి ద్వారా హేమాద్రిచే ప్రతిపాదింపబడిన దాన ఖండమున చెప్పబడిన, గోదాన, కన్యాదాన, విద్యాదాన, భూదాన, ఉదకదాన ప్రకారములను విని, యోగ్యులకు ఆ దానముల నొసంగి నిర్మలమైన హృదయము కలవాడై మరల ఇట్లు ఆలోచించెను. 'నేను ద్వారకకు వెళ్లి శ్రీ కృష్ణుని దర్శనము చేసినప్పుడే నేను చేసిన దానములు సఫలమగును' అని ఆలోచించి శ్రీనివాసుని నగరమునకు (ద్వారకకు) బయలు దేరెను.

**अथ .............. वृत्तान्तमकथयत् ।**

సముద్ర తీరమును చేరి, నావికుని పిలచి, అతనికి అనంతమైన ధనము నిచ్చి, భిక్షుకులను, యోగులను, విదేశ జనులను, అనాథలను ఎక్కించి, వారితో స్నేహముగ మాట్లాడుతూ, ధర్మగోష్ఠులు చేయుచూ వెళ్లుచుండగా అంతలో సముద్ర మధ్యంలో ఒక చిన్న పర్వతమును చూచెను. ఆ పర్వతముపై ఒక గొప్ప దేవాలయముండెను. పిదప ఆ దేవాలయమునకు వెళ్ళి, భువనేశ్వరీ దేవిని షోడశోపచారములతో పూజించి, నమస్కరించి, దేవికి ఎడమభాగమున దృష్టినిల్పినంతనే తల నరకబడియున్న స్త్రీ పురుషుల జంటను చూచి, ముందున్న గోడపై వ్రాయబడి యున్న అక్షరములను చూచెను. 'మహాధైర్య సంపన్నుడైన ఎవరైనా పరోపకారుడు, తన కంఠరుధిరముతో భువనేశ్వరీ దేవి నారాధించినచో అప్పుడు స్త్రీ పురుష యుగళము సజీవమగును అని ఈ విధముగా వ్రాయబడిన్నది చదివి, ఆశ్చర్యమునొందిన ధనదుడు మరల నావనెక్కి, ద్వారావతికి వెళ్లి, అచ్చట శ్రీకృష్ణుని చూచి

శ్రీ కృష్ణునకు చేసిన ఒక నమస్కారము పది అశ్వమేధ యాగావబృథ స్నానములతో సమానము. (యజ్ఞానంతరము చేయు పవిత్ర స్నానము అవబృథ మందురు) పది అశ్వమేథములు నాచరించిన వాడు మరల జన్మ నొందును. కృష్ణునకు నమస్కరించిన వాడు మోక్షముల నొందును' అని శ్రీకృష్ణునకు చేయు నమస్కారము మోక్షఫలమునకు సాధనమని ఆలోచించి, అతనికి సాష్టాంగముగ ప్రణమిల్లి, షోడశోపచారములతో పూజించి, తన నగరమునకు చేరెను. పిమ్మట బంధువులందరిని శ్రీ కృష్ణ ప్రసాదమొసగి గౌరవించి, అపూర్వమైన వస్తు వొకటి స్వీకరించి రాజదర్శనమునకై వెళ్లెను. ఎందువలననగా -

రాజును, దేవతను, గురువును, రిక్తహస్తములతో సందర్శించరాదు. విశేషించి జ్యోతిష్కుని ఫలములతోడ్కొని వెళ్లినప్పుడే ప్రయోజన ముండును. అటులనే

తనకిష్టమైన భార్యను, ప్రేమపాత్రుడైన స్నేహితుని, చిన్నవాడైన పుత్రుని వట్టి చేతులతో దర్శించరాదు. అటులనే జ్యోతిష్కుని రాజును దర్శించినప్పుడును వట్టి చేతులతో దర్శించరాదు.

తరువాత కృష్ణప్రసాదమును బహూకృతిని రాజునకు సమర్పించి కూర్చొనెను. పిదప రాజు ధనదుని యాత్ర క్షేమముగా జరిగెనా? అని అడిగి, ఏదైనా అపూర్వ విషయమున్నచో చెప్పమనెను. అతడు సముద్రమధ్య మున్న భువనేశ్వరీ దేవాలయ వృత్తాంతమును చెప్పెను.

**तच्छ्रुत्वा ......................... निजनगरमगमत् ।**

అది విని ఆశ్చర్యము నొందిన రాజు ఆ ధనధునితో కూడి ఆ ప్రదేశమును చేరి, దేవాలయమున దేవతకు వామభాగమున యున్న జంట మొండెములను చూచెను. అనంతరము దేవతను మనసున ధ్యానించి ఖడ్గముతో తన కంఠముపై వ్రేటు వేయుటకు సన్నద్ధుడు కాగా, అంతలో ఆ జంట మొండెములు శిరస్సులను దాల్చి ప్రాణములను పొందెను. రాజు హస్తము నుండి ఖడ్గమును లాగివేసి దేవత ఇట్లు పలికెను. ఓ రాజా! ప్రసన్నురాలునైతిని. వరమును కోరుకొనుము. ఓ దేవి ! ప్రసన్నురాలవైతి వేని ఈ జంటకు రాజ్యము నొసగుము' అని రాజు పలికెను. పిదప దేవి ఆ జంటకు రాజ్యమొసగెను. రాజు ధనదునితో తన నగరమునకు చేరెను.

**इति कथां ................ तूष्णीमासीत् ।**

అని కథను చెప్పి బొమ్మ భోజరాజుతో పలికెను. 'రాజా ! నీ యందు ఈ ప్రకారమైన పరోపకారము చేయు శక్తి యున్నచో సింహాసనము నధిష్ఠించుము" రాజు మౌనముగా ఉండెను.

## 2 -8-3 शब्दार्थः ।

**षट्कर्मनिरतः** - యజనము - యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, పరిగ్రహము అనునవి షట్కర్మలని చెప్పబడుచున్నవి. ఈ ఆరు ధర్మముల నాచరించుట బ్రాహ్మణత్వమనబడును. అట్టి ధర్మమున లగ్నమైనవాడు షట్కర్మనిరతుడు.

**सिद्धिः** - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశిత్వము - వశిత్వము అను ఎనిమిది సిద్ధులనబడును.

**न्यग्रोधः** - వటవృక్షము - మఱ్ఱిచెట్టు

**द्वारावती** - ద్వారకానగరము

అయోధ్య, మధుర, మాయ, కాశీ, కాంచీ, అవంతిక, ద్వారావతి అను ఏడు నగరములు మోక్షదాయకములు.

**षोडशोपचारः** - ఇష్ట దేవతను ఆరాధించునపుడు పదియారు కర్మలుర చేయవలసినవిగ చెప్పబడినవి - అవి

ఆసనము, స్వాగతం, పాద్యం, అర్ఘ్యం, ఆచమనీయం, మధుపర్కం, ఆచమన, స్నానం వస్త్రం, ఆభరణం, గన్ధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం వందనమనునవి.

**नैमित्तिकः** - దైవజ్ఞుడు, భవిష్యత్ వక్త, జ్యోతిష్కుడు

**कबन्धम्** - శిరస్సు తెగ ప్రాణము కోల్పోయిన దేహము, మొండెము

## 2 -8-4 सन्धि कार्याण

| | | |
|---|---|---|
| एक + अन्या | **एकान्या** | **सवर्ण दीर्घ सन्धिः** |
| पर + उपकारः | **परोपकारः** | **गुण सन्धिः ।** |
| सर्वः + अपि | **सर्वोऽपि** | **विसर्ग सन्धिः ।** |
| असरः + अयम् | **असारोऽयम्** | **विसर्ग सन्धि** |
| च + उक्तम् | **चोक्तम्** | **गुणसन्धिः** |
| तस्मिन् + अर्पितम् | **तस्मिन्नर्पितम्** | **ङमुडागम सन्धिः** |
| मया + एतत् | **मयैतत्** | **वृद्धि सन्धिः** |
| भुवन + ईश्वरी | **भुवनेश्वरी** | **गुण सन्धिः** |
| दत्वा + उपविष्टः | **दत्वोपविष्टः** | **गुणसन्धिः** |
| तर्हि + अस्मै | **तर्ह्यस्मै** | **यणादेश सन्धिः** |
| त्वयि + एवम् | **त्वय्येवम्** | **यणादेश सन्धिः** |
| तत् + श्रुता | **तच्छ्रुता** | **श्चुत्व सन्धिः** (श्र्जचत प्रयुक्त छत सन्धिः) |

## 2 -8-5 समस्तपदानां विग्रहानि समासनामानि चाभिजानीत ।

| | | |
|---|---|---|
| दुर्जनकण्टक: | दुर्जन: कण्टक:इव | उपमानोत्तरकर्मधारय: |
| अप्रणय: | न प्रणय: | नञ्तत्पुरूष: |
| वाक्शृङ्खला | वाक्एवशृङ्खला | अवधारणापूर्वपद कर्मधारय: |
| निर्ममता | ममताया: अभाव: | अव्ययीभाव: |
| सस्नेहम् | स्नेहेण सहित: | सह पूर्वपद बह व्रीहि |
| अनादर | न + आदर: | नञ् तत्पुरूष: |
| प्रियवचनानि | प्रियानिचतानिवचननि | विशेषणपूर्वपद कर्मधारय: |
| साष्टङ्गम् | अष्टाङ्गै: सहितम् | सहप्रर्वपदबहुव्रीहि: |
| समुद्रशुक्ति: | समुद्रे शुक्ति: | सप्तमी तत्पुरूष: |

## 2-8-6 सन्दर्भ वाक्यानि

1. **लोके दुर्जन कण्टको नास्ति ।**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తలికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : విక్రమార్క సింహాసనమును అధిరోహించుటకై ఉద్యుక్తుడైన భోజరాజును నిరోధించుచూ సింహాసనమున చెక్కబడిన బొమ్మ విక్రమార్కుని పరోపకార బుద్ధిని తెల్పు కథను మొదలిడి విక్రమార్క రాజ్యపాలనను వర్ణించుచూ పలికిన మాటలివి.

వాక్యార్థము : లోకమున కంటక ప్రాయులైన దుర్జనుల బాధలేదు.

భావము : విక్రమార్కుడు ప్రజలను పాలించుచుండగా ప్రజలు దుర్జనుల బాధ లేక సదాచార సంపన్నులై యుండిరని భావము.

2. **क्षणिकमिति समस्तं विद्धि संसारवृत्तम् ?**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తలికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : ఈ సంసార వృత్తాంత మంతయు క్షణికమని తెలిసికొనుము.

వాక్యార్థము : ప్రియాసమాగమము ఆకాశనగరము వంటిది. యౌవనము ధనము మేఘ సమోహము వలె క్షణములో తొలగిపోవును. బంధువులు, బిడ్డలు దేహము మెరుపు మెరసి క్షణములో అదృశ్యమగును. కనుక ఈ సంసారపు ఉనికి అంతయూ క్షణ భంగురమైనదని భావము.

3. **धर्मो रक्षति रक्षितो ननुहतो हन्ति ध्रुवं प्राणिनो ।**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తలికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : క్షణభంగురమైన సంసారమున జీవునకు ధర్మమే శరణ్యమని ధనదుడు ఈ విధముగ తలపోసెను.

వాక్యార్థము : మానవుడు రక్షించిన ధర్మము, మానవుని రక్షించును. ధ్వంసము చేసినచో మానవుని వినాశ మొందించును.

భావము : మనము ధర్మమును కాపాడినచో ధర్మము మనలను కాపాడును. అటుల కాక, ధర్మమును ధ్వంసము చేయుటకై మనము యత్నించినచో ఆ ధర్మమే మనలను నాశనము చేయును. కనుక ధర్మమునకు హాని కలుగకుండ మనము ధర్మమును ఆశ్రయించవలెనని భావము.

4. **जलमिव समुद्रशुक्तौ भूतें पयोदस्य ।**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తలికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : ధర్మాచరణకై సంపాదించిన ధనమును యోగ్యులకు దానము చేయవలెనని ధనదుడు ఈ విధముగా భావించెను.

వాక్యార్థము : మేఘపు చినుకు సముద్రము నందలి ఆలిచిప్పలో పడి ముత్యమగునట్లు -

భావము : మేఘము నుండి జాలువారిన నీటి బిందువు సముద్రము నుండి ఆలిచిప్పలో చేరి ముత్యమగును. అటులనే దాత ధనము యోగ్యులను చేరినచో అనంతమైన సమృద్ధిని పొందును. దాతకు విశేష ఫలమొసగునని భావము.

5. **रिक्तप्राणिर्न पश्येत्तु तथानैमित्तकंनृपम् ।**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తలికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : యాత్రనుండి తిరిగి వచ్చిన ధనదుడు రాజదర్శనమును చేయగోరి సంప్రదాయ మర్యాదను ఇట్లు తలచెను.

వాక్యార్థము : జ్యోతిష్కుని, రాజును వట్టి చేతులతో దర్శించరాదు.

భావము : లోకమున తనకు మేలును కోరు మానవుడు తనకు ఇష్టురాలైన భార్యను, ప్రియమిత్రుని, బాలుడైన కుమారుని, అటులనే దైవజ్ఞుడిని, రాజును రిక్త హస్తములతో దర్శించరాదు. ఏదైనా బహుమానమును తీసుకొని వెళ్ళవలెనని భావము.

6. **तहयंस्मै मिथुनाय राज्यं देहि ।**

పరిచయము : ఈ వాక్యము ద్వాత్రింశత్ పుత్తరికా సింహాసనమ్' అను అజ్ఞాత కర్తృక గ్రంథము నుండి గ్రహించబడిన 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగములోనిది.

సందర్భము : విక్రమార్కుని సాహసమునకు మెచ్చిన దేవి వరమును ప్రసాదించదలచగా విక్రమార్కుడు కోరిన వరమిది.

వాక్యార్థము : అటులైనచో ఈ జంటకు రాజ్య మొసగుము.

భావము : ఓ దేవి ! నీవు ప్రసన్నురాలివైనచో, ఈ జంటకుల రాజ్యమ్మును అనుగ్రహించుము. అదియో తన సాహసోపేత త్యాగమునకుల ఫలమైన వరమని భావము.

2-8-7 **निबन्ध प्रश्नः**

1. **मृतोज्जीवनं नामोपाख्यानं लिखत ।**

పాఠ్యభాగ పరిచయము : 'మృతోజ్జీవనమ్' అను పాఠ్యభాగము 'ద్వాత్రింశత్పుత్తలికా సింహాసనమ్' అను గ్రంథము నుండి గ్రహించబడినది. దీని రచయితను గూర్చిన విషయములు సాహిత్య చారిత్రకులకు ఇంతవరకును లభించలేదు. బహు భాషలలో అనువదింపబడిన ఈ గ్రంథము బహుజనాదరణము పొందినది.

కథాపరిచయము : విక్రమాదిత్యుడు దివంగతుడైన పిదప అతని సింహాసనము భోజరాజునకు లభించెను. ముప్పది సాలభంజికలతో మనోహరముగ యున్న ఆ సింహాసనమును భోజుడు అధిష్ఠించ దలచెను. భోజుని నివారించుచూ సింహాసనముపై చెక్కబడిన ముప్పది రెండు బొమ్మలు. రోజు కొక్కక్కటి విక్రమార్కుని ఔదార్య గాథలను తెలుపుచూ అట్టి ఔదార్యమునీకున్నదా యని ప్రశ్నించుచూ భోజుని మౌనముద్రితుని చేసినవి. అందొక సాలభంజిక చెప్పిన కథయే ఇది.

మృతోజ్జీవనము : ముందురోజువలెనే మరుసటి దినమున భోజుడు సింహాసనమును అధిష్ఠించ యత్నించుచుండగా సింహాసన మున యున్న ఒక బొమ్మ భోజుని ప్రయత్నమును నివారించుచూ ఇట్లు పలికెను.

మహారాజా ! భోజదేవ ! విక్రమార్కుని రాజ్యమును పాలించుచుండగా, ప్రజలందరు సుఖముగా నుండి దుర్జన బాధ లేక అందరునూ సదాచార సంపన్నులై మెలగుచుండిరి. బ్రాహ్మణులు వేద శాస్త్రాదులను అధ్యయనము చేయుచూ షట్కర్మ నిరతులై స్వధర్మమును ఆచరించుచుండిరి. ప్రజలందరును పరోపకారపరాయణులై అసత్యమును లోభమును పరాపవాదమును పరిత్యజించి, కీర్తియందు, మాటయందు, పరలోక విషయమున అనురక్తిని పొంది పవిత్ర హృదయములతో రాజానుగ్రహముతో సుఖముగా జీవించుచున్నారు.

ఆ నగరమున ధనదుడను సర్వసంపదలతో తులతూగునొక వర్తకుడు సంసారము నిస్సారమైనదిగా సమస్త సంపదలు ఆ శాశ్వతములైనవిగా భావించెను. కర్మపాశమును వీడి నిర్మలమైన ధర్మమును ఆచరించదలచెను. సకల జీవులకు ధర్మమే శరణ్యమని

''धर्मोरक्षति रक्षितो ननु हतो हन्ति ध्रुवं प्राणिनो ।

हन्तव्ये ननत: स एव शरणं संसरिणां सर्वथा ॥ అవి ధర్మము కంటె మిన్నయైన స్నేహితుడుగాని, సౌఖ్యముగాని లేవు ధార్మికుని కంటె పండితుడు లేడు, శాశ్వతానందమును చేకూర్చునది ధర్మమే' అని భావించెను. ధర్మ సముపార్జనకు సంపాదించిన సంపదను యోగ్యులకు దానమిచ్చుటయే సరియైన మార్గమని తలచెను.

पात्र विशेषे न्यस्तं गुणान्तरं भजति वितमिव दातु: ।

जल मिव समुद्रशुक्तौ सूते पयोदस्य ॥ అని యోగ్యునకు చేసిన దానము సుక్షేత్రమున నాటిన మఱ్ఱిచెట్టువలె దినదిన ప్రవర్ధమానమై విస్తరిల్లునని భావించి శ్రోత్రియుడైన బ్రాహ్మణుని పిలచి 'హేమాద్రి' దానఖండమున ప్రతిపాదించిన విధముగా గోదాన, కన్యాదాన, విద్యాదాన, భూదాన, ఉదకదానాదులను యోగ్యులకుల చేసెను. తాను చేసిన దానములు వ్రతములు ద్వారకానాథుడైన శ్రీకృష్ణుని దర్శించి గాని సఫలములు కావని తలచి ద్వారావతి నగర ప్రయాణమునకై సన్నద్ధుడయ్యెను.

సముద్ర తీరమును చేరి ధవదుడు నావికునకుల మిక్కుటమైన ధనమునిచ్చెను. భిక్షుకులను యోగులను పరదేశీయులను అనాధలను నావికలో తనతో తోడ్కొని పోవుచూ ధార్మిక గోష్ఠితో కాలము గడిపెను. సముద్ర నడుమ ఒక చిన్న పర్వతము ఆలయమును చూచి, అందలి భువనేశ్వరి దేవికి పూజలు చేసి ప్రణమిల్లుతూ దేవి వామభాగమున తలతెగి యున్న జంట మొండమును చూచెను. ఎవరైనా సాహసికుడైన పరోపకారి తన కంఠరుధిరముతో భువనేశ్వరిదేవిని ఆరాధించినచో ఈ స్త్రీ పురుషుల జంట పునరుజ్జీవితులగుదురని ఎదురుగా గోడపై వ్రాసి యున్న అక్షరములను చదివెను. పిదప మౌనముగా దేవ్యాలయము నుండి బయలుదేరి ద్వారకకు చేరెను. కృష్ణుని నమస్కరించెను.

'एकोऽपि कृष्णस्य कृतप्रणामो दशाश्वमेधाव बृथेन तुल्य: ।

दशाश्व मेधे पुनरेति कृष्ण प्रणामी न पुनर्भवाय ॥

అని కృష్ణ ప్రణామము దశాశ్వమేధావభృథముల కంటే మిన్నయని, మోక్షకారకమని తలచెను.

పిదప తన నగరమునకు చేరిన ధనదుడు బంధు మిత్రులకు శ్రీ కృష్ణప్రసాదమును పంచి ఆనందపరచెను. అనంతరము అపూర్వమైన వస్తువును రాజునకు కానుకగా సమర్పించగోరి రాజదర్శనమునకు వెళ్ళుచూ

'इष्टां भार्यां प्रियंमित्रं पुत्रं चातिकनीयसम् ।

रिक्तपाणि र्न पश्येत्तु तथा नैमित्तकं नृपम् ॥ అనిభావించుచూ రాజును దర్శించి కానుకలను సమర్పించెను. సుఖాసీనుడైన ధనదునితో విక్రమార్కుడు యాత్రలో అపూర్వ వృత్తాంతలేమైనా యున్నవా ? అని అడిగెను. ధనదుడు భువనేశ్వరీ దేవాలయమునందలి వృత్తాంతమును వివరించెను. అది విని ఆశ్చర్యము నొందిన విక్రమాదిత్యుడు ధనదునితో భువనేశ్వరీ ఆలయమును చేరెను. వెంటనే భువనేశ్వరీదేవిని మనసున ధ్యానించి ఖడ్గముతో తన కంఠమును ఛేదించుటకై సన్నద్ధుడయ్యెను. దేవి రాజు హస్తము నుండి ఖడ్గమును స్వీకరించి 'भो राजन् । प्रसन्नास्मि वरं वृणीष्व' అని రాజును అనుగ్రహించెను. క్షణమైనను ఆలోచించక విక్రమాదిత్యుడు भो देवि यदि प्रसन्नासि, तर्हि अस्मै मियुनायराज्यं देहि' అని ప్రార్థించెను. రాజు కోరికననుసరించి దేవి ఆ జంటకు రాజ్యమును అనుగ్రహించెను. విక్రమాదిత్యుడు ధనదునితో కలసి తననగరమును చేరెను.

ఈ కథను చెప్పిన బొమ్మ 'ఓ రాజా ! నీకు ఈ విధముగ పరోపకారము చేయు శక్తియున్నచో ఈ సింహాసనమున కూర్చొనుము' అని భోజునితో పలికెను. భోజుడు మౌనము వహించెను.

రచయిత

డా. వి.వి. శ్రీనివాస అయ్యంగార్

రీడర్, ఎస్.ఎస్. & ఎన్.కళాశాల

నర్సరావుపేట

# चतुरः शशकः (చతురః శశకః)

## తెలివిగల కుందేలు

## విషయసూచిక


| | |
|---|---|
| 2-9-1 | లక్ష్యములు |
| 2-9-2 | పాఠ్యభాగ పరిచయం |
| 2-9-3 | అర్థ తాత్పర్యములు |
| 2-9-4 | పాఠ్యభాగ సారాంశబు |
| 2-9-5 | ప్రధాన ప్రశ్నలు |
| 2-9-6 | సందర్భ సహిత వ్యాఖ్యలు |
| 2-9-7 | సంధులు |
| 2-9-8 | సమాసములు |


### 2-9-1 లక్ష్యములు

1. విద్యార్థి ఈ పాఠ్యభాగము ద్వారా సరళ సంస్కృత భాషను అధ్యయనం చేయవచ్చును.
2. విద్యార్థి జీవితంలో ఎదురయ్యే ఏ సమస్యకైనా ఏదో ఒక పరిష్కార మార్గము ఈ పాఠ్యాంశము ద్వారా కనుగొనవచ్చును.
3. ఈ పాఠ్యాంశము విద్యార్థులకు లోక వ్యవహార జ్ఞానమును కలుగ జేయును.
4. విద్యార్థులకు ఆనంద పారవశ్యమును కలిగించుచూ వారిని ఉత్తమ పౌరులుగా తీరిదిద్దుటకు ఈ పంచతంత్ర కథలు ఉపయోగపడతాయి.
5. ఈ పాఠ్యాంశము ద్వారా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందింప జేయవచ్చును.
6. ఈ పంచతంత్ర కథల ద్వారా విద్యార్థి నాటి సంఘాన్ని గురించి తెలుసుకొనవచ్చును.
7. ఈ పాఠ్యాంశము ద్వారా విద్యార్థులకు వచన పరిచయం గావించవచ్చును.

# चतुर: शशक:

## 2 -9-2

కవిపరిచయము : ప్రస్తుత పాఠ్యభాగమైన చతురః శశకః విష్ణుశర్మచే రచింపబడిన పంచతంత్ర గ్రంథములోని కాకోలూకీయము నుండి గ్రహించబడినది. విష్ణుశర్మ ఈ పంచతంత్రమును ఎనుబది యేండ్ల వయస్సులో రచించెను. సంస్కృత కథా సాహిత్యములో మిక్కిలి ప్రఖ్యాతమైనది మరియూ జనాదరణ పొందిన గ్రంథము పంచతంత్రము. విష్ణుశర్మ ఎక్కడివాడు, ఏ గ్రామము నందు జన్మించెను. ఎప్పుడు ఈ అద్భుతమైన గ్రంథమును రచించినాడని నిర్ణయించడము అంత సులభం కాదు. విష్ణుశర్మ సకల శాస్త్రముల యందు నిష్ణాతుడు. విశేషముగా నీతి శాస్త్రము నందు ఆరితేరిన వాడు. ఇతడు కౌటిల్యుని అర్థశాస్త్రము మరియూ వాత్స్యాన మొదలగు కామశాస్త్రముల యందు విశేష పరిజ్ఞానము గల విద్వాంసుడు.

కాలము : పాశ్చాత్య విద్వాంసుడైన హార్టేల్ మహాశయుడు పంచ తంత్రమును రచించిన విష్ణుశర్మ క్రీ.శ. 2వ శతాబ్దమునకు చెందినవాడని తెలిపెను.

పంచతంత్ర పరిచయము : పూర్వము దక్షిణాపథంలో మహిలాకోప్యమును ప్రసిద్ధి నగరము గలదు. ఆ నగరమును సమస్త యాచకులకుల కల్పవృక్షము వలె కోరిన కోరికలు తీర్చువాడు, సకలకళా ప్రవీణుడు అయిన అమరశక్తి అను రాజు పరిపాలించెను. అతనికి పరమ మూర్ఖులైన బహుశక్తి, ఉగ్రశక్తి, అనంతశక్తి అను ముగ్గురు కుమారులు ఉండిరి. అమరశక్తి తన పుత్రులు శాస్త్ర పఠనము నందు ఆసక్తి లేనివారిగా గుర్తించి, మంత్రులను పిలచి, తన కుమారులకు బుద్ధి వికాసము కలిగించే ఉపాయమును తెలుపుమని అర్థించగా వారిలో 'సుమతి' అనే మంత్రి లేచి "ఇచట విష్ణుశర్మ అనే బ్రహ్మణుడు ఉన్నాడు. ఆతడు సర్వశాస్త్ర పారంగతుడు మరియు విశేష కీర్తి గలవాడు. కాబట్టి వీరిని అతనికి అప్పగించండి" అని పలికెను. తరువాత అమరశక్తి విష్ణుశర్మను పిలిపించి తన పుత్రులను అర్థశాస్త్రములో పండితులను చేయమని కోరెను. విష్ణుశర్మ నేను ఆరు మాసములో నీ పుత్రులను నీతి శాస్త్రములో విద్వాంసులను చేయుదునని పలికి రాజపుత్రులను తన వెంట తీసుకొని పోయి వారి కొరకు మిత్రభేదం, మిత్రలాభం కాకలూకీయం, లబ్ద, ప్రణాశం అపరీక్షిత కారకం. అనే పంచ తంత్రములు రచించి వారిచే పఠింపజేసి ఆరుమాసములలో వారిని నీతిశాస్త్రకోవిదులుగా తయారు చేసెను. విష్ణుశర్మ పంచతంత్రములోని భాషను అందరికీ అర్థమగురీతిలో సరళముగా రచించెను. ఇందులో గల పాత్రలన్నియు పశుపక్ష్యాదులే. అవి మనుష్యుల వలె ఒకదానితో మరియొకటి మనుష్యుల భాషతో వ్యవహరిస్తాయి.

ఈ పంచతంత్ర కధలలో నీతి, వినోదం, రెండూ ఉన్నాయి. గద్య పద్య మిశ్రమముగా ఈ కథలు సాగాయి. గద్య భాగంలో కథ నడుస్తుంది. పద్యభాగంలో సామాన్యంగా చిన్న చిన్న ఛందస్సులతోడి శ్లోకాలతో గంభీర నీతి విషయాలు బోధింపబడినాయి. ఈ గ్రందము నందు ఒక నీతి వాక్యము నుండి ఇంకొక నీతి వాక్యము, ఒక నీతి కధనుండి మరొక నీతి కథ ఉద్భవిస్తూ రసమయంగా హృదయాన్ని స్పందింప జేయుచున్నది.

## 2-9-3 అర్థ తాత్పర్యములు

| | | |
|---|---|---|
| कस्मिंश्चित् वने | = | ఒకానొక అడవిలో |
| चतुर्दन्तोनाम | = | చతుర్దంతుడను పేరుగల |
| यूथाधिप: | = | (ఏనుగుల) గుంపుకు నాయకుడైన |
| महागज: | = | గజరాజు |
| प्रतिवसतिस्म | = | నివసించుచుండెను |
| तत्र | = | ఆ అడవిలో |
| कदाचित् | = | ఒక సమయమున |

| | |
|---|---|
| महती | తీవ్రమైన |
| अनावृष्टि: | అనావృష్టి |
| सञजाता | ఏర్పడినది |
| प्रभूतवर्षाणि | చాలా సంవత్సరములు |
| तथा | అనావృష్టి చేత |
| तडाग | చెఱువులు |
| ह्रद | జలాశయాలు |
| पल्वल | నీటి గుంటలు (నీటి మడుగులు) |
| सरांसि | సరస్సులు |
| शोषमुपगतानि | పూర్తిగా ఎండిపోయినవి |
| अथ | అటుపిమ్మట |
| तै: समस्तगजै: | ఆ సమస్త గజముల చేత |
| स: गजराज | ఆ గజరాజు |
| प्रोकत: | అడుగుబడెను |
| देव | రాజా ! |
| पिपासाकुला | దప్పికచే |
| गजकलभा: | గున్న ఏనుగులు |
| मृतप्राया | చనిపోవు స్థితిలో ఉన్నవి |
| च | మరియూ |
| अपरे | మరికొన్ని |
| मृता | మరణించినవి |
| तत् | అందుచేత |
| कश्चित् + जलाशय: | ఒక జలాశయమును |
| अन्विष्यतां | వెదుకుదుము |
| यत्र जलपानेन | ఆ జలాశయ నీటిని త్రాగుటచే |
| स्वस्थतां | స్వస్థతను |
| व्रजन्ति | పొందుదుము |
| तत: | ఆ తరువాత |
| चिरं ध्यात्वा | చాలాసేపు ఆలోచించి |
| तेन | ఆ చతుర్థంతుని చేత |
| अभिहितम् | ఈ విధముగా చెప్పబడినది |
| सदैव | ఎల్లప్పుడూ |
| पातालगंगाजलेन। | పాతాళగంగా జలముతో |
| पूर्णा: | నిండిన |

| | | |
|---|---|---|
| विविक्ते एदेशे | = | ఏకాంత ప్రదేశమున |
| स्थलमध्यगत: | = | త్రవ్వబడిన |
| महान्ह्रद: | = | పెద్దజలాశయము |
| अस्ति | = | కలదు |
| तत् | = | అందువలన |
| तत्र | = | ఆ జలాశయము వద్దకు |
| गम्यताम | = | వెళ్ళుదము |
| इति | = | అని సమాధానము నిచ్చినది |

భావం : ఒకానొక అడవిలో ఏనుగుల గుంపుకు నాయకుడైన చతుర్దంతుడను పేరుగల గజరాజు నివసించుచుండెను. ఆ అడవిలో ఒకానొక సమయమున తీవ్రమైన అనావృష్టి ఏర్పడినది. చాలగా సంవత్సరముల అనావృష్టి కారణముగా చెఱువులు, నీటి గుంటలు, సరస్సులు, జలాశయాలు పూర్తిగా ఎండిపోయినవి. తరువాత ఏనుగులన్నియూ గజరాజు వద్దకు వెళ్ళి "రాజా ! దప్పికచే గున్న ఏనుగులు చనిపోవు స్థితిలో ఉన్నవి మరియూ మరికొన్ని మరణించినవి. అందుచేత ఒక జలాశయమును వెదుకుదుము, ఆ జలాశయ నీటిని త్రాగుటచే స్వస్థతను పొందుదుము" అని పలికినవి. తరువాత గజరాజు చతుర్దంతుడు చాలాసేపు ఆలోచించి "ఎల్లప్పుడూ పాతాళ గంగా జలముతో నిండిన, ఏకాంత ప్రదేశమున త్రవ్వబడిన జలాశయము ఒకటి గలదు. అందరము ఆ జలాశయము వద్దకు వెళ్ళుదము అని సమాధానము నిచ్చెను.

**तथाऽनुष्ठिते ................. मनुना व्यासेन च ।**

| | | |
|---|---|---|
| तथा | = | అలాగే అని నిర్ణయించుకొని |
| पञ्चरात्रं | = | ఐదురాత్రులు |
| अनुष्ठिते उपसर्पद्भि | = | ప్రయాణము చేసిన |
| तै: | = | ఆ ఏనుగుల చేత (ఆ ఏనుగులు) |
| स: ह्रद: | = | ఆ సరస్సు |
| समासादित: | = | చేరుకొనబడెను. (చేరుకొన్నవి) |
| तत्र | = | ఆ జలాశయము నందు |
| स्वेच्छया | = | స్వేచ్ఛగా |
| जलमवगाहय | = | నీటిని స్వీకరించి |
| अस्तमानवलायां | = | సూర్యాస్తమయ వేళలో |
| निष्क्रान्ता | = | మరలి వెళ్ళినవి |
| च | = | మరియూ |
| तस्य | = | ఆ |
| ह्रदस्य | = | జలాశయము యొక్క |
| समन्तात् | = | చుట్టూ |
| सुकोमलभूमौ | = | మెత్తని నేలలో |
| असंख्याका: | = | లెక్కలేనన్ని |
| शशकबिला: | = | కుందేలు నివాసములు |
| तिष्ठत्ति | = | ఉన్నవి |

| | | |
|---|---|---|
| तै: समस्तै: अपि: | = | ఆ కుందేళ్ళు అన్నీ |
| तै: गजै: | = | ఆ ఏనుగులు |
| इत: तत: | = | ఇటూ అటూ |
| भ्रमद्भि: | = | తిరుగుటచే |
| परिभग्ना: | = | నశించినవి |
| बहव: शशका: | = | అనేక కుందేళ్లు |
| भग्नपाद | = | విరిగిన పాదములు |
| शिरा: | = | తలలు |
| ग्रीवा: | = | మెడలు గలవిగా |
| विहिता: | = | చేయబడినవి |
| केचित् | = | కొన్ని కుందేళ్ళు |
| मृता: | = | మరణించినవి |
| केचित् | = | కొన్ని కుందేళ్ళు |
| जीवशेषा: | = | ప్రాణములు మాత్రమే మిగిలి |
| जाता: | = | ఉన్నవి |
| तस्मिन् | = | ఆ |
| गजयूथेगते | = | గజ సమూహము వెళ్ళిన తరువాత |
| सोद्वेगा: | = | ఉద్వేగముతో కూడిన |
| गजपादक्षुण्णा: | = | ఏనుగుల పాదముల క్రింద నశించిన |
| शशका: | = | కుందేళ్ళు |
| समावासा: | = | సమావేశమైనవి |
| केनचित् | = | కొన్ని |
| भग्नपादा: | = | పాదములు కోల్పోయినవి |
| अन्ये | = | కొన్ని |
| रूधिराप्लुता | = | రక్తముతో తడిసిన |
| जर्जरितकलेबरा | = | నలిగిన శరీరములు గలవి |
| अन्ये | = | ఇంకొన్ని |
| हतशिशव: | = | మరణించిన శిశువులు గలవై |
| बाष्पपिहितलोचना: | = | కన్నీటితో కూడిన నేత్రములతో |
| समेत्य | = | వచ్చి (సమావేశమై) |
| मिथ: | = | పరస్పరము |
| मन्त्रं | = | ఆలోచనలు |
| चक्रु: | = | చేసినవి |

| | | |
|---|---|---|
| अहो | = | ఆహా ! |
| वयं | = | మనము |
| विनष्टाः | = | నష్టపోయితిమి |
| नित्यमेव | = | ప్రతిరోజు |
| एतत् + गजयूथम् | = | ఈ ఏనుగుల గుంపు |
| आगमिष्यति | = | రాగలదు |
| यतः | = | ఎందువల్ల ననగా |
| अन्यत्र | = | వేరొక చోట |
| जलम् | = | నీరు |
| न अस्ति | = | లేదు |
| तत् | = | అందువలన |
| नः | = | మనకు |
| नाशः | = | నాశనము |
| भविष्यति | = | కలుగగలదు |
| उक्तश्च | = | పెద్దలు ఈ విధంగా చెప్పారు |
| गजः | = | ఏనుగు |
| स्पृशन्नपि | = | స్పృశిస్తూ (తాకుచూ) |
| भुजङ्गम् | = | పామును |
| जिघ्रन्नपि | = | వాసన చూస్తూ |
| हन्ति | = | చంపును |
| नृपः | = | రాజు |
| हसन्नपि | = | నవ్వుచూ |
| दुर्जनः | = | దుర్జనుడు |
| मानयन्नपि | = | గౌరవిస్తూ |
| हन्ति | = | చంపును |
| तत् | = | అందువలన |
| कश्चित् + उपायः | = | ఉపాయ మొకటి |
| चिन्तयतां | = | ఆలోచించాలి |
| तत्र + एकः | = | వాటిలో ఒకటి (కుందేలు) |
| प्र + उवाच | = | పలికెను |
| देशत्यागेन | = | దేశమును వదలి |
| गम्यतां | = | వెళ్ళుదుము |
| अन्यत् | = | వేరొక ఉపాయము |

| | | |
|---|---|---|
| किम् | = | ఏమున్నది |
| मनुना | = | మను మహర్షిచేత |
| च | = | మరియూ |
| व्यासेन | = | వ్యాసమహర్షి చేత |
| उक्तं | = | ఈ విధముగా చెప్పబడినది. |

భావం : ఏనుగులన్నియూ అలాగే అని నిర్ణయించుకొని ఐదురాత్రులు ప్రయాణించి జలాశయమును చేరుకొని, ఆ జలాశయమునందు స్వేచ్ఛగా నీటిని స్వీకరించి సూర్యాస్తమయ వేళలో మరలివెళ్ళినవి. జలాశయము చుట్టూ ఉన్న మెత్తని నేలలో లెక్కలేనన్ని కుందేళ్ల నివాసములు ఉన్నవి. ఆ కుందేళ్ళు అన్నీ ఏనుగులు అటూ ఇటూ తిరుగుటచే నశించినవి. అనేక కుందేళ్ళు విరిగిన పాదములు, తలలు, మెడలు గలవిగా చేయబడినవి. కొన్ని కుందేళ్ళు మరణించినవి. కొన్ని కుందేళ్ళు ప్రాణములతో మాత్రమే మిగిలి ఉన్నవి.

గజ సమూహము వెళ్ళిన తరువాత ఉద్వేగముతో కూడిన, ఏనుగులు పాదముల క్రింద నశించిన కుందేళ్ళు సమావేశమైనవి. పాదములు కోల్పోయిన, రక్తముతో తడిసిన, నలిగిన శరీరము గల, మరణించిన శిశువులు గల, కన్నీటితో కూడిన కనులు గల కుందేళ్ళు సమావేశమై పరస్పరము ఆలోచనలు చేసినవి. "అయ్యో ! మనము నష్టపోయితిమి. ప్రతిరోజు ఈ ఏనుగుల గుంపు ఇచటకు రాగలదు. ఎందువల్లననగా వేరొక చూట నీరు లేదు" అందువలన మనకు నాశనము కలుగ గలదు. అందుకే పెద్దలు ఈ విధంగా చెప్పారు.

శ్లోకం : "ఏనుగు స్పృశిస్తూ, పాము వాసన చూస్తూ చంపుచున్నవి. రాజు నవ్వుచూ, దుర్జనుడు గౌరవిస్తూ చంపుచున్నారు."

అందువలన ఉపాయమొకటి ఆలోచించాలి అని కొన్ని కుందేళ్ళు పలుకగా వాటిలో ఒక కుందేలు

"దేశమును వదలి వెళ్ళుదుము వేరొక ఉపాయము ఏమున్నది" మను మహర్షి మరియుల వ్యాసమహర్షి చేత ఈ విధముగా చెప్పబడినది.

त्यजेदेकं कुलस्यार्थे ग्रामस्यार्थे कुलं त्यजेत् ।
ग्रामं जनपदस्यार्थे आत्मार्थे पृथिवीं त्यजेत् ॥
क्षेमां सस्यप्रदां नित्य पशुवृद्धिकरीमपि ।
परित्यजेन्नृपो भूमिमात्मार्थमविचारयन् ॥
आपदर्थे धनं रक्षेहारान्रक्षेद्धनैरपि ।
आत्मानं सततं रक्षेद्दारैरपि धनैरपि ॥

ततश्च अन्ये प्रोचु : भो : ! पितृपैतामहं स्थानं न राकयते सहसा प्यकतुम् । तत् क्रियतां तेशाकृते काचित् विभीषिका यत् कथमपि दैवात्ते न समायान्ति । उकतञ्च – विषं भवतु माबाऽस्तु फणाटोपो भयङ्करः ॥

శ్లోకము :

| | | |
|---|---|---|
| कुलस्य + अर्थे | = | కులరక్షణ కొరకు (వంశ) |
| एकं | = | ఒకరిని |
| त्यजेत् | = | వదలి వేయాలి |
| ग्रामस्य + अर्थे | = | గ్రామరక్షణ కొరకు |
| कुलं | = | కులమును (వంశమును) |
| प्यजेत् | = | వదలిపేయాలి |
| जनपदस्य + अर्ये | = | జనపద రక్షణకై (దేశం) |
| ग्रामं | = | గ్రామమును |

त्यजेत् = వదలి వేయాలి
आत्मार्थे = ఆత్మరక్షణకై
पृथिवीं = నివసించుచున్న భూమిని
प्यजेत् = వదలివేయాలి

శ్లోకం :

नृप: = రాజు
आत्मार्थं = తన రక్షణకై
अविचारयन् = ఆలోచించకుండా
क्षेम्यां = క్షేమకరమైనది
नित्यं = నిత్యము
सस्यप्रदां = సస్యశ్యామలమైనది
पशुवृद्धिकरींअपि = పశుసంపద అధికముగా ఉన్నప్పటికీ కూడా
भूमिं = ఆ భూమిని
परित्यजेत् = వదలివేయాలి

శ్లోకం :

आपदर्थे = ఆపద సమయమున
धनं = ధనమును
रक्षेत् = రక్షించుకోవాలి
धनै: + अपि = ధనము కంటే కూడా
दारान् = భార్య(ల)ను
रक्षेत् = రక్షించాలి
धनै: अपि = ధనముతోను
दारै: अपि = భార్య (ల)తోను
सततं = ఎల్లప్పుడు
आत्मनं = తనను తాను
रक्षेत् = రక్షించుకోవాలి
तत: + च = తరువాత
अन्ये = మిగిలిన కుందేళ్ళు
पोचु: = మాట్లాడినవి
भो: = ఓయీ !
पितृपौतामहं = తాతల, తండ్రుల కాలం నుంచి
स्थानं = నివసించుచున్న ప్రదేశమును
सहसा = వెంటనే

| | | |
|---|---|---|
| प्यक्तुं | = | వదులుకొనుటకు |
| न शकयते | = | సాధ్యము కాదు |
| तत् | = | అందుచేత |
| तेषां कृते | = | వాటికి |
| काचित् | = | ఒక |
| विभीषिका | = | హెచ్చరిక (భయము కలుగనట్లు) (బెదిరింపు) |
| क्रियतां | = | చేయవలెను |
| यत् | = | ఆ హెచ్చరిక వలన |
| दैवात् | = | దైవానుగ్రహము వలన (అదృష్టము వలన) |
| ते | = | ఆ గజములు |
| कथमपि | = | ఎప్పటికీ |
| न समायान्ति | = | ఇచ్చటికీ రావు |
| उक्तं च | = | ఇట్లు చెప్పబడినది |
| శ్లోకం : | | |
| निर्विषेणापि | = | విషము లేనప్పటికీ కూడా |
| सर्पेण | = | పాముచేత |
| महतीफणा | = | పడగ పెద్దదిగా |
| कर्तव्या | = | చేయబడాలి (చేయాలి) |
| विषं | = | విషము |
| भवतु | = | ఉండనీ |
| वा | = | లేక |
| मा | = | ఉండకపోనీ |
| फणा + आटोप: | = | పడగవిప్పుట మాత్రము |
| भयङ्कर: | = | భయంకరముగా |
| अस्तु | = | ఉండవలెను |

భావము : శ్లోకం : "కుల రక్షణ కొరకు ఒకరిని వదిలి వేయాలి. గ్రామ రక్షణ కొరకు కులమును, దేశము కొరకు గ్రామమును, ఆత్మరక్షణ కొరకు నివసించుచున్న భూమిని వదిలివేయాలి.

శ్లోకం : రాజు తన రక్షణ కొరకై ఆలోచించకుండా క్షేమకరము, నిత్యము సస్యశ్యామలమైన, పశుసంపద అధికమై ఉన్నప్పటికీ ఆ భూమిని వదిలివేయాలి"

శ్లోకం : "ఆపద సమయమున ధనమును రక్షించాలి ధనము కంటే భార్యను రక్షించాలి. ధనముతో, భార్యతో ఎల్లప్పుడూ తనను తాను రక్షించుకోవాలి" అని కుందేలు పలుకగా మరికొన్ని కుందేళ్ళు - ఓయీ ! తాతల తండ్రుల కాలమునుంచి నివసించుచున్న ప్రదేశమును వెంటనే వదలుకొనుట సాధ్యము కాదు. అందుచేత వాటికి ఒక బెదిరింపు (హెచ్చరిక) చేయవలెను. ఆ బెదిరింపు వలన ఆ ఏనుగులు ఎప్పటికీ ఇచటకు రావు. ఇట్లు చెప్పబడినది.

శ్లోకం : విషము లేనప్పటికీ పాము చేత పడగ పెద్దదిగా చేయబడాలి.
విషము ఉండనీ లేక ఉండకపోనీ పడగను మాత్రము భయంకరముగా విప్పాలి.".

| | | |
|---|---|---|
| अथ | = | తరువాత |
| अन्यें | = | మరికొన్ని కుందేళ్ళు |
| प्रोचुः | = | మాట్లాడినవి |
| यदि + एवं ततः | = | ఒకవేళ ఈ విధముగా చేసినట్లయితే |
| तेषां | = | ఆ ఏనుగులకు |
| महत् + विभीषिकास्थानम् | = | భయంకరమైన హెచ్చరిక (బెదిరింపు) |
| अस्ति | = | ఉన్నది |
| येन | = | ఏ బెదిరింపుతో (హెచ్చరికతో) |
| ते | = | ఆ ఏనుగులు |
| न आगमिष्यन्ति | = | మరలరావు |
| च | = | మరియూ |
| सा विभीषिका | = | ఆ బెదిరింపు (హెచ్చరిక) |
| चतुरदूतायन्ता | = | సమర్థుడైన (నేర్పరియైన) దూతపై ఆధారపడి ఉన్నది. |
| यतः | = | ఎందువలననగా |
| विजयदत्तः नाम | = | విజయదత్తుడు అను పేరుగల |
| राजा | = | రాజు |
| अस्मात्स्वामी | = | మన స్వామి |
| शशकः | = | కుందేలు |
| चन्द्रमण्डले | = | చంద్రమండలమున |
| निवसति | = | నివసించుచున్నాడు |
| तत् | = | అందువలన |
| कश्चित् | = | ఒక |
| मिथ्यादूतः | = | మాయాదూత |
| यूथाधिपसकाशं | = | గజనాయకుని వద్దకు |
| प्रेष्यतां | = | పంపాలి |
| यत् | = | (సందేశమేమనగా) ఏ విధముగాననగా |
| चन्द्रः | = | చంద్రుడు |
| त्वां | = | నిన్ను (నీ సమూహమును) |
| अत्रहदे | = | ఈ జలాశయము వద్దకు |
| आगच्छन्तं | = | వచ్చుట |

| | | |
|---|---|---|
| निषध्यति | = | నిషేధించుచున్నాడు |
| यत: | = | ఎందువలననగా |
| अस्मत् | = | మా |
| परिग्रह: | = | పరివారము (కుందేళ్ళు) |
| अस्य | = | ఈ జలాశయమునకు |
| समन्तात् | = | చుట్టూ |
| वसति | = | నివసించుచున్నది |
| एवं | = | ఇలా |
| अभिहिते | = | చెప్పినచో |
| श्रध्द्येयवचनात् | = | నమ్మదగినట్లు ఉండుటవలన |
| कदाचित् | = | ఎన్నటికీ |
| निवर्वते | = | రాకపోవచ్చును |
| अथ | = | తరువాత |
| अन्ये | = | మరికొన్ని కుందేళ్ళు |
| प्रोचु: | = | పలికినవి |
| यदि + एवं तत् | = | ఒకవేళ ఈవిధముగా అయితే |
| लम्बकर्ण: नाम | = | లంబకర్ణుడను పేరుగల |
| शशक: | = | కుందేలు |
| अस्ति | = | ఉన్నది |
| स: | = | అతడు |
| वचनरचनाचतुर: | = | మాట్లాడుటలో నేర్పరి |
| च | = | మరియూ |
| दूतकर्मज्ञ: | = | దూతకార్యము తెలిసినవాడు |
| स: | = | అతడిని |
| तत्र | = | చతుర్దంతుని వద్దకు |
| प्रेष्यताम् | = | పంపుదాం |
| इति | = | అని |
| उक्तं च | = | పలికినవి |

శ్లోకం :

| | | |
|---|---|---|
| साकार: | = | మంచి రూపము గలవాడు |
| नि:स्पृह: | = | కోరికలు లేనివాడు |
| वाग्मी | = | మాట్లాడుట యందు నేర్పరి |
| नानाशास्त्रविचक्षण: | = | సకలశాస్త్రముల యందు నిపుణుడు |

| | | |
|---|---|---|
| च | = | మరియూ |
| परचित्त + अवगन्ता | = | ఇతరుల మనస్సులలోని అభిప్రాయములను తెలుసుకొనగల |
| सः | = | మానవుడు |
| राज्ञः | = | రాజుకు |
| दूतः | = | దూతగా |
| इष्यते | = | ఉండతగినవాడు |
| శ్లోకం | | |
| यः | = | ఏ రాజు |
| मुर्खं | = | మూర్ఖుడు |
| लौल्यसम्पन्नं | = | దుర్మార్గుడు, చపలబుద్ధి గలవాడు, లోభి |
| विशेषेण | = | ముఖ్యముగా |
| मिथ्यावादं | = | అసత్యమాడువాడిని |
| राजद्वारिकम् | = | రాజు సభకు |
| आचरेत् | = | పంపునో |
| तस्य | = | ఆ రాజు యొక్క |
| कार्यं | = | కార్యము |
| न सिद्ध्यति | = | నెరవేరదు |
| तत् | = | అందువలన |
| आत्मानं | = | మనము |
| सुनिर्मुक्तः | = | ఆపదనుండి బయటపడుటకు |
| अस्मत् + वयसनात् | = | మనవారినుండి |
| अन्विष्यतां | = | దూతను వెదకండి |

భావం : తరువాత మరికొన్ని కుందేళ్ళు - "ఏనుగుల గుంపు ఇక్కడకు రాకుండా ఒక బెదిరింపు (హెచ్చరిక) గలదు.

ఆ బెదిరింపుతో ఏనుగులు ఇచటకు మరల రావు. ఇది అంతయూ సమర్థుడైన (నేర్పరియైన) దూతపై ఆధారపడి ఉన్నది. అది ఏమనగా "విజయదత్తుడను పేరు గల మన స్వామియైన కుందేలు చంద్రమండలమున నివసించుచున్నాడు. అతడిచే పంపబడినట్లు మాయాదూతను గజనాయకుని వద్దకు పంపాలి." అతని సందేశమేమనగా చంద్రుడు నిన్ను ఈ జలాశయము వద్దకు వచ్చుట నిషేధించుచున్నాడు. ఎందువల్లననగా మా పరివారము ఈ జలాశయము చుట్టూ నివసించుచున్నది" ఈ విధముగా చెప్పినట్లయితే, ఆ సందేశము నమ్మదగినట్లు ఉండుట వలన ఆ ఏనుగులు ఎప్పటికీ ఇచటకు రాకపోవచ్చును అని పలికినవి.

మరికొన్ని కుందేళ్ళు - అయితే లంబకర్ణుడను పేరుగల కుందేలు ఉన్నది. అతడు మాట్లాడుటలో నేర్పరి మరియూ దూత కార్యము తెలిసినవాడు. అతనిని గజరాజు వద్దకు పంపుదుము.

శ్లోకం : మంచి రూపము గలవాడు, కోరికలు లేనివాడు, మాటలాడుట యందు నేర్పరి, సకలశాస్త్రముల యందు నిపుణుడు మరియూ ఇతరుల మనస్సులను తెలుసుకొనగల మానవుడు రాజునకు దూతగా ఉండ తగినవాడు"

శ్లోకం : "ఏ రాజు మూర్ఖుడు, దుర్మార్గుడు, చపలబుద్ధి గలవాడు, లోభి, అసత్యమాడు వానిని రాజసభకు (దూతగా) పంపునో ఆ రాజు యొక్క కార్యము నెరవేరదు"

అందువలన మనము ఆపద నుండి బయటపడుటకు మనలో దూతను వెదకండి అని పలికినవి.

**अथ अन्ये प्रोचुः ........ वध्या दूता न भूभुजा ।**

| | | |
|---|---|---|
| अथ | = | తరువాత |
| अन्ये | = | మిగిలిన కుందేళ్ళు |
| प्रोचुः | = | పలికినవి |
| आहा | = | ఆహా ! |
| एतत् | = | ఈ ఉపాయము |
| युक्तं | = | బాగున్నది |
| अस्माकं जीवितस्य | = | మనము జీవించుటకు |
| अन्यः कश्चित् | = | ఇంతకంటే వేరొక |
| उपायः | = | ఉపాయము |
| क्रियताम् | = | చేయుదుము (చేయండి) |
| अथ | = | ఆ తరువాత |
| लम्बकर्णः | = | లంబకర్ణుడు |
| गजयूथाधिपसमीपे | = | గజనాయకుని వద్దకు |
| गतः निरूपितिः | = | పంపుటకు నిర్ణయింపబడినవాడు |
| तथा + अनुष्ठिते | = | అలా నిర్ణయింపబడిన |
| लम्बकर्णः + अपि | = | లంబకర్ణుడు కూడా |
| गजमार्गम् + आसाद्य | = | ఏనుగులు వచ్చు మార్గమున ప్రయాణించి |
| अगम्यं | = | గజము ఎక్కుటకు వీలుకాని |
| स्थूलं | = | ఎత్తయిన ప్రదేశమును |
| आरुहय | = | ఎక్కి |
| तं गजं | = | సమీపించిన గజనాయకుని ఉద్దేశించి |
| उवाच | = | ఈ విధముగా పలికెను |
| भो भो दुष्टगज | = | ఓయీ ! దుష్టగజమా ! |
| किम् + एवं | = | ఏమిటిది ? |
| लीलया | = | విలాసముగా |
| निःशङ्कतया | = | శంక (భయము) లేకుండా |
| अत्र चन्द्रहृदे | = | ఈ చంద్ర సరస్సుకు |
| आगच्छसि | = | వచ్చుచున్నావు |
| तत् | = | ఆ చంద్రసరస్సు వద్దకు |
| न आगन्तव्यं | = | రాకూడదు |
| निवर्त्यताम् | = | మరలి పొమ్ము |

| | | |
|---|---|---|
| इति | = | అని పలికినది |
| तत् + आकर्ण्य | = | ఆ మాటలను విని |
| विसस्मितमना | = | విస్మయము చెందిన |
| गजः | = | ఏనుగు (గజరాజు) |
| आह | = | ఈ విధము పలికెను (ప్రశ్నించెను) |
| भोः | = | ఓయీ ! |
| त्वं कः | = | నీవు ఎవరవు ? |
| सः आह | = | లంబకర్ణుడు ఇట్లు సమాధాన మిచ్చెను |
| अहं | = | నేను |
| लम्बकर्णः नाम | = | లంబకర్ణమను పేరుగల |
| शशकः | = | కుందేలును |
| चन्द्रमण्डले | = | చంద్రమండలమున |
| वसामि | = | నివసించుచుందును |
| साम्प्रतं | = | ఇపుడు |
| भगवता चन्द्रमसा | = | భగవంతుడైన చంద్రుని చేత |
| तवपार्श्वे | = | నీ వద్దకు |
| दूतः प्रहितः | = | దూతగా పంపబడితిని |
| भवान् एव | = | నీవే |
| जानाति | = | తెలుసుకొనుము |
| यथार्थवादिनः | = | యదార్థము తెలిపే |
| दूतस्य | = | దూత విషయమున |
| दोषः | = | దోషము |
| न करणीयः | = | చూడరాదు |
| राजानः सर्वएव | = | రాజులందరూ |
| दूतमुखा हि | = | దూతముఖులే కదా ! |
| | | (అనగా దూతల ద్వారానే సందేశములను ఇచ్చి పుచ్చుకొందురు) |
| उक्तं च | = | ఈ విధముగా చెప్పబడినది |

శ్లోకం :

| | | |
|---|---|---|
| शस्त्रेषु, उद्यतेषु + अपि | = | ఆయుధములు ఎత్తినను |
| बन्धुवर्ग, वध्येषु + अपि | = | బంధు వర్గము చంపబడినను |
| परूषाण्यपि जल्पन्तः | = | పరుషముగా మాట్లాడినను |
| भूभुजा | = | రాజు చేత (రాజు) |
| दूताः | = | దూత (రాయబారిని)లు |
| न वध्याः | = | చంపబడరాదు (చంపరాదు) |

భావం : తరువాత మిగిలిన కుందేళ్ళు. 'ఆహా ! ఈ ఉపాయము బాగున్నది. మనము జీవించుటకు ఇంతకంటే వేరొక ఉపాయము లేదు. అట్లే చేయుదుము అని పలుకగా, అంతట లంబకర్ణుడు గజనాయకుని వద్దకు పంపుటకు నిర్ణయింపబడినాడు. తరువాత లంబకర్ణుడు ఏనుగులు వచ్చు మార్గమున ప్రయాణించి గజము (ఏనుగు) ఎక్కుటకు వీలుకాని ప్రదేశమును ఎక్కి గజరాజుతో "ఓయీ! దుష్టగజమా ! ఏమిటిది ? భయము లేక ఈ చంద్రసరస్సుకు వచ్చుచున్నావు. ఇచటకు రాకూడదు. మరలిపొమ్ము" అని పలికినది.

ఆ మాటలు విని విస్మయము చెందిన గజరాజు 'ఓయీ ! నీవు ఎవరవు?' అని ప్రశ్నించగా లంబకర్ణుడు 'నేను లంబకర్ణుడను కుందేలును, చంద్రమండలము నందు నివసించుచున్నాను. ఇపుడు భగవంతుడైన చంద్రుని చేత నీ వద్దకు దూతగ పంపబడితిని,' యదార్థము తెలుపు దూత విషయమున దోషము చూడరాదు. ఎందువల్లననగా రాజులందరూ దూత ముఖులే గదా ! ఈవిధముగా చెప్పబడినది -

శ్లోకం :

"ఆయుధముల ఎత్తబడిననూ, బంధువర్గము చంపబడిననూ పరుషముగా మాట్లాడిననూ రాజు చేత దూత చంపబడరాదు"

**तत् श्रुत्व स आह ...................... अन्यत्र गच्छामि ।**

| | | |
|---|---|---|
| तत् श्रुत्वा | = | ఆ మాటలను విని |
| स: आह: | = | ఆ చతుర్దంతుడు ఇట్లు పలికెను |
| भो: | = | ఓయీ ! |
| शशक: | = | కుందేలు |
| भगवत: | = | భగవంతుడైన |
| चन्द्रमस: | = | చంద్రుని |
| तत् सन्देशं | = | ఆ సందేశమును |
| कथय | = | చెప్పుము |
| येन | = | ఆ సందేశమును |
| सत्वरं | = | వెంటనే |
| क्रियेत | = | ఆచరించెదము |
| स आह | = | ఆ లంబకర్ణుడు ఇట్లు పలికెను |
| अतीदिवसे | = | నిన్న |
| आगच्छता भवता यूथेन | = | వచ్చిన మీ గుంపుచేత |
| प्रभूता: शशका: | = | ఎక్కువ కుందేళ్ళు |
| निपातिता: | = | చంపబడినవి |
| यत् अयं मम परिग्रह: | = | ఆ కుందేళ్ళు నా ఆధీనములో ఉన్నవి |
| तत् | = | ఆ విషయమును |
| भवान् | = | నీవు |
| किं न वेत्ति ? | = | తెలుసుకొనలేదేమి ? |
| तत्+ यदि | = | ఒక వేళ |
| ते | = | నీకు |
| जीवितेन प्रयोजनं | = | జీవితముపై ఆశ ఉన్నచో |

| | | |
|---|---|---|
| तदा | = | అప్పుడు |
| केन प्रयोजनेन अपि | = | ఏ ప్రయోజనము ఆశించి |
| अत्रह्रदे | = | ఈ సరస్సు వద్దకు |
| न अगन्तव्यं | = | రారాదు |
| इति सन्देश: | = | ఇదియే సందేశము |
| गज: आह | = | గజము ఇట్లు ప్రశ్నించెను |
| अथ | = | అటులయిన |
| भगवान् स्वामी चन्द्र: | = | భగవంతుడైన చంద్రస్వామి |
| क्व वर्तते | = | ఎక్కడ ఉన్నాడు ? |
| स आह | = | లంబకర్ణుడు ఈ విధముగా సమాధానము నిచ్చెను |
| साम्प्रतं | = | ఇప్పుడు |
| अत्रह्रदे | = | చంద్రసరస్సు వద్ద |
| भवत् + यूथमथितानां | = | మీ గుంపుచే త్రొక్కబడి |
| हतशेषाणां | = | చావగా మిగిలిన కుందేళ్ళను |
| समाश्वासनाय | = | ఓదార్చుటకు |
| समायात: तिष्ठति | = | వచ్చియున్నాడు |
| अहं | = | నేను (నన్ను) |
| तेन | = | ఆ చంద్రుని చేత (ఆ చంద్రుడు) |
| तवन्तिके | = | నీ వద్దకు |
| प्रेषित: | = | పంపబడెను (పంపెను) |
| गज: आह | = | గజరాజు ఇట్లు పలికెను |
| यदि एवं | = | అటులయినచో |
| मे | = | నాకు |
| तत् तं स्वामिनं | = | ఆ మీ స్వామిని |
| दर्शय | = | చూపించుము |
| येन | = | ఆ దర్శనానంతరము |
| प्रणम्य | = | నమస్కరించి |
| अन्यत्र | = | వేరే చోటుకు |
| गच्छामि | = | వెళ్ళుదును (వెళ్ళెదము) |

భావం : లంబకర్ణుని మాటలను వినిన చతుర్దంతుడు "ఓయీ ! కుందేలు ! భగవంతుడైన చంద్రుని సందేశము తెలుపుము. ఆ సందేశమును వెంటనే ఆచరించెదను" అని పలుకగా లంబకర్ణుడుల నిన్న ఇచటకు వచ్చిన మీ ఏనుగుల గుంపుచేత చాలా కుందేళ్ళు చంపబడినవి. ఆ కుందేళ్ళు నా ఆధీనములో ఉన్నవను విషయమును నీవు తెలుసుకొనలేదా ? ఏమి ? నీకు జీవితముపై ఆశ ఉన్నచో ఈ సరస్సు వద్దకు రారాదు" ఇదియే చంద్రుని సందేశమని తెలుపగా, గజరాజు భగవంతుడైన చంద్రుడు ఎక్కడ ఉన్నాడు ? అని ప్రశ్నించెను.

అప్పుడు లంబకర్ణుడు - ఇపుడు మీ గుంపుచే త్రొక్కబడి చావగా మిగిలిన కుందేళ్ళను ఓదార్చుటకు ఇచటకు వచ్చి యున్నాడు. నేనే చంద్రుని చేత నీ వద్దకు పంపబడ్డాను" అని పలికెను. "అటలైనచో నాకు మీ స్వామిని చూపించుము" దర్శనానంతరము నమస్కరించి వేరొక చోటికి వెళ్ళుదును" అని గజరాజు పలికెను.

शशक: आह ............................ शशक: सुखम् ।

| | | |
|---|---|---|
| शशक: आह | = | కుందేలు పలికెను |
| भो: | = | ఓయీ ! |
| मया सह | = | నాతో |
| एकाकी | = | ఒంటరిగా |
| आगच्छ | = | రమ్ము |
| येन दर्शयामि | = | ఆ స్వామిని చూపించెదము |
| तथा + अनुष्ठिते | = | అటులనే చేయగా |
| शशक: | = | కుందేలు |
| निशासमये | = | రాత్రి సమయమున |
| तं गजं | = | ఆ ఏనుగును |
| ह्रद तीरे | = | జలాశయ తీరమునకు |
| नीत्वा | = | తీసుకొని వెళ్ళి |
| जलमध्येस्थितं | = | నీటి మధ్య నున్న |
| चन्द्रबिम्बं | = | చంద్రబింబమును |
| अदर्शयत् | = | చూపించెను |
| च | = | మరియు |
| आह | = | ఈ విధముగా పలికెను |
| भो: | = | ఓయీ ! |
| एष: | = | ఇతడే |
| न: स्वामी | = | మా స్వామి |
| जलमध्य | = | నీటి మధ్య |
| समाधिस्थ: | = | సమాధి స్థితిలో (ధ్యానంలో) |
| तिष्ठति | = | ఉన్నాడు |
| तत् | = | అందువలన |
| निभृतं | = | నిశ్శబ్దముగా |
| प्रणम्य | = | నమస్కరించి |
| सत्वरं | = | వెంటనే |
| व्रज | = | బయలుదేరుము |
| इति | = | అని పలికెను |

नोचेत् = లేనిచో

समाधिभङ्गात्भूय: + अपि = ధ్యానమునకు భంగము కలిగిన

प्रभूतं = మిక్కిలి

कोपं करिष्यति = కోపగించును

अथ = ఆ మాటలు విన్న తరువాత

गज: + अपि = ఏనుగు కూడా

त्रस्तमना: = భయపడినదై

तं प्रणाम्य = ఆ చంద్రునికి నమస్కరించి

पुन: गमनाय = మరలి వెళ్ళుటకు

प्रस्थित: = సిద్ధమై బయలుదేరినది

शशका: = కుందేళ్ళు

तत् + दिनात् + आरभ्य = ఆ దినము నుండి

सपरिवारा: = పరివారముతో

सुखेन = సుఖముగా

स्वेषुस्थानेषु = తమతమ స్థానములందు

तिष्टन्ति स्म = నివసించసాగినది

अत: = అందువలన

अहं = విష్ణుశర్మనైన నేను

ब्रवीमि = ఇలా చెప్పుదును

శ్లోకం

महतां = మహానుభావుల

व्यपदेशेन = పేరుచేతనే (ఉపదేశము చేతనే) (చెప్పుకొనుట చేత)

परा = గొప్ప

सिद्धि: = కార్యసిద్ధి (లాభము)

सञ्जायते = కలుగును

शशिन: = చంద్రుని యొక్క

व्यपदेशेन = పేరు చేతనే (చెప్పుకొనుట వలన)

शशक: = కుందేళ్ళు

सुखं = సుఖముగా

वसन्ति = నివసించుచున్నవి

భావం : తరువాత కుందేలు - గజరాజుతో ఓయీ ! నాతో ఒంటరిగా రమ్ము, చంద్రుని చూపించెదనని పలికెను. రాత్రి సమయమున కుందేలు గజరాజును జలాశయమును తీసుకొని వెళ్ళి నీటి మధ్య నున్న చంద్రబింబమును చూపించి "ఓయీ ! ఇతే మా స్వామి, నీటి మధ్య సమాధిస్థితిలో (ధ్యానంలో) ఉన్నాడు. అందువలన నిశ్శబ్దముగా నమస్కరించి వెంటనే బయలుదేరుము, లేనిచో ధ్యానమునకు భంగం కలిగి మిక్కిలి కోపించును. అని పలుకగా ఆ మాటలు వినిన తరువాత ఏనుగుకూడా భయపడినదై చంద్రునికి నమస్కరించి అచట నుండి వెడలిపోయెను. కుందేళ్ళు ఆ రోజు నుండి తమ పరివారముతో సుఖముగా తమ తమ స్థానములందు నివసించినవి.

అందువలన విష్ణుశర్మనైన నేను ఈ విధముగా చెప్పుదును "మహానుభావుల పేరు చెప్పుకొనుట వలన గొప్ప లాభము కలుగును. చంద్రుని పేరు చెప్పుకొనుట వలన కుందేళ్ళు సుఖముగా నివసించుచున్నవి."

## 2-9-4 పాఠ్యభాగ సారాంశము :

ఒకానొక అడవిలో ఏనుగుల గుంపుకు నాయకుడైన చతుర్దంతుడను పేరుగల గజరాజు నివసించుచుండెను. ఆ అడవిలో ఒకానొక సమయమున తీవ్రమైన అనావృష్టి ఏర్పడినది. చాలా సంవత్సరముల అనావృష్టి కారణముగా చెరువులు, నీటిగుంటలు, సరస్సులు, జలాశయములు పూర్తిగా ఎండిపోయినవి. తరువాత ఏనుగులన్నియూ గజరాజు వద్దకు వెళ్ళి "రాజా ! దప్పికచే గున్న ఏనుగులు చనిపోవు స్థితిలో ఉన్నవి, మరియూ మరికొన్ని మరణించినవి. అందుచేత ఒక జలాశయమును వెదకుము అచట నీటిని త్రాగి స్వస్థతను పొందెదము" అని పలికినవి. గజరాజు చాలా సేపు ఆలోచించి "ఎల్లప్పుడూ పాతాళజలముతో నిండిన, ఏకాంత ప్రదేశమును త్రవ్వబడిన జలాశయము ఒకటి గలదు. అందరము అచటకు వెళ్ళెదము అని పలికెను.

ఏనుగులన్నియూ అలాగే అని నిర్ణయించుకొని ఐదురాత్రులు ప్రయాణించి జలాశయమును చేరుకొని, ఆ జలాశయమునందు స్వేచ్ఛగా నీటిని స్వీకరించి సూర్యాస్తమయ వేళలో మరలివెళ్ళినవి. జలాశయము చుట్టూ ఉన్న మెత్తని నేలలో లెక్కలేనన్ని కుందేళ్ళ నివాసములు గలవు. ఆ కుందేళ్ళు అన్ని ఏనుగులు అటూ ఇటూ తిరుగుటచే నశించినవి. కొన్ని కుందేళ్ళు విరిగిన పాదములు, తలలు, మెడలు గలవిగా చేయబడినవి. కొన్ని కుందేళ్ళు మరణించినవి, మరికొన్ని కుందేళ్ళు ప్రాణములతో మాత్రమే మిగిలి ఉన్నవి.

గజసమూహము వెళ్ళిన తరువాత ఏనుగుల పాదముల క్రింద నలిగిన, పాదములు కోల్పోయిన, రక్తముతో తడిసిన, మరణించిన శిశువులు గల కుందేళ్ళు అన్నియూ ఉద్వేగముతో సమావేశమై పరస్పరము ఆలోచించుకొన్నవి. "అయ్యో మనము నష్టపోయితిమి. ప్రతిరోజూ ఈ ఏనుగుల గుంపు ఇచటకు రాగలదు. ఎందువల్లననగా వేరొకచోట నీరు లేదు" అందువలన మనకు నాశనము కలుగగలదు. కావుననే పెద్దలు ఈ విధముగా చెప్పుచున్నారు.

"ఏనుగు స్పృశిస్తూ, పాము వాసన చూస్తూ చంపుచున్నవి రాజు నవ్వుచూ, దుర్జనుడు గౌరవిస్తూ చంపుచున్నారు"

అందువలన ఏదైనా ఉపాయమొకటి ఆలోచించాలి అని కొన్ని కుందేళ్ళు పలుకగా వాటిలో ఒక కుందేలు "దేశమును వదలి వెళ్ళుదము. వేరొక ఉపాయము ఏమున్నది" మను మహర్షి మరియూ వ్యాసమహర్షి చేత ఈ విధముగా చెప్పబడినది.

"కుల రక్షణ కొరకు ఒకరిని, గ్రామరక్షణ కొరకు కులమును, దేశము కొరకు గ్రామమును ఆత్మరక్షణ కొరకు నివసించుచున్న భూమిని వదిలివేయాలి"

"రాజు తన రక్షణ కొరకు ఆలోచించకుండా క్షేమకరమైనది, నిత్యము సస్యశ్యామలమైన, పశుసంపద అధికముగా ఉన్నప్పటికీ ఆ భూమిని వదిలివేయాలి"

"ఆపద సమయములలో ధనమును, ధనము కంటే భార్యను, ధనముతో మరియూ భార్యతో ఎల్లప్పుడూ తనను రక్షించుకోవాలి" అని కుందేలు పలుకగా మరికొన్ని కుందేళ్ళు - ఓయీ ! తాతల, తండ్రుల కాలము నుంచి నివసించుచున్న ప్రదేశమును వెంటనే వదులుకొనుట సాధ్యము కాదు. కావున వాటి ఒక బెదిరింపు (హెచ్చరిక) చేయవలెను. ఆ బెదిరింపు వలన ఏనుగులు ఎప్పటికీ ఇచటకు

రావు - "విషము లేకపోయినప్పటికీ పాము తన పడగను పెద్దగా చేయాలి. విషము ఉన్ననూ లేకపోయిననూ పడగను మాత్రము భయంకరముగా విప్పాలి" తరువాత మరికొన్ని కుందేళ్ళు "ఏనుగుల గుంపు ఇక్కడకు రాకుండా ఒక బెదిరింపు గలదు. ఆ బెదిరింపుతో ఏనుగులు ఇచటకు మరలరావు. ఇది అంతయూ నేర్పరియైన దూతపై ఆధారపడి ఉన్నది" అది ఏబనగా "విజయదత్తుడను పేరుగల మన స్వామియైన కుందేలు చంద్రమండలము నందు నివసించుచున్నాడు. అతడిచే పంపబడినట్లు మాయాదూతను గజరాజు వద్దకు పంపవలయును" అతని సందేశమేమనగా "చంద్రుడు నిన్ను ఈ జలాశయము వద్దకు వచ్చుట నిషేధించుచున్నాడు. ఎందువలననగా మా పరివారము ఈ జలాశయము చుట్టూ నివసించుచున్నది" ఈ విధముగా చెప్పినట్లయితే, ఆ సందేశము నమ్మదగినట్లు ఉండుటవలన ఆ ఏనుగులు ఎప్పటికీ ఇచటకు రాకపోవచ్చును అని పలికినవి.

మరికొన్ని కుందేళ్ళు - అయితే లంబకర్ణుడను పేరుగల కుందేలు ఉన్నది అతడు మాట్లాడుటలో నేర్పరి మరియూ దూతకార్యము తెలిసినవాడు. అతనిని గజరాజువద్దకు పంపుదుము. "మంచి రూపము గలవాడు, కోరికలు లేనివాడు, మాట్లాడు యందు నేర్పరి, సకల శాస్త్రములందు నిపుణుడూ, ఇతరుల మనస్సు తెలుసుకొనగల మానవుడు రాజునకు దూతగా ఉండతగినవాడు"

ఏ రాజు మూర్ఖుడు, దుర్మార్గుడు, చపల బుద్ధిగలవాడు, లోభి, అసత్యమాడువానిని రాజసభకు దూతగా పంపునో ఆ రాజు యొక్క కార్యము నెరవేరదు" అందువలన మనము ఆపద నుండి బయటపడుటకు మనలో దూతను వెదకండి అని పలికినవి.

తరువాత మిగిలిన కుందేళ్ళు "ఆహా ! ఈ ఉపాయము బాగున్నది. మనము జీవించుటకు వేరొక ఉపాయము లేదు. అట్లే చేయుదము" అని పలుకగా లంబకర్ణుని గజరాజు వద్దకుల పంపుటకు నిర్ణయించుకొనినవి. లంబకర్ణుడు ఏనుగులు వచ్చు మార్గమున ప్రయాణించి, ఏనుగులు ఎక్కుటకు వీలుకాని ప్రదేశమునుకు ఎక్కి గజరాజుతో "ఓయీ ! దుష్టగజమా ! ఏమిటిది ? భయము లేక ఈ చంద్ర సరస్సుకు వచ్చుచున్నావు. ఇచటకు రాకూడదు. మరలిపొమ్ము" అని పలికినది.

ఆ మాటలు విని విస్మయము చెందిన గజరాజు ఓయీ ! నీవు ఎవరవు ? అని ప్రశ్నించగా లంబకర్ణుడు "నేను లంబకర్ణుడను కుందేలును, చంద్రమండలమునందు నివసించుచున్నాను. ఇపుడు భగవంతుడైన చంద్రుని చేత నీవద్దకు దూతగా పంపబడితిని, యదార్థము తెలుపుదూత విషయమున దోషము చూడరాదు. ఎందువల్లననగా రాజులందరూ దూతముఖులే గదా" ! "ఆయుధములు ఎత్తబడిననూ, బంధువర్గము చంపబడిననూ పరుషముగా మాట్లాడిననూ రాజు చేత దూత చంపబడరాదు" అని సమాధానము విచ్చెను.

లంబకర్ణుని మాటలను వినిన గజరాజు "ఓయీ ! కుందేలు !, భగవంతుడైన చంద్రుని సందేశమును తెలుపుము. ఆ సందేశమును వెంటనే ఆచరించెదను" అనగా పలుకగా లంబకర్ణుడు "నిన్న ఇచటకుల వచ్చిన మీ ఏనుగల గుంపు చేత చాలా కుందేళ్ళు చంపబడినవి. ఆ కుందేళ్ళు నా ఆధీనములో ఉన్నవను విషయమును నీవు తెలుసుకొనలేదా ఏమి ? నీకు జీవితముపై ఆశ ఉన్నచో ఈ సరస్సు వద్దకు రాగ్రాదు" ఇదియే చంద్రుని సందేశము అని తెలుపగా గజరాజు భగవంతుడైన చంద్రుడు ఎక్కడ ఉన్నాడు ? అని ప్రశ్నించెను. అపుడు లంబకర్ణుడు "ఇపుడు మీ గుంపుచే తొక్కబడి చావగా మిగిలిన కుందేళ్ళను ఓదార్చుటకు ఇచటకు వచ్చియున్నాడు. నేను చంద్రుని చేత నీ వద్దకు పంపబడ్డాను" అని పలికెను.

వెంటనే గజరాజు "అటులైనచో నాకు మీ స్వామిని చూపించుము. దర్శనానంతరము నమస్కరించి వేరొక చోటికి వెళ్ళుదును అని పలికెను. తరువాత కుందేలు - గజరాజుతో ఓయీ ! నాతో ఒంటరిగా రమ్ము, చంద్రుని చూపించెదనని పలికి రాత్రి సమయమున కుందేలు గజరాజును జలాశయమునకు తీసుకొని వెళ్ళి నీటి మధ్య నున్న చంద్రబింబమును చూపించి "ఓయీ ! ఇతడే మా స్వామి నీటి మధ్య ధ్యానస్థిలో ఉన్నాడు. అందువలన నిశ్శబ్దముగా నమస్కరించి వెంటనే బయలుదేరము, లేనిచో ధ్యానమునకు భంగము కలిగి మిక్కిలి కోపించును" అని పలుకగా ఆ మాటలు వినిన తరువాత ఏనుగు భయపడినదై చంద్రుని నమస్కరించి అచట నుండి వెడలిపోయెను. కుందేళ్ళు ఆ రోజు నుండి తమ పరివారములతో సుఖముగా తమ తమ స్థానములందు నివసించినవి.

## 2 -9-5 వ్యాసప్రశ్న - సమాధానము

1. ''चतुर: शशक:'' कथां संग्रहेण लिखत ।

"Write briefly the story of "Chaturaha Sasakaha".

